అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
బుధవారం 7-2-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 సంచిక : 37
Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar
14 పేజీలు
వెల : 6.50



ఉత్తమ పార్లమెంటేరియన్‌గా సీపీఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్

విశిష్ట లోక్‌మత్ పార్లమెంటరీ అవార్డు పురస్కారం 3లో..

ఇది ముమ్మాటికీ తెలంగాణ వ్యతిరేక వైఖరే

కేఆర్ఎంబీకి ప్రాజెక్టులను అప్పగించటం రాష్ట్రానికి గొడ్డలిపెట్టే

- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హెచ్చరిక
- 13న నల్లగొండలో భారీ బహిరంగ సభ
- జయప్రదానికి మాజీ సీఎం పిలుపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించటమనేది ముమ్మాటికీ తెలంగాణ వ్యతిరేక వైఖరేనని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విమర్శించారు. రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలకు ఇది తీవ్ర నష్టం చేకూరుస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కార్ అనుసరిస్తున్న ఈ వైఖరిని ఖండిస్తున్నామని తెలిపారు. కేంద్రం నుంచి తెలంగాణ సాగునీటి హక్కులను కాపాడుకునేందుకు వీలుగా ఈనెల 13న నల్లగొండలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామని వెల్లడించారు. ఆ సభను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ నాయకులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. కృష్ణా నదీ జలాలపై తెలంగాణ హక్కులను కాపాడుకోవడం కోసం ఎంతకైనా పోరాడుతామని స్పష్టం చేశారు. నాడు ఉద్యమాన్ని నడిపించి రాష్ట్రాన్ని సాధించిన స్ఫూర్తితోనే నేడు మరో ప్రజా ఉద్యమాన్ని నిర్మించి హక్కులకు భంగం వాటిల్లకుండా చూసుకోవాలని బీఆర్ఎస్ కార్యకర్తలకు మాజీ సీఎం పిలుపునిచ్చారు. తద్వారా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రమాదకర ధోరణిని ఎండగట్టాలని సూచించారు.

మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కృష్ణా బేసిన్ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులతో కేసీఆర్ కీలక భేటీ నిర్వహించారు. కృష్ణా నదిపైగల ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించటం వల్ల రాష్ట్రానికి జరిగే నష్టాలను, ఇతర పర్యవసాలను ఆయన ...3లో



తెలంగాణ భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కేసీఆర్

ప్రజాక్షేత్రంలోకి కేసీఆర్

- మూణ్నెళ్ల తర్వాత తెలంగాణ భవన్‌లో అడుగు పెట్టిన బీఆర్ఎస్ బాస్
- లోక్‌సభ ఎన్నికలే లక్ష్యంగా వ్యూహాలు

వివరాలు 3లో



గాంధీభవన్‌లో సీఎం రేవంత్ అధ్యక్షతన జరిగిన టీపీసీసీ ఎన్నికల కమిటీ సమావేశం...

టార్గెట్ 16..

కనీసం 13 ఎంపీలు గెలవాలి

నల్లగొండలో భారీ బహిరంగసభ

- కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విస్తృతంగా ప్రచారం
- రాష్ట్రం నుంచి సోనియా పోటీ చేయాలంటూ ఏకవాక్య తీర్మానం
- గాంధీభవన్‌లో టీపీసీసీ ఎన్నికల కమిటీ సమావేశం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పార్లమెంటు ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సమాయత్తమవుతున్నది. రాష్ట్రంలో 17 ఎంపీ స్థానాలుంటే, అందులో 16 సీట్లలో పార్టీ అభ్యర్థులు గెలవాలని లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. తక్కువలో తక్కువగా 13 సీట్లను కైవసం చేసుకునేందుకు శాయశక్తుల కృషి చేయాలని క్యాడర్‌కు పిలుపునిచ్చింది. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ నేతలు కలిసి కట్టుగా కష్టపడి కాంగ్రెస్‌ను విజయతీరాలకు చేర్చారనీ, అదే స్ఫూర్తితో పార్లమెంటు ఎన్నికల్లో పని చేయాలని కోరింది. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షులు, సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి అధ్యక్షతన టీపీసీసీ ఎన్నికల కమిటీ సమావేశమైంది.

ఇప్పటికే ఇంద్రవెల్లి నుంచి పార్లమెంటు ఎన్నికల శంఖారావాన్ని పూరించిన కాంగ్రెస్...మరో భారీ బహిరంగ సభను నల్లగొండలో నిర్వహించనున్నట్టు, ఆ సభకు సోనియాగాంధీ లేదా ప్రియాంకగాంధీ హాజరు కానున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సభకు రెండు లక్షల మందికి మించి జనసమీకరణ చేయాలని పార్టీ నేతలను అధిష్టానం ఆదేశించింది. సభకు సంబంధించిన స్థలం, సమయాన్ని త్వరలో వెల్లడించనున్నట్టు నేతలు చెప్పారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్... ఆపరేషన్ తర్వాత పార్లమెంటు ఎన్నికల వైపు అడుగులేస్తున్నారు. ఈనెల 13న నల్లగొండలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ సభకు కౌంటర్‌గా కాంగ్రెస్ కూడా అదే జిల్లాల్లో బహిరంగసభకు ప్లాన్ చేయడంతో నల్లగొండ నుంచే ఎన్నికల సమరం వేడెక్కనుంది. సూర్యాపేట మినహా అన్ని అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ విజయదుందుభి మోగించిన ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బీఆర్ఎస్ తొలి సభ పెడుతున్నట్టు ప్రకటించడంతో కాంగ్రెస్ మరింత దూకుడు పెంచింది.

పార్లమెంటు ఎన్నికల్లో ఎక్కడా తగ్గొద్దంటూ పార్టీ శ్రేణులను రేవంత్‌రెడ్డి కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిని కాంగ్రెస్ కార్యకర్తలు జనాల్లోకి తీసుకు వెళ్లాలని, ఆ ప్రాజెక్టుపై అసెంబ్లీల్లో చర్చ నిర్వహిస్తామనీ, ఇప్పటికే విచారణ కొనసాగుతున్నదని వివరించారు. అవినీతిలో భాగస్వాములైన ఎవ్వరినీ వదిలి పెట్టబోమని రేవంత్‌రెడ్డి చెప్పారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అందులో అధికారులు, రాజకీయ నాయకులు ఎవరున్నా...వదిలి పెట్టబోమని పేర్కొన్నారు. ఎంపీ టికెట్ల కోసం ఇప్పటికే 309 మంది నాయకులు దరఖాస్తులు చేసుకున్నారు. ఆవివరాలను క్రోడికరించిన 32 పేజీల బుక్‌లేట్‌ను టీపీసీసీ ఎన్నికల కమిటీ సభ్యులకు అందజేశారు. దానిపై టిక్ మార్క్ చేసి, బుధవారం మధ్యాహ్నం లోగా గాంధీభవన్‌లో అందజేయాలని కోరారు.



ఎల్డీఎఫ్ నిరసనకు డీఎంకే మద్దతు

- ఢిల్లీ ఆందోళనలో మేమూ పాల్గొంటాం : పినరయి విజయన్‌కు స్టాలిన్ లేఖ

వివరాలు 13లో



కేజ్రీవాల్ వ్యక్తిగత కార్యదర్శి నివాసంపై ఈడీ దాడి

- ఆప్ నేతలపై కూడా...

వివరాలు 13లో



అజిత్ వర్గానికే ఎన్సీపీ

- తేల్చిన కేంద్ర ఎన్నికల కమిషన్
- శరద్ పవార్‌కు షాక్..

వివరాలు 13లో



మధ్యప్రదేశ్‌లో దారుణం

- బాణాసంచా ఫ్యాక్టరీలో మంటలు ఎగిసి పేలుళ్లు
- 11 మంది మృతి.. వంద మందికి గాయాలు

వివరాలు 13లో


కాదేదీ లీకేజీకి అనర్హం..

అగమ్యగోచరంగా నిరుద్యోగుల భవిష్యత్

- రీ-ఎగ్జామినేషన్‌లో తీవ్ర జాప్యం
- మానసిక క్షోభతో అల్లాడుతున్న ఉద్యోగార్థులు
- చట్టాలు, ఆర్డినెన్సులు ఫలితమిస్తాయా అని అనుమానాలు

దేశంలోని పలు రాష్ట్రాల్లో పేపర్ లీకేజీలకు పాల్పడుతున్న కేటుగాళ్లు నిరుద్యోగుల జీవితాలతో అటలాడుకుంటున్నారు. నెలల తరబడి పోటీ పరీక్షల పుస్తకాలతో కుస్తీ పట్టి, నిద్రాహారాలు లేకుండా కష్టపడి చదివే వేలాది మంది నిరుద్యోగులు తీరా ఆ పరీక్ష పేపర్ లీక్ అయి, పరీక్ష రద్దయితే తీవ్రమైన ఒత్తిడికి, నిరాశా నిస్పృహలకు గురై ఆత్మహత్యకు సైతం పాల్పడుతూ తమ జీవితాలను అర్థాంతరంగా ముగించుకుంటున్న ఉదంతాలు కూడా చోటుచేసుకుంటున్నాయి. పరీక్షా పత్రాల లీకేజీని అరికట్టే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం సోమవారం లోక్‌సభలో ఓ బిల్లును ప్రవేశపెట్టింది. ఇది రాష్ట్రాలకు మోడల్ ముసాయిదాగా ఉపకరిస్తుందని, అయితే అమలు విషయంలో రాష్ట్రాలే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని చెబుతోంది. ఈ నేపథ్యంలో గత ఐదు సంవత్సరాల్లో దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జరిగిన పరీక్షా పత్రాల లీకేజీపై 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పత్రిక పరిశోధన జరిపింది. ఆ వివరాలు...

వివరాలు 3లో



563కు పెరిగిన గ్రూప్-1 పోస్టులు

60 పోస్టులు అదనంగా మంజూరు

- త్వరలోనే అనుబంధ నోటిఫికేషన్
- ప్రిలిమ్స్ రద్దుకే టీఎస్‌పీఎస్సీ మొగ్గు
- సుప్రీంలో కేసు ఉపసంహరించుకునే అవకాశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మరో 60 గ్రూప్-1 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. 503 గ్రూప్-1 పోస్టుల భర్తీకి 2022, ఏప్రిల్ 26న తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) నోటిఫికేషన్ ఇచ్చిన సంగతి తెలిసిందే. దీంతో రాష్ట్రంలో గ్రూప్-1 పోస్టుల సంఖ్య 563కు పెరిగాయి. 60 గ్రూప్-1 పోస్టులను అదనంగా మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. టీఎస్‌పీఎస్సీ ద్వారా భర్తీ చేస్తామని ప్రకటించారు. వీటిలో స్టేట్ ఆడిట్ శాఖలో అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ ఒక పోస్టు, డీఎస్పీ పోస్టులు 24, డిప్యూటీ సూపరింటెండెంట్ జైల్స్ పోస్టులు మూడు, జిల్లా ఉపాధి అధికారి పోస్టులు మూడు, ఎంపీడీవో పోస్టులు 19, జిల్లా ...13లో

21న ఎప్‌సెట్ నోటిఫికేషన్

26 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

- మే 9 నుంచి 12 వరకు రాతపరీక్షలు
- షెడ్యూల్ విడుదల



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎప్‌సెట్ (ఎంసెట్) నోటిఫికేషన్ ఈనెల 21న విడుదల కానుంది. మంగళవారం ఎప్‌సెట్ కమిటీ మొదటి సమావేశాన్ని హైదరాబాద్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో నిర్వహించారు. ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, వైస్ చైర్మెన్ ఎస్‌కే మహమూద్, కార్యదర్శి శ్రీరాంవెంకటేశ్, జేఎన్టీయూహెచ్ వీసీ కట్టా నర్సింహారెడ్డి, ఎప్‌సెట్ కన్వీనర్ బి డీన్‌కుమార్, కోకన్వీనర్ కె విజయకుమార్‌రెడ్డి, కోఆర్డినేటర్లు ఎస్ తారాకళ్యాణి, ఎన్ దర్గాకుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారు ఎప్‌సెట్ షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈనెల 26 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. వాటి సమర్పణకు తుది గడువు ఏప్రిల్ ఆరో తేదీ వరకు ఉందని పేర్కొన్నారు. మే తొమ్మిది నుంచి 12వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో ఎప్‌సెట్ రాతపరీక్షలను ...13లో

పెట్టుబడిదారుల చేతిలో దేశ సంపద

- రిజర్వేషన్లపై పరిమితి ఎందుకు?
- వ్యవస్థలపై పోరాటం తప్పదు : జార్ఖండ్‌లో రాహుల్
- ఒడిషాలో ప్రవేశించిన యాత్ర

రాంచీ : దేశంలోని ప్రతి రాష్ట్రంలోనూ గిరిజనులు, వెనుకబడిన తరగతులు, పేదల భూములను ప్రభుత్వం లాగేసుకొని అదానీ వంటి పెట్టుబడిదారులకు కట్టబెడుతోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శించారు. జార్ఖండ్‌లోని గుమ్లా వద్ద రాహుల్ మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఆదివాసీల భూమిని కేంద్రం లాగేసుకుంటోందని ఆరోపించారు. 'దేశంలో కేవలం రెండే కులాలు...ధనికులు, పేదలు...ఉన్నాయని ప్రధాని మోడీ చెబుతున్నారు. మరి ఆయన తనది మూడో కులం ఓబీసీ అని ఎందుకు చెప్పుకుంటున్నారు?' అని రాహుల్ ప్రశ్నించారు. అందుకే సంపద ఎవరి చేతిలో ఉందో గుర్తించాల్సి ఉందన్నారు. దేశ సంపద మొత్తం కొందరు ఎంపిక చేసిన బిలియనీర్ల చేతిలోనే ఉండాలని బీజేపీ కోరుకుంటోందని చెప్పారు. దేశంలో సామాజిక న్యాయం సాధించడం ...13లో



అనాథ పిల్లలను అక్కున చేర్చుకోవాలి

ఇది సామాజిక బాధ్యత : మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ - ముషీరాబాద్

ప్రతి ఒక్కరూ అనాథ పిల్లలను అక్కున చేర్చుకోవాలని రవాణా శాఖ బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇది అధికారుల బాధ్యత ఒకటే కాదు సామాజిక బాధ్యత కూడా అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చిల్డ్రన్ ఆఫ్ చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూ ట్ హైదరాబాద్ ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం పిల్లలకు ధ్రువీకరణ పత్రా ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ..జిల్లా కలెక్టర్, జీహెచ్ఎంసీ కమిషనర్, టీమ్ అంతా కలిసి 2700 మంది పిల్లలకు తక్కువ సమ యంలో వివిధ రకాల సర్టిఫికెట్‌లు అందిస్తున్న సంద ర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున శుభాకాంక్షలు తెలి పారు. ప్రభుత్వం తరపున శిశు విహార్ రక్షణగా నిల బడుతుందన్నారు. విద్య, ఉపాధితోపాటు.. భవిష్యత్ లో సమాజంలో గుర్తింపు లేని వారికి ప్రభుత్వం గుర్తింపు ప్రామాణిక కార్డు ఇస్తుందన్నారు. స్వచ్ఛంద సంస్థ నుంచి ప్రామాణిక మైన గుర్తింపు కార్డు పొందుతున్నారని తెలిపారు. 50 కేంద్రాల్లో 2300 మంది విద్యార్థులు ఉన్నారని.. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమంలో హైదరా బాద్ జిల్లా మిగిలిన జిల్లాలకు ఆదర్శంగా నిలుస్తుం దని చెప్పారు. ఎవరూ అనాథలుగా, అభాగ్యులుగా రోడ్డు మీద ఉండకుండా ఈ సంస్థ మరిన్ని సేవలు అందించాలని కోరారు. రాష్ట్రంలో ఎక్కడైనా ఎవరైనా ఆనాథలుగా ఉన్న పరిస్థితి ఉంటే స్త్రీ శిశు సంక్షేమ శాఖ చైల్డ్ కేర్ దృష్టికి తీసుకురావల్సిన అవసరం ఉందన్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్ బృందానికి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధి కారులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో చిన్నారుల కళా రూపాలు, నృత్యాలు ఆకట్టుకున్నారు. జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, హైద రాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఇతర ఉన్నతాధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, శిశు సంక్షేమ శాఖ అధికారులు, చిన్నారులు పాల్గొన్నారు.

స్టేట్ హోమ్ వద్ద శిశు విహార్ ఆయాల నిరసన



అకారణంగా తొలగించారని ఆవేదన

- సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం : సీఐటీయూ రాష్ట్ర నాయకులు ఈశ్వరరావు

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

శిశు సంక్షేమ శాఖ స్టేట్ హోమ్‌లో పని చేసే ఇద్దరు ఆయాలను అకారణంగా తొలగించారని, యూనియన్ నాయకురాలిని లోపలికి రానివ్వడం లేదని శిశు విహార్ ఆయాలు మంగళవారం నిరసనకు దిగారు. వివరాల్లోకెళ్తే.. హైదరాబాద్ వెంగళరావు నగర్ డివిజన్‌లో శిశు సంక్షేమ శాఖ స్టేట్ హోమ్‌లో ఇటీవల ఇద్దరు పిల్లలు కొట్లాడుకొని గాయపడ్డారు. అందుకు కారణం డ్యూటీలో ఉన్న ఇద్దరు ఆయాలని, వారిని విధుల నుంచి తొలగించి, ఇద్దరిపై మధురానగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో యూనియన్ జనరల్ సెక్రటరీగా ఉన్న సుజాతను శిశు విహార్ అధికారులు మంగళవారం లోపలకు రాకుండా అడ్డుకొని, ఆమెను కూడా డ్యూటీ నుంచి తొలగిస్తామని బెదిరించినట్టు తెలిసింది. దాంతో ఆమెకు మద్దతుగా సుమారు 50 మంది ఆయాలు విధులను బహిష్కరించి గేటు ఎదుట నిరసన తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న సీఐటీయూ రాష్ట్ర నాయకులు ఈశ్వరరావు, హైదరాబాద్ కార్యదర్శి ఎం.వెంకటేశ్వరరావు స్టేట్ హోం వద్దకు చేరుకొని, మధురానగర్ ఇన్‌స్పెక్టర్ సైదులుతో మాట్లాడారు. ఇన్‌స్పెక్టర్ సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానన్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు ఈశ్వరరావు మాట్లాడుతూ.. అనాథ పిల్లలకు సొంత పిల్లల కంటే ఎక్కువగా ఆయాలు సేవలు చేస్తున్నా రని, అలాంటి ఆయాలపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని అన్నారు. లేని యెడల ఎన్ని రోజులైనా విధులు బహిష్కరించి నిరసన తెలుపుతా మని, ఆయాలకు సీఐటీయూ అండగా ఉంటుందని అన్నారు. ఇటీవల మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ(సీతక్క)ను ఆయాలు కలిశారని, అప్పటి నుంచి వేధింపులు ఇంకా ఎక్కువయ్యాయని చెప్పారు. కొత్తగా వచ్చిన ప్రాజెక్టు డైరెక్టర్ అవగాహన లేకుండా సమస్యలు సృష్టిస్తున్నారని, ఆయాల సమస్య పరిష్కారమయ్యే వరకు ఆందోళన చేస్తామని అన్నారు. ఇప్పుడు ఆయాల నిరసన ఫలితంగా చిన్న పిల్లలకు ఏమైనా అయితే అధికారులు, ప్రాజెక్ట్ డైరెక్టర్ బాధ్యత వహించాలని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శిశు విహార్ ఆయాలు, సీపీఐ(ఎం), సీఐటీయూ నాయకులు సాయి శేషగిరిరావు, అశోక్ పాల్గొన్నారు.

సీఎంతో ఐఅండ్ పీఆర్ కమిషనర్ భేటీ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ఎం.హనుమంతరావు మంగళవారం సచివాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని, సీఎస్ శాంతికుమారి, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి తదిత రులను కలిసి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు ఆయనకు అభినందనలు తెలిపారు.

ఇద్దరు విద్యార్థినుల ఆత్మహత్య..

దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలి : ఎమ్మెల్సీ కవిత



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భువనగిరిలోని ఎస్సీ బాలికల హాస్టల్‌లో విద్యార్థినుల ఆత్మహత్యపై ఆలస్యంగానైనా.. తమ డిమాండ్‌కు స్పందించి దర్యాప్తునకు విచారణాధికారిని నియమించినందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత 'ఎక్స్'ట్విటర్ వేదికగా ధన్యవాదాలు తెలిపారు. అయితే నిష్పక్షపాతంగా, లోతుగా విచారణ జరిపించి కాలయాపన చేయకుండా ఇద్దరు బాలికల మరణానికి కారకులైన దోషులను త్వరగా గుర్తించాలని కోరారు. కఠినంగా శిక్షించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

గౌరవనీయమైన తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (TSERC) వారి సమక్షంలో

ఇంటి.నెం. 11-4-660, 5వ అంతస్తు, సింగరేణి భవన్, రెడ్‌హిల్స్, లక్డీ-కా-పూల్, హైదరాబాద్-500 004

ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (TSNPDCL) | **దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (TSSPDCL)**

బహిరంగ ప్రకటన

గౌరవనీయమైన తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (TSERC) వారు TSSPDCL & TSNPDCL దాఖలు చేసిన FY 2024-25 యొక్క H1 (మొదటి అర్ధభాగము) అదనపు సర్‌ఛార్జ్ (AS) విచారణ పిటిషన్ మరియు 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను దాఖలు చేసిన వార్షిక నిర్వహణ సమీక్ష (APR) పిటిషన్ లపై షెడ్యూల్ చేయబడిన బహిరంగ విచారణలు ఈ క్రింది విధంగా వాయిదా వేయబడ్డాయి.

క్ర. సం.	దాఖలు చేసిన పిటిషన్	ఓ.పి. నెం	షెడ్యూల్ చేయబడిన తేది	వాయిదా వేయబడిన తేది
1.	FY 2024-25 యొక్క H1 (మొదటి అర్ధభాగము) అదనపు సర్‌ఛార్జ్ (AS)	39/2023-TSSPDCL & 40/2023-TSNPDCL	09.02.2024 (శుక్రవారం)	12.02.2024 (సోమవారం)
2.	2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను దాఖలు చేసిన వార్షిక నిర్వహణ సమీక్ష (APR)	37/2023-TSSPDCL & 38/2023-TSNPDCL	08.02.2024 (గురువారం)	13.02.2024 (మంగళవారం)

పై బహిరంగ విచారణలు పైన తెలిపిన తేదీలలో ఉ: 11.00 గం॥ల నుండి TSERC కోర్టుహాల్ లో నిర్వహించడం జరుగుతుంది.

సం/- చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ టిఎస్ఎన్‌పిడిసిఎల్ (హనుమకొండ)
స్థలం: హనుమకొండ
తేది: 07-02-2024

సం/- చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ టిఎస్ఎస్‌పిడిసిఎల్ (హైదరాబాద్)
స్థలం: హైదరాబాద్
తేది: 07-02-2024

DIPR R.O.No. 10149-PP/CL/ADVT/1/2023-24, Dt. 06-02-2024

VICEROY HOTELS LIMITED

CIN: L55101TG1965PLC001048
Regd.Off: 8-2-120/112/88&89, Aparna Crest, 3rd Floor, Road No.2, Banjara Hills, Hyderabad-500034, Telangana; Ph: 040 40204383
Website: www.viceroyhotels.in
Email: secretarial@viceroyhotels.in

ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా 31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలానికి కంపెనీ యొక్క ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ మరియు స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాలను పరిగణించుటకు మరియు రికార్డుపై తీసుకొనుటకు కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు: 8-2-120/112/88 &89, అపర్ణ క్రెస్ట్, 3వ అంతస్తు, రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034 లో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం సోమవారం, 12 ఫిబ్రవరి, 2024న నిర్వహించబడును.
ఆర్థిక ఫలితాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.viceroyhotels.in నందు అందుబాటులో ఉంటాయి.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 6 ఫిబ్రవరి, 2024

For Viceroy Hotels Limited
సం/-
రవీందర్ రెడ్డి కొందారెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
DIN:00040368

Regency Ceramics Limited

CIN : 26914TG1983PLC004249
Corporate Office : 4th Floor, Dwaraka Summit, Plot No.83, Survey No. 43 to 46 & 48, Kavuri Hills, Jubilee Hills,Hyderabad - 500033.
Email ID : support@regencyceramics.in Website: www.regencyceramics.in

31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం (రూ. లక్షల్లో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.12.2023	30.09.2023	31.12.2022	ముగిసిన తొమ్మిది నెలలకు 31.12.2023	31.12.2022	ముగిసిన సంవత్సరం 31.03.2023
	(ఆడిట్‌చేయనివి)					(ఆడిట్‌చేసినవి)
1. ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	49.15	24.26	-	89.37	-	4.08
2. కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను &మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(258.81)	(156.34)	(110.37)	(627.60)	(364.28)	(300.94)
3. పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	(258.81)	(156.34)	(110.37)	(670.60)	(364.28)	(1,564.28)
4. పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం (అసాధారణ ఐటంల తరువాత)	(258.81)	(156.34)	(110.37)	(670.60)	(364.28)	(1,564.28)
5. కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్రఆదాయం (కాలవ్యవధిలో కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	-	-	-	-	-	-
6. ఈక్విటీ వాటా మూలధనం	2,644.16	2,644.16	2,644.16	2,644.16	2,644.16	2,644.16
7. రిజర్వులు (గత సంవత్సరపు ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్ లో చూపినట్లుగా రివాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి)	-	-	-	-	-	(7,897.90)
8. వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న& నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) 1. బేసిక్: (రూ.) డైల్యూటెడ్: (రూ.)	(0.98)	(0.59)	(0.42)	(2.54)	(1.38)	(5.92)

గమనిక: సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్‌తో దాఖలుచేసిన 31.12.2023తో ముగిసిన త్రైమాసికం& తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. ముగిసిన త్రైమాసికపు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు బిఎస్ఇ లిమిటెడ్, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్లు: www.bseindia.com మరియు www.nseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్:www.regencyceramics.com పై కూడా అందుబాటులో ఉంటుంది.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఉత్తర్వుల మేరకు
For Regency Ceramics Limited
సం/-
వనాల సత్యేంద్ర ప్రసాద్
పూర్తికాలిక డైరెక్టర్స్ & సిఎఫ్ఓ

ప్రదేశం: హైదరాబాద్
తేది: 05-02-2024

డిమాండ్ నోటీసు

ఎడెల్‌వీస్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

CIN: U67100MH2007PLC174759
రిటైల్ సెంట్రల్ & రిజిస్టర్డ్ కార్యాలయం: ఎడెల్‌వీస్ హౌస్, ఆఫ్ సిఎస్‌టి రోడ్డు, కలీనా, ముంబయి-400 098.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్స్ (యాక్ట్) 2002లోని సెక్షన్ 13(2) ("ద యాక్ట్") మరియు రూల్ 3(1)తో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ప్రకారం

ఏదైతే, ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా ఎడెల్‌వీస్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ వారు ఆర్థిక ఆస్తులను దిగువ పేర్కొన్న అసైనర్‌కు అసైన్ చేయబడింది. భిన్నమైన ట్రస్ట్‌లు వారి యొక్క స్వీయంగా/దీని యొక్క సామర్థ్యంలో యాక్టింగ్ చేయబడినట్లుగా పేర్కొనబడింది (ఇప్పటి నుంచి దీన్ని "ఇఎఆర్‌సి"గా పేర్కొనబడింది). అసైన్‌మెంట్ అగ్రిమెంట్స్‌కు అనుగుణంగా, సర్ఫేసి యాక్ట్,2002లోని సెక్షన్ 5 ప్రకారం ఇఎఆర్‌సి వారు అసైనర్‌గా ప్రవేశించారు మరియు అన్ని రకాల హక్కులు, టైటిల్ మరియు అసైనర్ యొక్క ఆస్తిని ఫైనాన్షియల్ అస్సెట్‌గా దీనితో పాటుగా సెక్యూరిటీ ఇంటరెస్ట్‌లు, హామీలు, ప్లెడ్జ్‌లు ఇఎఆర్‌సి వద్ద వద్ద వెస్ట్ చేయబడింది. సదరు ఫైనాన్షియల్ ఆస్తులు రుణగ్రహీతల ద్వారా పొందబడినవి మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ రూపంలో ఇఎఆర్‌సి వారు అన్ని హక్కులను సద్వినియోగం చేయబడినది.
ఎడెల్‌వీస్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ ("ఇఎఆర్‌సి") యొక్క అధీకృత అధికారి మరియు సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్స్ (యాక్ట్) 2002లోని సెక్షన్ 13(12) మరియు రూల్ 3తో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ప్రకారం బకాయి ఉన్న మొత్తాన్ని నోటీసు ముట్టిన తేదీ నుంచి 60 రోజుల్లోపు తిరిగి చెల్లించాలని కోరుతూ రుణగ్రహీత/లకు అధీకృత అధికారి పైన పేర్కొన్న యాక్ట్‌లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు జారీ చేశారు. సదరు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని డిమాండ్ నోటీసు జారీ చేసిన వాటికి అనుగుణంగా చెల్లించాలని కోరడమైనది. పైన పేర్కొన్న అంశాలకు సంబంధించి ఈ నోటీసును మరోసారి జారీ చేయడమైనది. దీని ప్రకారం రుణగ్రహీతలు ఇఎఆర్‌సికి బకాయి ఉన్న మొత్తాన్ని నోటీసు ముట్టిన తేదీ నుంచి 60రోజుల్లోపు తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. దిగువ పేర్కొన్న మొత్తాన్ని భవిష్య వడ్డీతో పాటుగా లెక్కించి, దిగువ పేర్కొన్న తేదీని పరిగణనలోకి తీసుకొని బకాయి చెల్లింపు తేదీ నాటికి లెక్కించి చెల్లించాల్సి ఉంటుంది. ఈక్రమంలో లోన్ అగ్రిమెంట్‌తో పాటుగా ఇతర డాక్యుమెంట్లు/రాసుకున్న ఒప్పందాల ప్రకారం, ఒకవేళ రుణగ్రహీత/లు ఎగ్జిక్యూట్ చేసినట్లయితే వాటి ప్రకారం చెల్లించాలి. పైన పేర్కొన్న బకాయి చెల్లింపునకు సంబంధించి దిగువ పేర్కొన్న ఆస్తి ఇఎఆర్‌సి వద్ద రుణగ్రహీత/లు తనఖాపెట్టడం జరిగింది.

క్ర. సం.	రుణగ్రహీత/లు /సహ-రుణగ్రహీత/లు పేరు/ లోన్ అకౌంట్ నెంబర్	డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం	ట్రస్ట్ వివరాలు & అసైనర్
2.	1. మెసర్స్ సాయి శ్రీ హెటిరో సైకిల్స్ ("రుణగ్రహీత") 2. శ్రీమతి పాలకుర్తి నాగలక్ష్మి ("సహ-రుణగ్రహీత") 3. శ్రీ పాలకుర్తి రామస్వామి ("సహ-రుణగ్రహీత") ఎల్ఏఎన్: 5183916	19.01.2024 and Rs. 26,81,255.43	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 462 మరియు హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

ఆస్తి యొక్క వివరణ: ఆస్తికి సంబంధించి ఇంటి నెం.4-19, ప్లాట్ నెం.927, విస్తీర్ణం 200చగ. లేదా 167.22చ.మీ. దీని యొక్క విస్తీర్ణం 1239చ.అ. ఆర్‌సీసీ పైకప్పు, సర్వే నెం.60/55 మరియు 89, కుర్మల్‌గూడ గ్రామం, బాలాపూర్ రెవెన్యూ మండలం, ఇంతకుముందు సరూర్‌నగర్ రెవెన్యూ మండలం, రంగారెడ్డి జిల్లా, బడంగ్‌పేట్ నగరపంచాయతీ పరిధి, ఇంతకుముందు కుర్మల్‌గూడ గ్రామపంచాయతీ, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ (501510) మరియు హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.928, దక్షిణం: ప్లాట్ నెం.926, తూర్పు: 20' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.906.

ఒకవేళ సంబంధిత రుణగ్రహీతలు ఇఎఆర్‌సికి బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనట్లయితే, ఇఎఆర్‌సి పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులకు సంబంధించి సెక్షన్ 13(4) ప్రకారం మరియు ఇతర వర్తింపదగిన నిబంధనల ప్రకారం రుణగ్రహీతలు వారి యొక్క రిస్క్ ప్రకారం వ్యయాలు మరియు పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. సదరు యాక్ట్ నుంచి రుణగ్రహీతలు సదరు ఆస్తులను ఇతరులకు విక్రయించడం, లీజుకు ఇవ్వడం, ఇతర మార్గాల ద్వారా లిఖితపూర్వకంగా ఇఎఆర్‌సి నుంచి ఎలాంటి అనుమతి లేకుండా చర్యలకు దిగడం నుంచి నిషేధించబడతారు. పైన పేర్కొన్న యాక్ట్‌లోని ప్రొవిజన్స్ నుంచి ఎవరైనా కాంట్రవీన్ అయి ఉన్నట్లయితే, వారంతా సదరు యాక్ట్‌లోని నిబంధనల ప్రకారం శిక్షార్హులు లేదా/మరియు జరిమానా విధించబడును.

తేది:07-02-2024
ప్రదేశం :తెలంగాణ

సం/- అధీకృత అధికారి
ఎడెల్‌వీస్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

Edelweiss Asset Reconstruction

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, ఆరుం క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానే బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవి ముంబయి-400710.

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ఏదైతే, క్రింది సంతకందారు మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"గా పేరుగలది) శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్‌తో విలీనమై మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్పుచెందిన దాని యొక్క అధీకృత అధికారిగా క్రింది సంతకందారు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా (ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది 13.11.2022) పేరు పొందినది. ఇండియన్ కంపెనీస్ చట్టం, 1956 క్రింద కంపెనీగా ఇన్‌కార్పొరేట్ అయిన & కార్పొరేట్ బాడీ రిజిస్టర్డు మరియు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌గా చేయుటకు ఆర్‌బిఐతో కూడా రిజిస్టరైనది దీని రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి,చెన్నై-600032 మరియు అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం చిరునామా: 6వ అంతస్తు, (లెవెల్2), భవనం నెం.క్యూ2, ఆరుం క్యూ పార్క్, జనరల్ 4/1,టిటిసి, థానెబేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరుచట్టం) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ వివరాలు ఏదైతే దిగువ పట్టికలో పేర్కొన్న మొత్తాలను తిరిగిచెల్లించవలసిందిగా కోరుతూ రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేసి, సదరు డిమాండ్ నోటీసుల్లో పేర్కొన్న మొత్తాలను తిరిగిచెల్లించవలసిందిగా కోరబడినది. రుణగ్రహీతలు మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందియు స్పందన, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని **02 ఫిబ్రవరి, 2024 తేదీన** లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు.

రుణగ్రహీత పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం
1) ప్రదీప్ యెద్ల, తండ్రి సదానంద్, వయస్సు 40 సంౌలు, వృత్తి: స్వయం ఉపాధి, నివాసం: చిరునామా 1: ఇ.నెం.7-1-41/2, హరిజన బస్తీ, ఫిరోజ్‌గూడ, అంతమ్మగూడ, హమ్మగూడ-500005, చిరునామా 2: ఇ.నెం.1-44, ఫిరోజ్‌గూడ, హైదరాబాద్, బి/ఓ: "స్పార్కాస్ సొల్యూషన్స్", షాప్ నెం:13, ఎంపిఆర్ కాంప్లెక్స్, ఐడిపిఎల్ × రోడ్, చింతల్, రంగారెడ్డి, 8341555356. 2) యెద్ల సదానంద్, తండ్రి వెంకయ్య, వయస్సు 72 సంౌలు, వృత్తి: లిమిటెడ్ కంపెనీ ఉద్యోగి, నివాసం: ఇ.నెం.7-1-41/2, హరిజన బస్తీ, ఫిరోజ్‌గూడ, అంతమ్మగూడ, బాలానగర్, హైదరాబాద్-500005, ఓ/ఓ: "హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్", ఏవియోనిక్స్ డివిజన్, హెడ్ అటెండెంట్ (ఆఫీస్), డిపార్ట్‌మెంట్ నెం:904, గ్రేడ్ ఎస్6, ఐఎంపి నెం: 2959, బాలానగర్, హైదరాబాద్-500042, ఫోన్:9704758047. 3) వెంకట్ రావు కాశింపూడి, తండ్రి చిన్నవీరయ్య కాశింపూడి, వయస్సు 65 సంౌలు, వృత్తి: లిమిటెడ్ కంపెనీ ఉద్యోగి, నివాసం: ఇ.నెం.5-5-81/7, న్యూ బేవి నగర్, వీధి నెం:07, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072, ఓ/ఓ: "హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్", ఏవియోనిక్స్ డివిజన్-చిరఫ్ ఆఫ్ టెక్నిక్స్, "ఇన్‌స్పెక్టర్ (బ్యాజీ), ఐఎంపి పార్ట్‌మెంట్: 541, ఐఎంపి నెం.ఎం584, కార్డ్ నెం:0442, గ్రేడ్-2, బాలానగర్, హైదరాబాద్, ఫోన్: 9949054907. ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/ చట్టబద్ధ వారసులు	రూ.1,31,21,254/- (రూపాయలు ఒకకోటిముప్పైఒకలక్షల ఇరవైఒకవేల రెండువందల యాభై నాలుగు మాత్రమే)

ఇందుమూలంగా ప్రకటన ద్వారా సర్వజనులను హెచ్చరించడమేమనగా, ఎస్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారి, ఇందు పై పేర్కొన్న స్థిరాస్తిని చట్టబద్ధంగా లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు మరియు రుణగ్రహీతలు లేదా ఎవరైనా వ్యక్తి ఈ నోటీసు స్వీకరించిన తరువాత ఎస్ఎఫ్ఎల్ యొక్క ముందస్తు అనుమతి లేకుండా, ఈ ప్రకటనలో పేర్కొన్న పై పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల ద్వారా లావాదేవీలు జరుపుటకు బదలాయింపు చేయలేరని గమనించగలరు.

DLSKNTPIO220001-స్థిరాస్తి యొక్క వివరణ: సబ్-రిజిస్ట్రార్ బాలానగర్ కార్యాలయంలో ఫైల్‌లో పత్రంనెం.1681/2011గా రిజిస్టర్డు అయిన ఆస్తి యజమాని పేరు:వై సదానంద్, మార్ట్‌గేజ్ డీడ్ తేది.31.10.2011) అంతమ్మగూడ, ఫిరోజ్‌గూడ గ్రామం, జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి సర్కిల్‌పరిధి, బాలానగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, ఆం.ప్ర 150.00చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగియున్న 319.90చ.మీ.లకు సమానమైన 382.61చ.గ.ల విస్తీర్ణపు పూర్తి స్థలానికిగాను 131.30చ.గ.లు లేదా109.94చ.మీ.ల విస్తీర్ణపు ఇంటినెం.7-1-44 (పాత నెం.1-44)లోని నార్త్‌సైడ్‌ను ఆస్తి మొత్తం మరియు సరిహద్దులు:తూర్పు: రోడ్డు, పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ఇంటి నెం.7-1-44 పార్ట్

తేది: 06-02-2024
ప్రదేశం: కూకట్‌పల్లి

సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SOUTHERN MAGNESIUM AND CHEMICALS LIMITED

SMCL

CIN: L27109TG1985PLC005303. Regd. office: Deccan Chambers, 5th Floor, 6-3-666/B, Somajiguda, Hyderabad – 500 082. Phone No: 040-23312341, 23311789, 48538444. Fax No.: 040-23319871.

31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు రూ.లక్షల్లో

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.12.2023 (ఆడిట్‌చేయనివి)	30.09.2023 (ఆడిట్‌చేయనివి)	31.12.2022 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన తొమ్మిది నెలలకు 31.12.2023 (ఆడిట్‌చేయనివి)	31.12.2022 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సంవత్సరానికి 31.03.2023 (ఆడిట్‌చేసినవి)
I	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	297.21	266.97	280.43	706.11	680.66	865.71
II	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను మరియు మినహాయింపు ఐటెంలకు ముందు)	150.98	126.16	160.28	342.98	378.90	488.37
iii.	మినహాయింపుగల ఐటంలు	-	-	-	-	-	-
iv.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్నుకు ముందు మినహాయింపుగల ఐటంల తరువాత)	150.98	126.16	160.28	342.98	378.90	488.37
	ప్రస్తుత పన్ను వ్యయాలు	32.98	35.04	42.25	86.24	90.81	128.98
	ఇటీవలి సంవత్సరాలకు సంబంధించినది	-	-	-	-	-	(1.22)
	వ్యత్యాస పన్ను	(0.35)	0.45	(0.11)	0.08	7.63	7.63
v.	కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	118.35	90.67	118.15	256.66	280.45	352.98
vi.	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	118.35	90.67	118.15	256.66	280.45	352.98
vii.	ఈక్విటీ వాటా మూలధనం	3,000,000	3,000,000	3,000,000	3,000,000	3,000,000	3,000,000
viii.	ఈక్విటీ వాటా ఒక్కింటికి రాబడి-(వార్షికం కానిది) ఎ) బేసిక్:	3.95	3.02	3.94	8.56	9.34	11.77
	బి) డైల్యూటెడ్:	3.95	3.02	3.94	8.56	9.34	11.77

గమనికలు:
పై ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 06.02.2024న నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్స్ సెక్షన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్‌లతో దాఖలుచేసిన ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాలు యొక్క వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్: www.bseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.southernmagnesium.com పై అందుబాటులో ఉంటాయి.

తేది: 06-02-2024
ప్రదేశం: హైదరాబాద్

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల కొరకు & తరపున
సం/- (ఎస్.రాజేందర్ ప్రసాద్)
జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్

క్యాన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

బ్రాంచ్ కార్యాలయం: ప్లాట్ నెం.28, బ్రహ్మనగర్ కాలనీ, బీరమ్‌గూడ, సంగారెడ్డి జిల్లా-502302.
Tel: 08455-280777. E-mail: ramachandrapuram@canfinhomes.com, CIN: L85110KA1987PLC008699

డిమాండ్ నోటీసు

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం

దిగువ సంతకందారు క్యాన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ యొక్క అధీకృత సంతకందారు,SARFAESI చట్టంలోని సెక్షన్ 13(12) మరియు దీనితో పాటుగా చదవదగిన రూల్ ప్రకారం సంక్రమించిన అధికారాల ప్రకారం సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13(2) ప్రకారం రుణగ్రహీతలు/హామీదారులు నోటీసు ముట్టిన తేదీ నుంచి 60రోజుల్లోపు దిగువ పేర్కొన్న వివరాలకు అనుగుణంగా బకాయిలను చెల్లించాలని కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది (ఇప్పటి నుంచి వీరిని "సంబంధిత రుణగ్రహీతలుగా"పిలవాలి). సంబంధిత నోటీసులు రుణగ్రహీతలకు బట్వాడా కాకుండానే పోస్టల్ అథారిటీలు ద్వారా తిరిగి వచ్చినవి. అందుకే కంపెనీ వారు ఈ యొక్క డిమాండ్ నోటీసు ద్వారా అత్యవసర హెచ్చరిక ద్వారా (నిబంధన రూల్ 3(1) ప్రకారం) జారీ చేయబడింది. దిగువ సంతకందారు, దీనికి అనుగుణంగా, సదరు యాక్ట్ ప్రకారం రుణగ్రహీతల యొక్క చివరిగా తెలిసిన చిరునామాలకు నోటీసులు అంటించడం జరిగింది. బకాయి ఉన్న రుణం చెల్లింపునకు సెక్యూరిటీగా, కంపెనీ యొక్క దిగువ పేర్కొన్న ఆస్తులు తనఖాపెట్టడం జరిగింది.

క్ర. సం.	రుణగ్రహీతలు/హామీదారుల పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం క్లెయిమ్ చేయబడిన మొత్తం	సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ	ఎన్‌పిఎ తేది
1	రుణగ్రహీతలు: 1) నాయిని రవితేజ, తండ్రి: నాయిని శ్రీనివాస్, ఇంటి నెం.1-4-23/1, రోడ్ నెం.07, న్యూ మారుతీ నగర్,కొత్తపేట్, హైదరాబాద్, తెలంగాణ-505526. 2) నాయిని రవితేజ, తండ్రి: నాయిని శ్రీనివాస్, ఫ్లాట్ నెం.312, మూడో అంతస్తు, హై-రైజ్ ప్యారడైజ్,బాచుపల్లి గ్రామం మరియు మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా-500090. 3)నాయిని రవితేజ, తండ్రి: నాయిని శ్రీనివాస్,ఎంటర్‌ప్రైజ్ సొల్యూషన్స్ ప్రయివేట్ లిమిటెడ్, లెవల్-7, బిల్డింగ్ 2ఎ, మ్యాక్సిమస్ టవర్స్, మైండ్‌స్పేస్ కాంప్లెక్స్, హైటెక్ సిటీ, హైదరాబాద్-500081. హామీదారుడు: శ్రీ రవి శంకర్, తండ్రి: వెంకట సాయిలు, ఇంటి నెం.1-4-363/1, రోడ్ నెం.07, న్యూ మారుతీ నగర్, కొత్తపేట్, హైదరాబాద్-500035.	బకాయి ఉన్న మొత్తం రూ.45,46,684/- డిమాండ్ నోటీసు తేది:06-02-2024	తనఖాపెట్టిన ఆస్తి యొక్క షెడ్యూల్: ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.312, మూడో అంతస్తు, "హైరైజ్ ప్యారడైజ్" ప్లాట్ నెంబర్లు 4,5,6,7,8,9,10,11,12&13, సర్వే నెంబర్లు 13/ఎ,14/ఎ& 33, బాచుపల్లి గ్రామం మరియు మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా మరియు హద్దులు: ఉత్తరం:ఓపెన్ టు స్కై& మెట్లు, దక్షిణం: ఓపెన్ టు డక్ట్, తూర్పు: కారిడార్, పడమర:ఓపెన్ టు డక్ట్.	29-01-2024
2	రుణగ్రహీతలు: 1)శ్రీ పుల్లయ్య గారి వినోద్ రెడ్డి,తండ్రి: పుల్లయ్య గారి వెంకట్ రెడ్డి, ఇంటి నెం.7-6, రామ్ మందిర్ రోడ్డు, పటాన్‌చెరు, హైదరాబాద్-502300. 2) శ్రీమతి పుల్లయ్య గారి కావ్య, భర్త: పుల్లయ్య గారి వినోద్ రెడ్డి,ఇంటి నెం.7-6, రామ్ మందిర్ రోడ్డు, పటాన్‌చెరు, హైదరాబాద్-502300.3) శ్రీ పుల్లయ్య గారి వినోద్ రెడ్డి, తండ్రి: పుల్లయ్య గారి వెంకట్ రెడ్డి, బిల్డింగ్ మెటీరియల్ సప్లయర్స్, ఇంటి నెం.7-6, రామ్ మందిర్ రోడ్డు, పటాన్‌చెరు, హైదరాబాద్-502300. హామీదారుడు: శ్రీ ఎం.ఎస్ ప్రసాద్ రావు, తండ్రి: రావు బాలాజీ, ఇంటి నెం.2-129/ఎ, రాఘవేంద్ర నగర్, పటాన్‌చెరు, సంగారెడ్డి జిల్లా-502330.	బకాయి ఉన్న మొత్తం రూ.11,08,979/- డిమాండ్ నోటీసు తేది:06-02-2024	తనఖాపెట్టిన ఆస్తి యొక్క షెడ్యూల్: ఆస్తికి సంబంధించి ఇంటి నెం.7-6, విస్తీర్ణం 26చ.గ. షెడ్యూల్ ప్లాన్‌లో అనెక్స్ చేయబడిన విధంగా, గోశమ్మ బస్తీ, పటాన్‌చెరు గ్రామం మరియు మండలం, మెదక్ జిల్లా, సిటీ మున్సిపాలిటీ పరిధి, పటాన్‌చెరు, మెదక్ జడ్పి, సంగారెడ్డి, రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ : సంగారెడ్డి, మెదక్, సంగారెడ్డి మరియు హద్దులు: ప్లాట్ నెం.204 యొక్క హద్దులు: ఉత్తరం:ప్రకాష్ యొక్క ఇంటి నెం.6-336 యొక్క నివాసం, జీపి రోడ్డు, దక్షిణం:పొరుగువారి నివాసం, తూర్పు:ఇంటి నెం.7-6 యొక్క భాగం, పడమర:వెంకటేశ్వర రావు యొక్క నివాసం.	29-01-2024

బకాయి ఉన్న కాంట్రాక్చువల్ వడ్డీ రేటుతో పాటుగా చెల్లించాల్సినవి చెల్లింపు తేదీ నాటికి పేర్కొనబడినవి: ఇందుమూలంగా తమరికి తెలియజేయునది ఏమనగా ఈ నోటీసు ప్రకటన తేదీ నుంచి 60రోజుల్లో వడ్డీతో పాటుగా చెల్లించాల్సి ఉంటుంది, దీనితో పాటుగా సర్ఫేసి యాక్ట్‌లోని నిబంధనల ప్రకారం పైన పేర్కొన్న సెక్యూరిటీలను ఎన్‌ఫోర్స్ చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టబడును. ఇంకనూ, రుణగ్రహీతలు/హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13(8) ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి విడిపించుకునేందుకు లభ్యమయ్యే కాలపరిమితి, తదితరమైన వివరాలను పొందవచ్చును.

తేది:06-02-2024, ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి, క్యాన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

బహిరంగ ప్రకటన- ఆస్తుల యొక్క వేలం మరియు విక్రయం

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల యొక్క అమ్మకపు ప్రకటన జారీ చేయబడింది.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు దీనితో పాటుగా చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్,2002లోని రూల్ 8(6)ప్రకారం స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం సేల్ నోటీసు జారీ చేయబడినది. ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా రుణగ్రహీతలకు, హామీదారులకు తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటార్ వద్ద ఛార్జ్ చేయబడినవి/తనఖాపెట్టబడినవి. సదరు స్థిరాస్తులను సర్ఫేసి యాక్ట్, 2002లోని నిబంధనలకు అనుగుణంగా సెక్యూర్డ్ క్రెడిటార్ వారు లాంఛనప్రాయంగా తమ స్వాధీనంలోకి తీసుకోవడం జరిగింది. ఆర్సిల్ వారు బ్యాంక్స్/ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ వారు వారు దిగువ పైర్కొన్న ఫైనాన్షియల్ అస్సెట్స్‌ను సెక్యూర్డ్ క్రెడిటార్ వద్ద నుంచి పొందారు. సదరు ఆస్తులను "ఎక్కడ ఎలా ఉందో అలాగే" "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ఏదైతో ఎలా ఉందో అలాగే" ప్రాతిపదికన దిగువ పేర్కొన్న వివరాలకు అనుగుణంగా విక్రయించబడును. దీనికి సంబంధించిన షెడ్యూల్ దిగువ చూపబడింది.

క్ర. సం.	లోన్ అకౌంట్ నెంబర్/ బ్యాంక్ పేరు	ఒరిజినల్ రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారుడు పేరు	ట్రస్ట్ పేరు	ఆస్తి యొక్క రకం/సైజ్	తేది:02-02-2024 నాటికి బకాయి ఉన్న మొత్తం	ధరావత్తు (ఇఎండి) (10శాతం)	రిజర్వ్ ధర (రూ.)	తనిఖీ తేది	వేలం తేదీ & సమయం	స్వాధీనతా రకం
1.	H400HHL0227745 & H400HLT0237166/ బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్	శ్రీ గోగుల వీర వెంకట కృష్ణ	ఆర్సిల్-రిటైల్ లోన్ పోర్ట్‌ఫోలియో-042-ఇ-ట్రస్ట్ ("ఆర్సిల్")	స్థలం: ఎస్.ఎ. నిర్మాణం/ఫ్లాట్: 1110 చ.అ. (ఫ్రీహోల్డ్)	Rs. 42,39,858.35	Rs. 3,96,200/-	Rs. 39,62,000/-	16,ఫిబ్రవరి, 2024 & 6, మార్చి, 2024	12, మార్చి, 2024 గం.1-00నుంచి మ.గం.1-30 వరకు	లాంఛన ప్రాయంగా స్వాధీనం

సెక్యూర్డ్ ఆస్తి చిరునామా: ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.102, మొదటి అంతస్తు, నిర్మిత విస్తీర్ణం 1110 చ.అ. (కామన్ ఏరియాతో పాటుగా) మరియు కారు పార్కింగ్ ఏరియా 80చ.అ. రెండింటిని కలుపుకొని అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 24.0చ.గ. మొత్తం విస్తీర్ణం557.0చ.గ. భవనం యొక్క కాంప్లెక్స్ "కంఫోర్ట్ ప్లాటినమ్" ప్లాట్ నెం.1&2, సర్వే నెం.184(పి). 185(పి), 186, 188& 189, నిజాంపేట్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ, కుతుబుల్లాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా మరియు హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: లిఫ్టు& ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై.

క్ర. సం.	లోన్ అకౌంట్ నెంబర్/ బ్యాంక్ పేరు	ఒరిజినల్ రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారుడు పేరు	ట్రస్ట్ పేరు	ఆస్తి యొక్క రకం/సైజ్	తేది:02-02-2024 నాటికి బకాయి ఉన్న మొత్తం	ధరావత్తు (ఇఎండి) (10శాతం)	రిజర్వ్ ధర (రూ.)	తనిఖీ తేది	వేలం తేదీ & సమయం	స్వాధీనతా రకం
2.	H400HHL0243663 & H400HLT0253244/ బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్	శ్రీమతి కటకమ్ రవలికా	ఆర్సిల్-రిటైల్ లోన్ పోర్ట్‌ఫోలియో-042-ఇ-ట్రస్ట్ ("ఆర్సిల్")	స్థలం: ఎస్.ఎ. నిర్మాణం/ఫ్లాట్: 1120 చ.అ. (ఫ్రీహోల్డ్)	Rs. 39,62,418.80	Rs. 3,80,800/-	Rs. 38,08,000/-	16,ఫిబ్రవరి, 2024 & 6, మార్చి, 2024	12, మార్చి, 2024 గం.12-00నుంచి మ.గం.12-30 వరకు	లాంఛన ప్రాయంగా స్వాధీనం

సెక్యూర్డ్ ఆస్తి చిరునామా: ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.101, మొదటి అంతస్తు, సాయి అవెన్యూ అపార్ట్‌మెంట్స్, నిర్మిత విస్తీర్ణం 1120చ.అ. (కామన్ ఏరియాతో కలుపుకొని) అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణం 22చ.గ. మొత్తం స్థలం విస్తీర్ణం 1050 చ.గ. ప్లాట్ నెంబర్లు 26భాగం, 27 నుంచి 31, సర్వే నెం.99& 100 పార్ట్, నిజాంపేట్ గ్రామం& గ్రామ పంచాయతీ, బాచుపల్లి మండలం, మల్కాజిగిరి-మేడ్చల్ జిల్లా మరియు హద్దులు: తూర్పు: కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై.

వేలం నిర్వహణకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం:

1	వేలం తేది:	దిగువ నిర్దేశించిన విధంగా	5	ఇఎండి సమర్పణకు చివరి తేదీ:	వేలం కంటే ఒక రోజు ముందుగా 3గంటల
2	బిడ్స్ సమర్పణకు ప్రదేశం మరియు వేలం నిర్వహించే ప్రదేశం :	ప్లాట్ నెం.207, రెండో అంతస్తు, భావన టవర్స్, ఎస్‌డి రోడ్డు, సికింద్రాబాద్-03, టెలిఫోన్: 040-66028015. బిడ్స్ ఆన్‌లైన్ ద్వారా సమర్పించాలి/బ్రాంచ్ లొకాలిటీలోని పరిస్థితుల దృష్ట్యా వ్యక్తిగతంగా సమర్పించాలి. ఇ-మెయిల్ ఐడి: naidu.prabhakar@arcil.co.in ,b.upender@arcil.co.in, shailesh.gaikwad@arcil.co.in & mahesh.bangera@arcil.co.in	6	ఆర్సిల్-రిటైల్ లోన్ పోర్ట్‌ఫోలియో-042-ఇ-ట్రస్ట్ ("ఆర్సిల్")వద్ద అనిన రకాల చెల్లింపులు ఇఎండి డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించాలి:	హైదరాబాద్
3	వేలం యొక్క వెబ్‌సైట్:	www.arcil.co.in	7	ఆర్సిల్-రిటైల్ లోన్ పోర్ట్‌ఫోలియో-042-ఇ-ట్రస్ట్ ("ఆర్సిల్") వద్ద డిమాండ్ డ్రాఫ్ట్ చెల్లించాల్సిన పేరు:	ట్రస్ట్ కాలమ్ వద్ద చూపబడిన పేరు
4	సంప్రదించాల్సిన వ్యక్తి యొక్క ఫోన్ నెంబర్లు:	శ్రీప్రభాకర్ నాయుడు-9642490456, శ్రీ బి.ఉపేందర్-9642495111, శ్రీ శైలేష్ గైక్వాడ్-9867929121& శ్రీ మహేష్ బంగేరా- 9004173256.	8	తనిఖీ సమయం:	గం.10-00 నుంచి గం.5-00 వరకు

బిడ్స్, వారి యొక్క స్వీయంగా, ఆన్‌లైన్ పార్టిసిపేషన్ ద్వారా నిర్దేశిత ఫామ్‌లో దరఖాస్తును సమర్పించాలి మరియు దీనితో పాటుగా ఆఫర్/టెండర్ డాక్యుమెంట్‌ను పైన సమర్పించిన వెబ్‌సైట్ చిరునామా వద్ద అందుబాటులో ఉంటుంది. ఆన్‌లైన్& బిడ్డింగ్ అప్లికేషన్ యొక్క వెబ్‌సైట్ వద్ద పైన పేర్కొన్న విధంగా అందుబాటులో ఉంటుంది మరియు ఇన్వెస్టర్ టెండర్ డాక్యుమెంట్‌లోని షరతులు మరియు నిబంధనలకు అనుగుణంగా పేర్కొనబడినవి. టెండర్ డాక్యుమెంట్ మరియు వేలం యొక్క షరతులు& నిబంధనలు మా యొక్క వెబ్‌సైట్ www.arcil.co.in వద్ద నుంచి పొందవచ్చును లేదా పైన పేర్కొన్న విధంగా ఆర్సిల్ యొక్క బ్రాంచ్ వద్ద నుంచి కూడా పొందవచ్చును. బిడ్ డాక్యుమెంట్‌లోని షరతులు మరియు నిబంధనలకు అనుగుణంగా విక్రయం నిర్వహించబడుతుందని గమనించగలరు. ప్రకటనలో పేర్కొన్న షరతులు మరియు నిబంధనలకు అనుగుణంగా విక్రయం నిర్వహించబడుతుందని కచ్చితంగా పేర్కొనబడింది మరియు నిర్దేశిత బిడ్/టెండర్ డాక్యుమెంట్ ప్రకారం నిర్వహించబడును. అధీకృత అధికారి వారు ఎలాంటి కారణం చూపకుండా ఏదైనా లేదా అన్ని రకాల బిడ్స్ తిరస్కరించే అధికారం కల్పిస్తున్నారు. సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్,2002లోని రూల్ 8 మరియు 9 ప్రకారం జారీ చేయబడిన ప్రకటనను ఈ నోటీసుగా భావించాల్సి ఉంటుంది.

ప్రదేశం: తెలంగాణ& ఆంధ్రప్రదేశ్
తేది:07-02-2024

సం/- అధీకృత అధికారి, అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్

అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్ CIN: U65999MH2002PLC134884 www.arcil.co.in

Arcil
రిజిస్టర్డ్ కార్యాలయం: ద రూబి, 10వ అంతస్తు, 29, సేనాపతి బాపత్ మార్గ్, దాదర్ (వెస్ట్), ముంబయి-400 028, టెలిఫోన్: +91 2266581300, www.arcil.co.in
బ్రాంచ్ చిరునామా: ప్లాట్ నెం.207, రెండో అంతస్తు, భువనా టవర్స్, ఎస్.డి. రోడ్డు, సికింద్రాబాద్-03, టెలిఫోన్: 040-66028014.

Geekay Wires Limited

(KANDOI GROUP)

Regd. Office: 11-70/5, G.P. Complex, Balanagar, Hyderabad - 500 018, Telangana
Tel: +91-40-23778090; Fax: +91-40-2377 8091 Email: geekaywires@gmail.com
Website: www.geekaywires.com CIN: L63000TG1989PLC010271

31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31/12/2023	ముగిసిన త్రైమాసికం 30/09/2023	ముగిసిన త్రైమాసికం 31/12/2022	ముగిసిన తొమ్మిది నెలలకు 31/12/2023	ముగిసిన తొమ్మిది నెలలకు 31/12/2022	ముగిసిన గత సంవత్సరం 31/03/2023
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	11,417.03	11,657.27	10,815.90	33,204.53	30,614.03	42,0.34.64
2	కాలవ్యవధి కొరకు నికరలాభం/(నష్టం) (పన్ను,మినహాయింపుగల మరియు/ లేదాఅసాధారణ ఐటెంలకు ముందు)	1,476.66	1,393.93	1,168.35	4,051.97	1,998.54	3,770.86
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల& /లేదా అసాధారణ ఐటెంల తరువాత)	1,476.66	1,393.93	870.27	4,051.97	1,700.45	3,472.78
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల& /లేదా అసాధారణ ఐటెంల తరువాత)	1,046.84	987.29	615.86	2,866.27	1,197.50	2,442.91
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	1,046.84	987.29	615.86	2,866.27	1,197.50	2,442.91
6	ఈక్విటీ వాటా మూలధనం	1,045.20	1,045.20	1,045.20	1,045.20	1,045.20	1,045.20
7	రిజర్వులు (బ్యాలెన్స్ షీటులో చూపినట్లుగా రివ్యాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి)	8,433.60	7,386.76	4,604.12	8,433.60	2,986.81	6,317.57
8	వాటా ఒక్కింటికి రాబడులు (రూ.10/-చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) 1. బేసిక్	2.00	1.89	1.18	5.48	2.29	4.67
	2. డైల్యూటెడ్	2.00	1.89	1.18	5.48	2.29	4.67

1) కంపెనీస్ (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్) రూల్స్, 2015తోసహా చదవగల కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 133 క్రింద గుర్తించిన ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్ ("ఐఎన్‌డి ఏఎస్") ప్రకారం పై పేర్కొన్న ఫలితాలు సిద్ధం చేయబడినవి.
2) పై ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 06 ఫిబ్రవరి, 2024న నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి మరియు సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేయబడిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్(ల) వెబ్‌సైట్స్ మరియు కంపెనీ వెబ్‌సైట్: www.geekaywires.com పై అందుబాటులో ఉంటాయి.
3) గత సంవత్సరాలు/ కాలవ్యవధితో వాటికి పోల్చుటకు వీలుగా అవసరమైనచోట రీగ్రూప్/ రీఅరెంజ్ మరియు రీకాస్ట్ చేయబడినవి.

For Geekay Wires Limited
సం/-
ఘన్‌శ్యాం దాస్
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్
DIN : 01539152

ప్రదేశం: హైదరాబాద్
తేది: 06-021-2024

సచివాలయం నిర్మాణ ఖర్చెంత...?

- వివాదాస్పదమవుతున్న వ్యయం
- ఐటీ, ఆర్‌అండ్‌బీ మధ్య చర్చోపచర్చలు
- అవినీతి,అక్రమాలు జరిగాయంటున్న రాజకీయ పక్షాలు
- రూ.50 కోట్ల పనులు పెండింగ్

తెలంగాణ పరిపాలనా సౌధం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నూతన సచివాలయం నిర్మాణం వివాదాస్పదమవుతున్నది. ఆ భవనానికి అయిన ఖర్చు విషయంలో మళ్లీ చర్చోపచర్చలు చోటుచేసుకుంటున్నాయి. అనుమానాలకు తావిస్తున్నాయి. ఈ భారీ నిర్మాణానికి అయిన ఖర్చెంత అంటే ఇతమిద్దంగా ఇంత అని చెప్పలేని పరిస్థితి ఇప్పుడు అధికారవర్గాల్లో కనిపిస్తున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఈ ప్రతిష్టాత్మక భవనానికి చేసిన వ్యయం విషయంలో అవినీతి, అక్రమాలు జరిగాయనే ఆరోపణలు గతంలోనే ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పుడివి మరింత బలపడుతున్నాయి



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కొత్త సెక్రెటేరియట్ టెండర్లతో సంబంధం లేకుండా కొన్ని పనులు చేశారనే విమర్శలు తాజాగా వస్తున్నాయి. సాధారణంగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అధికార పక్షానికి, ప్రతిపక్షానికి మధ్య భిన్నాభిప్రాయాలు ఉండటం, అరోపణలు, విమర్శలు చేసుకోవడం సహజమే.

అయితే ఈ సచివాలయం నిర్మాణంలో జరిగిన కొన్ని పనులకు అసలు టెండర్లే పిలవక పోవడం పాత సర్కారులోని ఉన్నతాధికారులపై అనుమానాలకు ఆస్కారం ఇస్తోంది. ప్రధానంగా ఐటీకి సంబంధమైన పనుల విషయంలో వ్యక్తిగత నిర్ణయాలు తీసుకుని అమలుచేశారనే అరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సచివాలయం సెక్యూరిటీతోపాటు అంతర్గతంగా అవసరమైన ఎలక్ట్రానిక్, కంప్యూటర్ సంబంధమైన నెట్‌వర్కింగ్ పరికరాలు, సాఫ్ట్‌వేర్, ఇతరాలకు దాదాపు రూ. 300 కోట్లు ఖర్చు చేశారు. నిజానికి ఇది రూ. 50 కోట్ల లోపే ఉంటుందని సమాచారం. బీఆర్ఎస్ ప్రభుత్వంలో హవా నడిపిన ఆ అఖిల భారత సర్వీస్ అధికారి ఈవిషయంలో చొరవ చూపి పరికరాలను కొనుగోలు చేశారని బహిరంగంగానే కొందర రాజకీయ నేతలు విమర్శలు చేస్తున్నారు.

నిజానికి ఆ భవనానికి తొలుత వ్యయం రూ.550 కోట్లుగా డీపీఆర్‌లో పేర్కొన్నారు. అందులో జీఎస్టీ మొత్తం కూడా ఉన్నట్టు అప్పట్లో ఆర్‌అండ్‌బీ అధికారులు సెలవిచ్చారు. ఆ తర్వాత రూ. 611 కోట్లకు అంచనాలు పెంచారు. శంకుస్థాపన చేసిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు భవనానికి సంబంధించి పలు అంశాల్లో సలహాలు, సూచనలు ఇస్తూ ముందుకు పోయారు. సచవాలయ భవనం ప్లాన్ అనేక మార్పులు, చేర్పులకు గురైంది. అప్పటి ముఖ్యమంత్రి, మంత్రులు సలహాలు, సూచనలు వర్కింగ్ ఏజెన్సీ పాటించాల్సి వచ్చింది. చెన్నయ్‌కు చెందిన పొన్ను, ఆస్కార్ అర్కిటెక్స్ కంపెనీ సచివాలయాన్ని డిజైన్ చేసింది.షాపూర్జీ-పల్లోంజీ సంస్థ నిర్మించింది. తొలుత 2022 , అక్టోబర్ దసరా పండుగ రోజున సచివాలయాన్ని ప్రారంభించాలని అనుకున్నారు. అయితే నిర్మాణం ఆలస్యం కావడంతో గత ఏడాది ఏప్రిల్ 30 ప్రారంభించారు. మే 30 నుంచి సచివాలయం అధికారికంగా విధుల్లోకి వచ్చింది.

డీపీఆర్‌లో చేర్చని ప్రార్ధన మందిరాలు

సచివాలయం చుట్టుతా నిర్మించిన దేవాలయం, మసీదు, చర్చీ ఖర్చు కూడా తొలుత డీపీఆర్‌లో చేర్చలేదని ఆర్‌అండ్‌బీ చెబుతున్నది. కొత్తగా రోడ్లు సైతం చివరలో వేయాల్సి వచ్చిందనీ, దీంతో సచివాలయం భవన నిర్మాణం ఖర్చు తడిసిమోపెడైందని సమాచారం.

ఐటీ ఖర్చును ఆర్‌అండ్‌బీ బడ్జెట్‌లోనే చూపించాలని ఆ శాఖ కోరినా సంబంధిత అధికారులు తిరస్కరించారని తెలిసింది. ఈనేపథ్యంలో మొత్తం ఖర్చు రూ.1440 కోట్ల దాకా అయినట్టేనని అధికారులు అంటున్నారు. ఇదిలావుండగా సచివాలయంలో ఇప్పటికీ చేయాల్సి పనులు ఇంకా ఉన్నాయి. ఇప్పుడు కూడా జరుగుతున్నాయి. దాదాపు రూ. 50 కోట్ల మేర పనులు ఇంకా పెండింగ్‌లో ఉండటం గమనార్హం.

తడిసి మోపెడు..

చివరకు మొత్తం భవన నిర్మాణం పూర్తయ్యేనాటికి ఖర్చు రూ.1140 కోట్లకు చేరినట్టు రోడ్లు, భవనాల శాఖ అధికారులు అంటున్నారు. ఇందులో రూ.100 కోట్లు ఫర్నీచర్‌కే ఖర్చు చేయడం గమనార్హం. అలాగే జీఎస్టీ మొత్తం రూ. 100 నుంచి రూ. 150 కోట్లు ఉందని చెబుతున్నారు. కీలకమైన నెట్‌వర్కింగ్ ఖర్చు మాత్రం రూ.300 కోట్లు అయినట్టు తెలిసింది. ఈ నిధులు ఎలాంటి టెండర్లు లేకుండా ఖర్చుపెట్టారు. సచివాలయం ప్రారంభానికి అప్పటి ప్రభుత్వం తొందరపడిందనీ, పనులు పూర్తికాకముందే చేసిందనే వ్యాఖ్యానాలు అప్పట్లోనే వచ్చాయి. టెండర్లు పిలిచే సమయం లేకపోవడంతో కంపెనీల నుంచి నేరుగా కంప్యూటర్లు, ఇతర పరికరాలు కొనాల్సి వచ్చిందని ఐటీ శాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఈ వ్యవహారంలో అవీనితి జరిగిందని రాజకీయపార్టీలు ఆరోపిస్తున్నాయి.

ఉత్తమ పార్లమెంటేరియన్‌గా సీపీఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్

నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

ఉత్తమ తొలి పార్లమెంటేరియన్‌గా సీపీఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్ ఎంపికయ్యారు. విశిష్ట లోక్‌మత్ పార్లమెంటరీ అవార్డు 2023ను జాన్ బ్రిట్టాస్ అందుకున్నారు. మంగళవారం నాడిక్కడ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో రాజకీయ రంగానికి చెందిన ప్రముఖుల సమక్షంలో నిర్వహించిన ఒక ముఖ్యమైన వేడుకలో కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, సహాయ మంత్రి రాందాస్ అథవాలే సమక్షంలో జాన్ బ్రిట్టాస్‌కు అవార్డును అందజేశారు. లోక్‌సభలో అత్యుత్తమ కృషికి లోక్‌మత్ అవార్డును ఎంపీ శశిథరూర్ అందుకున్నారు. లోక్‌సభ ఎంపీలు డానిష్ అలీ, మేనకా గాంధీ, హర్‌సిమ్రత్ కౌర్, రాజ్యసభ ఎంపీలు రాం గోపాల్ యాదవ్, సస్మిత్ పాత్ర, సరోజ్ పాండే కూడా లోక్‌మత్ అవార్డులను అందుకున్నారు. పార్లమెంట్‌లో అత్యుత్తమ ప్రదర్శన ఆధారంగా ఈ అవార్డు లభించింది. జ్యూరీ ప్రెసిడెంట్, కేంద్ర మాజీ మంత్రి ప్రఫుల్ పటేల్, లోక్‌మత్ మీడియా గ్రూప్ చైర్మన్ విజయ్ దర్డా తదితర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.జ్యూరీ ప్రెసిడెంట్, కేంద్ర మాజీ మంత్రి ప్రఫుల్ పటేల్ జాన్ బ్రిట్టాస్‌ను ప్రశంసించారు. రాజ్యసభలో ప్రశ్నలు, ప్రైవేట్ బిల్లులు, చర్చల్లో పాల్గొనడం మొదలైన వాటితో సహా పార్లమెంటరీ కార్యక్రమాల్లో ప్రావీణ్యం వల్లనే ఈ అవార్డును ఆయనకు ప్రదానం చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, లాల్ కృష్ణ అద్వానీ, మురళీ మనోహర్ జోషి, శరద్ పవార్, ములాయం సింగ్ యాదవ్, శరద్ యాదవ్, సీతారాం ఏచూరి, జయా బచ్చన్, సుప్రియా సూలే, ఎన్షికాంత్ దూబే, హేమా మాలిని మరియు భారతీ పవార్ వంటి సీనియర్ నాయకులు గత సంవత్సరాల్లో లోక్‌మత్ అవార్డును అందుకున్నారు. గతేడాది అవార్డు హైదరాబాద్‌కు చెందిన అసదుద్దీన్ ఓవైసీకి దక్కింది.

ప్రజాక్షేత్రంలోకి కేసీఆర్

- మూణ్నెళ్ల తర్వాత తెలంగాణ భవన్‌లో అడుగు పెట్టిన బీఆర్ఎస్ బాస్
- లోక్‌సభ ఎన్నికలే లక్ష్యంగా వ్యూహాలు
- కేఆర్ఎంబీతో ప్రజల మద్ధతు కూడగట్టుకునేందుకు ప్రయత్నం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎట్టకేలకు ప్రజాక్షేత్రంలోకి వచ్చారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నవంబర్‌లో తెలంగాణ భవన్‌లో సమావేశం నిర్వహించిన అనంతరం ఇప్పుడు మూణ్నెళ్ల తర్వాత మళ్లీ ఆయన ఆ కార్యాలయంలో అడుగు పెట్టారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడం, అనంతరం ఆయన తుంటి విరగడం, శస్త్రచికిత్స నిర్వహించటం తదితర పరిణామాల నేపథ్యంలో ఆయన ఇప్పటి వరకు ఇంటికే పరిమితమయ్యారు. పార్లమెంటు ఎన్నికలు దగ్గర పడుతుండటంతో కార్యకర్తల్లో మనోధైర్యాన్ని నింపేందుకు ఓపిక చేసుకుని మంగళవారం ఆయన తెలంగాణ భవన్‌లో అడుగుపెట్టారు. ఈ సందర్భంగా అక్కడ పెద్ద సంఖ్యలో గుమిగూడిన కార్యకర్తలు, నాయకులు కేసీఆర్‌కు ఘన స్వాగతం పలికారు. కేసీఆర్ జిందాబాద్, బీఆర్ఎస్ జిందాబాద్ అంటూ వారు పెద్దపెట్టున నినాదాలిచ్చారు. మహిళా కార్యకర్తలు ఆయనకు హారతులిచ్చి స్వాగతం పలికారు. అనంతరం గులాబీ బాస్ కేఆర్ఎంబీపై కీలక సమావేశాన్ని నిర్వహించారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్, మహబూబ్ నగర్ జిల్లాల్లో కారు పార్టీ ఘోరంగా ఓటమి పాలైంది. ఖమ్మంలో 10 స్థానాలకుగానూ కేవలం ఒకే ఒక్క స్థానంలో ఆ పార్టీ గెలిచింది. నల్లగొండలో 12 స్థానాలకుగానూ కేవలం సూర్యాపేటతోనే సరిపెట్టుకుంది. మహబూబ్ నగర్‌లో 14 స్థానాలుంటే 12 స్థానాల్లో ఓడిపోయింది. వరంగల్‌లో కూడా కేవలం 2 స్థానాలకే బీఆర్ఎస్ పరిమితమైంది. ఈ ఫలితాలు మొత్తం గవర్నమెంటునే తారుమారు చేశాయి. ఈ నేపథ్యంలో ఆయా జిల్లాలపై మరోసారి పట్టు సాధించేందుకు వీలుగా కేఆర్ఎంబీ అంశాన్ని కేసీఆర్ తెరపైకి తెచ్చారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అంశంపైన్నే మంగళవారం కీలకమైన భేటీ నిర్వహించి, నల్లగొండలో బహిరంగసభకు రూపకల్పన చేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించినట్టు తెలిసింది. రేవంత్‌వి పిల్ల చేష్టలంటూ బీఆర్ఎస్ అధినేత ఎద్దేవా చేశారు. తనను, బీఆర్ఎస్‌ను ఆయన ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారనీ, ఈ విమర్శలను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గులాబీ పార్టీని టచ్ చేయటం రేవంత్ వల్ల కాదంటూ కారు సారు ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో హేమాహేమీలను ఎదుర్కొన్న చరిత్ర బీఆర్ఎస్ సొంతమని గుర్తు చేశారు. అలాంటిది రేవంత్ వల్ల ఏమవుతుందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిపాలనపైనా, ప్రభుత్వంపైనా ఆయనకు ఎలాంటి అవగాహనా, అనుభవం లేదంటూ కొట్టి పారేశారు. అందువల్లే రాష్ట్రానికి నష్టం చేకూర్చే విధంగా కేఆర్ఎంబీ పరిధిలోకి కృష్ణా ప్రాజెక్టులు వెళ్లే విధంగా కేంద్రానికి అధికారం అప్పజెప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అంశాలన్నింటిని ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలంటూ కేసీఆర్ ఈ సందర్భంగా నాయకులకు పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం సైతం హైదరాబాద్ నందినగర్‌లో గల తన నివాసంలో కేసీఆర్ ... నల్లగొండ, ఖమ్మం, మహబూబ్ నగర్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నేతలతో విడివిడిగా సమావేశమయ్యారు.

సమన్వయకర్తలు వీరే...

కృష్ణా నదీ ప్రాజెక్టులు, నదీ జలాల హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో 13న నల్లగొండలో జరిగే బహిరంగ సభకు సమన్వయకర్తలను కేసీఆర్ ప్రకటించారు.

1.హుజూర్ నగర్ - మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్
2.దేవరకొండ - పంజాల గోపిరెడ్డి
3.నల్లగొండ - రవీందర్ సింగ్
4.తుంగతుర్తి - మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి
5. మునుగోడు - నందికంటి శ్రీధర్
6. కోదాడ - ఎమ్మెల్సీ రవీందర్ రావు
7.నకిరేకల్ - మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్
8. మిర్యాలగూడ - ఆదర్శ్ రెడ్డి, ముజీబ్
9.సూర్యాపేట - మాజీ మంత్రి జోగు రామన్న
10. నాగార్జున సాగర్ - మాజీ ఎమ్మెల్యే జాజుల సురేందర్
11.భువనగిరి - మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, జీ.వీ.రామ కృష్ణా రావు
12.ఆలేరు - మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

ఇది ముమ్మాటికీ తెలంగాణ వ్యతిరేక వైఖరే

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా వారికి వివరించారు. రైతాంగ ప్రయోజనాల కోసం చేపట్టాల్సిన కార్యాచరణపై నేతలకు దిశా నిర్దేశం చేశారు. తెలంగాణ ఉద్యమంలో సాగు, తాగునీటి హక్కులకోసం పోరాడటమే కాకుండా 'మా నీళ్లు మాకే...' అనే ప్రజా నినాదాన్ని ఎత్తుకున్నామని గుర్తు చేశారు. స్వయంపాలన ప్రారంభమైన అనతికాలంలోనే ఆ నినాదాన్ని నిజం చేసి చూపించామని తెలిపారు. కేఆర్ఎమ్‌బీ పేరుతో కృష్ణా నదీ ప్రాజక్టులపై తెలంగాణ హక్కులను కైవసం చేసుకునేందుకు కేంద్రం వేసే ఎత్తుగడలను ఎప్పటికప్పుడు తాము తిప్పికొట్టామని వివరించారు. అనేక ఒత్తిళ్లను తట్టుకుంటూ పదేండ్లపాటు నీటి వాటాలను కాపాడేందుకు కృషి చేశామని చెప్పారు,. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అవగాహన రాహిత్యంతో తీసుకున్న నిర్ణయం వల్ల భవిష్యత్తులో ప్రాజెక్టుల కట్టల మీదికి కూడా పోలేని పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేఆర్ఎమ్‌బీ పరిధిలోకి ప్రాజెక్టులు వెళితే హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, నల్గొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల ప్రజలకు సాగు, తాగునీరు అందక తిరిగి కరువుకోరల్లో చిక్కుకునే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా మద్దతుతో ఇలాంటి చర్యలను తిప్పికొడతామని హెచ్చరించారు. సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీష్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాసయాదవ్, మల్లారెడ్డి, పువ్వాడ అజయకుమార్, సత్యవతి రాథోడ్‌తోపాటు ఆయా జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కాంగ్రెసోళ్లు ఢిల్లీకి సూట్‌కేసులు మోస్తున్నరు

- ఎన్నికల ఫండ్ కోసం రియల్టర్లు , వ్యాపారులకు బెదిరింపులు
- మోడీ ముందు డబ్బులు పనిచేయవ్
- క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయండి : కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర కాంగ్రెస్ నేతలు ఎన్నికల ఫండ్ కోసం రియల్టర్లు, వ్యాపారులను బెదిరించి వసూలు చేసిన డబ్బులతో సూట్‌కేసులను తీసుకుని ఢిల్లీకి చేరవేస్తున్నారనీ, అందుకే తరుచూ హైదరాబాద్ టూ ఢిల్లీ తిరుగుతున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ఆరోపించారు. గ్రామాల్లో ఏ పార్టీతోనూ సంబంధం లేని వారే ఎక్కువ ఉన్నారనీ, వారిని బీజేపీ వైపు ఆకర్షితులయ్యేలా ప్రణాళికలు వేసుకుని ముందుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గావ్ చలో కార్యక్రమంలో భాగంగా మంగళవారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం అమీర్‌పేటలో ఆయన పర్యటించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఆ తర్వాత బూత్ ఇన్‌చార్జులు, మహిళాల సంఘాల సభ్యులు, దళితులు, రైతులు, యువకులు, క్రీడాకారులు, అయ్యప్ప, శివ భక్తులు, ఉద్యోగులు, గ్రామ ప్రముఖులతో వేర్వేరుగా భేటీ అయ్యారు. అందులో బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నర్సింహారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్, సర్పంచి శ్రీశైలంగౌడ్, తదితరులు పాల్గొన్నారు. బూత్ ఇన్‌చార్జులు, మహిళా సంఘాల సభ్యుల సమావేశాల్లో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. పదేండ్ల మోడీ ప్రభుత్వ హయాంలో నిత్యావసర ధరలు పెరగకుండా స్థిరంగా ఉన్నాయనీ, ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయని చెప్పారు. 82 కోట్ల మంది పేదలకు ఉచితంగా బియ్యం ఇస్తున్న ఘనత మోడీదేనని కొనియాడారు. ఒక్క నిరసన కార్యక్రమం కూడా లేకుండా, ప్రతిపక్షాలు నోరెత్తకుండా మోడీ పాలన కొనసాగుతున్నదని చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి 2014 వరకు దేశంలో 2,400 కిలోమీటర్ల జాతీయ రహదారులను వేయిస్తే..పదేండ్ల మోడీ పాలనలో 5 వేల కిలోమీటర్లకుపైగా జాతీయ రహదారులను వేయించామని తెలిపారు. దేశం అభివృద్ధి కావాలంటే కనెక్టివిటీ ముఖ్యమనీ, అందుకే రైలు, రోడ్డు, విమానయాన, జల రవాణాను పెంచుతున్నామన్నారు. గ్రామంలో ఓటర్లను చేరువకావడానికి బీజేపీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా వ్యాట్సాప్ గ్రూప్‌లను ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వ పథకాలను, మోడీ ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలను వాటిలో ప్రచారం చేయాలని సూచించారు. అన్నిపార్టీల కార్యకర్తలు బీజేపీ వైపు ఆకర్షితులయ్యేలా ప్రణాళికలు వేసుకోవాలని ఆదేశించారు. ప్రతి పార్లమెంటరీ నియోజకవర్గంలోనూ 51 శాతం ఓట్లే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆరు గ్యారెంటీల అమలుపైనా, రైతుబంధు, రుణమాఫీపైనా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రజల్లోకి వెళ్లాలన్నారు. బూత్‌ల వారీగా పార్టీ బలోపేతం కోసం పలు సూచనలు చేశారు.

యుద్ధప్రాతిపదికన రేషన్‌కార్డులివ్వాలి: కిషన్‌రెడ్డి

రేషన్‌కార్డుల్లేకుండా ప్రజలు ఇబ్బంది పడుతున్నారనీ, యుద్ధప్రాతిపదికన కొత్త వాటిని ఇవ్వాలని జి.కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా అమీర్‌పేటలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా ఆరు గ్యారంటీల హామీలు గారడీగా మారాయని విమర్శించారు. అప్పులు తీసుకుని ముందుకెళ్లేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం యోచిస్తున్నదనీ, దీని వల్ల రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఆర్థిక వనరులను సమకూర్చుకునే విషయంలో రేవంత్ ప్రభుత్వానికి స్పష్టత లేదని విమర్శించారు. ఖమ్మం లోక్‌సభస్థానంలోనూ కాంగ్రెస్‌కు చెమటలు పట్టిస్తామనీ, 17 స్థానాలు గెలవడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని చెప్పారు. హైదరాబాద్ ఎంపీ స్థానం పరిధిలో అసదుద్దీన్ ఓవైసీ ఓటమే లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు.

కాదేదీ లీకేజీకి అనర్హం..

న్యూఢిల్లీ : గత ఐదు సంవత్సరాల్లో పదిహేను రాష్ట్రాల్లో పరీక్షా పత్రాల లీకేజీలకు సంబంధించి 41 ఆధారాలను ఈ పత్రిక సంపాదించింది. ఈ లీకేజీల కారణంగా 1.4 కోట్ల మంది నిరుద్యోగులు అనేక ఇబ్బందులు పడ్డారు. వారే కాదు...వారి కుటుంబాలు, తదుపరి బ్యాచ్‌ల అభ్యర్థులు కూడా ఆర్థికంగా, మానసికంగా కుంగిపోయారు. ఇక్కడ గమనించాల్సిన విషయమేమంటే ఈ లీకేజీల్లో 'తిలా పాపం తలా పిడికెడు' అన్న చందంగా అనేక రాష్ట్రాలకు సంబంధం ఉంది. ఉదాహరణకు రాజస్థాన్‌లో జరిగిన పేపర్ లీకేజీలలో కాంగ్రెస్ పెద్దల హస్తం ఉన్నదని బీజేపీ ఆరోపిస్తే తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వ పాత్రపై కాంగ్రెస్ విమర్శలు సంధించింది. అయితే రాజస్థాన్‌లో కాంగ్రెస్, తెలంగాణలో బీఆర్ఎస్ ఓటమి పాలయ్యాయి. పలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా ఈ లీకేజీలు సర్వసాధారణమయ్యాయి.

రద్దయితే అంతే సంగతులు

లీకేజీ కారణంగా పరీక్ష రద్దయిన సందర్భంలో దానిని మళ్లీ నిర్వహించేందుకు చాలా కాలం పడుతోంది. ఉదాహరణకు తెలంగాణలో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను 2022 అక్టోబర్ 16న నిర్వహించారు.

పేపర్ లీకైందని నిర్ధారణ కావడంతో పరీక్షను గత సంవత్సరం మార్చిలో రద్దు చేశారు. గత సంవత్సరం జూన్ 11న తిరిగి పరీక్ష నిర్వహించినప్పటికీ కొందరు విద్యార్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో మళ్లీ రద్దయింది. దీంతో 503 పోస్టుల కోసం పోటీ పడిన 3.8 లక్షల మంది అభ్యర్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది. స్క్రీనింగ్ పరీక్ష నిర్వహణకే ఇంత జాప్యం జరిగితే ప్రక్రియ మొత్తం పూర్తి కావడానికి ఎంత సమయం పడుతుందోనని అభ్యర్థులు వాపోతున్నారు. కనీసం 15 సందర్భాల్లో పరీక్ష రద్దయిన సంవత్సరం తర్వాత కానీ దానిని తిరిగి నిర్వహించలేదు.

గుజరాత్‌లో 2019 నవంబరులో సుమారు నాలుగు వేల క్లర్కులు, ఆఫీస్ అసిస్టెంట్ల పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన పరీక్షకు ఆరు లక్షల మంది హాజరయ్యారు. అయితే ఆ పరీక్ష రద్దయింది. రెండు సంవత్సరాలకు పైగా వేచి చూసిన తర్వాత 2022 ఏప్రిల్‌లో తిరిగి పరీక్ష నిర్వహించారు.

అసోంలో 597 ఎస్ఐ పోస్టుల భర్తీకి 2020 సెప్టెంబర్ 9న పరీక్ష జరిపారు. పరీక్ష మొదలైన కొద్ది నిమిషాలకే ప్రశ్నాపత్రం వాట్సప్‌లో చక్కర్లు కొట్టడంతో దానిని రద్దు చేశారు. ఈ పరీక్షకు 66 వేలకు పైగా అభ్యర్థులు హాజరయ్యారు. ఇలా అనేక రాష్ట్రాల్లో పరీక్ష రద్దయితే చాలు...తిరిగి నిర్వహించడానికి ఏళ్లు పూళ్లు పడుతోంది.

చట్టాలు, ఆర్డినెన్సులు ఫలితమిచ్చేనా?

పోటీ పరీక్షల నిర్వహణలో చోటుచేసుకుంటున్న అవకతవకల కారణంగా పలు కుంభకోణాలు వెలుగు చూడడంతో అనేక రాష్ట్రాలు సొంతంగా చట్టాలు రూపొందించుకుంటున్నాయి. రాజస్థాన్‌లో 2021లో ఉపాధ్యాయుల అర్హత పరీక్ష రద్దయింది. ఫలితంగా 12.67 లక్షల మంది అభ్యర్థులు నష్టపోయారు. లీకేజీతో సంబంధమున్న వంద మందిని అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఓ చట్టాన్ని తీసుకొచ్చింది. లీకేజీ వీరులకు పది సంవత్సరాల వరకూ జైలుశిక్ష, రూ.10 కోట్ల వరకూ జరిమానా విధించేలా దీనిని రూపొందించింది. ఆస్తుల జప్తుకు కూడా వీలు కల్పించింది.

అయినప్పటికీ లీకేజీల జోరు తగ్గలేదు. జార్ఖండ్, ఉత్తరాఖండ్, గుజరాత్, అసోం రాష్ట్రాలు కూడా గత సంవత్సరం చట్టాలు తీసుకొచ్చాయి. ఆర్డినెన్సులు జారీ చేశాయి.

లీకేజీలకు అడ్డుకట్ట వేసేందుకు త్వరలోనే చట్టాలు చేస్తామని మధ్యప్రదేశ్, తెలంగాణ, రాజస్థాన్, అరుణాచల్‌ప్రదేశ్, కర్నాటక ప్రభుత్వాలు హామీ ఇచ్చాయి. అయితే కేంద్రం కానీ, రాష్ట్రాలు కానీ ఆమోదించిన చట్టాలు, జారీ చేసిన ఆర్డినెన్సులు ప్రశ్నాపత్రాల లీకేజీలను ఏ మేరకు అడ్డుకోగలవో వేచి చూడాల్సిందే.

బాధ్యులపై చర్యలేవి?

తెలంగాణలో గత సంవత్సరం జనవరి, ఫిబ్రవరి నెలల్లో అకౌంట్స్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ల నియామకాలకు సంబంధించి నిర్వహించిన మూడు పరీక్షలను రద్దు చేశారు. కానీ ఇప్పటి వరకూ లీకేజీకి కారకులను అరెస్ట్ చేయలేదు.

రాష్ట్రంలోని రెండున్నర లక్షల మంది ఈ పరీక్షలు రాశారు. శాసనసభ ఎన్నికలు, ఇతర కారణాలతో పరీక్షల నిర్వహణ ఇప్పటి వరకూ సాధ్యపడలేదు. హర్యానాలో గత సంవత్సరం జనవరి 15న జరిగిన ఉద్యోగ నియామక పరీక్ష కూడా లీకేజీ అనుమానాలతో రద్దయింది. ఇప్పటి వరకూ ఈ కేసులో ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయలేదు. రద్దయిన పరీక్షను తిరిగి నిర్వహించనూ లేదు.

పరీక్ష ఏదైనా ఒకటే...

కాదేదీ లీకేజీకి అనర్హం అన్నట్లు రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లో ఉపాధ్యాయుల అర్హత పరీక్ష మొదలుకొని అసోం, రాజస్థాన్, కర్నాటక, జమ్మూకాశ్మీర్‌లో పోలీస్ నియామక పరీక్షల వరకూ... ఉత్తరాఖండ్‌లో అటవీ శాఖలో నియామకాల పరీక్ష నుండి తెలంగాణ, అరుణాచల్‌ప్రదేశ్, జమ్మూకాశ్మీర్, రాజస్థాన్‌లో ఇంజినీర్ల నియామక పరీక్ష వరకూ... అన్నీ లీకేజీలే. అసోంలో పరీక్ష ప్రారంభమైన నిమిషాల వ్యవధిలోనే ప్రశ్నాపత్రం వాట్సప్‌లో ప్రత్యక్షమైంది. రాజస్థాన్‌లో ఓ సర్కారు ఉద్యోగి ప్రభుత్వ కార్యాలయం నుండి ప్రశ్నాపత్రాన్ని దొంగిలించాడు. మధ్యప్రదేశ్‌లో పరీక్ష జరిగితే దాని నిర్వహణ బాధ్యతలు చేపట్టిన ముంబయి ప్రైవేటు కంపెనీ సర్వర్లను నిందితుడు హ్యాక్ చేశాడు. మహారాష్ట్రలో సోషల్ మీడియాలో పేపర్ లీకైందంటూ ఓ విద్యార్థి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

అనుమతి ఒకచోట.. తవ్వేది మరోచోట

ఏజెన్సీలో అక్రమ మైనింగ్..!

- జేసీబీ, టిప్పర్లు, భారీ వాహనాల వినియోగం

నవతెలంగాణ-వాజేడు

ఏజెన్సీలో ఇసుకాసురులు కోట్లు కొల్లగొడుతున్నారు.. అనుమతులు ఒక చోట తీసుకుని.. తవ్వకాలు మరో చోట చేపడుతున్నారు. భారీ యంత్రాల ద్వారా ఇసుకను పెద్దఎత్తున తోడేస్తుండటంతో ఇసుక ర్యాంపు బొగ్గు గనులను తలపిస్తున్నాయి.. అటు ప్రభుత్వాన్ని.. ఇటు ఏజెన్సీ చట్టాలను, ఆదివాసీలను మోసగిస్తూ కాంట్రాక్టర్లు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. ప్రభుత్వం కేటాయించిన సరిహద్దు పరిధిలో ఇసుక తవ్వకుండా సరిహద్దులు దాటి తోడుతుండటం గమనార్హం.ఈ తతంగమంతా ములుగు జిల్లా వాజేడు మండలం పరిధి అయ్యవారిపేట-2 ఇసుక ర్యాంపులో జరుగుతోంది.

వాజేడు మండలం పరిధిలో ధర్మవరం ఇసుక ర్యాంప్, అయ్యవారిపేట-2 ఇసుక ర్యాంపులు ఉన్నాయి. నెల రోజుల కిందట ధర్మవరం ఇసుక ర్యాంప్‌టాగింది. అయ్యవారిపేట-2 ఇసుక ర్యాంపులో భారీ యంత్రాలతో పనులచేపడుతున్నారు.

పరిమితులకు మించి ఇసుక తోడుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 2మీటర్ల లోతు వరకే తీయాల్సి ఉండగా.. సుమారు 50 మీటర్ల లోతు వరకు ఇసుకను తీస్తున్నారు. దీంతో భూ గర్భజలాలు అడుగంటాయి. ప్రతి రోజూ వందల లారీల ఇసుకను తరలిస్తున్నారు. ఒక్కో లారీలో 2నుంచి 3వరకు అదనపు బకెట్ల ఇసుకను పంపుతున్నారన్న ఆరోపణలున్నాయి. సుమారు 300బకెట్ల ఇసుకను అదనంగా తరలిస్తూ కాంట్రాక్టర్లు సొమ్ము చేసుకుంటున్నారు. కాగా, ఒక బకెట్ విలువ ర్యాంప్ వద్ద రూ.2000వేలు, బయట రూ.4000దాకా అక్రమంగా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. రోజుకు రూ.12లక్షల దాకా అక్రమంగా ధనార్జనకు పాల్పడుతున్నట్టు ఆదివాసీలు ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత మైనింగ్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు కన్నెత్తి చూడట్లేదు. ఇసుక ర్యాంపులో అక్రమాలు బయట పడకుండా అమాయక ఆదివాసులను కాంట్రాక్టర్లు రక్షణ వలయంగా ఏర్పరచుకొని క్యాంపులోకి ఎవరు వెళ్లకుండా అడ్డుకుంటున్నారు.

ఇసుక తరలింపునకు ఏకంగా గోదావరిలో రింగ్ రోడ్డు ఏర్పాటు చేసుకోవడం గమనార్హం. ఇసుక ర్యాంపు అక్రమాలపై పలు రకాల ఫిర్యాదులు రెవెన్యూ అధికారులకు వచ్చినా పట్టించుకోకుండా, నామమాత్రంగా పర్యవేక్షణ చేస్తూ చేతులు దులుపుకుంటున్న పరిస్థితి. ఇసుక ర్యాంపులో అక్రమాలపై జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ చేపట్టి, వ్యాపారులపై, కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంఘాలు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు కోరుతున్నారు.



కోట్ల రూపాయలు కొల్లగొడుతున్న వైనం

అధికారులు చర్యలు తీసుకోవాలి

వాజేడు మండలంలోని అయ్యవారిపేట-2 ఇసుక ర్యాంపులో అవినీతి పేట్రేగిపోతోంది. ఏజెన్సీ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టర్లు వ్యవహరిస్తూ ఇసుకను అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమ మైనింగ్‌కు పాల్పడుతూ కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు పర్యవేక్షించి సదరు కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి. ఇసుక ర్యాంప్‌పై విచారణ జరిపి నిలుపుదల చేయాలి.



కొప్పుల రఘుపతి, సీపీఐ(ఎం)మండల కార్యదర్శి

అలవాటును ప్రతిఘటించకపోతే, త్వరలో అవసరంగా మారుతుంది
- సెయింట్ ఆగస్టిన్

సంపాదకీయం

ఈ కడుపు కోతకు బాధ్యులెవరు..?

మూడు రోజుల కిందట ఆ సంఘటన భువనగిరి ప్రాంత ప్రజల హృదయాల్ని కలచివేసింది. ఇప్పుడు రాష్ట్రం మొత్తం అట్టుడికిపోతున్నది. భువనగిరి ఎస్సీ బాలికల వసతిగృహంలో పదోతరగతి చదువుతున్న పదిహేనేండ్ల వైష్ణవి, భవ్యల ఆత్మహత్య దీనికి కారణం. 'వారిద్దరూ ర్యాగింక్‌కి పాల్పడ్డారు. అందుకే కౌన్సెలింగ్ ఇచ్చాం. ఇంట్లో వారికి ఆ విషయం తెలిసిపోయిందనే భయంతోనే వారు ఆత్మహత్య చేసుకొని ఉంటారు' అనేది పోలీసులకు ఆ హాస్టల్ వార్డెన్ ఇచ్చిన సమాచారం.

అటు దేశంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ విద్యా విధానం పూర్తిగా మారిపోతున్నది. ఢిల్లీలో మోడీ తెస్తానంటున్న నూతన జాతీయ విద్యా విధానంలో భూతద్దం పెట్టి వెతికినా అమ్మాయిల రక్షణ గురించి ఒక్క ముక్క కూడా కనబడదు. ఇక రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పేద పిల్లల కోసమంటూ హడావుడిగా తీసుకొచ్చిన గురుకులాల్లో వసతులు కల్పించాల్సిన బాధ్యత ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంది. అంతేకాదు ఆడపిల్లలకు రక్షణ కల్పించి తల్లిదండ్రులకు భరోసా ఇవ్వాల్సిన అవసరం కూడా ప్రభుత్వానిదే.

మరి వారు నిజంగా ఉరి వేసుకోవడం వల్లనే చనిపోతే వీపుపై విపరీతంగా కొట్టిన గాయాలు, చేతిపై, మెడపై పంటితో కొరికిన ఆనవాళ్ళు ఎక్కడి నుండి వచ్చాయని ఆ పిల్లల తల్లి దండ్రుల సూటి ప్రశ్న. వీటికి సమాధానం ఎవరు చెప్పాలి? ఆ తల్లుల కడుపు కోత ఎవరు తీర్చాలి? ఆ తల్లిదండ్రుల గుండె బరువు ఎవరు దింపాలి?

ఇప్పుడు వీరి మరణంతో రాష్ట్రంలో గురుకులాల దుస్థితి మరోసారి అందరి దృష్టికొచ్చింది. ముఖ్యంగా అమ్మాయిల రక్షణ విషయంలో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలలకు వేలాది రూపాయల ఫీజులు చెల్లించలేక తల్లిదండ్రులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి నిరుపేదలు ఈ పాఠశాలలు తమకు ఓ వరమనుకున్నారు. తమ పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందని ఆశపడ్డారు. కానీ ఈ వసతిగృహాలే ఇప్పుడు తమ పిల్లల పాలిట మృత్యుకుహరాలుగా మారాయని తల్లిదండ్రులు గుండెలు పగిలేలా ఏడుస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకుల హాస్టళ్లు సమస్యల ఊబిలో కూరుకుపోయాయి. రక్షణ కరువైన అద్దె భవనాలు, శిథిలావస్థకు చేరిన తరగతి గదులు, నాణ్యతలేని ఆహారం, అవినీతికి పాల్పడుతున్న నిర్వాహకులు, తలుపులు లేని మరుగుదొడ్లు, కాలకృత్యాలకు కరువైన నీటి వసతి... వెరసి బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల గురుకులాలు అన్నట్టుగా ఉన్నాయి.

ఇక అమ్మాయిల రక్షణ గురించి మాట్లాడుకుంటే కడుపు తరుక్కుపోతుంది. ముఖ్యంగా ప్రభుత్వ వసతి గృహాల్లో రక్షణ అధ్వాన్నంగా తయారయింది. ప్రహరీ గోడలు లేని హాస్టళ్లు రాష్ట్రంలో ఎన్నో ఉన్నాయి. దీంతో ఎవరైనా హాస్టళ్ళలోకి చొరబడే అవకాశం ఉంది. నేటికీ అనేక మారుమూల గ్రామాల్లో, ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లోని అమ్మాయిలు హాస్టళ్లలో నీటి సౌకర్యం లేక బట్టలు ఉతుక్కోవడానికి వీధి పంపులపై, చెరువులపై ఆధారపడుతున్నారు. మరుగుదొడ్లు లేక, ఉన్నా ఉపయోగించుకునేందుకు వీల్లేక ఎంతో మంది బహిర్భూమికి బయటకు వెళుతున్నట్టు సమాచారం. ఇలా వెళ్లినపుడు వారి రక్షణకు బాధ్యులెవరు?




ఈ వసతి గృహాలన్నీ వార్డెన్ల ఆధీనంలో ఉండటంతో వారు అనుభవిస్తున్న బాధను, వేదనను చెప్పుకునే ఓ వేదిక లేక అమ్మాయిలు లోలోపలే కుమిలిపోతున్నారు. ఇంట్లో చెప్పుకుంటే చదువుకు దూరమైపోతామనే భయం వారిని వెంటాడుతుంది. అందుకే ప్రతి విద్యా సంస్థలో ఓ ఫిర్యాదు బాక్సు ఉండాలని విద్యార్థి సంఘాలు, మహిళా సంఘాలు ఎప్పటి నుండో నెత్తీనోరూ బాదుకుంటున్నాయి. కానీ ఎక్కడా అమలు జరగడం లేదు. అలాగే గతంలో విద్యార్థి సంఘ నేతలు వసతి గృహాలను సందర్శించి అమ్మాయిల సమస్యలను తెలుసుకునేవారు. ఫలితంగా కొంతవరకైనా వారి సమస్యలు పరిష్కారం దొరికేది. వార్డెన్లూ కాస్త జాగ్రత్తగా మసులుకునేవారు. కానీ నేటి విద్యావిధానంలో దీనికి చోటే లేకుండా పోయింది.

వసతిగృహాల్లో జరుగుతున్న అక్రమాలు, అసాంఘిక కార్యకలాపాలు పిల్లలు ఎక్కడ బయట పెడతారో అని అధికారులు ఆ పసిదేహాలతో ఆటలాడుతున్నారు. బయటకు చెప్పుకోలేరనే ధైర్యంతో దాడులకు పాల్పడుతున్నారు. హింసించి వారి నోరు మూయించే ప్రయత్నం చేస్తున్నారు. అలాంటి దాడే ఇప్పుడు భవ్య, దివ్యల జీవితాన్ని ముగించివేసిందనే వార్తలు వస్తున్నాయి. దీనిపై సమగ్ర విచారణ జరిపితేకానీ అసలు నిజాలు బయటకు రావు. ఒక్క మాటలో చెప్పాలంటే సమాజంలో దళిత మహిళలు ఎదుర్కొంటున్న వివక్షే ప్రభుత్వ వసతి గృహాలకూ తాకిందనేది పచ్చినిజం. ఈ సంఘటనపై విచారణ నిజాయితీగా జరిగి అసలైన దోషులకు శిక్షపడితే ఆ తల్లిదండ్రుల వేదన కాస్తయినా తగ్గుతుంది. ఏదిఏమైనా ఈ ఘటన ఇప్పుడు వేలాదిమంది తల్లిదండ్రుల గుండెల్లో గునపంలా గుచ్చుకుంది. తమ అమ్మాయిల భవిష్యత్ ఏంటనే ఆందోళన మొదలయింది. అసలు తమ బిడ్డలను చదివించాలో వద్దో తెలియని ఆయోమయంలో పడిపోతున్నారు.

అటు దేశంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ విద్యా విధానం పూర్తిగా మారిపోతున్నది. ఢిల్లీలో మోడీ తెస్తానంటున్న నూతన జాతీయ విద్యా విధానంలో భూతద్దం పెట్టి వెతికినా అమ్మాయిల రక్షణ గురించి ఒక్క ముక్క కూడా కనబడదు. ఇక రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పేద పిల్లల కోసమంటూ హడావుడిగా తీసు కొచ్చిన గురుకులాల్లో వసతులు కల్పించాల్సిన బాధ్యత ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంది. అంతేకాదు ఆడపిల్లలకు రక్షణ కల్పించి తల్లిదండ్రులకు భరోసా ఇవ్వాల్సిన అవసరం కూడా ప్రభుత్వానిదే.

సార్వత్రిక పెన్షన్ విధానం అమలు చేయాలి

పెన్షన్ సరుకు కాదు, సామాజిక బాధ్యత, ఉద్యోగులకు చట్టం కల్పించిన హక్కు.. ఉద్యోగి తన జీవిత కాలంలో 30 ఏండ్ల సర్వీస్‌లో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ జీవిత చరమాంకం వరకు పనిచేసి ఉద్యోగ విరమణ పొందుతాడు. శేషజీవితం సుఖంగా ఉండాలని కోరుకుంటాడు. కానీ స్థిరపడని పిల్లలు, పిల్లల పెళ్లిళ్లు, అనారోగ్య పరిస్థితులు అతన్ని నిత్యం వెంటాడుతూ ఉంటాయి. భరోసాకు పెన్షన్ అవసరం. అరవైయేండ్లు పైబడిన ఏ పౌరుడికైనా నిర్దిష్టమైన ఆదాయం లేకపోవడం ఇబ్బందికరం. అందుకు సార్వత్రిక పెన్షన్ విధానం రావాలి. బ్రిటిష్ కాలం నుండి ఏదో ఒక రకమైన పెన్షన్ కొంతమందికి మాత్రమే అమలు చేయబడింది. అది సార్వత్రిక కాదు. డి.ఎస్ నకారలాంటి వాళ్లు తమ అనుభవానికి వచ్చిన తర్వాత అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ప్రతి పౌరుడికి జీవించే హక్కు ఉన్నది. అది ప్రభుత్వ బాధ్యత కూడా. అందుకు ఉన్నత న్యాయస్థానం ఉద్యోగుల పట్ల గౌరవభావంతో ఉద్యోగి తన జీవితకాలంలో ఎంత సుఖంగా ఉన్నాడో విరమణ పొందిన తర్వాత కూడా అంతే గౌరవప్రదంగా జీవించాలని నిర్దేశించ బడినది. 'పెన్షన్ అనేది హక్కు, భిక్ష కాదు. ఎవరి దయాదాక్షిణ్యాల మీద ఇవ్వబడినది కాదు. తన జీవిత కాలం పని చేసినందుకు ఇచ్చే బెనిఫిట్ మాత్రమే. పెన్షన్ నుండి ఎవరు మినహాయించుకునే హక్కు లేదు' అని వై.వి.చంద్రచూడ్ ప్రధాన న్యాయమూర్తిగా ఐదుగురితో కూడిన ధర్మాసనం 17 డిసెంబర్ 1982న ఈ తీర్పునిచ్చింది.



పెన్షన్ అన్ని రంగాల్లో ఒకే రకంగా లేదు. పబ్లిక్ సెక్టార్‌లో పెన్షన్‌పై సీలింగ్ ఉంది. గెజిటెడ్ ఆఫీసర్‌గా రిటైర్ అయిన వారికి కూడా రూ. వెయ్యి నుంచి రూ. నాలుగు వేల వరకు మాత్రమే పెన్షన్ వస్తుంది. కోల్ మైన్స్‌లో రిటైర్ అయిన వారికి కూడా అంతే. ఫ్యామిలీ పెన్షనర్లకు రూ.వెయ్యిలోపే ఉంది. బీఎస్ఎన్ఎల్‌లో రిటైర్ అయిన వారికి లాభాల పైననే పెన్షన్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఓల్డ్ పెన్షన్ స్కీం (ఓపిఎస్) స్థానంలో 2004 జనవరి 1 నుండి కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని తెచ్చింది. యూపీఏ, ఎన్డీయే ప్రభుత్వాలు ఒకరికి ఒకరు సహకరించుకొని 2013లో ఎన్‌పిఎస్ బిల్లు తెచ్చాయి. ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ పీఎఫ్‌కు ప్రభుత్వం కూడా సమానంగా కలిపి పెన్షన్ ఇస్తామని చెప్పింది. పీఎఫ్‌గా వసూలు చేసిన డబ్బు ఎక్కడ ఉందో తెలియదు, దానికి జవాబుదారితనం లేదు. ఎన్‌పిఎస్ ఉద్యోగుల పోరాట ఫలితంగా ఓపిఎస్ అమలు చేస్తామని కొన్ని రాష్ట్రాలు ప్రకటించాయి. ఆ రాష్ట్రాలు కేంద్రాన్ని తమ ఉద్యోగుల పీఎఫ్‌ను తిరిగి ఇవ్వమని అడిగినా, ఇవ్వకపోగా ఇవ్వబడదు అని ప్రకటించాయి. ఇది చాలా అన్యాయం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ నియామకాలు చేయకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. ఉద్యోగులు కూడా ప్రజల్లో భాగమే మొత్తం జనాభా 1.5 శాతం మాత్రమే. కుటుంబ సభ్యులతో కలిపితే ఆరు శాతం ఉంటారు, శ్రామికశక్తిలో ఐదు శాతం ఉన్నారు. వీరికి ప్రభుత్వ నిధులలో 1.2శాతం మాత్రమే కేటాయిస్తున్నారు, పెన్షనర్లు పెరిగారని గగ్గోలు పెట్టడమే తప్ప ప్రజలకు ప్రభుత్వానికి సారథిగా ఉండి ప్రభుత్వ పథకాలను అమలుచేసే యంత్రాంగం అని ఆలోచించడం లేదు. ప్రభుత్వ యంత్రాంగం లేకుండా సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేయబడవు. ఉద్యోగులు చిత్తశుద్ధితో పనిచేస్తేనే ప్రభుత్వాలు మనుగడ సాగిస్తాయి.

తెలంగాణలో సరాసరి జీవితకాలం 70 సంవత్సరాలుగా ఉంది. కొన్ని దేశాలలో 70 ఏండ్లు వచ్చే వరకు పని కల్పిస్తున్నారు. మన రాష్ట్రంలో, దేశంలో 60 నుండి 65 వరకు పనిచేస్తున్నారు. రాజకీయాలలో వయోపరిమితి లేదు. పనిచేయగలిగే వారికి అవకాశం ఇవ్వడం మంచిది. ప్రభుత్వాలు సీనియర్ సిటిజన్లకు కల్పించే సంక్షేమ కార్యక్రమాల్లో 107 దేశాల్లో మనము 101గా ఉన్నాం. సీనియర్ సిటిజన్లకు ఇచ్చే రైలు రవాణా రాయితీ కూడా రద్దు చేశారు. కొన్ని రాష్ట్రాలు సీనియర్ సిటిజన్లకు రవాణా సౌకర్యం కల్పిస్తున్నది. కేంద్ర ప్రభుత్వం ఇన్‌కమ్ టాక్స్ పేరుతో నెల, రెండు నెలల పెన్షన్ కట్ చేస్తున్నారు. పెన్షన్ జీవనభృతి మాత్రమేనని గుర్తించడం లేదు. పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కాక జాతీయ అంతర్జాతీయ స్థాయిలో కూడా ఈ చర్చ జరుగుతున్నది. అంతర్జాతీయ స్థాయి ఏషియన్ సౌత్ ఏరియా సమావేశము తిరువనంతపురంలో గతేడాది పదోనెలలో నిర్వహించారు. ఆ సందర్భంలో వక్తలు పెన్షన్ విధానంపై ఆందోళన వ్యక్తం చేశారు. పెన్షన్ కాపాడుకోవడానికి ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. 2023లోనే హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో యూనివర్సల్ ఫర్ ఆల్ సదస్సు ఏర్పాటు చేశారు. ఇందులో అరవై ఏండ్లు పైబడ్డ వారికి యూనివర్సల్‌గా రూ.పదివేలు చెల్లించాలని డిమాండ్ వచ్చింది. అది దేశవ్యాప్త ఉద్యమంగా నిర్వహించబడుతున్నది. ప్రస్తుత ప్రభుత్వాలు చిత్తశుద్ధితో లేవు. పెన్షన్ విధానాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన మీదనే ఉంది. అందుకు ఐక్య పోరాటాలే శరణ్యం.

- పాలకుర్తి కృష్ణమూర్తి, 9440602180

ఎన్ని బాంబులు వేస్తే అంతగా లాభాలు!

'అక్కడ మిగిలిందేమీ లేదు' ఐరాస సహాయ సంస్థ గాజాలో పరిస్థితి గురించి తాజాగా చెప్పిన మాట ఇది. ఇజ్రాయిల్ ధ్వంసం గావించిన తమ ఒక ఆసుపత్రి చిత్రాన్ని చూపుతూ 'ఎక్స్' లో వ్యాఖ్యానించింది. ఇజ్రాయిల్ నౌకల నుంచి జరుపుతున్న దాడుల కారణంగా తమ ఆహార సరఫరా వాహనాలకు ఆటంకం కలుగుతున్నదని సంస్థ డైరెక్టర్ థామస్ వైట్ పేర్కొన్నాడు. గాజాలో బందీలకు బదులుగా ఇజ్రాయిల్ జైళ్లలో ఉన్న పాలస్తీనా వాసుల విడుదల గురించి అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్ మధ్య ప్రాచ్య దేశాల పర్యటనలో ఉన్నాడు. అక్టోబరు ఏడు నుంచి ఇప్పటి వరకు గాజాలో 27,478 మందిని హత్య చేసిన ఇజ్రాయిల్ 66,835 మందిని గాయపరచింది. వారిలో 70శాతానికి పైగా మహిళలు, పిల్లలే ఉన్నారు. ఇరాక్, సిరియా, ఎమెన్‌లపై దాడులకు పూనుకున్న అమెరికా యుద్ధాన్ని విస్తరిస్తున్నదని భద్రతా మండలిలో రష్యా విమర్శించింది. తమ దాడులు ఆరంభం మాత్రమేనని అమెరికా అంతకుముందు ప్రకటించింది. నాటోతో కలసి తమకు ముప్పుతలపెట్టిన ఉక్రెయిన్ మీద రష్యా ప్రారంభించిన సైనిక చర్య 713వ రోజులో ప్రవేశం చింది. ఎంతగా వర్షాలు పడితే అంతగా పంటలు పండుతాయని రైతాంగం, జనం మురిసిపోతారు, కానీ యుద్ధోన్మాదులకు ఎన్ని బాంబులను కురిపిస్తే అంతగా లాభాలు వస్తాయని చరిత్ర రుజువు చేసింది. అందుకే ఏక్కడో ఒక దగ్గర ఉద్రిక్తతలను రెచ్చగొట్టి యుద్ధాల వరకు కొనిపోవటం నిత్యకృత్యంగా మారింది. ఐరోపాలో ఉక్రెయిన్ సంక్షోభం, మధ్య ప్రాచ్యంలో గాజాపై ఇజ్రాయెల్ జరుపుతున్న మారణకాండ సారమిదే. 1990 దశకంలో ప్రచ్ఛన్న యుద్ధంలో తామే గెలిచామని అమెరికా ప్రకటించుకున్నప్పటికీ వర్తమానంలో తిరిగి నాటి పరిస్థితిని అది సృష్టిస్తున్నది. దాని విదేశాంగ విధాన వైఫల్యాలు పెరుగుతున్న కొద్దీ ప్రపంచ మిలిటరీ ఖర్చు కూడా పెరుగుతున్నది. ఎనిమిదేండ్ల వరుస పెరుగుదలలో 2022లో ప్రపంచ మిలిటరీ ఖర్చు 2.24లక్షల కోట్ల డాలర్లకు చేరింది.



■ఎం కోటేశ్వరరావు
8331013288

తాము ఎదురులేని శక్తి అని విర్రవీగుతున్న అమెరికాకు ప్రతి చోటా పరాభవమే మిగులుతోంది. దాన్ని నమ్మితే ఇంతే సంగతులని అనేక దేశాలు అంతర్గతంగా భావిస్తున్నప్పటికీ మిలిటరీ శక్తిగా ఉన్నందున భయపడుతున్నమాట వాస్తవం. చైనా, రష్యాల ముందు అమెరికా పప్పులుడకవని తేలిపోయింది. ఈ పూర్వరంగంలోనే ఐరోపాకు సోవియట్ నుంచి ముప్పు ఉందని చెప్పి నాటోను ఏర్పాటు చేశారు. ఇప్పుడు అదే చెబుతూ రష్యాను చుట్టు ముట్టేందుకు పూనుకున్నారు. దాన్ని మరింత బలపరుస్తున్నారు. మరోవైపు చైనా నుంచి ఆసియాకు ముప్పు అని ఏ క్షణంలోనైనా తైవాన్ ఆక్రమిస్తుందని ప్రచారం చేస్తున్నారు.ఈ దశాబ్ది చివరికి చైనా వెయ్యి అణ్వాయుధాలను సమకూర్చుకోనుందని అమెరికా రక్షణశాఖ తప్పుడు నివేదికలను ప్రచారంలో పెట్టింది. ఇవన్నీ చైనా ప్రపంచ మిలిటరీ శక్తిగా ఎదుగుతోంది జాగ్రత్త అని ఇరుగు పొరుగుతో పాటు ప్రపంచ దేశాలను ఆయుధపోటీకి ప్రోత్సహించే ఒక వ్యూహంలో భాగమే.

గతేడాది అమెరికా విదేశాలకు అమ్మిన ఆయుధాల విలువ 238 బిలియన్ డాలర్లు. ఉక్రెయిన్ సంక్షోభం ఈ పెరుగుదలకు ప్రధాన కారణంగా తేలింది. ఐరోపాలోని అనేక దేశాలు తమ వద్ద ఉన్న పాత ఆయుధాలను ఉక్రెయిన్‌కు బదిలీ చేసి కొత్తవాటిని కొనుగోలు చేస్తున్నాయి. ఐరోపా వెలుపల ఆస్ట్రేలియా, దక్షిణ కొరియా, జపాన్, కెనడా, కతార్ తదితర దేశాలు ఎక్కువగా కొనుగోలు చేశాయి. ఆయుధాల అమ్మకం అమెరికా ఆర్థిక వ్యవస్థకు ఉత్తేజాన్నిస్తున్నది. అమెరికా ప్రభుత్వం నేరుగా అమ్ముతున్న ఆయుధాలు, మిలిటరీ సేవల విలువ 2022తో పోలిస్తే గతేడాది 51.9 బి.డాలర్ల నుంచి 80.9కి పెరిగింది. ఆయుధ వ్యాపారులు నేరుగా అమ్మిన వాటి విలువ 157.5 బి.డాలర్లు. ప్రభుత్వమే నేరుగా ఆయుధ వ్యాపారం చేస్తున్నదంటే యుద్ధాలను ప్రోత్సహించే విదేశాంగ విధానాలను మరింతగా కొనసాగిస్తున్నదనేందుకు సూచిక. ఆయుధాలను అమ్ముతూ ప్రపంచానికి ముప్పుగా పరిణమించిన రష్యాను దెబ్బతీసేందుకే తామీపని చేస్తున్నట్లు చెప్పుకొంటున్నది. పుతిన్ దళాల నుంచి ఐరోపాను రక్షించే పేరుతో ఉక్రెయిన్‌కు 50 బిలియన్ డాలర్ల నిధులు ఇవ్వాలని ఐరోపా సమాఖ్య తాజాగా నిర్ణయించింది. అక్టోబరు ఏడున గాజాపై మారణకాండను ప్రారంభించిన ఇజ్రాయిల్ చర్య కూడా మిలిటరీ ఖర్చు, ఆయుధ విక్రయాలు పెరిగేందుకు దారి తీస్తున్నది.

అమెరికా తన ఆయుధాలను ఇతర ప్రాంతాలలో నేరుగా ప్రయోగించి వాటి పనితీరును ఎలా పరీక్షిస్తున్నదో ఇజ్రాయిల్ కూడా తన ఆయుధాలు, నిఘా పరికరాలను గాజా, పశ్చిమగట్టు ప్రాంతాలలో పాలస్తీనియన్లు ప్రయోగ సమిధలుగా వాడుకుంటున్న దుర్మార్గానికి పాల్పడుతున్నది. హైఫా నగర కేంద్రంగా ఉన్న ఎల్‌బిట్ సిస్టమ్స్ అనే సంస్థ తాను రూపొందించిన ఐరన్ స్టింగ్ అనే మోర్టార్ బాంబు ఎలా పని చేసేదీ 2021 నుంచి తన వెబ్‌సైట్‌లో ప్రచారం చేసుకుంటున్నది. గాజాలో ఇప్పుడు హమాస్‌ను అణచే పేరుతో వాటిని ప్రయోగించి చూస్తున్నారు. పట్టణ ప్రాంతాలు, బహిరంగ ప్రదేశాల్లో కూడా నిర్ణీత లక్ష్యాలను చేరే విధంగా వీటిని తయారు చేశారు.గాజా జనసమార్థ్యం గల పట్టణ ప్రాంతమన్నది తెలిసిందే. గురితప్పకుండా ఇక్కడ లక్ష్యాలను చేరితే ప్రపంచవ్యాపితంగా ఎవరికి కావాల్సివస్తే వారికి అమ్మేందుకు ఈ ప్రయోగాలు చేస్తున్నారు. గతంలో ఇలాంటి ప్రయోగాల్లో మారణకాండను సృష్టించిన అనేక ఆయుధాలను ఇప్పుడు ఇజ్రాయిల్ ఎగుమతి చేస్తున్నది. అలాంటి వాటిలో ఏకంగా నలభై గంటల పాటు ప్రయాణించి నాలుగు క్షిపణులను మోసుకుపోగల ఇటాన్ అనే డ్రోన్‌ను ఇజ్రాయిల్ 2007లో గాజా పౌరుల మీద ప్రయోగించింది, అప్పుడు కూడా వీటి దాడిలో పిల్లలే ఎక్కువగా మరణించారు. ఇప్పుడు వాటిని భారీగా విక్రయిస్తున్నది. మన దేశం వందకు పైగా వీటిని కొనుగోలు చేసి అగ్రస్థానంలో ఉంది. ఇజ్రాయిల్ నుంచి ఆయుధాలను కొనుగోలు చేస్తున్న 130కి పైగా దేశాలలో కొలంబియా ఒకటి. అక్కడి అధ్యక్షుడు గుస్టావ్ పెట్రో గాజాలో జరుపుతున్న మారణకాండను ఉగ్రవాదంగా వర్ణిస్తూ ఖండిం చాడు. దాంతో కొలంబి యాకు ఆయుధ విక్రయాలను ఇజ్రాయిల్ నిలిపివేసింది. ఆయుధ వ్యాపార ఒప్పందాన్ని ఇజ్రాయిల్ ఆమోదించలేదు. మారణకాండ, మానవాళిపై నేరాలకు పాల్పడేవారికి ఆయుధాల విక్రయాన్ని ఆ ఒప్పందం నిషేధిస్తున్నది. అందువలన ఇజ్రాయిల్ జరిపే లావాదేవీలన్నీ రహస్యంగానే ఉంటాయి. ఎవరు, ఎవరికి అమ్మిందీ చెప్పరు, కొనుగోలు చేసిన వారు కూడా వెల్లడించరని 2019లో ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ప్రకటించింది. అందువలన లావాదేవీలు ఎంతన్నది కూడా అంచనా కష్టం. దక్షిణాఫ్రికాలో స్థానిక ఆఫ్రికన్ జాతీయులను అణిచివేసిన జాత్యహంకార పాలకులకు విక్రయించింది. అవసరమైతే అణ్వాయుధాలను కూడా ఇచ్చేందుకు సిద్ధప డినట్లు బహిర్గతం కావించిన పత్రాలు వెల్లడించాయి. ఎల్ సాల్వ డార్‌లో తిరుగుబాటుదార్లను అణచివేసేందుకు అక్కడి నియంతలకు నాపాంబాంబులు, ఇతర ఆయుధాలను విక్రయించింది, వాటితో 75వేల మంది పౌరులు మరణించారు. ఎనిమిది లక్షల మంది ప్రాణాలు కోల్పోయిన ర్వాండా మారణకాండలో కూడా ఇజ్రాయిల్ తయారీ తుపాకులు, బుల్లెట్లు, గ్రెనేడ్‌లు వాడినట్లు తేలింది. బోస్నియా మీద దాడులు చేసిన సెర్బియాకూ, మయన్మార్ మిలిటరీ పాలకులకూ, అజర్‌బైజాన్‌కూ ఆయుధాలను విక్రయించింది. అమెరికా, ఐరోపా దేశాల మాదిరి ఎలాంటి ఆంక్షలనూ విధించదు గనుక ఇజ్రాయిల్ నుంచి ఆయుధాలను కొనుగోలు చేయాలని 2018లో నాటి ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు రోడ్రిగో డుటెర్టె ప్రకటించాడు. తాజాగా సవరించిన నిబంధనల ప్రకారం ఎలాంటి అనుమతులతో నిమిత్తం లేకుండా ఎవరికైనా ఆయుధాలను విక్రయించవచ్చు. ప్రస్తుతం గాజాలో మరణించిన, గాయపడిన పాలస్తీనియన్లను పరీక్షించినపుడు కాలిన, ఇతర గాయాలను చూసినపుడు అవి ఎలా జరిగాయన్నది వైద్యులకు సమస్యగా మారింది. గతంలో ఇలాంటి వాటిని చూడలేదని చెప్పారు. దీన్నిబట్టి కొత్త ఆయుధాలను ప్రయోగించారని అను మానిస్తున్నారు.

యుద్ధం అనేక అనర్ధాలకు మూలమవుతున్నది. ప్రత్యక్షంగా



ఎన్ని ప్రాణాలు పోతాయో, ఎంతమంది దిక్కులేనివారౌతారో, ఎన్ని కుటుంబాలు ఇబ్బందులు పడతాయో, ఎంత బాధ, వేదన కలుగుతుందో చెప్పలేము. పరోక్షంగా జనాల మీద ప్రత్యేకించి కష్ట జీవుల మీద విపరీత భారాలను మోపుతుంది. కార్పొరేట్ మీడియా వార్తలను ఇస్తుంది తప్ప అది యుద్ధానికి వ్యతిరేకం కాదు. ఇజ్రాయిల్ జరుపుతున్న మారణకాండను ఆత్మరక్షణ పేరుతో సమర్థిస్తున్న వారికి మద్దతు ఇస్తున్నది. రష్యాకు నాటో తలపెట్టిన ముప్పును మూసిపెట్టి అది జరుపుతున్న సైనికచర్య మీద చిలవలు పలవలుగా వార్తలు ఇస్తున్నది. దీనంతటికి అమెరికా, దాన్ని సమర్థించే దేశాల లాభాల కాంక్ష, యుద్ధోన్మాదమే కారణం. ఏ నేతా శాంతివచనాలు వల్లించటంలో వెనుకబడటం లేదు.ఆచరణలో ఏదో ఓసాకుతో మిలిటరీ ఖర్చు పెంచుతున్నారు. గతంలో సోవియట్ యూనియన్‌ను మాత్రమే బూచిగా చూపే వారు, ఇప్పుడు రష్యా, చైనాలను పేర్కొంటూ ఆయుధాలను మరింత ఎక్కువగా అంటగట్టేందుకు పూనుకున్నారు. 2020లో డెమోక్రటిక్ పార్టీ మిలిటరీ ఖర్చును తగ్గిస్తామని చెప్పింది. గతంలో రిపబ్లికన్ డోనాల్డ్ ట్రంప్ మాదిరి జో బైడెన్ అధికారానికి వచ్చిన తరువాత ప్రతి ఏటా పెంచి మరోసారి ఎన్నికలకు సిద్ధమౌతున్నాడు. ఎవరు అధికారంలో ఉన్నప్పటికీ యుద్ధాలను రెచ్చగొట్టటం, ఆయుధాల వ్యాపా రం, లాభాలు పిండుకోవటం మామూలే. మిలిటరీ ఖర్చు విషయానికి వస్తే 230 దేశాల్లో ఒక్క అమెరికా చేస్తున్న ఖర్చు 227దేశాల మొత్తాని కంటే ఎక్కువ. ఆయుధాల ఎగుమతుల్లో కూడా అదే విధంగా ఉంది. నాటో దేశాలు మిలిటరీ ఖర్చును పెంచాలని డోనాల్డ్ ట్రంప్ తెచ్చిన ఒత్తిడిని జోబైడెన్ కూడా కొనసాగిస్తున్నాడు. అమెరికా చేస్తున్న ఖర్చులో రష్యా మొత్తం పది శాతం కంటే తక్కువే.

అమెరికా తన ఆయుధాలను ఇతర ప్రాంతాలలో నేరుగా ప్రయోగించి వాటి పనితీరును ఎలా పరీక్షిస్తున్నదో ఇజ్రాయిల్ కూడా తన ఆయుధాలు, నిఘా పరికరాలను గాజా, పశ్చిమగట్టు ప్రాంతాలలో పాలస్తీనియన్లు ప్రయోగ సమిధలుగా వాడుకుంటున్న దుర్మార్గానికి పాల్పడుతున్నది. హైఫా నగర కేంద్రంగా ఉన్న ఎల్‌బిట్ సిస్టమ్స్ అనే సంస్థ తాను రూపొందించిన ఐరన్ స్టింగ్ అనే మోర్టార్ బాంబు ఎలా పని చేసేదీ 2021 నుంచి తన వెబ్‌సైట్‌లో ప్రచారం చేసుకుంటున్నది. గాజాలో ఇప్పుడు హమాస్‌ను అణచేపేరుతో వాటిని ప్రయోగించి చూస్తున్నారు. పట్టణ ప్రాంతాలు, బహిరంగ ప్రదేశాల్లో కూడా నిర్ణీత లక్ష్యాలను చేరేవిధంగా వీటిని తయారు చేశారు.గాజా జనసమార్థ్యం గల పట్టణ ప్రాంతమన్నది తెలిసిందే. గురితప్పకుండా ఇక్కడ లక్ష్యాలను చేరితే ప్రపంచవ్యాపితంగా ఎవరికి కావాల్సివస్తే వారికి అమ్మేందుకు ఈ ప్రయోగాలు చేస్తున్నారు.

తాము ఎదురులేని శక్తి అని విర్రవీగుతున్న అమెరికాకు ప్రతి చోటా పరాభవమే మిగులుతోంది. దాన్ని నమ్మితే ఇంతే సంగతులని అనేక దేశాలు అంతర్గతంగా భావిస్తున్నప్పటికీ మిలిటరీ శక్తిగా ఉన్నందున భయపడుతున్నమాట వాస్తవం. చైనా, రష్యాల ముందు అమెరికా పప్పులుడకవని తేలిపోయింది. ఈ పూర్వరంగంలోనే ఐరోపాకు సోవియట్ నుంచి ముప్పు ఉందని చెప్పి నాటోను ఏర్పాటు చేశారు. ఇప్పుడు అదే చెబుతూ రష్యాను చుట్టుముట్టేందుకు పూనుకున్నారు. దాన్ని మరింత బలపరుస్తున్నారు. మరోవైపు చైనా నుంచి ఆసియాకు ముప్పు అని ఏ క్షణంలోనైనా తైవాన్ ఆక్రమిస్తుందని ప్రచారం చేస్తున్నారు. ఈ దశాబ్ది చివరికి చైనా వెయ్యి అణ్వాయుధాలను సమకూర్చుకోనుందని అమెరికా రక్షణశాఖ తప్పుడు నివేదికలను ప్రచారంలో పెట్టింది. ఇవన్నీ చైనా ప్రపంచ మిలిటరీ శక్తిగా ఎదుగుతోంది జాగ్రత్త అని ఇరుగు పొరుగుతో పాటు ప్రపంచ దేశాలను ఆయుధపోటీకి ప్రోత్సహించే ఒక వ్యూహంలో భాగమే. అణ్వాయుధాలు ప్రపంచానికి ముప్పు అన్నది నిజం, ముందుగా ఎవరు మీటనొక్కినా కొద్దిక్షణాల్లో ఇతరులు కూడా అదేపని చేస్తారన్నది కూడా తెలిసిందే.అదే జరిగితే ప్రపంచం మిగలదు. ఎవరికి వారు తగుజాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇతర దేశాలన్నీ తమ మీద కుట్ర చేస్తున్నట్లు, ముప్పు తలపెట్టినట్లు స్వజనాన్ని నమ్మించటం అమెరికా నిత్యకృత్యాలలో ఒకటి. ఆ పేరుతో అన్ని ఖండాలలోని 80 దేశాలలో 800కు పైగా చిన్నా, పెద్ద సైనిక కేంద్రాలను ఏర్పాటు చేసింది. అంటే ఎక్కడికైనా కొద్ది గంటల్లోనే తన మిలిటరీని దింపగలదు. ఇంతవరకు అమెరికా మీద దాడి చేసిన దేశం ఒక్కటంటే ఒక్కటీ లేదు. బ్రిటన్ నుంచి స్వాతంత్ర్యం పొందిన తరువాత 1,776 నుంచి ఇప్పటి వరకు అమెరికా 68 దేశాల మీద దాడి చేసింది.అందువలన ముప్పు అమెరికా నుంచి రావాలి తప్ప మరొకదేశం నుంచి వచ్చే అవకాశమే లేదు.

విశ్వవిద్యాలయాలు విధ్వంసం కావాల్సిందేనా?

'దేశం అభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు. పౌరుని నైతిక అభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి' అన్నారు డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్. పౌరుడు నైతికంగా అభివృద్ధి కావాలంటే అది పాలకులు అనుసరిస్తున్న విధానాలపై ఆధారపడి ఉంటుంది. కానీ నేడు విద్యారంగం సంక్షోభంలోకి వెళ్లిపోయింది. జ్ఞానానికి కేంద్రంగా వర్థిల్లాల్సిన విశ్వవిద్యాలయాలు విధ్వసానికి గురవుతున్నాయి. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పాలకుల నిర్లక్ష్యం ఫలితంగా జ్ఞాన కేంద్రాలు మసకబారిన కేంద్రాలుగా మారుతున్నాయి.



■ ఆర్ ఎల్ మూర్తి
8247672658

సమాజ ప్రగతికి విద్యే ప్రధాన ఆయుధం. విద్య మనిషి మానసిక వికాసాన్ని పరిపుష్టి చేస్తుంది. నైతికతను మెరుగుపరుస్తుంది. అట్లాంటి విద్యారంగంపై పాలకులది చిన్నచూపు సమంజసమేనా? వారికి విద్యారంగమంటే ప్రాధాన్యత లేని అంశంగా కనపడటం బాధాకరం. అందుకే ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు పతనావస్థకు చేరుతున్నాయి. కోటి ఆశలతో కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రంలో గత ప్రభుత్వం ఏ ఒక్క విశ్వవిద్యాలయంలో కూడా ప్రభుత్వం టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగాలను భర్తీ చేయలేకపోయింది. కామన్ రిక్రూట్మెంట్ బోర్డ్ పేరుతో కాలయాపన చేసిందే తప్ప చిత్తశుద్ధి లేదు. అన్ని యూనివర్సిటీలలో 2152 ఆచార్యుల పోస్టులు ఖాళీలుండగా ఒక్క ఓయూలోనే 1200కు పైగా ఉండాల్సిన ప్రొఫెసర్‌లు కేవలం 350 మంది మాత్రమే ఉన్నారు. విభాగాలన్నీ కూడా కాంట్రాక్ట్, పార్ట్ టైమ్ ఫ్యాకల్టీతో నడుస్తున్నాయి.అకాడమిక్ వాతావరణం దెబ్బ తిన్నది. వీటితో పాటు యూనివర్సిటీలకు నిధుల లేమి కనబడుతుంది ప్రభుత్వం ప్రతి ఏటా ఇచ్చే బడ్జెట్ యూనివర్సిటీలలో ఉన్న ఉద్యోగుల జీతాలు ఇవ్వడానికే సరిపోయేది కాదు, కాబట్టి విశ్వవిద్యాలయాల అధికారులు విద్యార్థుల మీద ఫీజుల భారం మోపారు. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ కోర్సులుగా మార్చలేదు. క్యాంపస్ విద్యార్థులు కూడా పెరిగిన ధరలకనుగుణంగా మెస్ చార్జీలను పెంచలేదు. దాంతో విద్యార్థులు కోర్సు పూర్తయిన తర్వాత రూ.20వేల పైనే మెస్ బిల్లు చెల్లించే పరిస్థితి ఏర్పడింది. దీంతో చాలా విశ్వవిద్యాలయాల్లో టీసీలు కూడా తీసుకునే పరిస్థితులు విద్యార్థులు లేరన్నది వాస్తవం.

ఆనాడు తెలంగాణ ఉద్యమ కేంద్రాలుగా పనిచేసిన విశ్వవిద్యాలయాలు నేడు సమస్యలతో బోసిపోతున్నాయి. ఎన్ఐఆర్ఎఫ్ (నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ 2023 సంవత్సర ర్యాంకులలో రాష్ట్రంలోని ఒక్క విశ్వ విద్యాలయానికి చోటు దక్కలేదు. వందేండ్లు అయిన సందర్భంగా ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చలేదు. ఓయూలో భాగంగా ఉన్న కోటి మహిళా కళాశాలకు కొత్తగా బోర్డు మార్చి మహిళ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశామని గొప్పగా చెప్పారే తప్పా జరిగిందేమీ లేదు. బాసర ట్రిపుల్ ఐటి విద్యార్థుల వరస ఆత్మహత్యలు ఎంతోమందిని కలిచివేశాయి. దీనిపై విద్యార్థి సంఘాల నిరసనలు, తల్లిదండ్రుల రోదనలు దేశవ్యాప్తంగా చర్చ అయినా ప్రభుత్వం శాశ్వత పరిష్కారాలను చేపట్టలేకపోయింది. తొమ్మిదేండ్లుగా ఇంచార్జ్ వీ.సీల పాలనలోనే నడుస్తున్నది. విశ్వ విద్యాలయాల ఉపకులపతుల నియమకాలు కూడా పారదర్శకంగా జరగలేదనే విమర్శలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. దీనికి తోడు అవినీతి. తెలంగాణ యూనివర్సిటీ వీసీ అవినీతి మరకలు యూనివర్సిటీ ప్రతిష్టను దిగజార్చాయి. గత కొన్నేళ్లుగా ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ టీచింగ్ ఉద్యోగాలు భర్తీ చేయడంలో పాలకుల నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనబడుతోంది. ప్రస్తుత విశ్వవిద్యాలయాల్లో 90శాతం పేద, సామాజిక వెనుకబాటు తరగతికి చెందిన విద్యార్థులే ఉన్నారు. వీరికి ప్రభుత్వం నుండి రావాల్సిన స్కాలర్‌షిప్, ఫీజు రీయంబర్స్‌మెంట్ రెగ్యులర్‌గా అందడం లేదు.

మోడీ ప్రభుత్వం ఫెలోషిపులు కుదించడం వల్ల అత్యధికంగా నష్టపోతుంది తెలంగాణ విద్యార్థులే. రాష్ట్రంలో పరిశోధనా విద్యారంగం కుంటుపడుతున్నది. రాష్ట్ర అభివృద్ధికై పరిశోధనలు విస్తృతం కావాలి. ప్రొఫెసర్ల ఖాళీలు భర్తీ చేయక పోవడంతో విద్యార్థులు రీసెర్చ్‌కు దూరమవుతున్నారు. కేరళ, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వాల్లాగా ఫెలోషిప్ సౌకర్యాన్ని కల్పించాలని ప్రభుత్వానికి విన్నవించినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇప్పటికైనా నూతన ప్రభుత్వం యూనివర్సిటీలోని ప్రతి పీజీ విద్యార్థికి రూ.8వేలు, పీహెచ్‌డీ విద్యార్థికి రూ.30వేల ఫెలోషిప్ సౌకర్యాన్ని కల్పించాలి. అన్ని యూనివర్సిటీలలో మహనీయుల పేర్లతో రీసెర్చ్ సెంటర్స్ ఏర్పాటు చేసి ఫెలోషిప్ సౌకర్యాన్ని ఇవ్వాలి. న్యాక్ గుర్తింపు ఉండి మంచి పేరు ప్రఖ్యాతలు కలిగిన విశ్వవిద్యాలయాలను అభివృద్ధి చేయాల్సిన బాధ్యతనుండి గత ప్రభుత్వం పూర్తిగా తప్పుకుంది. పైగా ప్రయివేటు విశ్వవిద్యాలయాలకి పెద్దపీట వేసింది. దీంతో ఇంజనీరింగ్ కళాశాలలు కూడా విశ్వవిద్యాలయాలుగా మారిపోయాయి. యూనివర్సిటిలన్నీ పోలీస్ నిర్బంధం క్యాంపులను తలపించాయి. క్యాంపస్‌లోని డెమోక్రసీ వాతావరణం దెబ్బ తిన్నది. స్టూడెంట్స్ ఎన్నికలు నిర్వహించే బాధ్యతను నిర్వర్తించలేదు. అన్ని విశ్వవిద్యాలయాలలో భూములు కబ్జాలకు పాల్పడినా ప్రభుత్వం సరైన రీతిలో స్పందించలేదు. గుళ్ల, గోపురాలు, యాగాల మీద ఉన్న శ్రద్ధ యూనివర్సిటీల మీద లేదనే విమర్శలెన్నో. దానికి ఏనాడూ పాలకులు యూనివర్సిటీల ముఖం తొంగిచూడకపోవడమే.



న్యాక్ గుర్తింపు ఉండి మంచి పేరు ప్రఖ్యాతలు కలిగిన విశ్వవిద్యాలయాలను అభివృద్ధి చేయాల్సిన బాధ్యతనుండి గత ప్రభుత్వం పూర్తిగా తప్పుకుంది. పైగా ప్రయివేటు విశ్వవిద్యాలయాలకి పెద్దపీట వేసింది. దీంతో ఇంజనీరింగ్ కళాశాలలు కూడా విశ్వవిద్యాలయాలుగా మారిపోయాయి. యూనివర్సిటీలన్నీ పోలీస్ నిర్బంధం క్యాంపులను తలపించాయి. క్యాంపస్‌లోని డెమోక్రసీ వాతావరణం దెబ్బతిన్నది. స్టూడెంట్స్ ఎన్నికలు నిర్వహించే బాధ్యతను నిర్వర్తించలేదు. అన్ని విశ్వవిద్యాలయాలలో భూములు కబ్జాలకు పాల్పడినా ప్రభుత్వం సరైన రీతిలో స్పందించలేదు. గుళ్లు, గోపురాలు, యాగాల మీద ఉన్న శ్రద్ధ యూనివర్సిటీల మీద లేదనే విమర్శలెన్నో. దానికి ఏనాడూ పాలకులు యూనివర్సిటీల ముఖం తొంగిచూడకపోవడమే.

ఇప్పటికే చాలా నష్టం జరిగింది. విధ్వంసానికి గురైన విశ్వవిద్యాలయాల పునర్నిర్మాణం త్వరితగతిన చేపట్టాలి. గత పాలన నుండి అధికార మార్పిడి జరగడంలో విశ్వ విద్యాలయాల విద్యార్థుల పాత్ర చాలా కీలకమని గుర్తించాలి. అందుకే ప్రభుత్వం యూనివర్సిటీల సమగ్రాభివృద్ధి కోసం అన్ని వర్గాలను కలుపుకొని కార్యాచరణ చేయాలి.కామన్ రిక్రూట్ మెంట్ బోర్డు కాకుండా గత మాదిరిగానే యూని వర్సిటీల వారిగా టీచింగ్ ఉద్యోగాలు తక్షణమే భర్తీ చేయాలి. స్టూడెంట్స్ ఎన్నికలు నిర్వహించాలి. క్యాంపస్‌లో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి. ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన వారితో వి.సి పోస్టులను భర్తీ చేయాలి. బడ్జెట్‌లో సరిపడా నిధులు కేటాయించాలి. ప్రయివేటు విశ్వ విద్యాలయాలను, మార్గదర్శకాలను మార్చి కొత్తవాటి ఏర్పాటుకు అనుమతినివ్వకుండా చూడాలి. విశ్వ విద్యాలయాల స్వయం ప్రతిపత్తి పరిరక్షించాలి. నూతన జాతీయ విద్యా విధానం ముసుగులో బీజేపీ- ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం మనువాద ఎజెండాను అమలు చేస్తూ, రాష్ట్రాల హక్కులు కాలరాస్తుంది.ఫెడరలిజాన్ని బలహీనపరుస్తున్నది. రాష్ట్రాల హక్కులను లాగేసుకుంటున్నది. సైంటిఫిక్ టెంపర్ లేని ఈ విద్యావిధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాల్సిన బాధ్యత కొత్త ప్రభుత్వం గుర్తించాలి. గత పాలనలో ధ్వంసమైన విద్యారంగాన్ని పునర్నిర్మాణం చేయాలి. నేటి యువత సరైన చదువులు అందక, చదివిన వారికి సైతం ఉద్యోగాలు రాక అనేక సమస్యలు, మానసిక ఒత్తిళ్లలో ఉన్న మాట వాస్తవం. టీఎస్పీఎస్సీకి కొత్త కమిటీ వేశారు, మంచి విషయమే కానీ గతం పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అధికారంలోకి రాకముందు హామీనిచ్చిన జాబ్‌క్యాలెండర్‌ను విడుదల చేసి యువత ఆశలను నిలబెట్టాలి.

రాజ్యసభలో ఏడు, లోక్‌సభలో నాలుగు బిల్లులకు ఆమోదం

పోటీ పరీక్షల పేపర్ లీకేజ్ బిల్లు సైతం

- జమ్మూ కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలి
- అలాగే రాష్ట్ర హోదా కల్పించాలి
- పార్లమెంట్ సమావేశాలు ఒక రోజు పొడిగింపు
- ఆ రోజు కాంగ్రెస్ ఆర్థిక పాలనపై శ్వేత పత్రం విడుదల

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌లో షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) జాబితా సవరణ బిల్లును రాజ్యసభ ఆమోదించింది. మంగళవారం పార్లమెంట్ ఉభయ సభల్లో మూడు బిల్లులు ఆమోదం పొందాయి. అందులో ఏడు రాజ్యసభలో, నాలుగు లోక్‌సభలో ఆమోదం పొందాయి. ఆంధ్రప్రదేశ్, ఒరిస్సాలో ఎస్సీ, ఎస్టీల జాబితాను సవరించడానికి ఉద్దేశించిన రెండు బిల్లులను రాజ్యసభ ఆమోదించింది. రాజ్యసభ రాజ్యాంగ (షెడ్యూల్డ్ తెగలు) ఆర్డర్ (సవరణ) బిల్లు, 2024, రాజ్యాంగ (షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు) ఆర్డర్ (సవరణ) బిల్లు, 2024ని మూజువాణి ఓటుతో ఆమోదించింది. మొదటి బిల్లు ఆంధ్రప్రదేశ్‌లోని షెడ్యూల్డ్ తెగల జాబితాను సవరించాలని కోరగా, రెండో బిల్లు ఒరిస్సాలోని షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల జాబితాను సవరించాలని పేర్కొన్నది. అలాగే నీటి (కాలుష్య నివారణ, నియంత్రణ) సవరణ బిల్లు 2024ను కూడా రాజ్యసభ ఆమోదించింది. జమ్మూకాశ్మీర్‌లో ఎస్సీ రాజ్యాంగ సవరణ బిల్లు, ఎస్టీ రాజ్యాంగ సవరణ బిల్లులను ఆమోదం తెలిపింది.

జమ్మూ కాశ్మీర్‌లోని స్థానిక సంస్థల్లో ఓబీసీ కోటా బిల్లుకు లోక్‌సభ ఆమోదం

జమ్మూ కాశ్మీర్‌లోని స్థానిక సంస్థల్లో ఇతర వెనుకబడిన తరగతులకు (ఓబీసీ) రిజర్వేషన్ కల్పించే బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. 2019లో 370వ అధికరణను రద్దు చేసినప్పటి నుంచి కేంద్ర పాలిత ప్రాంతంలో కీలక మార్పులు చేపట్టినట్టు ప్రభుత్వం చెప్పింది. జమ్మూ కాశ్మీర్ స్థానిక సంస్థల చట్టం (సవరణ) బిల్లు-2024పై చర్చకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ సమాధానమిస్తూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల ఫలితాలు కేంద్రపాలిత ప్రాంత ప్రజలు చవిచూస్తున్నారని చెప్పారు. కాగా, జమ్మూ కాశ్మీర్‌లోని పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు ఈ బిల్లును ఉద్దేశించారు. బిల్లుపై చర్చ సందర్భంగా ప్రతిపక్ష సభ్యులు జమ్మూ కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు టైమ్‌లైన్‌ను డిమాండ్ చేశారు. జమ్మూ కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు త్వరగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. జమ్మూ కాశ్మీర్ స్థానిక సంస్థల చట్టాల (సవరణ) బిల్లు, 2024పై చర్చలో పాల్గొన్న నేషనల్ కాన్ఫరెన్స్ ఎంపీ హస్నైన్ మసూది మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్‌లో ఎన్నికలు త్వరగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వం పెద్ద నిర్ణయాలు తీసుకుంటుందని ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం చెప్పారని మసూది గుర్తు చేశారు. ఇతర పెద్ద టిక్కెట్ల నిర్ణయాలు తీసుకోకముందే కేంద్రపాలిత ప్రాంతంలో ఎన్నికలు నిర్వహించాలని ఆయన అన్నారు. టీఎంసీ ఎంపీ సౌగతా రాయ్ కూడా సుప్రీంకోర్టు పరిశీలనను ప్రస్తావించారు. జమ్మూ కాశ్మీర్‌లో ముందస్తు అసెంబ్లీ ఎన్నికలకు లేవనెత్తారు. ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించడం, జమ్మూ కాశ్మీర్ ప్రజలకు రాష్ట్ర హోదా ఇవ్వడంపై ప్రభుత్వం "స్పష్టమైన" సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జమ్మూ కాశ్మీర్ స్థానిక సంస్థల చట్టాల (సవరణ) బిల్లు అక్కడ ఇతర వెనుకబడిన తరగతులకు (ఓబీసీ) న్యాయం చేస్తుందని బీజేపీ ఎంపీ జుగల్ కిషోర్ శర్మ అన్నారు. వైసీపీ ఎంపీ చింతా అనురాధ మాట్లాడుతూ ఇది ప్రగతిశీల చట్టమని, పంచాయతీలతో సహా స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను క్రమబద్ధీకరించడానికి ఇది దోహదపడుతుందని అన్నారు.



రాజ్యసభలో బీజేపీ ఎంపీలు హేళనగా మాట్లాడటంతో ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మెన్ జగదీప్ ధన్కర్‌ను నిలదీస్తున్న ఎస్పీ ఎంపీ జయాబచ్చన్

పోటీ పరీక్ష పేపర్ లీక్ బిల్లు ఆమోదం

కేంద్ర ప్రభుత్వ సంస్థలు నిర్వహించే పోటీ పరీక్షల్లో జరిగే అక్రమాలను అడ్డుకునేందుకు వీలుగా రూపొందించిన 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్ఫెయిర్ మీన్స్) బిల్లు-2024'కు లోక్‌సభ ఆమోదం తెలిపింది. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ ప్రతిభావంతులైన విద్యార్థులు, అభ్యర్థుల ప్రయోజనాలను కాపాడేందుకు ఉద్దేశించిన బిల్లుగా దీన్ని పేర్కొన్నారు. ఈ బిల్లుకు సంబంధించి ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన కొన్ని సవరణలు తిరస్కరణకు గురయ్యాయి. అనంతరం లోక్‌సభ ఈ బిల్లును ఆమోదించింది. ఇది అమల్లోకి వస్తే పేపరు లీకేజీకి పాల్పడినా, మాల్ ప్రాక్టీస్ చేసినా, నకిలీ వెబ్‌సైట్లను సృష్టించినా గరిష్ఠంగా పదేండ్ల జైలు శిక్ష, రూ.కోటి వరకూ జరిమానా పడనుంది. యూపీఎస్సీ, ఎస్ఎస్సీ, ఆర్ఆర్బీ, ఐబీపీఎస్, ఎన్టీఏ వంటి పోటీ పరీక్షలతోపాటు నీట్, జెఈఈ, సీయూఈటీ వంటి ప్రవేశపరీక్షలకూ వర్తిస్తుంది.

పార్లమెంట్ సమావేశాలు ఒక రోజు పొడిగింపు

ప్రస్తుత పార్లమెంటు బడ్జెట్ సమావేశాలను ఒక రోజు అదనంగా పొడిగించనున్నారు. పదేండ్ల క్రితం కాంగ్రెస్ పాలనలో ఆర్థిక నిర్వహణ శ్వేత పత్రాన్ని శనివారం విడుదల చేయనున్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ఈ శ్వేత పత్రం విడుదల చేసేందుకే ఈ సమావేశాలను ఒక రోజు పొడిగించనున్నారు. షెడ్యూల్ ప్రకారం జనవరి 31న ప్రారంభమైన బడ్జెట్ సమావేశాలు ఈనెల 9తో ముగియనున్నాయి. అయితే, 10వ తేదీ వరకూ సమావేశాలను పొడిగించనున్నారు.

పీఎం కిసాన్ మొత్తాన్ని పెంచే ఆలోచనే లేదు

పీఎం కిసాన్ మొత్తాన్ని రూ.8 వేలకు పెంచే ఆలోచనే లేదని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. పీఎం కిసాన్ మొత్తాన్ని పెంచుతారంటూ ఎప్పటినుంచో ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఎన్నికల ఏడాది కాబట్టి బడ్జెట్‌లో ఆ మేరకు ప్రకటన ఉంటుందన్న ప్రచారమూ జరిగింది. కానీ, అలాంటిదేమీ లేకుండానే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రసంగం ముగిసింది. తాజాగా ఈ నిధుల పెంపు గురించి పార్లమెంట్ వేదికగా కేంద్రం స్పష్టతనిస్తూ పీఎం- కిసాన్ మొత్తాన్ని పెంచే ఆలోచనేదీ లేదని తెలిపింది. లోక్‌సభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి అర్జున్ ముండా లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. పీఎం కిసాన్ మొత్తాన్ని ఏడాదికి రూ.12 వేలకు పెంచే ఉద్దేశమేదీ లేదని స్పష్టం చేశారు. మహిళా రైతులకు కూడా పెంచే ఆలోచన లేదన్నారు. 11 కోట్ల మంది రైతులకు 15 విడతలుగా మొత్తం రూ.2.81 లక్షల కోట్లు చెల్లించినట్లు చెప్పారు. పీఎం-కిసాన్ అందుకున్న రైతుల్లో ఏపీ నుంచి 43 లక్షలు మంది, తెలంగాణ నుంచి 30 లక్షల మంది ఉన్నారు. ప్రస్తుతం ఈ పథకం కింద మూడు విడతలుగా రూ.2 వేలు చొప్పున రూ.6 వేలు అందిస్తున్నారు.

కులగణన తర్వాతే స్థానిక ఎన్నికలు పెట్టాలి: ఎమ్మెల్సీ కవిత

నవతెలంగాణ - భగత్‌నగర్

రాష్ట్రంలో కులగణన చేపట్టి బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని భారత జాగృతి అధ్యక్షులు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆగమాగంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనుకుంటే ఊరుకోబోమని హెచ్చరించారు. బీసీ హక్కుల సాధన కోసంకరీంనగర్ జిల్లా కేంద్రంలో మంగళవారం భారత జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంయుక్తంగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. అసెంబ్లీలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటుపై ఏప్రిల్ 11లోగా ప్రభుత్వం సానుకూల ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. 1931లో బ్రిటీష్ హయాంలో కులగణన జరిగిందన్నారు. యూపీఏ ప్రభుత్వం రూ.4500 కోట్లు ఖర్చు చేసి కులగణన చేపట్టినా సంబంధిత వివరాలను ప్రజల ముందు పెట్టలేదని చెప్పారు.

కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ ఎంపీ వెంకటేష్ నేత

- ఏఐసీసీ చీఫ్ ఖర్గే, సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో చేరిక
- హస్తం గూటికి టీటీడీ మాజీ సభ్యుడు మన్నె జీవన్ రెడ్డి



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

బీఆర్ఎస్ పార్టీకి చెందిన పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొంతకాలంగా బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్, ఆయన కుమారుడు కేటీఆర్ అనుసరిస్తున్న వైఖరితో తీవ్ర అసంతృప్తిగా ఉన్న వెంకటేష్ నేత ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. మంగళవారం ఢిల్లీలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కేసీ వేణుగోపాల్, సీఎం ఏ. రేవంత్ రెడ్డి సమక్షంలో వెంకటేష్ నేత, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన టీటీడీ మాజీ సభ్యుడు మన్నె జీవన్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. వీరికి కేసీ వేణుగోపాల్ కండువా కప్పి పార్టీలో కి ఆహ్వానించారు. మన్నె జీవన్ రెడ్డితో పాటు మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన బీఆర్ఎస్ నేత రహ్మాన్, పలువురు కార్యకర్తలు హస్తం గూటికి చేరారు. చేరికల అనంతరం కేసీ వేణుగోపాల్, సీఎం రేవంత్ రెడ్డితో కలిసి ఎంపీ వెంకటేష్ నేత, మన్నె జీవన్ రెడ్డి, ఇతర నేతలు ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గేను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ వెంకటేష్ నేత, మన్నె జీవన్ రెడ్డిలను సీఎం రేవంత్ రెడ్డి, పార్టీ చీఫ్ ఖర్గేకు పరిచయం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జనంపల్లి అనిరుధ్ రెడ్డి, గవినోళ్ల మధుసూదన్ రెడ్డి, వీర్లపల్లి శంకర్, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లు రవి, రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ జి. చిన్నారెడ్డి, ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి పాల్గొన్నారు.

రెండు ఎంపీ స్థానాల గెలుపునకు కృషి : మన్నె జీవన్ రెడ్డి

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందని కాంగ్రెస్ నేత మన్నె జీవన్ రెడ్డి అన్నారు. పార్టీ తనపై విశ్వాసంతో ఏ బాధ్యత ఇచ్చినా శక్తి వంచన లేకుండా పని చేస్తానని చెప్పారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో ఉమ్మడి పాలమూరు జిల్లాలకు చెందిన రెండు ఎంపీ సీట్లు కాంగ్రెస్ గెలిచేలా కృషి చేస్తానని తెలిపారు. తన బాబాయి, బీఆర్ఎస్ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డితో చర్చించాకే కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో 17 స్థానాలకు 17 కాంగ్రెస్ గెలిచే అవకాశముం దని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎంపీ వెంకటేశ్ నేత బీఆర్ఎస్ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆ లేఖను పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌కు పంపించారు.

ఇది అప్రజాస్వామికం

- కోవింద్ కమిటీ భేటీ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం :సీపీఐ(ఎం)

న్యూఢిల్లీ : జమిలి ఎన్నికల ప్రతిపాదనపై సీపీఐ (ఎం) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. జమిలి ఎన్నికలపై ఇప్పటికే నిర్ణయం తీసుకొన్నారని, వాటిని ఎలా నిర్వహించాలనే విషయంపై మాత్రమే రాజకీయ పార్టీల అభిప్రాయాలు కోరుతున్నారని గుర్తు చేసింది. పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పొలిట్‌బ్యూరో సభ్యుడు నీలోత్పల్ బసు, కేంద్ర కార్యదర్శివర్గ సభ్యుడు మురళీధరన్‌తో కూడిన సీపీఐ(ఎం) త్రిసభ్య ప్రతినిధి బృందం మంగళవారం ఉన్నత స్థాయి కమిటీతో సమావేశమైంది. జమిలి ఎన్నికలపై కేంద్ర ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఒకే దేశం...ఒకే ఎన్నికపై ఈ కమిటీ వివిధ పార్టీల అభిప్రాయాలు సేకరిస్తోంది. అందులో భాగంగా కమిటీ ఆహ్వా నం మేరకు సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం దానితో సమావేశమైంది.పార్టీ అభిప్రా యాన్ని తెలియజేస్తూ సీపీఐ(ఎం) గత సంవత్సరం డిసెంబర్ ఏడవ తేదీన కమిటీకి సవివరమైన లేఖను అంద జేసింది. ఈ నేపథ్యంలోనే పార్టీ నేతలు కమిటీతో సమావేశమై జమిలి ఎన్నికలపై తమ అభ్యంతరాలను పునరుద్ఘాటించారు. కోవింద్ నేతృత్వం లోని కమిటీ సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం వ్యక్తం చేసిన అభిప్రాయా లను ఆలకించింది. కమిటీ లేవనెత్తిన కొన్ని ప్రశ్నలకు నేతలు సమాధానం ఇచ్చారు. జమిలి ఎన్నికల అంశాన్ని పరిశీలించి, వాటి నిర్వహణ కోసం సిఫార్సు లు చేయడానికి మాత్రమే ఉన్నత స్థాయి కమిటీ పరిమితమైం దన్న సంగతి స్పష్టమవుతోందని డిసెంబరులో రాసిన లేఖలోనే సీపీఐ(ఎం) గుర్తు చేసింది. కమిటీ ఎజెండాను, దాని లక్ష్యాన్ని ముందు గానే నిర్ణయించారని, ఫలితాన్ని కూడా ముందే నిర్ణయించారని అంటూ దీనిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 2018 జూలై 4న లా కమి షన్‌కు సమర్పించిన నోట్‌లోనే పార్టీ అభి ప్రాయాన్ని తెలియజేశా మని, దానికే కట్టుబడి ఉన్నామని తెలిపింది. జమిలి ఎన్నికల ప్రతిపాదన రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని స్పష్టం చేసింది.

మేడారం సమ్మక్క-సారలమ్మ వనదేవతల మహా జాతర అభివృద్ధి పనులలో నాణ్యత లోపాలను ఎత్తి చూపుతూ జాతర నిర్వహణ, అనంతరం తీసుకోవాల్సిన చర్యలను పేర్కొంటూ మావోయిస్టులు లేఖ విడుదల చేశారు. భారత కమ్యూనిస్టు (మావోయిస్టు) పార్టీ జయశంకర్, మహబూబాబాద్, వరంగల్, పెద్దపల్లి ఏరియా కార్యదర్శి వెంకటేశ్ పేరిట సోమవారం విడుదలైన లేఖ కలకలం రేపింది.

బిజినెస్

ఎల్ఐసీ నుంచి కొత్త ఇండెక్స్ ప్లస్ పాలసీ



ముంబయి : బీమా దిగ్గజం ఎల్ఐసీ కొత్త పాలసీని ఆవిష్కరించింది. ఇండెక్స్ ప్లస్ పేరిట యూనిట్ లింక్డ్, రెగ్యులర్ ప్రీమియం, వ్యక్తిగత లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీని అందుబాటులోకి తెచ్చినట్టు ఆ సంస్థ తెలిపింది. జీవిత బీమా కవరేజీతో పాటు పొదుపునకు ఇది మద్దతు చేస్తుందని ఎల్ఐసీ చైర్మెన్ సిద్దార్ధ మోహంతి తెలిపారు. షరతులకు లోబడి ఐదేళ్ల లాకిన్ పీరియడ్ అనంతరం పాక్షికంగా ఉపసంహరించుకునే వీలుందన్నారు. గ్యారంటీడ్ అడిషన్స్ కూడా ఉంటాయన్నారు. నిర్దిష్ట గడువు ముగిసిన అనంతరం వార్షికంగా చెల్లించే ప్రీమియంలో కొంత శాతాన్ని గ్యారంటీ జోడింపుగా యూనిట్ ఫండ్‌కు జమ చేస్తామన్నారు. ప్లాన్‌లో చేరేందుకు కనీస వయసు 90 రోజులు. గరిష్ఠ వయో పరిమితి హామీ మొత్తం ఆధారంగా 50 లేదా 60 సంవత్సరాలుగా ఎల్ఐసీ నిర్ణయించింది. పాలసీ వివరాలు.. కనీస హామీ మొత్తం వార్షిక ప్రీమియంకు 7 నుంచి 10 రెట్లు. మెచ్యూరిటీకి కనీస వయసు 18 సంవత్సరాలు కాగా గరిష్ఠ వయసు 75 లేదా 85 సంవత్సరాలు. కనీస కాలపరిమితి 10 లేదా 15 సంవత్సరాలు. కనీస ప్రీమియం ఏడాదికి రూ.30,000, అర్ధ సంవత్సరానికి రూ.15,000, త్రైమాసికానికి రూ.7,500, నెలవారిగా రూ.2,500గా నిర్ణయించింది. ఎన్ఎస్ఇ 100 ఇండెక్స్ లేదా ఎన్ఎస్ఇ నిఫ్టీ 50లలోని ఎంపిక చేసిన షేర్లలో పెట్టుబడులు పెట్టే ఫ్లెక్సీ గ్రోత్ ఫండ్ లేదా ఫ్లెక్సీ గ్రోత్ ఫండ్‌లో ఏదైనా ఎంచుకునే అవకాశం ఉంది. మెచ్యూరిటీ సమయానికి పాలసీదారుడు జీవించి ఉన్నట్టయితే యూనిట్ ఫండ్ విలువతో సమానమైన మొత్తం చెల్లించనున్నట్లు ఎల్ఐసీ తెలిపింది.

పొదిలిలో ఇండియన్ బ్యాంక్ కొత్త శాఖ ఏర్పాటు



ప్రకాశం : ప్రభుత్వ రంగంలోని ఇండియన్ బ్యాంక్, అమరావతి జోన్ కొత్తగా ప్రకాశం జిల్లాలోని పొదిలిలో నూతన శాఖను ఏర్పాటు చేసినట్టు ప్రకటించింది. ఈ శాఖను హైదరాబాద్ ఫీల్డ్ జనరల్ మేనేజర్ గణేసరామన్ ఎ లాంచనంగా ప్రారంభించారు. ఖాతాదారులకు మెరుగైన రిటైల్, ఎంఎస్ఎంఇ, ఇతర బ్యాంకింగ్ సేవలను అందిస్తామని గణేసరామన్ హామీ ఇచ్చారు. ఉత్తమ పథకాలు, సర్వీసులు అందించడంలో ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ డిఎస్ మూర్తి, భవన యాజమాని యడ్ల వెంకటేశ్వర్లు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంజి మోటార్ వందేండ్ల ఆఫర్లు

న్యూఢిల్లీ : ఎంజి మోటార్స్ తన వందేండ్ల వేడుకల సందర్భంగా పలు ఆఫర్లను అందిస్తున్నట్టు తెలిపింది. కొనుగోలుదారులకు తగ్గింపు ధరలతో తమ వాహనాలను అందిస్తున్నట్టు పేర్కొంది. ఎంజి జడ్ఎస్ ఇవి ఎగ్జిక్యూటివ్ వేరియంట్ రూ.18.98 లక్షల నుంచి ప్రారంభమవుతుందని పేర్కొంది. ఎంజి కామెట్ స్మార్ట్ ఇవిని రూ.6.99 లక్షలతో సొంతం చేసుకోవచ్చని తెలిపింది. ఎంజి హెక్టర్ రూ 14.94 లక్షల వద్ద ప్రారంభమవుతుందని వెల్లడించింది.

ఓకే ప్లే ఇండియా షేర్ల విభజన

హైదరాబాద్ : ప్లాస్టిక్ మౌల్డెడ్ ఫర్నిచర్, అవుట్‌డోర్ ప్లే ఎక్విప్‌మెంట్, ఆటోమోటివ్ పరికరాలు తదితర రంగాల్లో ఉన్న ఓకే ప్లే ఇండియా లిమిటెడ్ తనషేర్లను విభజిస్తున్నట్టు తెలిపింది. ఈక్విటీ షేర్లు 10.1 నిష్పత్తిలో జారీ చేయనున్నట్లు పేర్కొంది. అనగా రూ.10 ముఖ విలువ కలిగిన షేర్‌ను రూ.1 విలువ గల 10 షేర్లగా విభజన చేయడానికి ఆ కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది. కాగా.. దీనికి వాటాదారుల ఆమోదం లభించాల్సి ఉంటుంది.

రూ.15 లక్షల కోట్లకు టీసీఎస్ మార్కెట్ క్యాపిటలైజేషన్

ముంబయి : దేశంలోనే అతిపెద్ద ఐటీ కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) తొలిసారి రూ.15 లక్షల మార్కెట్ క్యాపిటలైజేషన్‌కు చేరింది. యూరోప్ అసిస్టెన్స్ సంస్థతో ఒప్పందం కుదిరినట్లు వెల్లడించడంతో మంగళవారం టీసీఎస్ షేర్ 3.93 శాతం పెరిగి రూ.4,129 ఆల్‌టైం గరిష్ట స్థాయిని తాకింది. గ్లోబల్ అసిస్టెన్స్ అండ్ ట్రావెల్ ఇన్సూరెన్స్ సంస్థ యూరోప్ అసిస్టెన్స్‌తో ఒప్పందంలో భాగంగా ఆ సంస్థకు 'ఎండ్ టు ఎండ్ ఐటీ అప్లికేషన్ సర్వీసెస్' అందించేందుకు యూరప్ అంతటా తాము డెలివరీ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు టీసీఎస్ తెలిపింది.

16న గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలి

సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్

- జీహెచ్ఎంసీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బల్దియా ప్రధాన కార్యాలయంలో సదస్సు



నవతెలంగాణ-సిటీబ్యూరో

బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్యోగ, కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 16న జరిగే గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్ జీహెచ్ఎంసీ ప్రధాన కార్యలయంలో జీహెచ్ఎంసీ ఉద్యోగ, కార్మిక సంఘాల(సీఐటీయూ,ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, హెచ్ఎంఎస్, బీఆర్‌టీయూ, టీఎన్‌టీయూసీ, ఐఎఫ్‌టీయూ, ఏఐయూటీయూసీ)జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ కార్పొరేట్, మతతత్వ విధానాలను నిరసిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను చెప్పాలన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చి 10సంవత్సరాలు పూర్తవుతున్నా రైతాంగ, కార్మికవర్గ,ప్రజల సమస్యలను పరిష్కరించలేదన్నారు.కనీస వేతనం రూ.26వేలు నిర్ణయించకపోవడంతో మున్సిపల్ కార్మికులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు పని భద్రత, ఉపాధి కరువైందన్నారు. ధరలను నియంత్రిస్తామని వాగ్దానం చేసిన బీజేపీ ప్రభుత్వంలోనే 30 నుంచి 56 శాతం మేరకు ధరలు పెరిగాయన్నారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే.వెంకటేశ్ మాట్లాడుతూ.. బీజేపీ రాముని పేరు చెప్పి ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. మత రాజకీయాలు మంచివి కావని, ఒక రాజకీయ పార్టీ అన్ని మతాలనూ ఐక్యంగా చూడాలని హితవు పలికారు. దేశవ్యాప్తంగా దాదాపు 12కోట్ల మంది ఉద్యోగులను తొలిగించారని తెలిపారు. పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరలు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగం సంస్థలైన రైల్వే, ఎల్ఐసీతోపాటు అన్ని సంస్థలనూ ప్రయివేటీకరణ చేస్తున్నారన్నారు. దేశంలో ఐదు లక్షల గ్రామాలల్లో నీళ్ల, కరెంట్ లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నెల 16న దేశవ్యాప్తంగా జరిగే గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలన్నారు.

హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెబ్బారామారావు, జేఏసీ నాయకులు శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ.. కార్మిక సంఘాల పోరాటంతోనే హక్కులను సాధించుకోవచ్చన్నారు. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో పాలించిన కేసీఆర్ కార్మిక వ్యతిరేక విధాలనాను అవలంబించారన్నారు. కార్మికులు, వర్కర్స్‌తోపాటు హక్కుల కోసం పోరాటం చేసిన వారిపై అక్రమ కేసులు బనాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీలో బయోమెట్రిక్ హాజరు పట్టికలో జరుగుతున్న అవకతవకలను అరికట్టాలన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు ఏసురత్నం, టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎంకే జాన్, ఐఎఫ్‌టీయూ జీహెచ్ఎంసీ నాయకులు శివబాబు, ఏఐయూటీయూసీ జీహెచ్ఎంసీ నాయకులు అంజనేయులు, జీహెచ్ఎంసీ జేఏసీ నాయకులు జైపాల్‌రెడ్డి, అంజయ్య, అంబాద్, అనురాధ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

రైలు టిక్కెట్లకు డిజిటల్ చెల్లింపులు చేయండి

- ద.మ.రైల్వే జీఎమ్ అరుణ్‌కుమార్ జైన్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రైల్వే స్టేషన్లలో టిక్కెట్ల కొనుగోలుకై డిజిటల్ చెల్లింపులు చేయాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ ప్రయాణీకులకు విజ్ఞప్తి చేశారు. ప్రయాణీకుల సౌకర్యార్థం అన్ని ముఖ్యమైన రైల్వే స్టేషన్లలో పాయింట్ ఆఫ్ సేల్ మెషిన్లు (పీఓఎస్), ఆటోమేటిక్ టిక్కెట్ వెండింగ్ మెషిన్లు (ఏటీవీఎమ్), యూటీఎస్ మొబైల్ యాప్, యూపీఐ ద్వారా చెల్లింపుల సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చామని మంగళవారంనాడొక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకుంటూ, ఆన్‌లైన్ లావాదేవీలను ప్రోత్సహిస్తూ, నగదు రహిత చెల్లింపులకు దక్షిణ మధ్య రైల్వే ప్రాధాన్యత ఇస్తుందని వివరించారు.

మహిళల భద్రతకు కొత్త చట్టాలు రూపొందించాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు
- అనవసరంగా సోషల్ మీడియా జోలికెళ్లొద్దు :సైకియాట్రిస్ట్, స్టూడెంట్ కౌన్సెలర్ అమ్మాజి



నవతెలంగాణ-సిటీబ్యూరో

క్రైమ్ బ్యూరో రికార్డుల ప్రకారం దేశంలో ప్రతి గంటకి ఒక మహిళ, విద్యార్థినిపై దాడులు జరుగుతున్నాయని, మహిళల రక్షణకు కొత్త చట్టాలు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు అన్నారు. మంగళవారం నారాయణగూడలోని జాహ్నవి కాలేజ్‌లో ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా గర్ల్స్ కన్వెన్షన్ జరిగింది. ప్రముఖ సైకియాట్రిస్ట్, స్టూడెంట్ కౌన్సెలర్ అమ్మాజి, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి మమత హాజరయ్యారు. ఈ సందర్భంగా టి.నాగరాజు మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళలకు భద్రత కల్పించేలా కొత్త చట్టాలను రూపొందించాలన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహిళల అభ్యున్నతి కోసం అనేక పోరాటాలు చేశామన్నారు. ప్రతి మహిళా మరో సావిత్రిబాయిలా, పూలేలా కావాలని కోరారు. అణచివేయబడుతున్న ప్రతి మహిళా అగ్నిజ్వాలై మండాలని, విద్యారంగంతోపాటు రాజకీయాల్లోనూ మహిళలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

స్టూడెంట్ కౌన్సెలర్ అమ్మాజి మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో హార్మోన్ల లోపంతో 12, 13 ఏండ్ల వయసులోనే పెడదోవ పడుతున్నారని, దానికి కారణం సోషల్ మీడియా ఇంపాక్ట్ అని తెలిపారు. యూట్యూబ్, టిక్‌టాక్, ఇన్‌స్టాగ్రామ్, సినిమాల్లో అశ్లీల చిత్రాల వల్లనే అలా అవుతున్నారన్నారు. అనవసరమైన వాటికోసం సోషల్ మీడియా జోలికి పోవద్దని సూచించారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి మమత మాట్లాడుతూ.. దేశంలో మహిళలు అభివృద్ధిలో వెనుకబడటానికి కారణం మనస్మృతి అని, దాన్ని అనుసరిస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం.. స్త్రీని సమాజంలో రెండో తరగతికి చెందిన మనుషుల్లాగా చూస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సరస్వతిని చదువుల తల్లిగా కీర్తిస్తున్నా.. ఆడపిల్ల చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగేందుకు సహకరించరని అన్నారు. ఆధునిక సమాజంలో ఉన్న మహిళలు, అమ్మాయిలు దేశ రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రగతిశీల ఆలోచనలతో అన్ని రంగాలలో తమ స్థానాన్ని దక్కించుకునేలా మహిళా హక్కులు పరిరక్షణకు పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి అప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందన్నారు.

ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లెనిన్, అశోక్ మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన కమిటీ అమ్మాయిల అభ్యున్నతి కోసం పాటుపడాలని, ప్రతి అమ్మాయి సమస్య.. తన సమస్యగా భావించి పరిష్కారం కోసం నిరంతరం పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు స్టాలిన్, శ్రీమన్, సహాయ కార్యదర్శి నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

13 మందితో గర్ల్స్ కన్వీనింగ్ కమిటీ ఎన్నిక

జీఎస్‌సీసీ హైదరాబాద్ జిల్లా గర్ల్స్ కన్వీనింగ్ నూతన కమిటీని 13 మందితో ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా రమ్య కో-కన్వీనర్లుగా పవిత్ర, జువేర, చరణ్‌శ్రీ, సంధ్య, భావన, కమిటీ సభ్యులుగా కవిత, సుష్మ, సహన, సిద్దిక, చంద్రకళ, గాయత్రి, రాధిక, భవ్యను ఎన్నుకున్నారు.

ఫోర్జరీ పట్టాతో..రూ.40 కోట్ల భూకబ్జా


కంబాలపల్లిలో భూమి.. మద్దికుంట భూమికి రిజిస్ట్రేషన్

- తహసీల్దార్ ప్రతిపాదన.. ఎన్‌ఓసీ ఇచ్చిన ఆర్డీఓ
- పేదలకిచ్చిన ఇండ్ల స్థలాల భూమిని కాజేసిన వైనం
- ఫిర్యాదులు పట్టని రెవెన్యూ అధికారులు
- మూడ్రోజుల్లో నివేదిక ఇవ్వాలంటూ కలెక్టర్ ఆదేశం
- అయినా విచారణ చేపట్టని అధికారులు

ఫోర్జరీ ప్రొసీడింగ్‌తో రూ.40 కోట్ల విలువ చేసే పదెకరాల భూమిని కబ్జా చేశారు కొంతమంది ప్రబుద్దులు. కంబాలపల్లిలో భూమి ఉంటే మద్దికుంటలో విలువైన భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వ్యక్తి లేకపోయినా అతని పేరిట మాజీ సైనికుడి కోటాలో ఐదెకరాల్ని కాజేశారు. సదాశివపేట రెవెన్యూలో అంతు చిక్కని భూదందా లోగుట్టు వ్యవహారమిది. ఫోర్జరీ పత్రాలతో ఎన్‌ఓసీకి అర్జి పెడితే గుడ్డిగా తహసీల్దార్ ప్రతిపాదన పంపగా ఆర్డీఓ ఎన్‌ఓసీ ఇచ్చేశారు. ముంబయి జాతీయ రహదారి వెంట ఉన్న విలువైన భూముల్ని కాజేసిన వైనంపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా రెవెన్యూ అధికారులకు పట్టించుకోకపోవడం గమనార్హం. అసలు విషయం తెలిసి బాధిత కుటుంబం లబోదిబోమంటోంది.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని నిజాంపూర్‌కు చెందిన మాజీ సైనికుడు గులాం మహముద్‌కు 22 నవంబర్ 1995లో ప్రభుత్వం కంబాలపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 88లో 5 ఎకరాల భూమిని కేటాయించింది. ప్రొసీడింగ్ నెంబర్ బీ/3883/1995 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం గులాం మహమూద్‌కు పట్టా ఇచ్చింది. మద్దికుంటకు చెందిన ఆరీఫుద్దీన్ మహమూద్ కుటుంబ సభ్యులను సంప్రదించి భూమిని అమ్ముతారా అని అడిగారు. అందుకు గులాం మహమూద్ భార్య నజీమున్నీసాబేగం అంగీకరించారు. దీంతో భూమికి సంబంధించి ఒరిజినల్ పట్టా సరిఫికెట్ ఇవ్వాలని కోరగా.. తన భర్త పేరిట ఉన్న సర్టిఫికెట్‌ను ఇచ్చింది. అది తీసుకెళ్లిన ఆరీఫుద్దీన్.. ఒరిజినల్ ప్రొసీడింగ్ సర్టిఫికెట్ నెంబర్ బీ/3883/1995కు బదులుగా ప్రొసీడింగ్ నెంబర్ బీ/3883/22.11.2000గా ఫోర్జరీ సర్టిఫికెట్ సృష్టించాడు. ఫోర్జరీ సర్టిఫికెట్‌తో ఎన్‌ఓసీ తీసుకున్నారు. కంబాలపల్లిలో గులాం మహమూద్‌కు ప్రభుత్వం ఇచ్చిన భూమికి మార్కెట్ విలువ లేకపోవడంతో.. ఆరీపొద్దీన్ తన సొంత ఊరైన మద్దికుంటలో 88 సర్వే నెంబర్‌లోని పేదల భూమి ఐదెకరాలను ఫోర్జరీ సర్టిఫికెట్ పెట్టి రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. కాగితాల్లో తప్పు పొజిషన్‌లో భూమి లేకపోయేసరికి 88 సర్వే నెంబర్‌లో ఉన్న పేదల ఇండ్ల స్థలాల భూమి రెండెకరాలు, పేదలకు అసైన్డ్ చేసిన మూడెకరాల భూమిని గులాం మహముద్ నుంచి తాము కొనుగోలు చేసినట్టుగా కబ్జా చేశారు.



గుడ్డిగా ఎన్‌ఓసీ ఇచ్చిన అధికారులు


ఒరిజినల్ ప్రొసీడింగ్ కాకుండా ఫోర్జరీ సర్టిఫికెట్ పెట్టి ఎన్‌ఓసీ కోరగా.. రెవెన్యూ అధికారులు కనీసం రికార్డుల్ని పరిశీలించకుండా కాసులకు కక్కుర్తిపడి ఎన్‌ఓసీ ఇచ్చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన అర్జీని పరిశీలించి జత చేసిన ప్రొసీడింగ్ సర్టిఫికెట్ ఒరిజినలా కాదా అన్నది కూడా పరిశీలించలేదు. ఏదీ చూడకుండా తహసీల్దార్ ప్రతిపాదనలు పంపగా ఆర్డీఓ కార్యాలయం నుంచి ఎన్‌ఓసీ జారీ చేశారు. రాజమ్మ పేరిట ఉన్న రెండెకరాల భూమిని కూడా మహ్మద్ ఖాజా పేరిట మార్పిడి చేశారు. లేని వ్యక్తి ప్రకాశ్‌రావు పేరిట మాజీ సైనికుడి కోటాలో ఐదెకరాల్ని కట్టబెట్టారు.

నజీమున్నీసాబేగంను నమ్మించిన వైనం

ఒరిజినల్ ప్రొసీడింగ్ సర్టిఫికెట్‌కు బదులు ఫోర్జరీ చేసి తమ భూమిని కాకుండా మద్దికుంటలో మరొకరి భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్న విషయాన్ని నజీమున్నీసాబేగం గమనించలేదు. తమ భూమిని అమ్ముకున్నందున కొనుగోలుదారులు సంతకాలు చేయమన్న చోట చేసేశారు. తన భర్త పేరిట ఉన్న భూమిని కాటం మల్లేశం, ఆరీఫుద్దీన్ అనే ఇద్దరు వ్యక్తుల పేరిట భూమి రిజిస్ట్రేషన్ జరిగింది. ఆమెకు ఇంగ్లీష్ రాకపోవడంతో డాక్యుమెంట్‌లో ఏం రాశారో చూడలేదు. ఫోర్జరీ సర్టిఫికెట్ గురించి కొన్నాళ్ల తర్వాత తెలుసుకున్న నజీమున్నీసాబేగం 2018 జూన్‌లో జిల్లా కలెక్టర్‌కు ఒక డిక్లరేషన్ ఇచ్చారు. ఆరీపొద్దీన్ తమ భూమిని కాకుండా మద్దికుంటలో ఉన్న వేరొకరి భూమిని కొనుగోలు చేసినట్టు తప్పుడు రిజిస్ట్రేషన్ చేసున్నట్టు మాకు తెల్వదని, మాకున్న కంబాలపల్లిలోని భూమిని మాత్రమే రిజిస్ట్రేషన్ చేశామంటూ ఆమె కలెక్టర్‌కు రాతపూర్వంగా సెల్ఫ్ డిక్లరేషన్ ఇచ్చారు.

ప్రకాశ్‌రావు పేరిట భూమాయ

రాజమ్మ భర్త చెన్న బసప్ప పేరును తొలగించి ఎంఆర్‌ఓ ప్రొసీడింగ్ బీ/3585/95 ద్వారా 1995లో వ్యాపారి మహ్మద్ ఖాజా పేరును చేర్చారు. సర్వే నెంబర్ 88, 55లో రెండెకరాల భూమిని పట్టా మార్పిడి చేశారు. సదాశివపేట మండలంలోని మద్దికుంట గ్రామంలో 88 సర్వే నెంబర్‌లో 95 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నది. అందులోంచి 19 సెప్టెంబర్ 1975లో ప్రొసీడింగ్ నెంబర్ ఎ5/6987/7 ద్వారా 81 ఎకరాల ప్రభుత్వ భూమిని సదాశివపేట మండలంలోని మద్దికుంట గ్రామానికి చెందిన 41 మంది పేదలకు పంచారు. అదే సర్వేనెంబర్‌లో ఉన్న భూమిలోంచి 10 ఎకరాలను ప్రొసీడింగ్ నెంబర్ బీ/3585/93 ద్వారా ఇండ్లు లేని, నైపుణ్యంలేని నిరుపేద కార్మికులకు ఇండ్ల స్థలాల కోసం పంపిణీ చేశారు. మరో 4 ఎకరాలు జాతీయ రహదారికి, మద్దికుంట రోడ్డుకు రెండున్నర ఎకరాలు పోయింది. ఎకరం మాజీ సైనికుడి కుటుంబానికి చెందిన అమీనాబికి పంపిణీ చేశారు. 20 గుంటలు మాత్రమే కారిజ్ ఖాతాగా ఉన్నది. 88 సర్వే నెంబర్‌లో భూమి మిగల్లేదు. పాత ప్రొసీడింగ్ పేరిటనే సింగరాయపాలెంకు చెందిన జీవీఎస్ఎస్ ప్రకాశ్‌రావు మాజీ సైనికుడి పేర 88 సర్వే నెంబర్‌లో 5 ఎకరాల్ని అదే రోజున పట్టా సర్టిఫికెట్ ఇచ్చినట్టు ఫోర్జరీ పట్టా సృష్టించారు. ప్రకాశ్‌రావుకు భూమి కేటాయించినట్టు రెవెన్యూ రికార్డుల్లో ఏ పత్రాలూ లేవు.



రూ.40 కోట్ల భూమి కాజేసిన తంతు

ఫోర్జరీ సర్టిఫికెట్ పెట్టి రిజిస్ట్రేషన్ చేసుకున్న మొత్తం 10 ఎకరాల భూముల విలువ రూ.40 కోట్లపైనే ఉంటుంది. ముంబయి హైవే పక్కన ఉన్న భూములు కావడంతో అధిక ధరకు విక్రయాలు సాగాయి. చేతులు మారాక ప్రస్తుతం ప్లాటింగ్ చేసి గజం భూమిని రూ.20 వేల నుంచి రూ.25 వేలకు విక్రయిస్తున్నారు. భూ కబ్జా గురించి అప్పటి తహసీల్దార్ ఆశాజ్యోతి, ఆర్ఐ వీరేశంకు ఫిర్యాదులు వెళ్లాయి. అయినప్పటికీ భూముల కబ్జా వ్యవహారం గురించి వాళ్లు పట్టించుకోలేదన్న ఆరోపణలున్నాయి.మద్దికుంటలోని 88 సర్వే నెంబర్‌లో ప్రకాశ్‌రావు పేరిట ఐదు ఎకరాలు, మహముద్ పేరిట మరో 5 ఎకరాలను అక్రమ పద్ధతిలో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. జాయింట్ రిజిస్ట్రేషన్ ఉన్న భూమిని ఆరీఫుద్దీన్ ఒక్కడే ఢిల్లీకి చెందిన లతాగుప్తకు విక్రయించారు. ఆమె సదాశివ ఎన్‌క్లేవ్ డెవలప్‌మెంట్ సంస్థకు అప్పజెప్పి ప్లాట్స్ చేసి అమ్ముతున్నట్టు తెలిసింది.

విచారణకు ఆదేశించిన కలెక్టర్

మద్దికుంట భూ కబ్జా గురించి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతికి జనవరి 19న ఫిర్యాదు అందింది. భూమి గోల్‌మాల్ జరిగిన లోగుట్టుకు సంబంధించిన ఆధార పత్రాల్ని కలెక్టర్‌కు ఇచ్చారు.స్పందించిన కలెక్టర్ మూడ్రోజుల్లో విచారణ చేసి నివేదిక ఇవ్వాలని ఆర్డీఓకు రాశారు. 16 రోజులైనా ఎలాంటి విచారణ జరగలేదు. కలెక్టర్ ఆదేశాల్ని రెవెన్యూ అధికారులు ఖాతరు చేయకపోవడం గమనార్హం.

మార్చి 12న పీజీఈసెట్ నోటిఫికేషన్

- 16 నుంచి దరఖాస్తుల స్వీకరణ షురూ
- షెడ్యూల్ విడుదల



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఎంఈ/ఎంటెక్‌తోపాటు ఎంఫార్మసీ, ఎంఆర్క్, ఫార్మా-డీ(పీబీ) కోర్సుల్లో 2024-15 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే పోస్టు గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (పీజీఈసెట్) నోటిఫికేషన్ వచ్చేనెల 12న విడుదల కానుంది. మంగళవారం హైదరాబాద్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో పీజీఈసెట్ కమిటీ మొదటి సమావేశాన్ని నిర్వహించారు. ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, వైస్ చైర్మెన్ ఎస్కే మహమూద్, కార్యదర్శి శ్రీరాంవెంకటేశ్, జేఎన్టీయూహెచ్ వీసీ కట్టా నర్సింహారెడ్డి, పీజీఈసెట్ కన్వీనర్ ఎ అరుణకుమారి, కోకన్వీనర్ బి రవీంద్రారెడ్డి, కోఆర్డినేటర్ బి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారు పీజీఈసెట్ షెడ్యూల్‌ను విడుదల చేశారు. వచ్చేనెల 16 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని అరుణకుమారి తెలిపారు. వాటి సమర్పణకు తుది గడువు మే పదో వరకు ఉందని పేర్కొన్నారు. జూన్ ఆరు నుంచి తొమ్మిదో తేదీ వరకు పీజీఈసెట్ రాతపరీక్షలను నిర్వహిస్తామని వివరించారు.

మాజీ ఎమ్మెల్యే షకీల్‌పై లుక్ ఔట్ నోటీసులు జారీ

- మాజీ ఇన్‌స్పెక్టర్ దుర్గారావుకు బెయిల్




(ఫైల్)

నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రజాభవన్ ముందు బారికేడ్లను ఢీకొన్న కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ3గా ఉన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌కు పోలీసులు లుక్ ఔట్ నోటీసులు జారీ చేశారు. ఇందుకు సంబంధించి పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ప్రజాభవన్ ముందు ప్రమాదం కేసులో ప్రధాన నిందితుడు సాహిల్, అతని తండ్రి మాజీ ఎమ్మెల్యే షకీల్ దుబాయ్‌లో ఉన్నట్టు తమకు సమాచారం ఉందన్నారు. సాహిల్‌తో పాటు మాజీ ఎమ్మెల్యే షకీల్‌పై కూడా లుక్ ఔట్ నోటీసులు జారీ చేశామన్నారు. పంజాగుట్ట మాజీ ఇన్‌స్పెక్టర్, బోధన్ మాజీ ఇన్‌స్పెక్టర్‌ను జడ్జి ముందు హాజరు పరిచామని చెప్పారు. వారిద్దరికీ షరతులతో కూడిన బెయిల్ మంజూరైనట్టు తెలిపారు. కాగా ఈ కేసులో మొత్తం 16 మందిపై కేసు నమోదు చేశామన్నారు. అలాగే, 2022 మార్చిలో జూబ్లీహిల్స్ పీఎస్ పరిధిలో రోడ్డు ప్రమాదంలో ఒక బాబు చనిపోయాడని, ఆ కేసులోనూ మాజీ ఎమ్మెల్యే షకీల్ కొడుకు సాహిల్‌ను తప్పించారనే వార్తలు వచ్చాయన్నారు. ఆ కేసును కూడా తిరిగి విచారణ చేస్తామని.. కోర్టులో ట్రయల్ జరుగుతోందని తెలిపారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో శిశువు మృతి

- వైద్యుల నిర్లక్ష్యం అంటూ బంధువుల ఆందోళన



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

హైదరాబాద్ కోఠిలోని సుల్తాన్ బజార్ ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో మూడ్రోజుల శిశువు మృతిచెందాడు. అందుకు వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ బంధువులు ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే.. నగరంలోని బర్కత్‌పురా రత్ననగర్ ప్రాంతానికి చెందిన సాయికిరణ్, కవిత దంపతులు. ఈ నెల 3న రాత్రి 8.30 గంటల సమయంలో కవిత పురిటినొప్పులతో ఆస్పత్రిలో చేరింది. అదే రోజు రాత్రి 10:40 గంటలకు కవిత మగబిడ్డకు జన్మనిచ్చింది. శిశువు 2.6 కిలోల బరువు ఉన్నాడు. కాగా 5వ తేదీన రాత్రి పసికందును అమ్మమ్మ తన వద్ద కింద పడుకోబెట్టుకుంది. ఆ సమయంలో శిశువు శరీరంలో ఉష్ణోగ్రత తగ్గి నీరసించాడు. వెంటనే ఎస్ఎన్సీయూలో పీడియాట్రిక్ వైద్యులు పరీక్షించి బాబు ఆరోగ్యంగానే ఉన్నాడని తెలిపారు. పుట్టిన 24 గంటలలోపు శిశువులకు ఇచ్చే వ్యాక్సిన్ కూడా ఇచ్చారు. ఇదిలా ఉండగా, మంగళవారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో శిశువు శరీరం నీలం రంగులోకి మారి తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే వైద్యుల వద్దకి తీసుకెళ్లగా.. పరీక్షించారు. పరిస్థితి విషమించి చనిపోయాడు. సాధారణంగా బాబును పడుకోబెట్టి పాలు తాగించడం ద్వారా ఇలా అవుతుందని వైద్యులు చెబుతున్నారు. అయితే పసికందు మృతిచెందడానికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని బంధువులు ఆందోళన చేపట్టారు. ఆస్పత్రి వార్డులో వైద్యులు తక్షణమే రావాలని.. మందుల ట్రేలను, ఫర్నీచర్‌ను కింద పడేయడంతోపాటు సముదాయించేందుకు వెళ్లిన ఆర్ఎంవోను దూషిస్తూ దాడికి పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న సూపరింటెండెంట్ డాక్టర్ కె.రాజ్యలక్ష్మి అక్కడికొచ్చారు. పసికందు మృతికి కారణాలు తెలుసుకొని.. బంధువులతో చర్చించి వారిని సముదాయించి ఆందోళన విరమింపజేశారు. సుల్తాన్ బజార్ ఇన్‌స్పెక్టర్ కె.ముత్తు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు.

పదేండ్లు మేం ఒప్పుకోలే...

- రెండు నెలల్లోనే రేవంత్ ఒకే అన్నారు...
- కేంద్ర మంత్రి షెకావత్ మాటలు శుద్ధ అబద్ధం : మాజీ మంత్రి ఎస్.నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కృష్ణానదిపై ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించేందుకు తమ ప్రభుత్వం పదేండ్లపాటు ఒప్పుకోలేదని మాజీ మంత్రి ఎస్.నిరంజన్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే కేంద్రం ఒత్తిడికి లొంగి సంతకం పెట్టారని ఆయన ఆరోపించారు. ఈ విషయంలో కేంద్ర మంత్రి గజేంద్ర షెకావత్ మాటలు శుద్ధ అబద్ధమని విమర్శించారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రులు జి.జగదీశ్ రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎంపీ లింగయ్య యాదవ్‌తో నిరంజన్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన సమావేశాల్లో కేఆర్ఎంబీకి సంబంధించి బీఆర్ఎస్ సర్కార్ ఒప్పుకోలేదని మినిట్స్‌లో స్పష్టంగా ఉందని గుర్తుచేశారు.ఈ అంశంపై అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకుపోవాలని డిమాండ్ చేశారు. కృష్ణా జలాల్లో న్యాయమైన వాటి దక్కే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

'ఫుట్ పాత్ ఆక్రమణల వలనే ప్రమాదాలు'



నవతెలంగాణ - హస్తినాపురం

రోడ్డుపై ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకొని షెడ్లను వేయడంతో పాటు డబ్బాలు, టీ కొట్టులు ఏర్పాటు చేయడం వలనే రోడ్డు ప్రమా దాలు జరుగుతున్నాయని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. జీహెచ్ఎంసీ శానిటేషన్ సిబ్బంది, డి ఆర్ ఎఫ్ బృందం పోలీస్ బందోబస్తుతో జడ్పీ రోడ్‌లో ఫుట్ పాత్ ఆక్రమ ణలను మంగళవారం తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ బి.యన్.రెడ్డి నుండి భూపేష్ గుప్తా నగర్ వరకు జెడ్పి రోడ్‌లో ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకొని వ్యాపారాలు కొనసాగించడం వలన రోడ్డు చిన్నగా అయిం దని, రోజురోజుకూ పెరుగుతున్న వాహన రద్దీ వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ ప్రమాదాలను నివారించేందుకే ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగిస్తున్నట్టు తెలిపారు. రోడ్డును ఆక్రమించుకున్న వారికి చలాన్లు విధించినట్లు తెలిపారు. వారితో గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

'నులి పురుగుల నిర్మూలనలో ఉపాధ్యాయుల సహకారం అవసరం'



నవతెలంగాణ - ధూల్ పేట్

జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో ఉపాధ్యాయుల సహకారం అవసరమని పురానాపూల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ బుస్రా అంజుమ్ అన్నారు. పురానాపూల్‌లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ నెల 12,19 తేదీలలో వేయనున్న నులి పురుగుల నిర్మూలన గోళీలు, మందులు సందర్భంగా 27 ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాల, మదర్సా, ఆశ్రిత హెూం తదితర ఉపాధ్యాయులతో, వాలంటీర్లతో, అంగన్వాడీ, ఎ.ఎన్.ఎం.లతో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిర్వహించే ప్రణాళికలు, సూచనలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ నగర్, పురానాపూల్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగు పండితులు డాక్టర్ ఎస్.విజయ భాస్కర్, ఉర్దూ షరీఫ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇంచార్జీ హెచ్.ఎం.మహ్మద్ అబ్దుల్ నహీమ్, కోకాతట్టి ఉపాధ్యాయురాలు అశ్విని, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



● మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

కమ్యూనిటీ భవన నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమా ణాలు పాటించాలని మేయర్ చిగిరింత పారిజాత నర్సిం హారెడ్డి అన్నారు. మంగళవారం మహేశ్వరం నియోజక వర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 20వ డివిజన్‌లో ఉన్న బడంగ్‌పేట్ ఓల్డ్ విలేజ్‌లో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ బిల్డింగ్ నిర్మాణ పనులను స్థానిక కార్పొ రేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పేదలకు అభి వృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. కమ్యూనిటీ భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద, బడుగు, బలహీన వర్గాలకు మేలు చేయడానికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు,అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధితులు నిర్భయంగా ఫిర్యాదు చేయండి

● రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు



నవతెలంగాణ-హయత్ నగర్

బాలికలు, మహిళలను వేధించే పోకిరిలపై బాధితులు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు అన్నారు. రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్, షీ టీమ్స్ ఆధ్వర్యంలో ఈవ్ టీజర్లకు రాచకొండ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం కౌన్సి లింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషన ర్ మాట్లాడుతూ రాచకొండ కమిషనరేట్ పరిధిలో మహిళలను, యువతులను వేధింపు లకు గురిచేస్తున్న 108 మందిని (మేజర్స్-67, మైనర్స్-41) షీ టీమ్స్ అరెస్టు చేసినట్టు తెలిపారు. వారికి ఎల్బీనగర్ (ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆఫీసు)లో కౌన్సిలర్స్‌తో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించినట్టు తెలిపా రు. గత నెల 16 నుండి 31 వరకు 133 ఫిర్యాదులు అందాయని, రాచకొండ మహిళా రక్షణ విభాగం అధిపతి టి.ఉషా విశ్వనాథ్ డీసీపీ తెలిపారు. ఫిర్యాదులపై విచారణ చేపట్టి దర్యాప్తు పూర్తి చేశామన్నారు. మహిళలు వేధింపులకు గురి అయినప్పుడు వెంటనే షీ టీమ్స్, రాచకొండ వాట్సాప్ నెంబర్ 8712662111 ద్వారా లేదా ప్రాంతాల వారీగా భువనేశ్వరి ఏరియా- 8712662598, చౌటుప్పల్ ఏరియా- 8712662599, ఇబ్రహీంపట్నం ఏరియా - 8712662600, కుషాయిగూడ ఏరియా- 8712662601, ఎల్బీనగర్ ఏరియా- 8712662602, మల్కాజిగిరి ఏరియా- 8712662603, వనస్థలిపురం ఏరియా- 8712662604 నెంబర్ల ద్వారా నిర్భయంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ వెంకటేశం, ఇనిస్పెక్టర్ ఎస్.దేవేందర్, పి.పరశురాం, అడ్మిన్ ఎస్ఐ రాజు, షీ టీమ్స్ సిబ్బంది, కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పని చేయాలి



● మాజీ ఎమ్మెల్యే కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ - బడంగ్‌పేట్

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడలో ఉన్న ఏపీఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేసిన బూత్ కమిటీల సమావేశానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని కోరారు. అనంతరం కోమటికుంట చెరువు సుందరీకరణ నిర్మాణ పనులను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్లగుడం సంతోషి శ్రీనివాస్ రెడ్డి, ఎర్ర మహేశ్వరి జైహింద్, మనోహర్, బాలు నాయక్, సీనియర్ నాయకులు నవ్వారు మల్లారెడ్డి, బోయపల్లి వెంకట్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, నవ్వారు రాజీరెడ్డి, బిక్షపతి రెడ్డి, సంరెడ్డి రాంరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఎం.శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జక్కిడి విష్ణువర్ధన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, గుర్రం లక్ష్మారెడ్డి, లింగారెడ్డి, వెంకటేష్ గౌడ్, హేమంత్ రెడ్డి, ధీరజ్ రెడ్డి, సతీష్ గౌడ్, జంగయ్య, వరుణ్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సహకార సంఘం సాధారణ సమావేశం

నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ సహకార సంఘం పాలకవర్గ సమావేశాన్ని (DCCB చైర్మన్) సంఘ అధ్యక్షులు కొత్తకుర్మ సత్తయ్య అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. దీంతో నవంబర్ నుండి జనవరి వరకు సంఘ జమ ఖర్చులను ఆమోదించారు. కొత్త సభ్యులుగా 58 మందిని చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వల్పకాలిక, దీర్ఘకాలిక అప్పులుగా రూ.3కోట్ల71లక్షల అప్పులు మంజూరు చేసినట్టు తెలిపారు. 62 మంది పారు బాకీ దారులపై చట్టపరమైన చర్యలతో అప్పులు వసూలు చేయడానికి తీర్మానం, సభ్యుల సంక్షేమం కోసం పలు తీర్మానాలు చేసినట్లు తెలిపారు. అనంతరం సంఘ రైతు సంరెడ్డి రంగారెడ్డి బ్రాహ్మణ పల్లి వాస్తవ్యులు మరణించినందున వారి కుటుంబ సభ్యులకు రూ 25,000 చెక్కును చైర్మన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు కొత్త రాంరెడ్డి, డైరెక్టర్లు సామ సంజీవరెడ్డి, చెక్క లక్ష్మమ్మ, కుతాడి నర్సింగ్ రావు, కొంద్రు స్వప్న, చాపల యాదగిరి, శీలం లక్ష్మమ్మ, జక్క కృష్ణా రెడ్డి, సామ సత్యనారాయణ రెడ్డి, జిట్టా భార్గవి సంఘ సెక్రెటరీ వై.రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తుకొస్తున్నాయి చిన్ననాటి అనుభూతులు

● త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డి



నవతెలంగాణ - ధూల్‌పేట్

దూద్‌బౌలిలో చిన్ననాటి మిత్రులతో నాటి అనుభూతులు గుర్తుకొస్తున్నాయని త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డి అన్నారు. పాతబస్తీ దూద్‌బౌలిలో బీజేపీ రాష్ట్ర నాయకులు సీ.అశోక్ కుమార్ యాదవ్ మంగళవారం ఏర్పాటు చేసిన పౌర సన్మాన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. అశోక్ దాదాతో నాకున్నది మరపురాని బంధమన్నారు. ఢిల్లీకి రాజైనా ఓ అమ్మకు కొడుకే.. చిన్న నాటి మిత్రులకు ఎప్పటికీ మిత్రుడేనన్నది స్పష్టంచేశారు. తన చిన్ననాటి ఇంటర్ చదవే రోజులు దాదాపు 1968 నుంచి అశోక్ దాదాతో తనకు పరిచయముందనీ అనుబంధాలను గుర్తు చేశారు. తాను చేసిన ఏ ఉద్యమమైనా వాటిలో ఆయన ప్రమేయం, పాత్ర లేకుండా జరగలేదన్నారు. తాను అనేక ఉద్యమాలు చేసినప్పుడు తనతోపాటు పనిచేసి పోలీసుల లాఠీ ఛార్జ్‌లను ఎదుర్కొని, ఎమర్జెన్సీ సమయంలో తనతోపాటు జైలు జీవితం కూడా గడిపారన్నారు. నాడు ఎమర్జెన్సీ కాలంలో పనిచేసి కష్టాలను ఎదుర్కొన్న వారిని కలిపేందుకు కరీంనగర్, జగిత్యాలకు తీసుకెళ్లారని పేర్కొన్నారు. తాను ఇక్కడికి గవర్నర్‌గా రాలేదని, తన చిన్న వయస్సులో ఇక్కడి ప్రాంతంలో తిరిగిన వాడిగా వచ్చానని అన్నారు. ఈ దూద్ బౌలిలో తిరిగిన ఆయన నాటి అనుభూతులను పంచుకొన్నారు. అనంతరం తనను సన్మానించిన ఈ బస్తీ వాసులకు, ప్రముఖులకు, కార్పొరేటర్లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు మహమ్మద్ గౌస్, కార్పొరేటర్ సున్నం రాజమోహన్, రాజేశ్వర్‌రావు వర్మ కుటుంబ సభ్యులు, మధుకర్ యాదవ్, శివానంద్ యాదవ్, ప్రకాశ్, బీజేపీ నాయకులు నరేష్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయి పోటీల్లో

విజేతగా నారాయణ పాఠశాల విద్యార్థులు



నవతెలంగాణ - చైతన్యపురి

గత ఏడాది నవంబర్ 30న నేషనల్ స్పేస్ సొసైటీ (ఎన్ ఎస్ ఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ 'లైవ్ ఇన్ హెల్తీ స్పేస్ అగ్రికల్చర్' పోటీల్లో దాదాపు 11 దేశాల నుండి 249 ప్రాజెక్టుల ద్వారా 1259 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు నారాయణ పాఠశాల ఆర్కేపురం విభాగం ఎజిఎం హేమంబర్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ ఆర్కేపురం నారాయణ పాఠశాల బ్రాంచ్ విద్యార్థులు అంతరిక్షాన్ని ఏ విధంగా సస్యశ్యామలం చేయాలో వారి ప్రాజెక్టు ద్వారా ప్రదర్శించి అంతర్జాతీయ పోటీల్లో మొదటి స్థానంలో నిలిచి విశ్వ విజేతలుగా గెలుపొందినట్టు తెలిపారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి సహకరించిన నాసా ఇంచార్జి అరుణ, వెంకటేశ్వర్ లకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ డి శివరంజని, కోఆర్డినేటర్ రఫీ, ప్రిన్సిపాల్ నీరజ, అకాడమిక్ డీన్ మహేష్, ఏఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

'డేటా ప్రోగ్రాం శిక్షణ'లో సర్టిఫికెట్లు అందజేత



నవతెలంగాణ-హయత్ నగర్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్‌లో లీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పది రోజుల పాటు నిర్వహించిన మహిళలకు డేటా ప్రోగ్రాం శిక్షణలో విజయవంతంగా పూర్తిచేసిన విద్యార్థినులకు కళాశాల ప్రిన్సిపాల్ జ్యోస్న ప్రభ సర్టిఫికెట్లు అందజేశారు. ఎన్ఎస్ఎస్ -2 మహిళా విభాగం ప్రోగ్రాం అధికారి డాక్టర్ జహీదా బేగం పర్యవేక్షణలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయబడి, మహిళా విద్యార్థులు డేటా శిక్షణలో నైపుణ్యం ప్రదర్శించడం చాలా సంతోషం కలిగించిందని, విద్యార్థులు తమ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవడానికి దోహదపడు తుందని ఆకాంక్షించారు. లీడ్ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ సంజీవ్ అందించిన తోడ్పాటు మరువలేనిదని, వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ బి. రవీందర్, డాక్టర్ మల్లేశం, డాక్టర్ సునీత, డాక్టర్ మంజు, హృదయ రాజు, రమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - ధూల్‌పేట్

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలనీ సీఐటీయూ గోషామహల్ నాయకులు జంగయ్య డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 16న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని, ఆశా వర్కర్లు సమ్మెలో పాల్గొనాలని బేగం బజార్ యుపీహెచ్సీ మెడికల్ అధికారికి వర్కర్‌తో కలిసి మంగళవారం సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాలలో సేవలందిస్తున్న ఆశా వర్కర్లు, అంగన్‌వాడీల పట్ల నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్మికుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన సమ్మెలో ఆశా వర్కర్లు, అంగన్‌వాడీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

క్షమాపణలు చెప్పకుంటే తెలంగాణలో తిరగనివ్వం



● కన్వీనర్ బండి మధుసూదన్ రావు

నవతెలంగాణ - చైతన్యపురి

సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ వెంటనే క్షమాపణ చెప్పాలని, లేదంటే తెలంగాణలో తిరగనివ్వమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్ రావు హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఎల్బీనగర్ ఏసీపీ జానకి రెడ్డికి బాల్క సుమన్‌పై చర్యలు తీసుకోవాలని ఆలేటి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు బాల్క సుమన్ చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకే ఇలాంటి పనికిమాలిన మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. చెన్నూరు నియోజకవర్గంలో ప్రజలు బాల్క సుమన్‌కు బుద్ధి చెప్పినా సిగ్గు రాకపోవడం శోచనీయమన్నారు. పదేండ్లు దోపిడి దొంగల మీద యుద్ధం చేసిన సీఎం రేవంత్ రెడ్డిపై మాట్లాడే అర్హత, స్థాయి నీది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ నాయకులు చేసిన తప్పులకు బాల్క సుమన్, కేటీఆర్‌లు ముక్కు నేలకు రాయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన రాష్ట్ర నాయకులు చిలక ఉపేందర్ రెడ్డి, పున్న గణేష్, మహేశ్వరం యూత్ వైస్ ప్రెసిడెంట్ జ్ఞానేశ్వర్ యాదవ్, రమేష్, శివ, రాజు నాయక్, నబి, సలీం, ప్రేమ్, భాస్కర్, హరి, పింటూ, విప్లవ్, శ్రీకాంత్, సంతోష్ తదితరులు ఉన్నారు.

బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం..

సీఎం రేవంత్ రెడ్డిని చెప్పుతో కొడతా అని నోటికి వచ్చిన అసభ్యకరమైన భాష వాడిన చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మను తెలంగాణ ఉద్యమకారుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాము మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో చైతన్యపురిలో మంగళవారం దహనం చేశారు. తర్వాత చైతన్యపురి పోలీస్ స్టేషన్లో బాల్క సుమన్ పై ఫిర్యాదు చేశారు. చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఇనిస్పెక్టర్ జి. వెంకటేశ్వర్లును కోరారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, అరుణ్ మాదిగ, విజయ్ మాదిగ, సతీష్ మాదిగ, పొదిళ్ల సతీష్ గౌడ్, కోడూరి శ్రీనివాస్, శివ కుమార్, కిరణ్, చిన్న గౌడ్, సంతోష్, రామ్ బాబు, బోనగిరి లింగయ్య, నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



16న జరిగే సమ్మెను విజయవంతం చేయాలి



నవతెలంగాణ- హయత్ నగర్

ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జాజాల రుద్రకుమార్ అన్నారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నర్సిరెడ్డి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ కార్పొరేటు, మతోన్మాద విధానాలను తిప్పికొడదామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఆటోనగర్ సీనియర్ నాయకులు సిహెచ్. కృష్ణయ్య, అంజనేయులు, దయానంద్, వెంకటమ్మ, చంద్రరేఖ, దేవి సింగ్ , సుభద్ర, శ్రీదేవి సుగుణమ్మ, లలిత, మౌనిక, అరవింద్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-తుర్కయంజాల్

ఈ నెల 16న జరిగే దేశ వ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌లో మున్సిపల్ కార్మికులు, స్వచ్ఛ ఆటో డ్రైవర్లు భాగస్వాములు కావాలని మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో తుర్కయాంజాల్ మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కిషన్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ విధానం రద్దు చేసి మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. కనీస వేతనం రూ.26,000లు ఇవ్వాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉద్యోగ, కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ..అక్రమంగా తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16న నిర్వహించనున్న సమ్మెలో మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మండల సత్యనారాయణ, బి.మాల్యాద్రి, యం.యాదయ్య, మున్సిపల్ కార్మికులు ముత్యాలు, చంద్రయ్య, భాస్కర్, శివ, మహేష్, మల్లయ్య, మహిపాల్, యాదగిరి, వసురయ్య, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- నాగోల్

ఈ నెల 16న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం నాగోల్ డివిజన్‌లో నాగోల్ డివిజన్ భవన నిర్మాణ కార్మిక సంఘం సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా కోశాధికారి గోకమల్ల చైతన్య, సరూర్నగర్ సర్కిల్ కన్వీనర్ మల్లెపాక వీరయ్య మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేండ్లు అవుతున్నా కార్మిక, కర్షక, సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సీపీఎం కన్వీనర్ సిహెచ్ వెంకన్న, నాగోల్ డివిజన్ భవన నిర్మాణ కార్మిక సంఘం కోశాధికారి ఎండి లతీఫ్ పాల్గొన్నారు.



మహిళ అదృశ్యం



నవతెలంగాణ-జవహర్‌నగర్

ఓ మహిళ ఇంటి నుంచి వెళ్లిపోయిన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. జవహర్‌నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్ర రాష్ట్రానికి చెందిన చిట్టీ నర్సింగ్ తన భార్యా రేఖ ఒక కొడుకు, ఇద్దరు కుమార్తెలతో వలస వచ్చి చెప్పుల దుకాణం నడిపిస్తూ, గత 10 ఏండ్ల నుంచి సాయిబాబా నగర్‌లోని సొంత ఇంట్లో నివాసం ఉంటున్నారు. నాలుగు సంవత్సరాలుగా రేఖకు మద్యం సేవించే అలవాటు ఉందని, తాగినప్పుడు ఆమె అసాధారణంగా ప్రవర్తిస్తుందని తెలిపారు. సోమవారం గ్యాస్ సిలిండర్ తెస్తానని డబ్బులు తీసుకొని, మద్యం సేవించి సాయంత్రం ఏడు గంటల సమయంలో దమ్మాయిగూడ పెట్రోల్ బంక్ దగ్గర పడిపోయింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లి ఆమెను ఇంటికి తీసుకొచ్చారు. మరుసటి రోజు రేఖ ఎవరితోనూ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లి పోయి ఇంతవరకు ఇంటికి రాలేదు. బంధువుల ఇంట్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఏయూలో డీప్ డైవ్ ఇన్ మెషిన్ లెర్నింగ్



నవతెలంగాణ-ఘట్‌కేసర్

మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల అనురాగ్ యూనివర్సిటీలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ విభాగం ఆధ్వర్యంలో డీప్ డైవ్ ఇన్ మెషిన్ లెర్నింగ్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఐ ట్రిబుల్ ఈ, సిఐఎస్ సహకారంతో మెటావర్స్ క్లబ్ నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని క్లబ్ లీడ్ డేటా సైన్స్ రిసోర్స్ పర్సన్ అబ్దుల్ కుద్దూస్‌తో కలిసి యూనివర్సిటీ ప్రొఫెసర్ వి. విజయ్ కుమార్, హెచ్‌ఓడి డాక్టర్ ఎ. మల్లికార్జున రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మిషన్ లెర్నింగ్ పై వర్క్ షాప్ లలో పాల్గొని వాస్తవ ప్రపంచ అప్లికేషన్లలో మెషిన్ లర్నింగ్ అల్గారితం పాత్రను అర్థం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవెంట్ కోఆర్డినేటర్లు ఎస్ దీపిక, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం తృప్తి, విద్యార్థులు పాల్గొన్నారు.



'కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి'

నవతెలంగాణ-కాప్రా

నాచారం డివిజన్‌లో టెండర్లు దక్కించుకొని పనులు చేయకుండా స్థానిక ప్రజలను ప్రజాప్రతినిధులను అధికారులను ఇబ్బంది పెడుతున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని పనులు ప్రారంభమయ్యేలా చూడాలని నాచారం డివిజన్ కార్పొరేటర్ జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ శాంతి సాయి జెన్ శేఖర్‌తో పాటు మల్లాపూర్ డివిజన్ , హౌసింగ్ బోర్డ్ డివిజన్, చర్లపల్లి డివిజన్‌లో కూడా ఈ కాంట్రాక్టర్ ఇలాగే వ్యవహరిస్తున్నాడని కార్పొరేటర్లు అందరూ కలిసి ఉప్పల్ శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డికి ఫిర్యాదు చేశారు.



కాంగ్రెస్ నాయకులు వేధింపులకు గురిచేస్తున్నారంటూ అర్ధనగ్న ప్రదర్శన

నవతెలంగాణ-ఘట్కేసర్

జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపల్ కౌన్సిలర్ బొక్క సంగీత భర్త ప్రభాకర్ రెడ్డి, స్థానిక ఎస్సై అశోక్ రెడ్డి వేధింపులు, అక్రమ కేసులు పెడుతున్నారని నిరసనగా ఘట్‌కేసర్‌కు చెందిన బీజేపీ సీనియర్ నాయకులు సీబీఎఫ్‌సీ సభ్యులు కొమ్మిడి మైపాల్ రెడ్డి మంగళవారం ఘట్‌కేసర్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు అర్ధనగ్న ప్రదర్శనతో బైఠాయించి నిరసన తెలిపారు. అక్కడికి పోలీసులు చేరుకొని ఆయనను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీస్ స్టేషన్‌లోనూ మహిపాల్ రెడ్డి నిరాహార దీక్ష చేపట్టారు. మహిపాల్ రెడ్డికి ఎంపీటీసీ శోభారాణి, బీజేపీ కార్యకర్తలు మద్దతు తెలిపారు.



రసీదు ఇవ్వలేదని జిల్లా ఏసీకి ఫిర్యాదు

నవతెలంగాణ-ఘట్కేసర్

వసూలు చేసిన ఇంటి పన్నుకు రసీదు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మేడ్చల్ అడిషనల్ కలెక్టర్ కు మంగళవారం బాధితుడు బాల నరసింహ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఫిర్యాదు చేశారు. ఘట్‌కేసర్ గట్టు మైసమ్మ గుట్ట బైపాస్ రోడ్డులోని తన ఇంటి పన్ను రూ.48, 500నగదును గత సంవత్సరం జూలైలో మున్సిపల్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌కు చెల్లించినప్పటికీ రసీదు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని, వెంటనే తనకు రసీదు అందజేసి సదరు కంప్యూటర్ ఆపరేటర్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో బాధితుడు బాల నరసింహతో పాటుగా కౌన్సిలర్ కడుపోళ్ల మల్లేష్, ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిండ్ల ముత్యాలు యాదవ్, బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, వైస్ ప్రెసిడెంట్ కె. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



కుష్టు వ్యాధిగ్రస్తులకు మనోధైర్యాన్ని కల్పించాలి

- రిలైబుల్ ట్రస్ట్ అధినేత సత్యానంద్.

నవతెలంగాణ-జవహర్ నగర్

కుష్టు వ్యాధి బారిన పడిన వారిని మానవతా దృక్పథంతో చూడాలని, వారికి అన్ని విధాలుగా సహకరించి, మనోధైర్యాన్ని కలిగించాలని రిలైబుల్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత సత్యానంద్ అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లెప్రసీ కాలనీలో అంతర్జాతీయ కుష్టు వ్యాధి దినోత్సవం సందర్భంగా రిలైబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుష్టు వ్యాధిగ్రస్తులకు 60 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్లు సింహరాజు, జోసెఫ్, స్లాప్-టిస్ అధ్యక్షుడు యం రమేష్, లెప్రసీ కాలనీ అధ్యక్షుడు బూడిద వెంకటేష్, కె.అనుసూయ, మేరి కాలనీ వాసులు పాల్గొన్నారు.



ప్రజలకు అవగాహన కల్పించడంలో పత్రికల పాత్ర మరువలేనిది

- జవహర్ నగర్ కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఫారూఖ్

నవతెలంగాణ- జవహర్ నగర్

ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంలో పత్రికల పాత్ర మరువలేనిదని జవహర్ నగర్ కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ నూరుద్దీన్ ఫారూఖ్ అన్నారు. నవ తెలంగాణ దినపత్రిక క్యాలెండర్‌ను ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ తాజా సమాచారలతో ముందుకు సాగుతున్న నవ తెలంగాణ దినపత్రిక భవిష్యత్తులో మరింత అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డివిజన్ ఇన్‌చార్జ్ షేక్ జహంగీర్, జవహర్ నగర్ రిపోర్టర్ బూడిద నరేందర్, ఉన్నారు.

ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచాలి

- అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి
- దేశవ్యాపిత కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేద్దాం
- సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి జె.చంద్రశేఖర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఐసీడీఎస్‌కు బడ్జెట్‌ను పెంచాలని సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి జె.చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కమిటీ సమావేశం కమలానగర్‌లోని సీఐటీయూ కార్యాలయంలో యూనియన్ అధ్యక్షురాలు కామ్రేడ్ జి.సునీత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి చంద్రశేఖర్ హాజరై మాట్లాడారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్పొరేట్, మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై చార్జి ప్రకటిస్తూ లక్షలాది కుటుంబాల ఇంటింటికీ వెళ్ళి క్యాంపెయిన్ చేయాలన్నారు. ఈ నెల 16వ తేదీన చేపట్టనున్న కార్మిక సమ్మె - గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని జాయింట్ ప్లాట్ ఫాం ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ, సీఐటీయూ, హెచ్ఎంఎస్, 3 ఐఎఫ్టీయూలు, బీఆర్‌టీయూ, టీఎన్టీయూసీ, ఏఐటీయూసీ, ఉద్యోగ సంఘాల ఆలిండియా ఫెడరేషన్లు, స్కీమ్ వర్కర్ల ఫెడరేషన్లు, సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) పిలుపునిచ్చినట్టు తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేండ్లు పూర్తయిందనీ, ఈ కాలంలో అంగన్‌వాడీఉద్యోగుల సమస్యలైన పర్మినెంట్, కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్‌ఐ, ఉద్యోగ భద్రత, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లింపు తదితర ఏ ఒక్క సమస్యనూ కేంద్ర ప్రభుత్వం పరిష్కరించలేదన్నారు. పైగా ఐసీడీఎస్‌కు బడ్జెట్ తగ్గించి నిర్వీర్యం చేస్తున్నట్టు తెలిపారు. ఈ విధానాలను నిరసిస్తూ, ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలని, అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జరిగే దేశవ్యాప్త సమ్మెలో జిల్లాలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గడిచిన పదేండ్ల కాలంలో కేంద్రం ఐసీడీఎస్‌కు 60శాతం బడ్జెట్‌ను తగ్గించడంతో ఐసీడీఎస్ బలహీనపడిందన్నారు. ఈ కారణంగానే అంగన్‌వాడీ ఉద్యోగులకు సకాలంలో వేతనాలు రావడం లేదన్నారు. టీఏ, డీఏలు మొత్తమే చెల్లించడం లేదన్నారు. కొత్తగా పక్కా భవనాలు కట్టించడం లేదనీ, అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించడం లేదనీ, నాణ్యమైన పోషకాహారం ఇవ్వడం లేదనీ, ఏండ్ల తరబడి పెండింగ్ బిల్లులు చెల్లించడం లేదనీ, ఖాళీ పోస్టులను భర్తీ చేయడం లేదని తెలిపారు. బడ్జెట్ తగ్గింపు వల్ల ఐసీడీఎస్ సమస్యల వలయంగా మారిందన్నారు. 2013లో 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సమావేశం స్కీమ్ వర్కర్లలో భాగమైన అంగన్‌వాడీ ఉద్యోగులను కార్మికులుగా గుర్తించి, కనీస వేతనం ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్‌ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని, స్కీముల ప్రయివేటీకరణ ఆపాలని నిర్ణయం చేసిందనీ, ఈ నిర్ణయం జరిగి పదేండ్లు దాటినా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నేటికీ అమలు చేయడం లేదన్నారు. ఏడాదిన్నర క్రితం సుప్రీంకోర్టు దేశవ్యాప్తంగా అంగన్‌వాడీఉద్యోగులకు గ్రాట్యుటీ చెల్లించాలని తీర్పునిచ్చిందనీ, దీన్ని కూడా కేంద్ర ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యపు వైఖరి వల్ల అంగన్‌వాడీ ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి ఉన్ని కృష్ణ మాట్లాడుతూ ఐసీడీఎస్, అంగన్‌వాడీ ఉద్యోగుల పట్ల వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న కేంద్ర బీజేపీ విధానాలను నిరసిస్తూ, ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచాలని, అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం ఇచ్చిన హామీలతోపాటు కాంగ్రెస్ మేనిఫెస్టోలో అంగన్వాడీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ జరిగే దేశవ్యాప్త సమ్మెలో జిల్లాలోని అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బి.శోభారాణి ఉపాధ్యక్షురాలు పి.శివరాణి, రమ, తదితరులు పాల్గొన్నారు.

అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- అధికారులతో సమీక్ష సమావేశం



నవతెలంగాణ-కాప్రా

అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి ఉప్పల్ నియోజకవర్గాన్ని రాష్ట్రం లోనే నంబర్ 1 నియోజకవర్గం గా తీర్చిదిద్దాలని ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం కాప్రా మున్సిపల్ కార్యాలయంలో కాప్రా డివిజన్ డీసీ ముకుంద్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన అన్ని విభాగాల సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు అందరూ తమ డివిజన్ల లో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, శాంతి సాయి జెన్ శేకర్,వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి'

- మేడిపల్లి తహసీల్దారుకు వినతిపత్రం అందించిన అఖిలపక్ష నాయకులు



నవతెలంగాణ-బోడుప్పల్

మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండల పరిధిలోని సర్వే నెంబరు 103 లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి చేపడుతున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అఖిలపక్ష పార్టీల నాయకులు తహసీల్దారు హసీనాకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ సర్వే నెంబరు 103లో గతంలోనే 3 ఎకరాల స్థలాన్ని రజక ఆత్మగౌరవ భవనానికై సర్కారు స్థలం కేటాయించిందని అయితే సదరు స్థలంలో కొందరు కబ్జాదారులు తప్పుడు పట్టాలు సృష్టించి ప్లాట్లు అమ్ముకున్నారన్నారు. కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపడుతుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ స్థలాలను కాపాడి పేదలకు అవసరమైన డబుల్ ఇండ్ల నిర్మాణం చేపట్టేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు స్వీకరించిన తహసీల్దారు హసీనా కబ్జాలపై విచారణ జరిపి ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పలు పార్టీలకు చెందిన నాయకులు సుక్క జయేందర్,జైపాల్ రెడ్డి, దేవి సింగ్, బొట్టుమంచి సునీల్, గణేష్ తదితరులు ఉన్నారు.

'డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా..'

- 9న తెలంగాణ సఫాయి కార్మికుల సంఘం విజయోత్సవ సభ
- హాజరవుతానిని ప్రొ.కోదండరాం హామీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ సఫాయి కార్మికుల సంఘం డిమాండ్లు న్యాయమైనవేనని, పరిష్కరించగల్గినవేనని ఎమ్మెల్సీ ప్రొ. కోదండరాం అన్నారు. జీహెచ్ఎంసీలో ఇటీవలే స్థాపించిన తెలంగాణ సఫాయి కార్మిక సంఘం ఈ నెల 9వ జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించనున్న విజయోత్సవ సభకు రావాలని సంఘం అధ్యక్షుడు కపాదానం ఎమ్మెల్సీకి మంగళవారం ఆహ్వానపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తమ సంఘం డిమాండ్లను కృపాదానం వివరించారు. వాటిని పరిశీలించిన కోదండరాం సభకు హాజరవుతానని హామీనిచ్చారు. తెలంగాణ సఫాయి కార్మిక సంఘం డిమాండ్లను త్వరలోనే సర్కారు దష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్టు సంఘం నేతలు వెల్లడించారు. గడిచిన బీఆర్ఎస్ సర్కారు హయాంలోని పదేండ్లలో కార్మిక, ఉద్యోగ, నిరుద్యోగ, విద్యార్థి వర్గాలు అనేక రకాల ఒడిదుడుకులను ఎదుర్కొన్నారని ఆయన వ్యాఖ్యానించారు. జీహెచ్ఎంసీలో కూడా ఏండ్లుగా తిష్ట వేసిన పలు ఉద్యోగ, కార్మిక సంఘాలతో ఉద్యోగులు, కార్మికులు విసుగు చెందినట్లు గుర్తించిన తాము సరి కొత్తగా తెలంగాణ సఫాయి కార్మిక సంఘానికి తెరపైకి తేనున్నట్లు వివరించారు. సీపీఎస్‌ను రద్దు చేసిన పాత పెన్షన్ విధానాన్ని అమల్లోకి తేవాలన్నది తమ ప్రధాన ఉద్దేశ్యంగా కోదండరాంకు వివరించినట్టు కపాదానం పేర్కొన్నారు. జీహెచ్ఎంసీలోని ఉద్యోగులు, కార్మికుల్లో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. దుమ్ము, ధూళీ, మురుగులో పనిచేసే జీహెచ్ఎంసీ కార్మికులు, ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు కనీసం రూ. పది లక్షల ఆరోగ్య భీమాను కల్పించాలన్నారు. ఈ నెల 9వ తేదీన తమ కార్మిక సంఘానికి కాంగ్రెస్ నేత ఫిరోజ్ ఖాన్‌ను చీఫ్ అడ్వైజర్‌గా నియమించనున్నట్లు కోదండరాంకు చెప్పినట్లు వెల్లడించారు. మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హనుమంతరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అద్దంకి దయాకర్ తో పాటు మాజీ ఐఎఎస్ అధికారి ఆకునూరి మురళీలు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని తెలి పారు. ఈ విజయోత్సవ సభకు కార్మికులు, ఉద్యోగులు అత్య ధిక సంఖ్యలో హాజరుకానున్నట్టు ఆయన వెల్లడించారు.

పట్టణ ఆరోగ్య కేంద్రం స్థల పరిశీలన



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపాలిటీ లో మంజూరైన పట్టణ ఆరోగ్య కేంద్రం స్థలాన్ని జిల్లా ఆరోగ్య శాఖ అధికారి రఘునాథం, నాగారం మున్సిపాలిటీ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డిలు పరిశీలించారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి లో వార్డు 3లోని సర్వే నంబర్ నెం.343 లో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు కేటాయించిన స్థలంను చైర్ పర్సన్ కౌకుట్ల చంద్రారెడ్డి డిఎంహెచ్ఓ రఘునాథమ్ కలిసి పరిశీలించారు. అనంతరం చైర్మెన్ మాట్లాడుతూ త్వరలోనే పనులు చేపడతామన్నారు. కేంద్ర, రాష్ట్ర నిధులు రూ.1 కోటి 43 లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ బండారి మల్లేశ్ యాదవ్ ,కమిషనర్ రాజేందర్ కుమార్ , డీఈఈ సుధర్శనం రఘు పాల్గొన్నారు.

'సీఎంకు బాల్క సుమన్ బహిరంగ క్షమాపణ చెప్పాలి'



నవతెలంగాణ-బోడుప్పల్:

దొరకు బానిస లాగ మారి కన్ను మిన్ను ఎరుగకుండా నోటికొచ్చినట్లు మాట్లాడుతున్న దొర బానిస బల్కా సుమన్ సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పీర్జాదిగూడ నగర కార్యదర్శి తుంగతుర్తి రవి డిమాండ్ చేశారు. కేసీఆర్ మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని లక్షల కోట్ల రూపాయల అప్పులు చేశారని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేశారన్నారు. అదే విధంగా నీటి ప్రాజెక్టుల విషయంలో ఆంధ్ర పాలకులతో చేతులు కలిపి తెలంగాణ ప్రాంతానికి అన్యాయం జరుగుతుంటే నోరుమెదపలేదు కేసీఆర్ అన్నారు. బాల్క సుమన్ ఒక ముఖ్యమంత్రిని పట్టుకుని ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం సరైనది కాదన్నారు. ముఖ్యమంత్రి పై బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలను పరిగణలోకి తీసుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు బహిరంగ క్షమాపణ చెప్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నేతలు బాల్క సుమన్ పై మేడిపల్లి పీఎస్ లో పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త సుశాంత్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి,దర్గా సుధాకర్ రెడ్డి,జంగాచారి,సురేందర్ రెడ్డి,రంజిత్ రెడ్డి,పవన్ గౌడ్, మజర్, కవిడె కుమార్, నాగరాజు,మణిరం నాయక్, జైహింద్, నర్సింహా రెడ్డి,కాటపాక కుమార్,బొట్టుమంచి సునిల్,ఎస్ ఎన్ కే దుర్గ,సుదర్శన్ రెడ్డి,భరత్, గణేష్ నాయక్,సుధీర్,సాయిరాం,ఉదయ్ రాజ్ గౌడ్,జలగం శరత్ గౌడ్ , మహేష్,ప్రభంజన్, అర్జున్, శ్రవణ్, వంశీ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాప్రా : బాల్క సుమన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ఎస్సీ విభాగం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పత్తి కుమార్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వాఖ్యాలు చేసిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ఎస్సీ సెల్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పత్తి కుమార్ పోలీస్ ఉన్నత అధికారులను కోరారు. తన స్థాయిని విస్మరించి సభ్య సమాజం తల దించుకునేలా వ్యవరించడం బాధాకరమని వెంటనే బాల్క



సుమన్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండు చేస్తున్నామన్నారు. మేడ్చల్ జిల్లా ఎస్సీ విభాగం నాయకులు మధు మోహన్, పానుగంటి మహేష్ , ముఖేందర్, మధుకర్, అనంతలక్ష్మి, నాగ శేషు, ఆడెపు శ్రీనివాస్, కందుకూరి రాజు, దండ్ల మురళి, గండి సునీత, సతీష్ యాదవ్, నాగరాజు, సింగం కిరణ్, పాతకోటి రామలింగం, సందీప్ గౌడ్ , షాబుద్దీన్, శివారెడ్డి, సాయి పస్తం శ్రీరామ్, పెద్ద యెత్తున కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

'కేంద్ర ప్రభుత్వ కార్పోరేట్ విధానాలను ప్రతిఘటిద్దాం'



నవతెలంగాణ-ఘట్కేసర్

10 ఏండ్ల బీజేపీ పరిపాలనలో ఆదాని ఆస్తులు పెరిగాయి కానీ అన్నదాతల కష్టాలు పెరిగాయని, కార్మికుల కనీస వేతనాలు అందకుండా దుర్భర జీవితాలు అనుభవిస్తున్నారని ,మోడీ మతతత్వ కార్పొరేట్ విధానాలను ప్రతిఘటిద్దాం.. 16న దేశవ్యాప్తంగా జరుగుతున్న గ్రామీణ భారత సార్వత్రిక సమ్మెలో కార్మికులు కర్షకులు భాగస్వాములు కావాలని సీఐటీయూ, ఏఐటీయూసీ జిల్లా నాయకులు చింతల యాదయ్య, జయచంద్రలు పిలుపునిచ్చారు. మంగళవారం పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప లో సమ్మె పోస్టర్‌ను సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం సీఐటీయూ, ఏఐటీయూసీ జిల్లా నాయకులు చింతల యాదయ్య, జయచంద్రలు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు రాయి తీస్తూ పేద ప్రజలపై భారాలు మోపిందన్నారు. 29 కార్మిక చట్టాలను సవరించి కంపెనీ యజమానులకు లాభాలు చేకూర్చే విధంగా వెజ్ కోడ్‌లు గా మార్చిందన్నారు. ఊదరగొట్టే ప్రసంగాలు చేసే నరేంద్ర మోడీకి పేదల ఆకలి చావులు దరిద్రం కనిపించడం లేదన్నారు. ప్రజావ్యతిరేక విధానాల అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున సమ్మె లో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ మండల కార్యదర్శి ఎస్ సబిత, పోచారం మున్సిపల్ అధ్యక్షులు గాంధారి అశోక్, సీపీఎం మండల కమిటీ సభ్యురాలు కే.అలివేల, జి నాగమణి, సునీత దేవి, మధ్యాహ్న భోజనం యూనియన్ ఉపాధ్యక్షురాలు ధనలక్ష్మి, పీ.లత హేమలత, కిరణ్ , బసవయ్య , ఏఐటీయూసీ నాయకులు మురళి, సోమన్న, ఆనంద్ యాదవ్ , పాండు యాదవ్ లతో పాటు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కాప్రా : దేశం కోసం శ్రమిస్తున్న కార్మిక, రైతుల జీవితాలు, జీవనోపాధిపై నిరంతరాయంగా అనాగరిక దాడులను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చేస్తుందని సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శులు జీ. దామోదర్ రెడ్డి, ఈ. ఉమా మహేష్ ఆరోపించారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా నిర్వహించే పారిశ్రామిక సమ్మె గ్రామీణ బంద్ ను విజయవంతం చేయాలనీ కోరుతూ ఈసీఐఎల్ లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో సమ్మె గోడ పత్రికను సీపీఐ ఆధ్వర్యంలో విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. శంకర్ రావు, తోటపల్లి శంకర్, రొయ్యల కృష్ణమూర్తి, హరనాథ్ రావు, స్వామి, రచ్చ కిషన్, ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

16న జరిగే కార్మికుల దేశవ్యాప్త సమ్మెకు గ్రామీణ భారత్ బంద్ కు మద్దతుగా కాప్రా సర్కిల్లో కార్మిక సం



ఘాలు ఏఐటీయూసీ, బీఆర్‌టీయు, ఐఎఫ్‌టీయు ఆధ్వర్యంలో డీసీ ముకుందరెడ్డిని కలిసి సమ్మెకు సహకరించాలని వినతి పత్రం అందజేశారు. దానికి డీసీ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బీఆర్‌టీయు కాప్రా అధ్యక్షుడు కురుమన్న, ఏఐటీయూసీ కాప్రా అధ్యక్షుడు జాను, ఏఐటీయూసీ సర్కిల్ కార్యదర్శి మిరియాల సాయిలు,సీఐటీయు కార్యదర్శి శివయ్య, ఐఎఫ్‌టీయు శివబాబు , తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ ఘట్‌కేసర్

భర్త అకాల మరణం కారణంగా అనాథగా మారి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓ మహిళను సన్ రైజ్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నారు. ఘట్కేసర్ పట్టణంలోని బ్రూక్ బాండ్ కాలనీకి చెందిన కిషోర్ లాల్ అకాల మృతి సందర్భంగా ఇద్దరు కూతుర్లు, భార్య శైలజ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న ఎన్ ఎఫ్ సీ నగర్ సన్ రైజ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తమ సంస్థ ద్వారా రూ.10 వేల విలువ గల చెక్కు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు వై సుందర్ రావు, ఎం శ్రీకాంత్, దేవానంద్, సోమయ్య, అనిల్ సింగ్, వీరారెడ్డి, బంగారు బాబు తదితరులు పాల్గొన్నారు.

8,9 తేదీల్లో నవజ్యోతి పాఠశాలలో సైన్స్ ఫెయిర్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ డివిజన్ పరిధి పట్వారినగర్ క్యాంపస్‌లోని నవజ్యోతి పాఠశాలలో ఈనెల 8 గురువారం నుంచి 9 న శుక్రవారం రెండు రోజులపాటు (సైన్స్ ఫెయిర్)సైన్స్ ఫియస్టా 2024 నిర్వహిస్తున్నట్లు నవజ్యోతి విద్యాసంస్థల చైర్మెన్, కరస్పాండెంట్ మల్‌రెడ్డి ఇందిరారెడ్డి మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా విద్యాశాఖాధికారిణి ఐ.విజయకుమారి, కుత్బుల్లాపూర్ మండల విద్యాధికారి వి.ఆంజనేయులుతో పాటు పలువురు హాజరవుతున్నట్లు ఆమె తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రదర్శనలు తిలకించవచ్చునని విద్యార్థుల తల్లిదండ్రులు తప్పక హాజరు కావాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

బాలానగర్‌లో గృహిణి అదృశ్యం



నవతెలంగాణ-బాలానగర్

ఇంటి నుంచి బయటకు వెళ్లిన గృహిణి అదృశ్యమైన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ పి.నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధి ఎన్టీఆర్‌లో నివాసముండే నర్రా అశోక్ భార్య నర్రా శిరీష గృహిణి ఇంటి వద్దనే ఉంటుంది. ఈ నెల 1న శిరీష భర్త అశోక్ డ్యూటీకి వెళ్లిన సమయంలో బయటకు వెళ్లింది. విధులు ముగించుకుని ఇంటికి వచ్చిన భర్తకు భార్య ఇంట్లో కనిపించలేదు. శిరీషకు ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వచ్చింది. చుట్టు పక్కల వారికి విచారించినా ఎలాంటి సమాచారం లభించలేదు. ఈ మేరకు భర్త అశోక్ బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

బస్ డిపో, మెడికల్ కళాశాల ఎన్నికల హామీ వరకే పరిమితం కావడం దురదృష్టకరం



- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమమహేష్
- రిలే నిరాహార దీక్ష ప్రారంభం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జగద్గిరిగుట్ట ప్రాంతంలో బస్ డిపో మెడికల్ కళాశాలల ఏర్పాటు ఎన్నికల హామీ వరకే పరిమితం కావడం దురదృష్టకరమని, హామీ ఇచ్చినవారికి చిత్తశుద్ధి లోపించిందని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ. ఉమామహేష్ ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి జగద్గిరిగుట్ట చివరి బస్ స్టాప్ వద్ద సీపీఐ గుట్ట శాఖ ఆధ్వర్యంలో బస్ డిపో, మెడికల్ కళాశాల ఏర్పాటు చెయ్యాలని కోరుతూ నేడు రిలే నిరాహారదీక్ష చేపట్టారు. జగద్గిరిగుట్ట శాఖ కార్యదర్శి ఎం.సహదేవరెడ్డి, రాజు, ఇమామ్ దీక్షలో కూర్చున్నారు. ఈ దీక్షను ఆయనతో పాటు సీపీఐ రాష్ట్ర నాయకులు కే.ఏసురత్నంలు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఎన్నికల సమయంలో అన్ని పార్టీలు తమ మ్యానిఫెస్టోలో హెచ్‌ఎంటీ స్థలంలో బస్ డిపో, మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేస్తామని ఊకదంపుడు హామీలు ఇచ్చి గెలిచాక పట్టించుకోకపోవడం అత్యంత దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెరిగిన జనాభా ప్రకారం వైద్య సౌకర్యం కల్పించడానికి సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ కూడా తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. నిర్మించే వరకు సీపీఐ తరపున పేద మధ్యతరగతి ప్రజల కోసం అనేక పోరాటాలు, ఉద్యమాలు చేయడానికైనా సిద్ధంగా ఉన్నామన్నారు. అదే విధంగా జగద్గిరిగుట్టలో రహదారులు చిన్నగా ఉండటం వల్ల నిత్యం ట్రాఫిక్ ఇబ్బంది వస్తుందని అనేకసార్లు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని తెలిపారు. వెంటనే రోడ్డును వెడల్పు చెయ్యాలని, పనుల్లో పురోగతి ముందుకు సాగట్లేదని ఈ విషయాన్ని అసెంబ్లీలో సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రస్తావించేలా చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్షుడు వి.హరినాథ్ రావ్, మున్సిపల్ అధ్యక్షుడు చర్లపల్లి రాములు, మండల సహాయ కార్యదర్శి కత్తుల దుర్గయ్య, సీపీఐ నాయకులు నగేష్ చారి, ప్రభాకర్, చంద్రయ్య కీర్తి తదితరులు పాల్గొన్నారు.

ఇబ్బందులు తలెత్తకుండా పాలన సాగించాలి

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్
- ప్రత్యేకాధికారులకు శిక్షణా కార్యక్రమం



నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రామపంచాయతీ ప్రత్యేకాధికారులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విధులు నిర్వర్తించాలని, వారి విధులు, బాధ్యతలను పూర్తిగా అవగాహన చేసుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ప్రత్యేకాధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్పంచుల పదవీకాలం ముగిసినందున ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 61 గ్రామ పంచాయతీలకు జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించగా, వీరు బాధ్యతలు కూడా స్వీకరించినట్టు తెలిపారు. గ్రామపంచాయతీ ప్రత్యేకాధికారులు అందరూ నూతన పంచాయతీరాజ్ యాక్ట్ 2018పై స్పష్టమైన అవగాహన పొందాలన్నారు. గ్రామపంచాయతీలను సక్రమంగా నిర్వహించే గురుతర బాధ్యతను ప్రభుత్వం ప్రత్యేకాధికారులపై ఉంచిందని తెలిపారు. గ్రామపంచాయతీ నిర్వహణను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీల సక్రమ నిర్వహణకు సీనియర్ అధికారులను సైతం గ్రామపంచాయతీ అధికారులుగా నియమించినట్టు తెలిపారు. ప్రత్యేకాధికారులు సర్పంచుల కన్నా జాగ్రత్తగా గ్రామపంచాయతీల విధులు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు ప్రత్యేకాధికారులుగా నియామకం అయినందున పంచాయితీ శాఖ అధికారాలు, విధులను తెలుసుకోవాలని, క్షేత్రస్థాయిలో పనులు జరిగేలా పర్యవేక్షించాలని తెలిపారు. గ్రామాభివృద్ధిలో భాగంగా వివిధ దశల్లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. మౌళిక సదుపాయాల కల్పనతో పాటు గ్రామాల్లోని యువతను అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు. పంచాయతీ రాజ్ చట్టంలో సూచించిన విధంగా క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా పనులు నిర్వహించాలని, గ్రామ పంచాయతీ సెక్రెటరీ, సిబ్బంది సమన్వయంతో ప్రజల అవసరాలను తీర్చాలని, గ్రామాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ప్రతి రెండు నెలలకోసారి జరిగే గ్రామ సభలకు ప్రత్యేకాధికారులు అధ్యక్షత వహించి ఆదాయ, వ్యయాలపై సమీక్షించాలన్నారు. గ్రామాభివృద్ధి ప్రణాళికలను రూపొందించి గ్రామ సర్పంచ్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. 100 శాతం ఇంటి పన్నులు వసూలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా హైదరాబాద్‌కి దగ్గరగా ఉందనీ, అభివృద్ధి చాలా వేగవంతంగా జరుగుతుందని, గ్రామపంచాయతీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మండల కేంద్రాలు, మేజర్ గ్రామపంచాయతీల్లో భూములను కాపాడటంలో ప్రత్యేక దృష్టి సారించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ పంచాయతీల ఆస్తులను పరిరక్షించాలని, లే అవుట్లను పరిశీలించాలని, తప్పనిసరిగా లే అవుట్లలో 10శాతం గ్రామ పంచాయతీకి చెందేలా చూడాలన్నారు. నిబంధనల ప్రకారమే బిల్డింగులకు అనుమతుల ఇవ్వాలని తెలిపారు. ఉపాధి హామీలో గ్రామాల అవసరాలకు అనుగుణంగా ఎక్కువ పనులు చేపట్టేలా, ఎక్కువ మందికి పనులు కల్పించేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి హామీకి సంబంధించిన 7 రిజిష్టర్లు సక్రమంగా నిర్వహించబడేలా చూడాలని, గ్రామ పంచాయతీల్లో జరిగిన పనుల రికార్డులను ఆడిట్ చేయించాలని, ప్రతి నెలా సిబ్బంది జీతాలు, సీసీ బిల్లులు, ట్రాక్టర్, ట్రాలీ పేమెంట్స్ చెల్లించేలా చూడాలని తెలిపారు. గ్రామ పంచాయతీల ఆదాయ మార్గాలను పరిరక్షించాలని, రిజిష్టర్స్ నిర్వహించాలన్నారు. గ్రామ పంచాయతీలకు వచ్చే నిధుల్లో పారిశుద్యం, తాగునీటిపై నిబంధనల ప్రకారం ఖర్చు చేయాలని తెలిపారు. గ్రామ పంచాయతీల నిర్వహణలో భాగంగా నీటి సరఫరా, పారిశుద్యం, గ్రీవెన్స్, టాక్స్ కలెక్షన్స్, బడ్జెట్ తదితర రిజిష్టర్లను పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ప్రత్యేకాధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సీఈవో దేవసహాయం పంచాయతీరాజ్ చట్టం, స్టాండింగ్ కమిటీలు, ప్రత్యేకాధికారుల విధులు, బాధ్యతలు, సమావేశాల నిర్వహణ, పంచాయతీ కార్యదర్శుల బాధ్యతలు, విధులు, లేఅవుట్ల నిర్వహణ, సెగ్రిగేషన్ షెడ్ల నిర్వహణ తదితర అంశాలపై కూలంకషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ముందుగా గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారులకు పంచాయతీ రాజ్ చట్టం 2018, విధులు, బాధ్యతలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో దేవసహాయం, డీపీవో రమణమూర్తి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారిణి పద్మజారాణి, గ్రామ పంచాయతీల ప్రత్యేకాధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో నీటి సమస్య ఉండకూడదు



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

వేసవిలో నీటి సమస్య ఉండకూడదు అని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆయన మంగళవారం నూతన క్యాంపు కార్యాలయంలో, వాటర్ వర్క్స్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రధానంగా గతంలో ప్రారంభించిన, నీటి పైప్ లైన్ల పనుల పర్యవేక్షణకు సంబంధించిన పనులు త్వరగా పూర్తిచేయా లని తెలిపారు. అలాగే ఇంకా ఎక్కడైనా పెండింగ్‌లో ఉన్న పనులను గుర్తించి, వాటికి ఏమైనా నిధుల సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. నియోజకవర్గంలోని ఎక్కడా కూడా ఎటువంటి సమస్య రావడానికి వీల్లేదని... అంతేకాకుండా రాబోయే ఎండాకాలం పరిగణలోకి తీసుకుని నీటి ఒత్తిడి పెంచాలని గట్టి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కార్పొరేటర్లు తమ పరిధిలో ఉన్న సమస్యలను తెలపగా దానికి సంబంధించి పనులు అధికారులకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ వాటర్ వర్క్స్ అందరూ సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, సబియా గౌసుద్దీన్, పగుడాల శిరీష బాబురావు, జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



- సీపీఐ, ఏఐటీయూసీ నాయకుల వినతి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ డివిజన్ మున్సిపల్ సర్కిల్‌లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులు ఒక ప్రాంతంలో పనిచేసి మరో ప్రాంతంలో పంచింగ్ వెయ్యడం దురభారం, కావున పనిచేసే చోటే హాజరు తీసుకునేలా చర్యలు తీసుకొని, సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని కోరారు. మంగళవారం సీపీఐ కార్యదర్శి ఉమా మహేష్, ఏఐటీయూసీ కార్యదర్శి స్వామి, అధ్యక్షుడు హరినాథ్, మున్సిపల్ అధ్యక్షుడు రాములు, మున్సిపల్ సిబ్బందితో కలిసి కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్ వి.నరసింహకు వినతి పత్రం అందజేశారు. దానికి స్పందించిన డిప్యూటీ కమిషనర్ రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

కానిస్టేబుళ్లను అభినందించిన సీఐ



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ఇటీవల జరిగిన కమిషనరేట్ స్థాయి ఆటల పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్‌కు చెందిన కాని స్టేబుళ్లను మల్కాజిగిరి ఇన్ స్పెక్టర్ బి.సత్యనారాయణ అభినందించారు. హ్యాండ్ బాల్ గేమ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కానిస్టేబుళ్ల చంద్రశేఖర్, రవీందర్, నారాయణ రావ్, హెడ్ కానిస్టేబుల్ రవి యాదవ్, ఉత్తమ ప్రతిభ కనబరిచి ద్వితీయ బహుమతిని పొందినందుకు అభినందించారు. షటిల్ బాడ్మింటెన్ ఆటలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రెండవ స్థానంలో నిలిచిన హెడ్ కాని స్టేబుల్ బాలకృష్ణను అభినందించారు. టగ్ ఆఫ్ వార్ గేమ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచిన లేడీ హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరి, డబ్ల్యూ పీసీ శ్రావణి సింగ్‌లను అభినందించారు.

మేయర్ అధికారులతో సమీక్ష సమావేశం



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన కమిషనర్ రామకృష్ణ రావు, ఎస్.ఈ సత్యనారాయణతో కలిసి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరే షన్ కార్యాలయంలో ఎన్ఎంసి ఆయా విభాగాల అధి కారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సంద ర్భంగా కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి పనులు, పెండిగ్‌లో ఉన్న పలు నిర్మాణ అభివృద్ధి పనులు, కావాల్సిన నిధులు, అవసరమైన మౌలిక సదుపాయాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి, పెండింగ్ దశలో ఉన్న పలు నిర్మాణ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదే విధంగా కార్పొరేషన్ పరిధిలో రోడ్లు,డ్రయినేజీ, పార్కుల అభివృద్ధి, ట్రాఫిక్ ఇబ్బందులు నియంత్రణ, రోడ్ ప్యాచ్ వర్క్స్, విద్యుత్ తీగలకు అడ్డుగా పెరిగిన చెట్ల కొమ్మలు, వాటి తొలగింపు, లేక్ డెవలప్మెంట్, వంటి విషయాలపై ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్, ఎలక్ట్రికల్, హార్టికల్చర్, ఆయా విభాగాల అధికారులతో చర్చించి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్ఎంసి ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మధుమేహ గ్రస్తులకు అవగాహనా సదస్సు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ప్రపంచవ్యాప్తంగా డయాబెటిక్ పెరిగిపోతున్న తరుణంలో, పాడియాట్రిక్ సేవలకు విపరీతమైన డిమాండ్ ఉన్నందున వారి పాదాల సంరక్షణ పై రోగులలో అవగాహన పెంచడం, నివారణ చర్యలు తీసుకోవడం పై డాక్టర్ జ్ఞానేశ్వర్ అట్లూరు (శాస్త్రీయ సలహాదారు) ఆధ్వర్యంలో, పేపర్ ప్రెజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్‌లు నిర్వహించబడ్డాయి. వైద్య సహోదరత్వం, అనుబంధ ఆరోగ్య శాస్త్రాలు పారామెడికల్ గ్రౌండ్ లెవెల్లో పాదాల పూతల ప్రమాదాన్ని తొలగించడంలో భారీ పాత్రను కలిగి ఉన్నాయనీ తెలిపారు. అంతకంటే ఎక్కువగా, పడియాట్రిక్ రంగంలో ఎంతో కృషి చేసిన సీనియర్ సర్జన్లను సమావేశ వేదిక సత్కరించారు. ఈ సమావేశానికి మద్దతుగా, డాక్టర్ ఏపీఎస్ సూరి స్వయంగా సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించడానికి వచ్చారు. అతనితో పాటు జాతీయ సమన్వయకర్త డాక్టర్ మనీష్ జంగం, జాతీయ సలహాదారు డా.ఆనంద్ సూరి హాజరయ్యారు. ఐపీఎస్‌సీఓఎన్ 2024 యొక్క ప్రధాన లక్ష్యం డయాబెటిక్ ఫుట్ యొక్క మెరుగైన చికిత్స నిర్వహణలో వారి జ్ఞానాన్ని, నైపుణ్యాన్ని పంచుకోవ డానికి పాడియాట్రీ రంగంలో వివిధ జాతీయ, అంతర్జాతీయ నిపుణులను తీసుకురావడం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కేవిఎస్ఎస్ సంతోష్ మూర్తి పేర్కొన్నారు.

రోనాల్డ్ రోస్‌కు వినతి పత్రం అందజేత...



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులు మంజూరు చేయ్యాలని స్థానికులు కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ కోరారు. మంగళవారం ఆయన, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారని కార్పొరేటర్ తెలిపారు.

పీజీ సెట్ పరీక్షలు నిర్వహించేందుకు తేదీల ప్రకటన



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

పీజీ సెట్ పరీక్షలు నిర్వహించేందుకు తేదీలను ప్రకటించారు. మంగళవారం తెలంగాణా స్టేట్ కౌన్సిల్ ఫర్ హైయర్ ఎడ్యుకేషనల్ మొదటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హైయర్ ఎడ్యుకేషనల్ చైర్మెన్ డాక్టర్ లింబాద్రి, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కట్టా నర్సింహా రెడ్డి, వైస్ చైర్మెన్ తెలంగాణా స్టేట్ కౌన్సిల్ ఫర్ హైయర్ ఎడ్యుకేషనల్ ప్రొఫెసర్ ఎస్.కె. మహమూద్, సెక్రటరీ ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, పీజీ సెట్ కన్వీనర్ డాక్టర్ ఎ. అరుణ కుమారి, ప్రొఫెసర్ బి.రవీందర్ రెడ్డి, కో కన్వీనర్ పీజీ సెట్ డాక్టర్ బి.సత్య నారాయణ, కో ఆర్డినేటర్ టీఎస్ పీజీ సెట్ 24 , సెట్ మెంబెర్స్ పాల్గొన్నారు. మార్చి 12న పీజీ సెట్ నోటిఫికేషన్, ఆన్లైన్ అప్లికేషన్ సబ్మిట్ చేసే తేది మార్చి 16న, ఆలస్య రుసుము లేకుండా ఆన్లైన్‌లో దరఖాస్తు చేయు తేది మార్చి 10న, పీజీ సెట్ పరీక్ష నిర్వహించు తేది జూన్ 06 నుంచి జూన్ 09 వరకు పరీక్షలు అన్ని కూడా ఆన్లైన్‌లోనే నిర్వహించడం జరుగుతుందని పీజీ సెట్ కన్వీనర్ డాక్టర్ ఎ.అరుణ కుమారి తెలిపారు.



అల్వాల్ పరిధిలోని కొత్త చెరువులో మంగళవారం గుర్రపు డెక్క తొలగింపును పరిశీలించిన స్థానిక కార్పొరేటర్, అధికారులు...

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి



- సీఐటీయూ

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఈనెల 16వ తేదీన నిర్వహించే దేశవ్యాప్త కార్మికుల సమ్మెను కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయ ప్రదం చేయాలని మేడ్చల్ జిల్లా సీఐటీయూ అధ్యక్షులు అశోక్, కుత్బుల్లాపూర్ సీఐటీయూ నాయకులు పసుల అంజయ్య పిలుపునిచ్చారు. మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో జీడిమెట్ల పారిశ్రామికవాడలో స్ట్రైక్ నోటీసు లు, కరపత్రాలు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ...కార్మికుల చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కాడ్స్ తీసుకు వచ్చిందన్నారు. తద్వారా పెట్టు బడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తు న్నదని మండిపడ్డారు. వెంటనే కార్మిక చట్టాలు రద్దు ఆపాలని, లేబర్ కోడ్స్ రద్దు చేయాలని లేని పక్షంలో ఉత్పత్తిని స్తంభింపజేసి పెద్ద ఎత్తున ఆందోళన, ఉద్యమాలు, పోరాటాలు చేస్తామన్నారు. దేశంలో కేవలం పెట్టుబడిదారులే లేరని కార్మిక వర్గం కూడా ఉందని గమనించాలని పేర్కొన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్ని కలలో మళ్లీ అధికారంలోకి రావడానికి అయోధ్య రాముడి పేరు చెప్పి ఓట్లు దండుకోవడానికి బీజేపీ ప్రయత్నిస్తుం దని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రయివేటు పరం చేస్తుందని తెలిపారు. బీజేపీ గత ఎన్నికల హామీ నిరుద్యోగులకు 1 సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాల హామీ నేటికీ అమలు కాలేదని, నిరుద్యోగులకు 2 కోట్ల ఉద్యోగాలు ఇచ్చిన తర్వాతే బీజేపీ నాయకులు పార్లమెంట్ ఎన్నికల్లో పోటి చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో అన్ని వర్గాల కార్మికులు, ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

సీఐటీయూ కూకట్‌పల్లి మండల కమిటీ

కేపీహెచ్‌బీ: ఈ నెల 16న దేశవ్యాప్త సమ్మెను గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ కూకట్ పల్లి మండల కమిటీ పిలుపునిచ్చారు. మంగళవారం భాగ్యనగర్ భవన నిర్మాణ కార్మికుల అడ్డ, ఆటో స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా నాయకులు ఎం.శంకర్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు బి.రాములు ముఖ్య అతిథులుగా హాజరై, దేశవ్యాప్త కార్మికుల సమ్మెను, గ్రామీణ భారత్ బంద్‌కు సంబంధించిన వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ కార్పొరేట్ మతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై చార్జిషీట్ ప్రకటిస్తూ లక్షలాది కుటుంబాల ఇంటింటికి వెళ్లి క్యాంపియన్ చేయాలన్నారు. అఖిలభారత ఫెడరేషన్లు, సంయుక్త కిసాన్ మోర్చా అఖిలభారత స్థాయిలో సమ్మె చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అధికారానికి వచ్చి పది సంవత్సరాలు పూర్తయింది అయినా రైతాంగ కార్మిక వారిగా ప్రజల సమస్యలను పరిష్కరించడం లేదు భారత్ వెలిగిపోతుంది అత్యధింహాయిగా విశ్వ గురు ఆత్మ నిర్భర్ భారత్ మేకింగ్ ఇండియా వంటి మోసపోరుట నినాదాలు ఇచ్చిన ఏమి ఒరగలేదన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు నేడు ఉద్యోగ కల్పన పడిపోయింది నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట సాయికి చేరిందన్నారు. ఉద్యోగాలు అందుబాటులో లేనందున స్వయం ఉపాధి లో సరైన వేతనం లేని కార్మిక కుటుంబాలు పెరిగిపోతు న్నాయన్నారు. రూ.15 లక్షల డిపాజిట్ చేస్తామన్న మాటను మరిచిపోయారన్నారు. నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ ఎన్ఎంపి పాలసీ ద్వారా మౌలిక వస్తువులను లీజు పేరుతో ప్రైవేటీకరిస్తుంద న్నారు. ఉద్యోగుల కష్టార్జితమైన పెన్షన్ నిధులను ప్రయివేటు ఇన్సూరెన్స్ మ్యూచువల్ ఫండ్ సంస్థలకు కట్టబెడుతున్నది. ఈ విధానాలను వ్యతిరేకిస్తూ కార్మికులు ప్రజలు పెద్ద ఎత్తున ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మె ,గ్రామీణ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గోరే బాయ్, శేఖర్, రవి , రాజేందర్, బి.రవి, పి.అంజిరెడ్డి, పి.యాదయ్య, మాణిక్ నాయుడు, నరసింహ, లాల్ అహ్మద్, బాలు పాల్గొన్నారు.



నేరేడ్‌మెట్: ఈ నెల 16 వ తేదీన తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో మల్కాజ్గిరి చౌరస్తాలో భవన నిర్మాణ కార్మికులతో కలిసి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్కాగిజిరి సీఐటీయూ మండల కార్యదర్శి బంగారు నర్సింగరావు మాట్లాడుతూ.. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ, కార్మిక చట్టాలను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్స్‌గా రూపొందించి అమలు చేయాలని చూస్తుందన్నారు. ఈ నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను కాపాడాలని, ఉపాధి, ఉద్యోగ భద్రత కల్పించాలని, పట్టణ ఉపాధి పథకాన్ని అడ్డా కార్మికులకు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సీనియర్ నాయకులు గుంటి లక్ష్మణ్, ఎర్రోళ్ల సుమిత్ర, కృష్ణమ్మ, కోకిల, లక్ష్మి భాయ్, సీతారాం నాయక్, సీతమ్మ మాధవి, అంజమ్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
బుధవారం | ఫిబ్రవరి 07, 2024 | www.navatelangana.com

నేటి నుంచి ఉచిత పీడియాట్రిక్ కార్డియాలజీ వైద్య శిబిరం

- కేర్ ఆస్పత్రి యాజమాన్యం

నవతెలంగాణ - బంజారాహిల్స్

పుట్టుకతో వచ్చే గుండె లోపాల అవగాహన నెల సందర్భంగా బంజారాహిల్స్ రోడ్ నెం 1లోని కేర్ ఆస్పత్రిలో ఈ నెల 7వ తేదీ(నేటి) నుంచి 14 వరకు ఉచిత పీడియాట్రిక్ కార్డియాక్ స్క్రీనింగ్ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి వర్గాలు ఒక ప్రకటనలో తెలిపారు. పుట్టుకతో వచ్చే గుండె లోపాలను గుర్తించడం కోసం ఈ శిబిరం ఉపయోగపడుతుందని తెలిపారు. పిల్లల్లో శ్వాస సరిగ్గా అందకపోవడం,వేగంగా శ్వాస తీసుకోవడం,ఎదుగుదల సరిగ్గా లేకపోవడం, బరువు పెరగకపోవడం,పెదవులు పాలిపోయినట్లు కనిపించడం తదితర లక్షణాలు ఉంటే పీడియాట్రిక్ కార్డియాలజీస్టును సంప్రదించాలని ఆస్పత్రి వర్గాలు పేర్కొన్నాయి. ఈ శిబిరం ప్రతిరోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని తెలిపారు. చిన్నారులకు టూడీ ఎకో పరీక్షలపై 50 శాతం తగింపు ఉంటుందని సమాచారం కోసం ఈ నెంబర్లను 9491959909,9440033337 సంప్రదించాలని కోరారు.

బీఆర్ఎస్‌వీ నేతల ముందస్తు అరెస్టు



నవతెలంగాణ-ఓయూ

కాంగ్రెస్ నాయకులు ఓయూకు వస్తున్న సందర్భంగా ఉస్మానియా బీఆర్ఎస్వీ విద్యార్థి నాయకులను పోలీసులు తెల్ల వారు జాము నుండే ముందస్తు అరెస్ట్ చేసి ఓయూ పీఎస్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రూప్ 1 నోటిఫికేషన్ ఫిబ్రవరి ఒకటో తారీకు వేస్తా అన్నారు.. ఇంత వరకు నోటిఫికేషన్ విడుదల చేయాలేదన్నారు. నిరుద్యోగులు పేరు మీద నువ్వు ఉద్యోగం తెచ్చుకున్నావు ,అదే మళ్ళీ నిరుద్యోగుల మీద మళ్ళీ రాజకీయం చేయడానికి ఓయూ కు వచ్చే హక్కు లేదన్నారు. ముందస్తు అరెస్ట్ చేయడం పిరికిపంద చర్య అన్నారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి జంగయ్య శివ ,మిథున్ ,నాగేందర్ రావు ,అవినాష్‌లను అరెస్ట్ చేశారు.

గోపాలపురం సీఐగా నర్సింగ్‌రావు

నవతెలంగాణ-బేగంపేట్



ఇటీవల గోపాలపురం ఇన్‌స్పెక్టర్‌పై వేటు వేసిన నగర పోలీస్ కమిషనర్ కొత్త కోట శ్రీనివాస్ రెడ్డి.. తాజాగా నూతన ఇన్‌స్పెక్టర్‌గా నర్సింగ్‌రావును నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతన సీఐ నర్సింగ్‌రావు మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో అందరూ సహకరించాలని కోరారు.. సంఘ విద్రోహ శక్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.



ఎంపీ విజయ సాయిరెడ్డి తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

- ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయా రెడ్డి

నవతెలంగాణ-బంజారాహిల్స్

వైఎస్ఆర్సీపీ నేత, ఎంపీ విజయ సాయి రెడ్డి సోమవారం రాజ్య సభలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే కూలిపోతుందని చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ బేషరతుగా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓ ఎంపీ స్థాయి వ్యక్తి ఇటువంటి వ్యాఖ్యలు చేయడం చాలా దురదష్టకరమన్నారు. మంగళవారం ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ విజయా రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కాల్వ సుజాతలు బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఇన్స్పెక్టర్ రాఘవకు ఎంపీపై ఫిర్యాదు చేస్తూ ఆయనపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించారని నియోజకవర్గ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి విజయరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని డివిజన్ల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



'ప్రభుత్వ ఉద్యోగాల సమస్యలు.. పరిష్కార మార్గాలు'

నవతెలంగాణ-ఓయూ

జీఓ నెంబర్ 46, గ్రూప్ 1,2,3 పోస్టుల పెంపు గ్రూప్ 4, ఫలితాలు, గురుకుల ఫలితాలు, ఎక్సైజ్ హైట్, మెగా డీఎస్సీ లాంటి అంశాలపై ఆశ వాహుల్లో ఉన్న సందేహాలు నివృత్తి చేసేందుకు మంగళవారం ఓయూ ఆర్ట్స్ కళాశాలలో " ప్రభుత్వ ఉద్యోగాలు సమస్యలు పరిష్కారం మార్గాలు" అనే కార్యక్రమంలో ఓయూ ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇటీవలే ఎమ్మెల్సీగా నియామకమైన బల్మూరి వెంకట్‌ను ఘనంగా సన్మానించారు. వెంకట్ విద్యార్థుల సమస్యలు వివరంగా విని వారి సమస్యలు ముఖ్యంగా జీవో నెంబర్ 46 సమస్యను రాష్ట్ర ప్రభుత్వ దృష్టి కి తీసుకు వెళ్లనునట్టు చెప్పారు. అతి త్వరలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఈ సమస్యకు పరిష్కారం మార్గాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్ మాట్లాడుతూ. మొదటి నుంచి కానిస్టేబుల్ నియమకల్లో అవకతవకలు జరుగుతూనే ఉన్నాయని, గత ప్రభుత్వాలు తప్పు దోవలో రిక్రూట్మెంట్ నియమ కాలం ప్రక్రియ చేపట్టిందన్నారు. ఈ ప్రక్రియ వల్ల నిరుద్యోగి జీవితాలు సతమతం కావడం జరిగిందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కృతజ్ఞతలు నిర్ణయం తీసుకోవాలని సూచన చేశారు. అడ్వకేట్ శరత్ మాట్లాడుతూ . లీగల్‌గా జీవో నెంబర్ 46 ఈ రాష్ట్ర ప్రభుత్వానికి సూచనలు చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని చెప్తూ వాస్తవంగా జీవో నెంబర్ 46 అనే అంశం వల్ల విద్యార్థులకు అన్యాయం జరుగుతుందన్నారు. న్యాయపరమైన నిర్ణయాలు తీసుకోవడానికి తాను ముందు ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు భారీ ఎత్తున పాల్గొని గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3, గురుకుల, మెగా డీఎస్సీ విషయాలపైన వినతి పత్రాలు ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్‌కు అందజేశారు. సమస్యలన్నీ పరిధిలోకి తీసుకొని త్వరలోనే ప్రభుత్వం నుంచి సమాధానం రూపంలో నిర్ణయం ఉంటుందని విద్యార్థులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాలు దళిత సంఘాలు ఆదివాసి గిరిజన సంఘాల నేతలు పాల్గొన్నారు.



మాజీ డిప్యూటీ సీఎంతో ఓయూ విద్యార్థులు

నవతెలంగాణ-ఓయూ

డాక్టర్ ఆరేపల్లి రాజేందర్ ఆధ్వర్యంలో తొలి డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్యను మంగళవారం ఆయన నివాసంలో కలిసి సంఘీభావం తెలిపినట్టు దళిత మేధావుల సంఘం, మాదిగ ఇంటలెక్చువల్ ఫోరం, మాదిగ విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. వారు మాట్లాడుతూ రాజయ్య బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినందుకు గాను ఇప్పటినుండి తీసుకుపోయే నిర్ణయాలు రాష్ట్ర వ్యాప్తంగా మాదిగ జాతి శ్రేయస్సు, భవిష్యత్తు తరాల కోసం మనకు రావాల్సిన న్యాయపరమైన డిమాండ్ల పట్ల పోరాడాలన్నారు. మాదిగ, మాదిగ ఉపకులాల అన్ని వర్గాల మేధావులు తన వైపే ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ నాయకులు మేడి రమణ, కొత్తపెల్లి తిరుపతి, జాన్ దర్శనం, ప్రవీణ్, యునైటెడ్ దళిత్ ఫ్రంట్ నాయకులు ములుగు రాజు, యూఎస్ కన్సల్టెన్సీ సీఈవో అనిల్ కుమార్, ప్రదీప్ యుపిఎస్సి కోచింగ్ సెంటర్ నిర్వాహకులు సంపత్ కుమార్ లు పాల్గొన్నారు.

నల్లకుంట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా రాంబాబు

నవతెలంగాణ-ఓయూ



నల్లకుంట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా దొంగరి రాంబాబు బాధ్యతలు చేపట్టారు.2004 బ్యాచ్‌కు చెందిన రాంబాబు మహబూబ్ నగర్ లో ఎస్ఐ గా, డబీర్‌పురా డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్‌గా, పనిచేశారు. సీఐడీలో ఐదు సంవత్సరాల పాటు పని చేశారు. రాంబాబు మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకుంటానని,రాంగ్ సైడ్ లో వెళ్లినా, మైనర్స్ కు వాహనాలు ఇచ్చిన, ఫుట్ పాత్ లు ఆక్రమించి పాదచారులకు ఇబ్బందులు గురి చేసినా చర్యలు తీసుకుంటామన్నారు. డ్రంకన్ డ్రైవ్ నిత్యం చేస్తామని,ఉన్నతాధికారుల ఆదేశాలు అమలు చేస్తూ వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. అందరు సహకరించాలని కోరారు.

అక్రమ కట్టడాలను వెంటనే తొలగించండి

- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్
- నాలా రీ మోడలింగ్ పనుల పరిశీలన



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

నాలాపై ఉన్న అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన అమీర్ పేట డివిజన్ లోని గాయత్రీ నగర్ లో 1.5 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన నాలా రీ మోడలింగ్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. చేపట్టిన నాలా అభివద్ధి పనులలో సగభాగం పూర్తయ్యాయని, అక్రమ నిర్మాణాల కారణంగా పనులు ముందుకు సాగడం లేదని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. నాలా పై ఎక్కడెక్కడ అక్రమ నిర్మాణాలు ఉన్నాయో వాటిని ఆయన పరిశీలించి తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలంలో రోడ్లపైకి నీరు చేరి స్థానికులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ అభివద్ధి పనులను చేపట్టినట్టు వివరించారు. అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ పనులు సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకు మారి, డీసీ జగన్, ఈఈ ఇందిర, డీఈ మోహన్, వాటర్ వర్క్స్ జీఎం హరి శంకర్, డీజీఎం వంశీ తదితరులు పాల్గొన్నారు.

బీకే గూడలో ఓపెన్ జిమ్ ప్రారంభం

సనత్ నగర్ లోని బీకే గూడలో గల సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ ఆవరణలో రూ. 6 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వయో వద్దులు సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణ తో పాటు వారి ఆరోగ్య పరిరక్షణ విష యంలో కూడా శ్రద్ధ చూపాలని సూచించారు. రోజులో కొంత సమయాన్ని జిమ్ లో కేటాయించడం ద్వారా ఆరోగ్యాన్ని మరింత పటిష్టం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, కౌన్సిల్ అధ్యక్షులు మాణిక్ రావ్ పాటిల్, కార్యదర్శి యాదగిరి, లింగమయ్య, మాణిక్ రావు, మాజీ అధ్యక్షులు పార్థసారధి, సహదేవ్ గౌడ్, నాయకులు ప్రవీణ్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, సురేష్ గౌడ్ పాల్గొన్నారు.



ఆటో డ్రైవర్లపై వేధింపులు ఆపాలి

- సీఐటీయూ సికింద్రాబాద్ జోన్ కార్యదర్శి టి.మహేందర్



నవతెలంగాణ-బేగంపేట

ఆటో డ్రైవర్లపై ట్రాఫిక్ పోలీసుల వేధింపులు ఆపాలని సీఐటీయూ సికింద్రాబాద్ జోన్ కార్యదర్శి టి.మహేందర్ అన్నారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16 న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని అడ్డగుట్ట ఆటో స్టాండ్ కార్మికుల దగ్గర కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ కేంద్ర ప్రభుత్వం రోడ్ సేఫ్టీ బిల్లును తీసుకొచ్చి కార్మికులను అనేక రకాల బాధలకు గురిచేయ్యాలని ప్రయత్నం చేస్తోందన్నారు. మతం పేరుతో రాజకీయాలను చేస్తూ కార్మికుల మధ్య ఐక్యత లేకుండా విచ్ఛిన్నం చేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో మహిళలకు బస్సులు ఉచితం కావడంతో ఆటో డ్రైవర్లకు గిరాకిలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్స్‌ను ఆదుకోవాలని డిమాండ్ చేశారు, ఆటో డ్రైవర్‌పై ట్రాఫిక్ పోలీసులు అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఆటో డ్రైవర్స్ పై ట్రాఫిక్ పోలీసుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు కైలాష్,రాజు, బీమ్,ఎల్లయ్య, శామ్, ఇబ్రహీం, సలీం, చిన్న, వేంకటేశ, సురేందర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదమ్ముల గొడవ మధ్యలో వచ్చాడని..

- వ్యక్తి దారుణ హత్య

నవతెలంగాణ - జూబ్లీహిల్స్

షూ కోసం అన్న తమ్ముడి మధ్య జరిగిన గొడవలోకి వచ్చాడని ఓ వ్యక్తిని హత్య చేసిన ఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సంగెపాగు ప్రవీణ్ మోసెస్ (20) కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అయితే అతను రెహ్మత్‌నగర్‌లోని తన అత్త రాణి ఇంటికి వెళ్లాడు. యూసుఫ్‌గూడలో తన మొబైల్ రిపేర్ కోసం ఆ రోజు అక్కడే ఉన్నాడు. సోమవారం సాయంత్రం సమయంలో అతను తన అత్త పెద్ద కొడుకు అభిలాష్‌తో కలిసి కొన్ని మొబైల్ విడిభాగాల కొనుగోలు కోసం ఎర్రగడ్డ వెళ్లి రాత్రి ఇంటికి వచ్చారు. అత్త చిన్న కుమారుడు అభిషేక్ అలెక్స్ బంటీ మద్యం సేవించి బూట్లు ధరించి మంచం మీద పడుకున్నాడు. అతని అన్న అభిలాష్ అలెక్స్ తమ్ముడిని బూట్లు తొలగించి పడుకోవాలని తెలియజేశాడు. ఆగ్రహించిన అభిషేక్ అలెక్స్ అతని సోదరుడు అభిలాష్ పై అసభ్య పదజాలం ఉపయోగించడం ప్రారంభించాడు. అలాగే కొట్టడానికి వచ్చాడు. దాంతో ప్రవీణ్ మోసెస్ వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించగా ఇంతలో అభిషేక్ అలెక్స్ "మా మధ్యకు రావడానికి నువ్వు ఎవరు" అని చెప్పి అతనిని కొట్టి, కత్తి తీసుకొని ప్రవీణ్ మోసెస్ ఛాతీపై ఎడమ వైపున పొడిచాడు. దాంతో అతనికి రక్తస్రావం కావడంతో వెంటనే అభిషేక్ అలెక్స్ అతన్ని చికిత్స నిమిత్తం అమీర్‌పేటలోని ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రికి తీసుకెళ్లాడు. వైద్యులు పరీక్షించి అతడు మృతి చెందినట్టు చెప్పారు. మృతుని తల్లి మంగళవారం హైదరాబాద్‌లోని ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్‌కు చేరుకుని, తన కొడుకు చనిపోయాడని గుర్తించింది. అభిషేక్ అలెక్స్‌పై చట్ట ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆమె అభ్యర్థించింది. మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని వెంటనే నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

317 జీవోను సవరించి న్యాయం చేయండి

- బాధిత నర్సింగ్ ఉద్యోగులు



నవతెలంగాణ - బంజారాహిల్స్

317 జీవోను సవరించి నర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలని బాధిత నర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లా డారు. గత ప్రభుత్వం అమలులోకి తెచ్చిన 317 జీవో ద్వారా తాము స్థానికతను కోల్పోయి తమ కుటుంబాలకు దూరంగా గడపాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబాలకు పక్షాన పోరాటం చేస్తున్న రాపోలు శేఖర్, సురోజు మమతలు పాల్గొని మాట్లాడారు. 2021లో దాదాపు 2,418మంది నర్సింగ్ ఉద్యోగులుగా నియామకలు పొందడం జరిగిందన్నారు. ఉద్యోగం పొందిన 6 నెలలకె 317 జీఓ ను తెచ్చిన గతప్రభుత్వం సీనియారిటీ పేరుతో తమ స్థానికతను లెక్కచేయకుండా సుదీరతీరాలకు బదిలీలు చేసిందని తెలిపారు. దాంతో తమ కుటుంబాలకు దూర మై దుర్భరమైన జీవితాలు గడుపుతున్నామని.. వీరిలో దాదాపు 700 మంది ఉద్యోగులు స్థానికతను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో ను సవరించాలని పలుమార్లు గత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన స్పందించకపోవడం విచారకరమన్నారు. నూతన కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో వెల్లడించిన విధంగా సీఎం ఇచ్చిన హామీప్రకారం జీవోను సవరించి తమను స్థానికత ఆధారంగా స్థానిక జోన్లకు కేటాయించి ఆదుకో వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ఆరోగ్యశాఖ మంత్రిని,పబ్లిక్ హెల్త్ డైరెక్టర్‌ను కోరారు.జీవో 317 లో పొందుపరిచిన విధంగానైన ఉద్యోగుల స్థానికతను ఆధారంగా బదిలీలైన చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మంజల, సోమశ్వర్,కిరణ కుమార్ తదితరాలు పాల్గొన్నారు.

బాల్క సుమన్‌పై ఫిర్యాదులు.. దిష్టి బొమ్మలు దహనం



నవతెలంగాణ-బంజారాహిల్స్

సీఎం రేవంత్ రెడ్డిపైన అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో సోమాజిగూడ డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు నారికెళ్ళ నరేష్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. అంతకు ముందు ఖైరతాబాద్ చౌరస్తాలో బాల్కసుమన్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఖైరతాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ షరీఫ్, అధ్యక్షులు వెంకటేష్,ప్రభాకర,దినేష్, బల్లు రాథోడ్,హరిధర్,ఇబ్రహీం తదితరాలు పాల్గొన్నారు.

ఓయూ: సీఎం రేవంత్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా హబ్సిగూడాలో కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ ఇన్ చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి హబ్సిగూడ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు నాయక్



ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు గన్నారం విజయ్ కుమార్, హబ్సిగూడ డివిజన్ జనరల్-సెక్రెటరీ ధర్మేందర్ నాయక్(ధర్మా), ఉప్పల్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఓయూ విద్యార్థి నేత చనగాని దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఓయూ ఇన్‌స్పెక్టర్‌కు బాల్క సుమన్‌పై ఫిర్యాదు చేశారు. దయాకర్ మాట్లాడుతూ.24 గంటల్లో బాల్క సుమన్‌ను అరెస్ట్ చేయాలని,కాంగ్రెస్ పార్టీ కి. ముఖ్యమంత్రి కి క్షమాపణ చెప్పాలన్నారు. బాల్కా సుమన్ అమ్మాయిల వేధింపుల కేసులు తిరగతోడాలని, ముఖ్యమంత్రిని కోరారు. ఓయూలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలను ఓయూలో నిషేధిస్తాం అంటూ హెచ్చరించారు. బాల్కా సుమన్.. కేసీఆర్ ఎంగిలి మెతుకులు తిని విద్యార్థుల రక్తంతో ప్రజాప్రతినిధి అయినవ్ అన్నారు. కార్యక్రమంలో ఓయూ విద్యార్థి నేతలు మెడ శ్రీనివాస్, సుమన్ గౌడ్,ఓయూ విద్యార్థి నేత మోతీలాల్ నాయిక్ పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మాజీ మంత్రి కేటీఆర్ దిష్టి బొమ్మలను మంగళవారం సాయంత్రం ఓయూలో దహనం చేశారు. ఈ సందర్భంగా ఓయూ జేఏసీ అధ్యక్షుడు బాలకృష్ణ నేత మాట్లాడుతూ. అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ నాయకులు తట్టుకోలేక బూతులు మాట్లాడుతూ రెచ్చ గొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు తలచుకుంటే



గ్రామాల్లో తిరగనియ్యారని.. ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఇంకొకసారి సీఎం రేవంత్ రెడ్డి మీద కానీ కాంగ్రెస్ పార్టీ మీద కానీ అనుచిత వ్యాఖ్యలు చేస్తే దేనికైనా



సిద్దంగా ఉంటామని హెచ్చరించారు. వారిని పోలీసులు అరెస్ట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంబాబు నాయుడు, కాశిం యాదవ్, మహేష్ నేత, పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు నిరసనగా బాల్క సుమన్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ సీనియర్ నేత అడ్డగుట్ట వ్యవస్థాపకుడు ఎస్.యాదగిరి ఆధ్వర్యంలో మంగళవారం అడ్డగుట్ట డివిజన్ పరిధిలో దహనం చేశారు. జయ ప్రకాష్,అనిత,సునీత,అరుణ,యాదగిరి,వెంకట్ లక్ష్మీ, రాంలీలా, విరమ్మ,లక్ష్మీ, అలివేలు తదితరులు పాల్గొన్నారు.



ఓయూలో కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-ఓయూ

అహంకారపూరిత మాటలు మాట్లాడితే సహించేది లేదని ఓయూ జేఏసీ చైర్మన్, టీపీసీసీ రాష్ట్ర నేత కోట శ్రీనివాస్ హెచ్చరించారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ ను ప్రజలు ఓడించిన వారికి బుద్ధి రాలేదన్నారు.. ఆయన ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట మంగళవారం కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆయన మాట్లాడుతూ అవినీతిపై చర్చను పక్కదారి పట్టించడానికే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్, హరీశ్ రావులు బాల్క సుమన్‌తో ఒక సభలో సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేయించారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని కూల్చుదామని కుట్రలు చేస్తే మీ కుట్రలను తిప్పి కొట్టడానికి తెలంగాణ విద్యార్థి లోకం మొత్తం ముందు వరుసలో ఉంటుందని గుర్తు చేశారు. ఈ

రాష్ట్రంలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- గత ప్రభుత్వ పాలనలో రెడ్లకు అన్యాయం
- తెలంగాణ రెడ్డి సంఘం నేతలు



నవతెలంగాణ-బంజారాహిల్స్

రాష్ట్రంలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసే విధంగా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేయాలని రెడ్డి సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సత్యనారాయణరెడ్డి కోరారు. మంగళవారం బంజారాహిల్స్ రోడ్ నెం. 12లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కన్వీనర్ బద్దూరి వెంకటేశ్వర్‌రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. గత పదేండ్లలో రాష్ట్రంలో రెడ్లు అన్న రంగాల్లో తీవ్ర వివక్షకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో అప్పటి సీఎం కేసీఆర్ ఎన్నికల మ్యానిఫెస్టోలో రెడ్డి కార్పొరేషన్ తో పాటు పేద రెడ్డి విద్యార్థులకు విదేశీ విద్యను అందించేందుకు కషి చేస్తామని, రెడ్డి భవన్ నిర్మిస్తామని చెప్పి వాటి ఊసే ఎత్తలేదని విమర్శించారు. కనీసం రెడ్ల సమస్యలు చెప్పుకునేందుకు ఎన్నోసార్లు అపాయింట్‌మెంట్ అడిగినా పట్టించుకున్న నాథుడే లేకుండా పోయారని అన్నారు. గతంలో పలుమార్లు రెడ్డి భేరితో పాటు పలు భారీ బహిరంగ సభలు నిర్వహించి అన్ని పార్టీల వారిని ఆహ్వానించామని అక్కడ చాలా మంది నేతలు సానుకూలంగా స్పందించారని గుర్తు చేశారు. రెడ్లలో కూడా ఎంతోమంది పేదవారు ఉన్నారని వారిని ఆదుకోవాలనేదే తమ తాపత్రయం అని అన్నారు. రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే ఎంతో మంది పేద రెడ్లకు న్యాయం జరుగుతుందని అన్నారు.సమాజంలో అందరినీ కలుపుకొని పోయే రెడ్ల కోసం ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేసే విధంగా కషి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఎందరో పేద రెడ్డి విద్యార్థులు ప్రాణాలు అర్పించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి నల్ల సంజీవరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ళ హరినాథ్‌రెడ్డి, సుమతిరెడ్డి, వసంతరెడ్డి, శ్రీపతిరెడ్డి, శరత్ రెడ్డి తదిరతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
బుధవారం | ఫిబ్రవరి 07, 2024 | www.navatelangana.com

మా కూతురు ఆత్మహత్య చేసుకోదు..

- అత్తింటి వారు వేధించి చంపేశారు
- మృతురాలి తల్లిదండ్రులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

బోరబండలో ఇద్దరు పిల్లలకు విషం ఇచ్చి తాను ఆత్మహత్య చేసుకున్న ఓ మహిళ వార్త గత అక్టోబర్ నెలలో సంచలనం సృష్టించింది. అయితే ఈ కేసును ఆత్మహత్యగా చిత్రీకరించారని, తమ కూతురు నెలకు రూ. 90 వేలు సంపాదించే ప్రభుత్వ ఉపాధ్యాయురాలని, ఆమె ఎంతో ధైర్యవంతురాలని, తన పిల్లలకే విషం ఇచ్చే స్వభావం కాదని, భర్త, అత్తింటి వారు ఆత్మహత్యగా చిత్రీకరించి కేసును తప్పుదోవ పట్టించారని మృతురాలి తల్లిదండ్రులు వెంకటస్వామి, లలితలు ఆరోపిస్తున్నారు. ఈ కేసును పునర్విచారించాలని కోరుతున్నారు. విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తమ కూతురు జి. జ్యోతి(32) ఎస్‌బీజీ నగర్‌లో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేసిందని తెలిపారు. ఆమెను బోరబండ రాజ్‌నగర్‌లోని లలిత అన్న బాల్‌రాజ్ కుమారుడు ఏ.విజయ్‌కు ఇచ్చి పెండ్లి చేసినట్టు చెప్పారు. అయితే అత్తారింట్లో జ్యోతిని వేధించేవారని, ఆ విషయాలు తమ కుమార్తె తమకు తెలియనివ్వలేదన్నారు. ఇద్దరు పిల్లలు పుట్టినా వారి వైఖరి మారలేదని తెలిపారు. సరిగ్గా అన్నం పెట్టకుండా, పుట్టింటికి రానీయకుండా చిత్రహింసలకు గురిచేశారన్నారు. అయితే గత అక్టోబర్ 13న రాత్రి జ్యోతి ఉరేసుకుని మృతి చెందిందని 14న తెల్లవారిన తరువాత ఉదయం 9: 30 గంటలకు తెలిపారని, తాము దిగ్భ్రాంతిలో ఉండగా పోస్టుమార్టం కోసం అని సంతకాలు తీసుకుని అవే ఫిర్యాదు కాగితాలుగా మార్చి ఆత్మహత్యగా చిత్రీకరించారని ఆరోపించారు. తర్వాత జ్యోతి తోటి ఉద్యోగులు, ఇంటి పక్కల వారి ద్వారా ఆమెను చిత్రహింసలు పెట్టారని తమకు తెలిసిందన్నారు. ఇల్లు కట్టాలని, ఉద్యోగం పై రూ. 1.05 కోట్లు లోను తీసుకోవాలని లేదనంటే ఉద్యోగం మానేయాలని ఇలా హింసించి పిల్లలను, జ్యోతిని అత్తింటి వారే చంపేశారని వారు ఆరోపించారు. జ్యోతి మృతి పై సందేహాలు అడిగితే చెప్పడం లేదని, ఈ విషయం పై పునర్విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని పోలీస్ శాఖ ఐజీ, డీజీపీ, ఏసీపీ, హ్యూమన్ రైట్స్, హెూమ్ మినిస్టర్, ముఖ్యమంత్రికి కూడా వినతిపత్రం అందించామన్నారు. ఈ విషయంలో తమకు న్యాయం జరిపేలా చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. దోషులకు శిక్ష పడేవరకు పోరాడతామని తెలిపారు.

నేరాల్లో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవు

- నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

నేరాలల్లో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి నగరంలోని రౌడీలను, కరుడుగట్టిన నేరస్తులను హెచ్చరించారు. మంగళవారం బంజారాహిల్స్‌లోని సీసీసీలో నగర కమిషనరేట్ పరిధిలోని రౌడీషీటర్లు, పాత నేరస్తులకు సీపీ కౌన్సిలింగ్ ఇచ్చారు. మేజిస్ట్రేట్ హెూదాలో వారిని కమిషనరేట్‌కు పిలిపించి వారితో మాట్లాడారు. పూర్తి వివరాలు సేకరించిన సీపీ సత్రువర్తనతో ఉండాలని, నేరాలలో పాల్గొంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. బంజారాహిల్స్, ఆసీఫ్‌నగర్, మాసబ్‌ట్యాంక్ పోలీస్‌స్టేషన్ల పరిధిలోని మరికొంత మంది రౌడీషీటర్లను బైండోవర్ చేశారు. ఆ తర్వాత రూ.50వేల పూచీకత్తుతోపాటు ఇద్దరు సాక్షులతో బాండ్‌పై సంతకాలు తీసుకుని వారిని వదిలేశారు.

యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఎస్సీ హాస్టల్‌లో పదవ తరగతి చదువుతున్న కోడి భవ్య, వైష్ణవి ఇద్దరు విద్యార్థినిల ఆత్మహత్యలపై వెంటనే విచారణ జరిపించాలని సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్.పీ.ఐ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోద్రమోని పురుషోత్తం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నారాయణగూడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశం లో ఆయన మాట్లాడుతూ 3న శుక్రవారం రాత్రి సమయం లో ఇద్దరు విద్యార్థినుల సూసైడ్ నోట్ పై భాదిత కుటుంబ సభ్యులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో వెంటనే ప్రభుత్వ స్పందించాలని, వెంటనే హాస్టల్ వార్డెన్ శైలజారెడ్డితో పాటు ఉన్న సిబ్బంది మొత్తాన్ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్ లో ఉంటున్న ఇతర విద్యార్థినులు వారి తల్లిదండ్రులు ఎలాంటి భయాందోళనల కు గురి కాకుండా హాస్టల్ చుట్టూ తగిన భద్రతను ఏర్పాటు చేయాలని కోరారు. విద్యార్థినుల మధ్య ఏర్పడిన ఘర్షణల మూలంగానే సూసైడ్ కు కారణంగా వార్డెన్ సిబ్బంది చెప్పే మాటలు నమ్మశక్యంగా లేవని, ఇవి హత్యలా లేక ఆత్మహ త్యలా అనే విషయం తేలాలంటే యుద్ధ ప్రాతిపదికన విచా రణ చేపట్టి బాధ్యులైన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు చేపట్టి శిక్షించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి అఘాయిత్యాలకు గురి కాకుండా వారికి తగిన ఆత్మస్థైర్యాన్ని కల్పించడానికి నిపుణులు, మేధావుల సలహా లను అమలు చేయాలని రాష్ట్ర సీఎం ఎ.రేవంత్ రెడ్డిని కోరారు. బలవంతపు చావులకు గురైన కోడి భవ్య, వైష్ణవి ఇద్దరు విద్యార్థునుల కుటుంబాలకు తగిన ఎక్స్ గ్రేషియా ప్రకటించి, ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర రాజేష్, గ్రేటర్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.కె.ఆదాం, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ నాయక్, ఏఐఎంఎస్ రాష్ట్ర అధ్యక్షురాలు బి.సుజాత, రాష్ట్ర నాయ కురాలు నాగేంద్రమ్మ, రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి సంధ్యారాణి, గ్రేటర్ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్నమ్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆనందోత్సవాల మధ్య నృత్యం..


మారుమోగిన సంగీత స్వరాలు..



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

భరతనాట్యం, కథక్ నృత్య, కూచిపూడి నృత్యం, పేరిణి నృత్యం, తబల, వీణ సప్త స్వరాలతో విద్యార్థులు అదర హెూ అనిపించారు. శ్రీ త్యాగరాజ ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల 71వ వార్షికోత్సవం మంగళవారం కళాశాల ప్రిన్సి పల్ పాండురంగ్ ముతాలిక్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారం భించారు. కళాశాల విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లు, షీల్డ్ లను అందించారు. కళాశాల విద్యార్థులు మొదటి సంవత్సరం నుండి ఆరో సంవత్సరం విద్యార్థి విద్యార్థులచే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కర్ణాటక గాత్రం, వీణ, తబలా, కర్ణాటక వయోలిన్, మృదంగం, కర్ణాటక గాత్రం, హిందూ స్థాని గాత్రం, కూచిపూడి, పేరిణి, భరతనాట్యం, కథక్ నృత్యాలతో విద్యార్థులు తమ కళా ప్రదర్శనలతో అదరహెూ అనిపించారు. విద్యార్థుల ప్రదర్శనలతో కళాశాల ఆవరణమంతా కొలహాలం నెల కొంది. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల ప్రదర్శన చూసి మురిసిపోయారు. తల్లిదండ్రుల ఆనందాలకు అవధులు లేకుండా పోయాయి. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రిన్సిపాల్ కు కృతజ్ఞతలు తెలిపారు. వందలాదిగా విద్యారు ల తల్లిదండ్రులు రావడంతో కళాశాల ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా విశ్రాంత కర్ణాటక గాత్రం అధ్యాపకులు హరిప్రియ, విశ్రాంత కూచిపూడి అధ్యాపకులు ప్రసన్న రాణి లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు లావణ్య లత, టీవీ రవికాంత్, కే అనిల్ కుమార్,పి వీ రమణమూర్తి, ఇందిరా హేమ, శ్వేత, రాజగోపాల చారి, జయలక్ష్మి, రవీందర్, రాజు పెద్ద ఎత్తున విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో కిడ్నీ రోగులకు ఉచితంగా డయాలసిస్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

నాంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆవరణ లోని డయాలసిస్ సెంటర్ లో ప్రతిరోజు 15 మంది కిడ్నీ రోగులకు ఉచితంగా డయాలసిస్ చేస్తున్నామని సెంటర్ ఇన్చార్జి వి కేశవ్ చెప్పారు. ఆయన మాట్లాడుతూ.. కిడ్నీ రోగులు ఒకరోజు ముందు సెంటర్‌లో తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డ్, సీఎం సిటి లెటర్, ఆరోగ్యశ్రీ కార్డు ఉంటే ఉచితంగా కిడ్నీ రోగులకు డయాలసిస్ చేస్తున్నామని తెలిపారు. వివిధ జిల్లాల నుండే కాకుండా నగరం నుండి కూడా కిడ్నీ రోగులు వస్తున్నారని చెప్పారు. అన్ని విధాల వైద్య సేవలు అందిస్తూ కంటికి రెప్పలా కాపాడుతున్నారు. ఉచితంగా డయాలసిస్ అవుతుండడంతో నిరుపేద కిడ్నీ రోగులకు వైద్య సేవలు అందిస్తున్న సిబ్బందికి వారు కృతజ్ఞతలు చెప్పుకుంటు న్నారు. ఈ కార్యక్రమంలో (కిడ్నీ) డయాలసిస్ సెంటర్ టెక్నీషి యన్‌లు ప్రసన్న, అక్షయ్, సెంటర్ ఎగ్జిక్యూటివ్ సుభాషి తదితరులు పాల్గొన్నారు.


మానవ మనుగడకు ప్రకృతే జీవనం



- ప్రజాకవి డా. జయరాజు

నవతెలంగాణ-ముషీరాబాద్

మానవ మనుగడకు ప్రకృతే జీవనమని ప్రజాకవి డా. జయరాజు అన్నారు. మంగళవారం హైదరాబాద్ జిందా బాద్ రామ్‌నగర్, నల్లకుంట డివిజన్ ఆధ్వర్యంలో నాయ కులు సైదులు అధ్యక్షతన హైస్కూల్ విద్యార్థులకు ప్లాస్టిక్ కాలుష్యాన్ని తరిమికొట్టండి అనే అంశంపై జోన్ స్థాయి పోటీలు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డా. జయరాజు, సీని యర్ జర్నలిస్టు పాశం యాదగిరి, సినిమా నిర్మాత శివనారాయణ, సమాజ సేవకులు సిహెచ్.రాజీవ్ హాజరై 11న హైదరాబాద్ జిందాబాద్ 'కల్చరల్ ఫెస్టివల్' పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జయరాజ్ మాట్లాడుతూ మానవులకు, ప్రకృతికి ఉన్న అవినాభావ సంబంధం విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. ప్రకృతిని కాపాడడం నేటి విద్యార్థుల కర్తవ్యమన్నారు. ప్రకృతిలో జంతువులు, పక్షుల రాగాలు, పౌర్ణమి వెన్నెలలో సముద్రం లోని తాబేలు గుడ్ల పుట్టకని చమత్కారంగా వివరించారు. ఈ సందర్భంగా తాను రాసిన అవని పుస్తకాన్ని పరిచయం చేశారు. ఈ పుస్తకాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు చదివినట్లయితే ఆరోగ్యమైన జీవితం ఉంటుదన్నారు. సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ ప్రపంచంలో కాలుష్యం బాగా పెరిగిపోతుందని, ప్రపంచ దేశాలలో మన దేశం కాలుష్యంలో మొదటి స్థానంలో ఉందన్నారు. కాలుష్యాన్ని నివారించి, పర్యావరణాన్ని కాపాడానికి విద్యార్థులు అందరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమాజ సేవకులు సీహెచ్. రాజీవ్ మాట్లాడుతూ విద్యార్థులందరూ పర్యావరణాన్ని కాపాడటా నికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి వివిధ స్కూల్‌లలో జరిగిన వ్యాసరచన, ఉపన్యాస, చిత్రలేఖన పోటీలలో విజేతలైన 110 మంది విద్యార్థులు జోనల్ స్థాయిలో పాల్గొన్నారు. విద్యార్థుల పోటీలకు జడ్జీలుగా లలిత, సైదులు వ్యవహరించారు. కార్యక్రమంలో నాగేశ్వర్ రావు, శ్రీనివాస్‌రావు, మోహన్ నాయుడు, సుకుమార్, గోపాల్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



చర్చ జరుగుతోంది...

ముప్పై రెండేండ్ల పూనమ్ పాండే ఇటీవల గర్భాశయ క్యాన్సర్‌తో మరణించిందని వార్తలు వచ్చాయి. తర్వాత రోజే ఆమె 'నేను మరణించలేదు, క్యాన్సర్ ఎంత ప్రమాదకరమైనదో మహిళలకు, సమాజానికి అవగాహన కల్పించేందుకే ఈ ప్రకటన చేయించాను' అని ఆమె సమాధానం చెప్పింది. కానీ చాలా మంది దీన్ని చాలా సీరియస్‌గా తీసుకున్నారు. 'తన సొంత పబ్లిసిటీ కోసమే ఆమె ఇలాంటి దారుణమైన ప్రకటనలు చేసింది' అంటూ తిట్టిపోశారు. ఆమె చేసింది తన సొంత ప్రచారానికా లేక నిజంగా అవగాహన కోసమా అనేది పక్కన పెడితే ఆమె మరణ వార్త తర్వాత గర్భాశయ క్యాన్సర్‌పై ఇప్పుడు ఓ పెద్ద ప్రచారం జరుగుతుంది. మన దేశంలో సర్వికల్ క్యాన్సర్ రోజురోజుకు పెరిగిపోతోంది. దీనిపై సరైన అవగాహన లేక మహిళలు తమ ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.

గర్భాశయ క్యాన్సర్ భారతదేశంలో రెండవ అత్యంత సాధారణంగా వస్తున్న క్యాన్సర్. ప్రతి ఏడాది 1,23,907 కొత్త కేసులు నమోదవుతున్నాయి. 77,348 మంది దీని కారణంగా ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఈ క్యాన్సర్‌ని నిరోధించడానికి హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఒక మంచి మార్గం. కానీ ఇది అత్యంత ఖర్చుతో కూడుకున్నది. అయితే ఈ మధ్య మన దేశ పాలకులు ఈ టీకాలు వేయడానికి ప్రాధాన్యం ఇస్తామని, దానికి బడ్జెట్ కూడా ప్రత్యేకంగా కేటాయిస్తామని అంటున్నారు. దీని ఫలితంగా వ్యాక్సిన్ అత్యంత తక్కువ ధరలో సామాన్యులకు కూడా అందుబాటులో ఉంటుందని కూడా చెప్పారు. ఇదే జరిగితే చాలా మంది ప్రాణాలు కాపాడినవారు అవుతారు.


ఒక్క శాతం మాత్రమే...

అవగాహన లేకపోవడం, క్యాన్సర్ బారిన పడిన వారిని అంటురోగులుగా చూడటం, ఆరోగ్య సంరక్షణలో నెలకొన్న అసమానతలు మన దేశంలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ అవగాహనకు ప్రధాన అడ్డంకులుగా ఉన్నాయి. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం గర్భాశయ క్యాన్సర్‌ను 2030 నాటికి నిర్మూలించాలి అని పెట్టుకున్న లక్ష్యం సాధ్యం కాదని పిస్తుంది. ఇప్పటి వరకు కేవలం 1% కంటే తక్కువ మంది అమ్మాయిలకే హెచ్‌పీవీ టీకాలు వేశారు. అంటే మన పాలకుల లక్ష్యం ఎంత దూరంలో ఉందో అర్థమవుతుంది. ప్రభుత్వం ఇంకా ఉచిత టీకాలు ప్రారంభించలేదు. ఎవరైనా ఈ టీకా వేసుకోవాలంటే ధర చెల్లించాల్సిందే. అందుబాటులో ఉన్న తాజా వ్యాక్సిన్ మూడు డోస్‌లలో ఇస్తున్నారు. ఒక్కో డోస్ ధర రూ. 11,000 వరకు ఉంటుంది. అందుకే దీన్ని ఎక్కువమంది తీసుకోలేకపోతున్నారు.

అవగాహన కల్పించారు

ఈ నెల ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం జరుపుకున్నాం. ఇదే సమయంలో మన బడ్జెట్‌లో కూడా వ్యాక్సిన్ అందుబాటులో తీసుకొస్తామని ప్రకటించారు. కాబట్టి ఈ వ్యాక్సిన్‌పై అవగాహన పెంచేందుకు ఇదే సరైన సమయం. పైగా పాండే మరణ ప్రకటన తర్వాత ఈ క్యాన్సర్‌పై పెద్దఎత్తున చర్చ జరుగుతుంది. తన సొంత పబ్లిసిటీ కోసం దీన్ని వాడుకుంది అనే పుకార్లు వస్తున్నా ఇదే సమయంలో గర్భాశయ క్యాన్సర్‌పై అధ్యయనం చేసిన వారి సంఖ్య గణనీయంగా పెరిగిందని కొన్ని లెక్కలు చెబుతున్నాయి. గర్భాశయ క్యాన్సర్ భయంతో జీవిస్తున్న చాలా మంది మహిళలకు పాండే అబద్ధపు మరణం కొంత వరకైనా అవగాహన కల్పిస్తుందనే కామెంట్లు కూడా వస్తున్నాయి.





ఆలోచించేలా ఉండాలి...

పూనమ్ పాండే మరణ వార్త విన్న తర్వాత చాలా మంది మహిళలు గర్భాశయ క్యాన్సర్ అవగాహన గురించి తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. హెచ్‌పీవీ వ్యాక్సిన్ గురించి పరిశోధిస్తున్నారు. దీని ప్రకారం చూస్తే ఆమె చెప్పిన అబద్ధం ఒక విధంగా మన దేశ మహిళలకు, అమ్మాయిలకు మంచే చేసిందను కోవాలి. అయితే ఇదే పద్ధతిలో మరి కొందరు ఇలాంటి నకిలీ ప్రచారాలు చేస్తారనే వాదన కూడా లేకపోలేదు. నిజంగా ఇలాంటివే భవిష్యత్‌లో కొందరు వాడుకుంటే అలాంటి వార్తలకు ఎంతటి విశ్వసనీయత ఉంటుందో చూడాలి. నేటి సోషల్ మీడియా ఆధారిత ప్రపంచంలో సమాజంలో అభిప్రాయాలను రూపొందించడంలో, సందేశాలను వ్యాప్తి చేయడంలో సెలబ్రిటీలు పెద్ద పాత్ర పోషిస్తారు. వీటికి వారే బాధ్యత వహించాల్సి వస్తుంది. అయితే కొన్ని మెసేజ్లు సాధారణ ప్రజలపై ఎలాంటి ప్రభావం చూపుతాయి అనేది కచ్చితంగా చెప్పడం కష్టం. దేన్ని నమ్మాలి, దేన్ని నమ్మకూడదు అనే విషయంలో ప్రజలు కూడా కాస్త ఆలోచించాలి. ఒక సెలబ్రిటీ పేరు ప్రతిష్ఠలు సోషల్ మీడియాలోని ఫాలోవర్లు, లైక్‌లపై ఆధారపడి ఉన్న యుగం మనది. ఏది ఏమైనా పూనమ్ ఆలోచన చాలా మంది మహిళలను తాకినట్టు కనిపిస్తుంది. దీన్ని బట్టి సెలబ్రిటీలైనా, రాజకీయ నాయకులైనా, సమాజంపై ప్రభావం చూపే వ్యక్తులైనా తమ సందేశాలతో ప్రజల్లో ఓ అవగాహన కల్పించాల్సిన అవసరమైతే ఉందనిపిస్తుంది.

(గర్భాశయ క్యాన్సర్ గురించి మరింత సమాచారం కోసం ఇండియన్ క్యాన్సర్ సొసైటీ వారి క్యాన్సర్ హెల్ప్‌లైన్‌ను 1800-22-1951లో సంప్రదించవచ్చు. దయచేసి హెచ్‌పీవీ వ్యాక్సిన్ గురించి, మీరు వాటిని ఎప్పుడు తీసుకోవాలో తెలుసుకునేందుకు మీ వైద్యుడిని సంప్రదించండి.)

అందాన్ని, ఆరోగ్యాన్ని అందించే కొబ్బరిపాలు

కొబ్బరి నుండి మనకు చాలా పోషకాలు లభిస్తాయి. వీటితో అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. కొబ్బరి నీళ్ళు, కొబ్బరి నూనె రెండూ కొబ్బరి నుండి విరివిగా ఉపయోగించేవి. అయితే కొబ్బరి పాలలో అనేక పోషకాలున్నాయి. వీటితో చర్మం, జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు.అసలు కొబ్బరిపాలలో ఉండే పోషకాలు, అవి శరీరానికి, జుట్టుకు ఏ విధంగా ఉపయోగపడతాయో తెలుసుకుందాం..



ప్రయోజనాలు :

కొబ్బరి పాలలో విటమిన్ సి, ఇ, బి1, బి3, బి5, బి6, ఐరన్, సెలీనియం, కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. చర్మం మంచి ఛాయతో మెరిసేందుకు దోహదం చేస్తాయి.కొబ్బరి పాలు శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడతాయి. చర్మానికి ఉపశమనం కలిగించడానికి వీటిని ఉపయోగిస్తారు. ఎగ్జిమా, సోరియాసిస్ వంటి చర్మ వ్యాధులను దూరం చేయడంలో సహాయపడుతుంది. కొబ్బరి పాలలోని ఆరోగ్యకరమైన కొవ్వులు చర్మాన్ని హైడ్రేట్ చేయడానికి సహాయపడతాయి. ఇందులోని ఆరోగ్యకరమైన ప్రొటీన్లు జుట్టును బలోపేతం చేయడానికి సహకరిస్తాయి. కొబ్బరి పాలలోని మాయిశ్చరైజింగ్ గుణాలు చర్మం, జుట్టుకు మంచివి.

మాయిశ్చరైజర్ తయారీ :

ఒక గిన్నె తీసుకుని అందులో అరకప్పు కొబ్బరి పాలు పోయాలి. దీనికి ఒకటి లేదా రెండు చెంచాల గ్లిజరిన్, చెంచా రోజ్ వాటర్ కలపాలి. వీటిని బాగా కలిపిన తర్వాత ఇందులోనే నాలుగు లేదా ఐదు చుక్కల రోజ్‌మేరీ ఎసెన్షియల్ ఆయిల్ లేదా లావెండర్ ఆయిల్ తోపాటు టీ ట్రీ ఆయిల్ కలపాలి. ఈ మిశ్రమాన్ని ఒక కంటైనర్‌లోకి మార్చి రిఫ్రిజిరేటర్‌లో కొద్ది గంటల పాటు ఉంచి చల్లబరచాలి. తర్వాత దీన్ని మాయిశ్చరైజర్‌గా ఉపయోగించవచ్చు.

స్క్రబ్ తయారీ :

ఒక గిన్నెలో కొద్ది మొత్తంలో ఓట్స్ తీసుకోవాలి. వాటికి ఒకటి లేదా రెండు చెంచాల తేనె కలపాలి. తర్వాత అందులో సగం కొబ్బరి పాలు వేసి 20 నిమిషాలు నాననివ్వాలి. స్క్రబ్ తయారైనట్టే. దీనిని చర్మంపై అప్లై చేయాలి. తర్వాత 10-15 నిమిషాల తర్వాత ఈ స్క్రబ్‌ను చర్మంపై సున్నితంగా రుద్దాలి. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో ముఖాన్ని కడుక్కోవాలి. ఈ స్క్రబ్ ముఖంపై మొటిమలను నివారిస్తుంది. చర్మాన్ని మెరిసేలాచేస్తుంది. దీన్ని మీ తలకు స్క్రబ్‌గా కూడా ఉపయోగించవచ్చు.

కండీషనర్‌గా... :

జుట్టు మృదువుగా మెరుస్తూ ఉండాలంటే కొబ్బరి పాల కండీషనర్ బెస్ట్. ఒక కప్పు కొబ్బరి పాలను తీసుకుని అందులో రెండు చెంచాల నిమ్మరసం, చెంచా అలోవెరా జెల్ కలపాలి. కండీషనర్ తయారైనట్టే. తేలికపాటి షాంపూతో తలస్నానం చేశాక, ఈ కండిషనర్‌ని జుట్టుకు పట్టించాలి. ఇది జుట్టును మృదువుగా, మెరిసేలా చేస్తుంది. కొబ్బరి పాలు సహజమైన క్లెన్సర్‌గా పనిచేస్తాయి. సురక్షితమైనవి, ప్రభావవంతమైనవి కూడానూ.



పనీర్ ఎక్కువ కాలం తాజాగా ఉండాలంటే దాన్ని బ్లాటింగ్ పేపర్లో చుట్టి ఫ్రిజ్‌లో పెట్టాలి.

అజిత్ వర్గానికే ఎన్సీపీ

న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) చీలిక వర్గ నాయకుడు, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ చేతికి ఎన్సీపీ, దాని ఎన్నికల గుర్తు దక్కుతుందని ఈసీ తెలిపింది. ఎన్సీపీకి అసలైన నేతగా అజిత్ పవారేనని పేర్కొంది. ఎన్సీపీ ఎవరిదనే విషయంలో గత కొంతకాలంగా ఆ పార్టీ చీలిక వర్గాల మధ్య వివాదం కొనసాగుతున్నది. ఈ క్రమంలో అసెంబ్లీలో ఎక్కువమంది ఎమ్మెల్యేలు కలిగిన అజిత్ పవార్ వర్గానికే పార్టీ చిహ్నం, ఎన్నికల గుర్తును ఈసీ కేటాయించింది. త్వరలో జరగనున్న రాజ్యసభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తన వర్గానికి ఒక పేరును ఎంచుకోవాలని శరద్ పవార్‌కు ఈసీ సూచించింది. బుధవారం (7వ తేదీ) మధ్యాహ్నం 4 గంటల లోపు తమ వర్గం పేరు, గుర్తును ఎన్నికల సంఘానికి తెలియజేయాలని గడువు ఇచ్చింది.

గతేడాది ఎన్సీపీ నుంచి చీలిపోయి మెజార్టీ ఎమ్మెల్యేలతో కలిసి బీజేపీ -షిండే సర్కారుకు మద్దతు పలికిన అజిత్ పవార్ డిప్యూటీ సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఆయన వర్గానికి చెందిన కొందరు ఎమ్మెల్యేలూ మంత్రులయ్యారు. దీంతో ఎన్సీపీలో చీలిక ఏర్పడింది. అప్పటి నుంచి అసలైన ఎన్సీపీ ఎవరిదనే దానిపై శరద్ పవార్, అజిత్ పవార్ మధ్య వివాదం కొనసాగుతున్నది. ఎన్సీపీకి మొత్తంగా 53మంది ఎమ్మెల్యేలు ఉండగా.. అజిత్ వర్గం చీలికతో ప్రస్తుతం శరద్ పవార్‌కు 12మంది ఎమ్మెల్యేల మద్దతు మాత్రమే ఉన్నట్టు తెలుస్తున్నది.

కేజ్రీవాల్ వ్యక్తిగత కార్యదర్శి నివాసంపై ఈడీ దాడి

న్యూఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వ్యక్తిగత కార్యదర్శి బిభవ్ కుమార్ నివాసంపై ఈడీ అధికారులు మంగళవారం దాడి చేశారు. రాజధానిలోని పన్నెండు నివాసాలపై దాడులు జరిగాయని సమాచారం అందింది. రాజ్యసభ సభ్యుడు ఎన్‌డీ గుప్తా, ఢిల్లీ జల బోర్డు మాజీ సభ్యుడు షలభ్ కుమార్ నివాసాలపై కూడా దాడులు జరిగాయి. దాడులకు గురైన వారందరికీ ఆమ్‌ఆద్మీ పార్టీతో సంబంధాలు ఉన్నాయి. ఆర్థిక అవకతవకలు, మనీ లాండరింగ్ కేసులో జరుగుతున్న దర్యాప్తులో భాగంగా ఈ సోదాలు నిర్వహించారు. ఈడీ బండారాన్ని బయటపెడతానని ఢిల్లీ మంత్రి అతిషి హెచ్చరించిన గంటల వ్యవధిలోనే ఈ దాడులు జరగడం గమనార్హం. 'మంగళవారం ఉదయం 10 గంటలకు ఈడీకి సంబంధించిన సంచలన విషయాలు బయటపెడతానని నిన్న చెప్పాను. దీనిని అడ్డుకునేందుకు, ఆప్‌ను భయపెట్టేందుకు ఈడీ అధికారులు ఈ రోజు ఉదయం ఏడు గంటల నుండే పార్టీ నేతలు, కార్యకర్తల నివాసాల్లో సోదాలు ప్రారంభించారు. దర్యాప్తు సంస్థలను ఉపయోగించి ఆప్‌ను భయపెట్టాలని బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది' అని చెప్పారు.

రెండు లక్షల ఉద్యోగాలివ్వాల్సిందే..

పార్లమెంటు మాజీ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రెండు లక్షల కొత్త ఉద్యోగాల భర్తీ అని చెప్పి... 60 ఉద్యోగాల నోటిఫికేషన్‌తో ప్రభుత్వం ఆరంభం చేసిందని పార్లమెంట్ మాజీ సభ్యులు బోయినపల్లి వినోద్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను గుర్తించి ఈ నెల చివరి నాటికి మిగతా 1, 99,940 ఉద్యోగాలకు షెడ్యూల్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్సీ కోదండరాం ఖాళీలపై నిరుద్యోగులకు స్పష్టతనివ్వాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లలో 1,60, 083 ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిందని తెలిపారు. 42వేల ఉద్యోగాలకు పరీక్షలు నిర్వహించిందని పేర్కొన్నారు.

ఎల్డీఎఫ్ నిరసనకు డీఎంకే మద్దతు

తిరువనంతపురం : ఫెడరలిజం పరిరక్షణకు కేరళ ప్రభుత్వం చేస్తున్న ఆందోళనకు తమిళనాడు సీఎం స్టాలిన్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. రాజ్యాంగ నిర్మాతలు ఊహించిన ఫెడరలిజం ప్రాథమిక సూత్రం తీవ్ర ముప్పులో ఉందని స్టాలిన్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం కేరళ సీఎం విజయన్‌కు స్టాలిన్ లేఖ పంపించారు. కేరళకు నిధుల కేటాయింపులో కేంద్రం వివక్ష ప్రదర్శించడాన్ని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తప్పుపట్టారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కేరళ సర్కారు తీసుకున్న చట్టపరమైన చర్యలను ఆయన సమర్థించారు. ఎల్డీఎఫ్ ప్రభుత్వం ఢిల్లీలో చేపట్టబోయే ఆందోళనలో డీఎంకే కూడా భాగస్వామి అవుతుందని లేఖలో స్టాలిన్ తెలిపారు. సహకార ఫెడరలిజాన్ని నెలకొల్పి, రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తిని సాధించేంత వరకూ మన గళం ఆగకూడదని ఆయన అన్నారు. దేశ రాజ్యాంగంపై విశ్వాసం ఉన్న వారందరూ రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి కోసం కలసికట్టుగా నిలవాలని మమతా బెనర్జీ, పినరయి విజయన్ తదితర నేతలను కోరారు. 'రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తిని కల్పించాలన్న నినాదపు వేడిని ఫాసిస్టు బీజేపీ ఎప్పటికీ చల్లార్చలేదు. ఆర్థిక, పాలనా వ్యవహారాలలో రాష్ట్రాలకు ఉన్న హక్కులను పరిరక్షించాల్సిన అవసరముంది. అందుకు ఇప్పుడు సమయం ఆసన్నమైంది' అని స్టాలిన్ వ్యాఖ్యానించారు.

తమిళనాడు తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని డీఎంకే ప్రతినిధి శరవరణ్ చెప్పారు. 'రెండు తీవ్రమైన తుపానులు రాష్ట్రాన్ని అతలాకుతలం చేశాయి. రాష్ట్రంలోని ఉత్తర, దక్షిణ ప్రాంతాలకు తీవ్ర నష్టం వాటిల్లింది. నిధులు విడుదల చేయాల్సిందిగా కేంద్రాన్ని కోరాము. అయితే కేంద్రం కాలయాపన చేస్తోంది. తమిళనాడుకు బదులు ఇతర రాష్ట్రాలన్నింటికీ సాయం అందిస్తోంది' అని ఆయన మండిపడ్డారు. రాష్ట్రానికి ఆర్థిక పరమైన స్వయం ప్రతిపత్తి ఉంటే కేంద్రాన్ని అడగాల్సిన అవసరమేముందని ప్రశ్నించారు. సంక్షోభ సమయంలోనూ కేంద్రం ఆదుకోవడం లేదని ఆరోపించారు. రాష్ట్రాల రుణ పరిమితిపై కేంద్రం ఆంక్షలు విధించడాన్ని సవాలు చేస్తూ కేరళ ప్రభుత్వం డిసెంబరులో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కేంద్ర ప్రభుత్వ చర్య రాష్ట్రాల ఆర్థిక నిర్వహణలో పరోక్షంగా జోక్యం చేసుకోవడమే అవుతుందని తెలిపింది. రాష్ట్రాల హక్కులను కేంద్రం హరిస్తోందని విమర్శించింది.

మధ్యప్రదేశ్‌లో దారుణం

భోపాల్ : మధ్యప్రదేశ్‌లోని ఒక బాణాసంచా ఫ్యాక్టరీలో మంటలు ఎగిసి పేలుళ్లు సంభవించిన ఘనటలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. 100 మంది వరకు గాయపడ్డారు. ఈ ఘటన హర్దాలో చోటు చేసుకున్నది. ఫ్యాక్టరీలో మంటలు వ్యాపించటంతో అనేక పేలుళ్లు జరిగాయి. దీంతో చుట్టుపక్కన ప్రాంతాలు వణికిపోయాయి.

గాయాలపాలైనవారిని దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నదని అధికారులు తెలిపారు. ఈ పేలుళ్ల కారణంగా నర్మదాపురం జిల్లాలోని సియోని మాల్వా ప్రాంతంలో ప్రకంపనలు వచ్చినట్టు అక్కడి ప్రజలు తెలిపారు. ఈ ఘటనపై రాష్ట్ర సీఎం మోహన్ యాదవ్ అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మంటల్లో చిక్కుకొని గాయాలపాలైనవారి కోసం భోపాల్, ఇండోర్‌లో మెడికల్ కాలేజీలను సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఘటనా ప్రదేశానికి అనేక ఫైర్ ఇంజిన్లను తరలించినట్టు సీఎం 'ఎక్స్'లో వివరించారు.

ఫ్యాక్టరీలో పెద్ద ఎత్తున మంటలు ఎగిసి, పొగ కమ్ముకున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. మంటలు, పొగ పెద్ద ఎత్తున చెలరేగటంతో దగ్గరలో ఉండే ప్రజలు భయానికి పరుగెత్తారు. ఘటనా ప్రదేశానికి చేరుకున్న అగ్నిమాపక యంత్రాలు మంటలు ఆర్పటానికి ప్రయత్నిస్తున్నాయని అధికారులు చెప్పారు. "రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నది. నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్‌ను కూడా పిలిచాం" అని జిల్లా కలెక్టర్ రిషి గార్గ్ తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాల్లో దాదాపు 150 మంది ఉన్నట్టు ఒక కార్మికుడు చెప్పాడు.

563కు పెరిగిన గ్రూప్-1 పోస్టులు

(మొదటిపేజీ తరువాయి)

పంచాయతీ అధికారి పోస్టులు రెండు, డిప్యూటీ కలెక్టర్ల పోస్టులు మూడు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పోస్టులు నాలుగు, జిల్లా రిజిస్ట్రార్ (రిజిస్ట్రేషన్) పోస్టులు ఒకటి చొప్పున ఉన్నాయని వివరించారు. 503 గ్రూప్-1 పోస్టుల భర్తీకి గతేడాది జూన్ 11న టీఎస్‌పీఎస్సీ ప్రిలిమ్స్‌ను నిర్వహించిన విషయం తెలిసిందే. నోటిఫికేషన్‌లో పేర్కొన్న విధంగా అభ్యర్థులకు బయోమెట్రిక్ విధానాన్ని పాటించలేదంటూ కొందరు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో ప్రిలిమ్స్‌ను కోర్టు రద్దు చేసింది. ఈ పరీక్ష కోసం 3,80,081 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. 2,32,457 మంది అభ్యర్థులు హాజరయ్యారు. అయితే హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ టీఎస్‌పీఎస్సీ సుప్రీంకోర్టులో పిటిషన్‌ను దాఖలు చేసింది. అది ప్రస్తుతం విచారణలో ఉన్నది. కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో ఉద్యోగాల భర్తీపై ప్రత్యేకంగా దృష్టిసారించింది. ఈనెల ఒకటో తేదీన గ్రూప్-1 నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నట్టు ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ హామీ ఇచ్చింది. అందులో భాగంగానే 60 గ్రూప్-1 పోస్టులను మంజూరు చేసింది. హైకోర్టు తీర్పును సమర్థిస్తూ గ్రూప్-1 ప్రిలిమ్స్‌ను రద్దు చేసేందుకే టీఎస్‌పీఎస్సీ మొగ్గు చూపుతున్నట్టు సమాచారం. ఇదే విషయాన్ని సుప్రీం కోర్టుకు నివేదించి కేసును ఉపసంహరించుకోవాలని భావిస్తున్నట్టు సమాచారం. న్యాయనిపుణులు కూడా ఇదే విషయాన్ని ధ్రువీకరించినట్టు తెలిసింది. ఎందుకంటే సుప్రీంకోర్టులో కేసుకు సంబంధించి తీర్పు ఎప్పుడు వస్తుందో తెలియదు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో నిరుద్యోగుల పాత్ర కీలకంగా ఉన్నది. అందుకే నిరుద్యోగులకు మేలు చేసే దిశగానే రాష్ట్ర ప్రభుత్వం సమాలోచన చేస్తున్నట్టు తెలిసింది. సుప్రీంలో కేసు ఉపసంహరించుకుని 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి అనుబంధ నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశమున్నది. ఇంకోవైపు గురువారం నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతున్నాయి.

మొదటిరోజు గవర్నర్ ప్రసంగంలో గ్రూప్-1 పోస్టుల భర్తీకి సంబంధించిన అంశం ఉండే అవకాశమున్నది. టీఎస్‌పీఎస్సీ ఈ దిశగా అడుగులు వేస్తున్నట్టు సమాచారం. అనుబంధ నోటిఫికేషన్‌ను జారీ చేసినా గతంలోని అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని తెలుస్తున్నది. కొత్త వారికి అవకాశం కల్పించాలని భావిస్తున్నట్టు సమాచారం. మళ్లీ ప్రిలిమ్స్ రాతపరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని టీఎస్‌పీఎస్సీ సమాలోచన చేస్తున్నట్టు తెలిసింది. ఇంకోవైపు 503 పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్‌తో జత చేయకుండా 60 పోస్టుల భర్తీకి కొత్తగా నోటిఫికేషన్ ఇవ్వాలన్న కోణంలోనూ టీఎస్‌పీఎస్సీ అధికారులు ఆలోచన చేస్తున్నారని సమాచారం.

సహజీవన సంబంధాల నమోదు తప్పనిసరి

- లేకుంటే జైలు లేదా జరిమానా
- ఉత్తరాఖండ్ యూసీసీ బిల్లులో ప్రతిపాదన

డెహ్రాడూన్ : ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీ మంగళవారం రాష్ట్ర శాసనసభలో ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ) బిల్లును ప్రవేశపెట్టారు. అన్ని రకాల సహజీవన సంబంధాలను నెల రోజుల్లో జిల్లా అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని అందులో నిర్దేశించారు. అలా చేయని పక్షంలో మూడు సంవత్సరాల వరకూ జైలు శిక్ష లేదా పది వేల రూపాయల జరిమానా విధిస్తామని హెచ్చరించారు. సహజీవన సంబంధం అంటే ఏమిటో బిల్లులో నిర్వచించారు. దీని ప్రకారం ఒక పురుషుడు, ఒక మహిళ వివాహ బంధం వంటి సంబంధం ఏర్పరచుకొని ఒకే ఇంటిలో సహజీవనం చేస్తున్నట్లయితే అది సహజీవన సంబంధం అవుతుంది. అయితే అలాంటి సంబంధం యూసీసీలోని పార్ట్-3 కింద నిషేధానికి గురై ఉండకూడదు.

సహజీవనం చేస్తున్న దంపతులు రాష్ట్ర వాసులైనా కాకపోయినా విధిగా నమోదు చేసుకోవాలి. తాము సహజీవనం సాగిస్తున్నామని వారు రిజిస్ట్రార్ వద్ద స్టేట్‌మెంట్ ఇచ్చిన తర్వాత ఆయన విచారణ జరుపుతారు. బిల్లులోని సెక్షన్ 380లో పేర్కొన్న కేటగిరీల్లో దేనికీ ఈ సంబంధం వర్తించదని ధృవీకరించుకునేందుకు ఈ విచారణ అవసరమవుతుంది. రిజిస్ట్రార్‌కు సమాచారం ఇవ్వకపోయినా లేదా తప్పుడు సమాచారం ఇచ్చినా మూడు నెలల వరకూ జైలు శిక్ష విధించవచ్చు. లేదా ఇరవై ఐదు వేల రూపాయల జరిమానా విధించవచ్చు. లేకుంటే ఈ రెండూ విధించవచ్చు.

సహజీవనంలో ఉన్న పురుషుడు తన భాగస్వామిని విడిచి వెళ్లిపోతే అతని నుండి జీవనభృతి పొందే హక్కు ఆమెకు ఉంటుంది. కాగా ముఖ్యమంత్రి బిల్లును ప్రవేశపెట్టినప్పుడు సభ్యులు 'భారత్ మాతా కీ జై', 'వందేమాతరం', 'జై శ్రీరాం' అంటూ నినాదాలు చేశారు. ఈ బిల్లుకు ఆమోదం లభిస్తే స్వాతంత్ర్యానంతరం ఇలాంటి పౌరస్మృతిని ఆమోదించిన తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ పేరు పొందుతుంది. ముసాయిదా బిల్లుకు రాష్ట్ర క్యాబినెట్ ఆదివారం నాడే ఆమోదముద్ర వేసింది.

బిల్లును ప్రవేశపెట్టిన అనంతరం ముఖ్యమంత్రి ధామీ మాట్లాడుతూ ఇది చారిత్రాత్మకమైనదని అభివర్ణించారు. కాగా బిల్లుకు తాము వ్యతిరేకం కాదని, అయితే బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కి దానిని ఆమోదింపజేసుకునేందుకు ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ నేత యశ్‌పాల్ ఆర్య విలేకరుల సమావేశంలో విమర్శించారు.

21న ఎప్‌సెట్ నోటిఫికేషన్

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహిస్తామని తెలిపారు. ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరం, ద్వితీయ సంవత్సరంలో వంద శాతం సిలబస్‌తో ఎప్‌సెట్‌ను నిర్వహిస్తామని డీస్‌కుమార్ స్పష్టం చేశారు.

పెట్టుబడిదారుల చేతిలో దేశ సంపద

(మొదటిపేజీ తరువాయి)

చాలా ముఖ్యమని అంటూ ప్రస్తుతం రిజర్వేషన్లను యాభై శాతానికే పరిమితం చేశారని గుర్తు చేశారు. 'దేశంలో 8శాతం గిరిజనులు, 15శాతం దళితులు, 50శాతం ఓబీసీలు ఉన్నారు. వీరందరి జనాభా 73శాతం వరకూ ఉంది. అలాంటప్పుడు రిజర్వేషన్లను 50%కే పరిమితం చేయడం ఏమిటి? అందుకే కులగణన జరపాల్సిన అవసరం ఉంది' అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే జీఎస్టీని మారుస్తామని, చిన్న మధ్య తరహా వ్యాపారాల కోసం కొత్తగా ఆర్థిక ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు. 'మనం పోరాటాన్ని కొనసాగించాల్సిందే.

అది ఎన్నికల కమిషన్ కానివ్వండి. దర్యాప్తు సంస్థలు కానివ్వండి. అధికార యంత్రాంగం కానివ్వండి. పోలీసులు కానివ్వండి. ఈ వ్యవస్థలన్నింటినీ దుర్వినియోగం చేస్తున్నారు. వీటితో మనం పోరాడాల్సిన అవసరం ఉంది' అని రాహుల్ తెలిపారు. క్షీర విప్లవం, హరిత విప్లవం తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని గుర్తు చేశారు. పేదలు, దళితులు, గిరిజనులకు జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. కాగా రాహుల్ యాత్ర సాయంత్రం ఒడిషాలో ప్రవేశించింది.





పాలేరు..కన్నీరు

లక్ష ఎకరాలకుపైగా ఆయకట్టు విలవిల

- తాగునీటి అవసరాలూ తీరేలా లేవ్..
- ప్రస్తుత నిల్వలతో మార్చి 15వరకు తాగునీరు
- రెండు నెలల తర్వాత మూడు జిల్లాల్లో దాహార్తి తప్పదు
- మంత్రి పొంగులేటి చొరవతో అధికారుల దృష్టి



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి
పాలేరు జలాశయం అడుగంటుతోంది. రోజురోజుకూ రిజర్వాయర్‌లో నీటిమట్టం పడిపోతోంది. నీటిమట్టం గణనీయంగా పడిపోతుండటంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. తాగునీటి అవసరాల కోసం ప్రాజెక్టులో నీరు నిల్వ ఉంచేందుకు సాగర్ నుంచి విడుదల చేయిస్తున్నారు. అయితే, ఆ నీటిని కూసుమంచి, నేలకొండపల్లి మండలాల ఆయకట్టు రైతులు మూడ్రోజుల కిందట విడుదల చేసుకున్నారు. వెంటనే అధికారులు ప్రాజెక్టు డెడ్ స్టోరేజీకి పడిపోతే తాగునీటికి సైతం ఇబ్బందులు తలెత్తుతాయని రైతులకు నచ్చజెప్పి నీటి విడుదలను నిలుపు చేయించారు. రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటిమట్టం 23 అడుగులు కాగా, ప్రస్తుతం 17 అడుగుల వరకు నీరు ఉంది. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నాగార్జునసాగర్‌లోనూ ఆశించిన స్థాయిలో నీరు లేదు. కృష్ణా పరివాహకంలో వర్షాలు సరిగా కురవకపోవడంతో ఆగస్టు నుంచే సాగర్ ఆయకట్టుకు నీటికష్టాలు మొదలయ్యాయి. ఖమ్మం జిల్లాలో లక్ష ఎకరాల ఆయకట్టుకుపైగా నీటి సమస్యతో అల్లాడుతోంది. ఈ నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో అధికారులు పాలేరు జలాశయం నీటిమట్టం పెంచేందుకు చర్యలు చేపట్టారు. రెండ్రోజులుగా సాగర్ నుంచి పాలేరుకు నీరు విడుదల చేస్తున్నా.. ఎగువ ప్రాంతం నుంచి సరైన ఇన్‌ఫ్లో రిజర్వాయర్‌కు చేరడం లేదు.



సాగునీరు లేనట్టే..!
ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీరు తప్ప సాగర్ ఆయకట్టులో సాగు నీరు ఇచ్చే పరిస్థితి లేదని అధికారులు తెలిపారు. ప్రస్తుత ఉన్న నీటి నిల్వలు, ఇన్‌ఫ్లో ఆధారంగా చూస్తే తాగు నీరు సైతం మార్చి 15 వరకే ఇవ్వగలిగే పరిస్థితి ఉంది. దాదాపు రెండు, మూడు నెలల తర్వాత సాగర్ నుంచి పాలేరుకు నీరు విడుదల చేశారు. కానీ ఆ నీటిలో 40% వృథాగానే పోతుందని అధికారులు చెబుతున్నారు. ఎగువన రైతులు మోటార్లు పెడుతుండటం, ఎక్కువ రోజులుగా కాల్వలు ఎండిపోవడం, వివిధ రూపాల్లో నీరు వృథా అవుతుంది. నీరు విడుదలయ్యాక ఎగువ ప్రాంతంలోని నల్లగొండ, సూర్యాపేట జిల్లాల రైతులు వాటిని వినియోగించడంతో ఆశించిన స్థాయిలో ఇన్‌ఫ్లో రిజర్వాయర్‌కు చేరలేదు. మంగళవారం నుంచే కొంతమేర నీటి ప్రవాహం పెరిగింది. ఎన్నెస్పీ అధికారుల లెక్కల ప్రకారం 1.2 టీఎంసీలు పాలేరుకు వదిలినట్టు చెబుతున్నా వృథా పోను 0.6 టీఎంసీల నీరు మాత్రమే రిజర్వాయర్‌లోకి చేరుతోంది.

తాగునీటికీ కటకట
పాలేరు రిజర్వాయర్ ఆధారంగా నిర్వహిస్తున్న మిషన్ భగీరథ పథకానికి సైతం నీరు అందేలా లేదు. రిజర్వాయర్ ద్వారా ప్రతిరోజూ 150 క్యూసెక్కుల నీరు మిషన్ భగీరథ ప్రాజెక్టుతోపాటు పాలేరు డీ ఫ్లోరైడ్ ప్రాజెక్టులకు వినియోగిస్తున్నారు. ఇక్కడి నుంచే ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలకు తాగునీరు సరఫరా అవుతోంది. కృష్ణా బేసిన్‌లో సరైన వర్షాలు లేని కారణంగా తాగునీటికీ కటకట ఏర్పడే పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా రిజర్వాయర్‌ను మంగళవారం సందర్శించారు. ప్రాజెక్టు నీటిమట్టాన్ని పరిశీలించారు. జీళ్లచెరువులోని మిషన్ భగీరథ ప్రాజెక్టునూ సందర్శించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

తాగునీటికే కష్టం..
ఎం.వెంకటేశ్వర్లు, ఈఈ ఇరిగేషన్
తాగునీటి అవసరాలకే నీరు అందించే పరిస్థితి లేదు. కాబట్టి రైతులు సాగునీటి కోసం ఎదురు చూడొద్దు. ప్రస్తుతం రిజర్వాయర్‌లోకి చేరుతున్న నీటిని బట్టి మార్చి 15 వరకు తాగునీరు ఇవ్వొచ్చు.

ఆశించిన స్థాయిలో చేరని నీరు
పాలేరు రిజర్వాయర్‌కు సాగర్ నుంచి నీరు ఆశించిన స్థాయిలో చేరడం లేదు. కనీసం తాగునీటి అవసరాలకు సరిపడా నీరందే పరిస్థితి లేదు. ప్రస్తుతం శ్రీరాంసాగర్ నుంచి కూడా నీరందే పరిస్థితి లేదు కాబట్టి నాగర్జునసాగర్ తప్ప మరో ప్రత్యామ్నాయం లేదు. కనీసం 1.5 టీఎంసీల నీరు అందితేనే తాగునీటి అవసరాలైనా తీరుతాయని అధికారులు చెబుతున్నారు. అది కూడా మార్చి వరకే సరిపోతాయి. ఇదే పరిస్థితి కొనసాగితే ఈ ఏడాది ఏప్రిల్, మే నెలలలో తాగునీటి అవసరాలకు కూడా పాలేరు నుంచి నీరందే పరిస్థితి ఉండదని అధికారుల అంచనా.



కుర్రాళ్లు..కేక..

- ఫైనల్లో భారత యువజట్టు
- సెమీస్‌లో దక్షిణాఫ్రికాపై సంచలన విజయం
- ఐసిసి అండర్-19 ప్రపంచకప్

జొహాన్నెస్‌బర్గ్: ఐసిసి(అండర్-19) వన్డే ప్రపంచకప్‌లో యువ క్రికెటర్లు కేక పుట్టించారు. దక్షిణాఫ్రికాతో మంగళవారం జరిగిన తొలి సెమీస్‌లో ఓటమి అంచుల్లో నిలిచి టీమిండియా.. విజయతీరాలకు చేరిన తీరు వర్ణణాతీతం. సఫారీ యువ జట్టు నిర్దేశించిన 245పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత యువజట్టు 32పరుగులకే టాప్ ఆర్డర్ నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో కెప్టెన్ ఉదయ్ సహారన్(81) అర్ధసెంచరీకి తోడు.. సచిన్ ధాస్(96) తృటిలో సెంచరీని చేజార్చుకొన్నారు. వీరిద్దరూ కలిసి 5 వికెట్‌కు ఏకంగా 171పరుగులు జతచేశారు. ఆ తర్వాత వీరి ఔటైనా.. ఆల్‌రౌండర్ లింబాని(13నాటౌట్; 4బంతుల్లో ఫోర్, సిక్సర్) మ్యాచ్‌ను ముగించాడు. దీంతో భారత్ 48.5ఓవర్లలో 8వికెట్లు కోల్పోయి 248పరుగులు చేసి విజయం సాధించి వరుసగా రెండోసారి ఫైనల్లోకి దూసుకెళ్లింది. విల్లోమోర్ పార్క్ వేదికగా జరిగిన తొలి సెమీస్‌లో టాస్ ఓడి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా.. నిర్ణీత 50 ఓవర్లలో 7వికెట్లు కోల్పోయి 244 పరుగులు చేసింది. దక్షిణాఫ్రికా యువ జట్టులో లువాన్ డ్రి ప్రిటోరియస్ (76; 102బంతుల్లో, 6ఫోర్లు, 3సిక్సర్లు), రిచర్డ్ సెలెట్స్వేన్ (64; 100బంతుల్లో, 4ఫోర్లు, 2సిక్సర్లు) రాణించారు. సఫారీలు ఐదో ఓవర్లోనే తొలి వికెట్‌ను కోల్పోయారు. ఓపెనర్ స్టీవ్ స్టాక్(14)ను రాజ్ లింబాని ఔట్ చేశాడు. వన్ డౌన్‌లో వచ్చిన డేవిడ్ టీగర్ పరుగులేమీ చేయకుండానే నిష్క్రమించాడు. 46పరుగులకు రెండు వికెట్లు కోల్పోయిన సఫారీలను ప్రిటోరియస్-రిచర్డ్‌లు ఆదుకున్నారు. ఈ జోడీ మూడో వికెట్‌కు 72పరుగులు జోడించారు. భారీషాట్లు ఆడకపోయినా వికెట్లు కాపాడుకుంటూ ఆడుతున్న ఈ జోడీని ముషీర్ ఖాన్ విడదీశాడు.

30వ ఓవర్లో రెండో బంతికి ప్రిటోరియస్.. మురుగన్ అభిషేక్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ప్రిటోరియస్ ఔట్ అయినా రిచర్డ్.. ఒలీవర్ వైట్‌హెడ్ (22)తో కలిసి నాలుగో వికెట్‌కు 45 పరుగులు జోడించాడు. ఒలీవర్‌ను కూడా ముషీర్ ఖాన్ ఔట్ చేశాడు. అర్థ సెంచరీ చేసుకున్నాక రిచర్డ్.. నమన్ తివారి బౌలింగ్‌లో ప్రియాన్షుకు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. ఆఖర్లో కెప్టెన్ జువాన్ జేమ్స్ (24, 19 బంతుల్లో ఫోర్, సిక్సర్), ట్రిస్టన్ లూస్ (23నాటౌట్, 12 బంతుల్లో ఫోర్, 2సిక్సర్లు) దూకుడుగా ఆడటంతో సఫారీ స్కోరుబోర్డు 244లకు చేరింది. భారత బౌలర్లు లింబానికి మూడు, ముషీర్ ఖాన్‌కు రెండు, తివారి, సౌమీ పాండేలకు ఒక్కో వికెట్ దక్కాయి.

32పరుగులకు 4వికెట్లనుంచి.. గెలుపు తీరాలకు..
లక్ష్యఛేదనలో టీమిండియా 32పరుగులకే 4వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. సఫారీ పేసర్ ట్రిస్టాన్ లూస్ భారత బ్యాటర్లను హడలెత్తించాడు. లూస్ 3 వికెట్లతో భారత్ టాపార్డర్‌ను దెబ్బతీశాడు. ఇన్నింగ్స్ మొదటి బంతికే ఓపెనర్ ఆదర్శ్ సింగ్(0) డకౌట్ అయ్యాడు. ఈ వికెట్ క్వెనా ఎంఫాకా ఖాతాలో చేరింది. అక్కడ్నించి ట్రిస్టాన్ లూస్ నిప్పులు చెరిగే బంతులతో భారత బ్యాటింగ్ లైనప్‌కు పరీక్ష పెట్టాడు. తొలుత ముషీర్ ఖాన్(4)ను అవుట్ చేసిన లూస్... అదే ఊపులో మరో ఓపెనర్ అర్షిన్ కులకర్ణి(12), ప్రియాన్షు మోలియా(5)లను పెవిలియన్ చేర్చాడు. ఆ దశలో కెప్టెన్ సహారన్(81; 124బంతుల్లో 6ఫోర్లు) కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడాడు. సచిన్ ధాస్(96; 95బంతుల్లో 11ఫోర్లు, సిక్సర్) ధాటిగా ఆడినా.. కెప్టెన్ ఆచి తూచి ఆడాడు. వీరిద్దరూ కలిసి ఆచి తూచి ఆడడంతో భారతజట్టు 203పరుగుల వరకు 5 వికెట్లు కోల్పోలేదు. ఆ తర్వాత వీరు ఔటైనా.. మిగతా పని లింబాని(13; 4బంతుల్లో ఫోర్, సిక్సర్) మ్యాచ్ ముగించాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సచిన్ దాస్‌కు లభించింది. పాకిస్తాన్-ఆస్ట్రేలియా జట్ల మధ్య 8న రెండో సెమీస్ జరగనుండగా.. ఫైనల్ మ్యాచ్ 11న ఆదివారం బెనోని మైదానంలో జరగనుంది.

రేపటి నుంచి జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్



హైదరాబాద్: రెండు దశాబ్దాల అనంతరం జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు హైదరాబాద్ ఆతిథ్యమిస్తోందని ఆ సంఘం రాష్ట్ర జీవితకాల అధ్యక్షుడు మర్రి లక్ష్మణ్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గచ్చిబౌలి క్రీడా సముదాయంలో గురువారం నుంచి నాలుగు రోజులు పాటు ఈ పోటీలు జరగనున్నాయని తెలిపారు. దాదాపు 20 రాష్ట్రాల నుంచి 4వేల మంది క్రీడాకారులు పాల్గొననున్నారని, ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. లాంగ్‌జంప్, హైజంప్, డిస్క్ త్రో, జావెలిన త్రో, స్ప్రింట్, హర్డిల్స్, లాంగ్ డిస్టెన్స రన పోటీలను 30 ప్లస్ నుంచి 70 ప్లస్ వయో విభాగాల్లో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాస్టర్ అథ్లెటిక్స్ సంఘం కార్యదర్శి ప్రభుకుమార్, కోశాధికారి రాజేశ్వరి, సహాయ కార్యదర్శి లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.



హేమంత్ అకాడమీ జిమ్నాస్ట్‌ల పతక మోత

హైదరాబాద్ : ట్విన్ సిటీ ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్ చాంపియన్‌షిప్‌లో హేమంత్ జిమ్నాస్టిక్స్ అకాడమీకి చెందిన జిమ్నాస్ట్‌లు పతకాల మోత మోగించారు. గచ్చిబౌలిలో జరిగిన ఈ టోర్నమెంట్‌లో తొమ్మిది స్వర్ణాలు, 22 రజతాలు, 14 కాంస్య పతకాలు గెలిచారు. టీమ్ చాంపియన్‌షిప్‌లో హేమంత్ అకాడమీ బాలురు, బాలికలు రెండో స్థానం కైసవం చేసుకున్నారు. పతక విజేతలను చీఫ్ కోచ్ హేమంత్, కోచ్‌లు నగేశ్, కిశోర్, హర్షవర్దన్ అభినందించారు.



వాసిరాజు ప్రకాశంకి ఇట్ మా అవార్డు

స్వర్ణోత్సవ సినీ జీవన లబ్ధ ప్రతిష్ఠులకు 'ఇట్ మా' వంటి ప్రతిష్ఠాత్మక అవార్డుతో గౌరవిస్తున్న అంతర్జాతీయ సినీ అవార్డుల సంస్థ ఇంటర్నేషనల్ తెలుగు మూవీ అసోసియేషన్ సభ్యులు మంగళవారం సీనియర్ పాత్రికేయులు, నిర్మాత వాసిరాజు ప్రకాశంకి బహూకరించి, ఘనంగా సత్కరించారు. సంస్కృతి రత్న కె.ధర్మారావు అధ్యక్షతన జరిగిన సభలో నిర్మాతల మండలి కార్యదర్శి, ఫిల్మ్ ఛాంబర్ కోశాధికారి ప్రసన్నకుమార్, అవార్డును బహుకరించారు.
నిర్మాతలు రామసత్యనారాయణ, కె, ధర్మారావు, సీనియర్ పాత్రికేయులు కేశవ్‌తోపాటు కళా పత్రిక సంపాదకులు మొహ్మద్ రఫీ, నిర్మాతలమండలి సభ్యులు రాజు, పరుచూరి మోహన్ తదితరులు ఈ సందర్భంగా వాసిరాజు సినీ పాత్రికేయ జీవన వైశిష్ట్యాన్ని, నిర్మించిన, సందేశాత్మక చిత్రాల గురించి కొనియాడారు. తనకు జరిగిన ఈ సత్కారానికి వాసిరాజు ప్రకాశం సంతోషం వ్యక్తం చేస్తూ, 'ఇట్ మా' సంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు.

తండ్రికి ఇచ్చిన మాట కోసం



కేతకి నారాయణ్, జీవా

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్య మంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి పేదల కష్టనష్టాలను తెలుసుకుని వాటిని తీర్చటానికి చేసిన పాదయాత్ర ఆధారంగా రూపొందిన సినిమా 'యాత్ర'. దీనికి కొనసా గింపుగా రూపొందిన చిత్రం 'యాత్ర 2'. వై.ఎస్.ఆర్ పాత్రలో మలయాళ స్టార్ మమ్ముట్టి నటించగా , ఆయన తనయుడు వై.ఎస్.జగన్ పాత్రలో కోలీవుడ్ స్టార్ జీవా నటించారు. 2009 నుంచి 2019 వరకు ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన రాజకీయ పరిస్థితులు, వై.ఎస్.జగన్ పేదల కోసం చేసిన పాదయాత్ర ఆధారంగా 'యాత్ర 2' చిత్రాన్ని రూపొందించారు. ఈనెల 8న సినిమాని విడుదల చేస్తున్నారు.
ఈ సందర్భంగా మంగళవారం మీడియాతో దర్శకుడు మహి వీ రాఘవ్ మాట్లాడుతూ,'ఈ టీజర్, ట్రైలర్‌లో చూసిన సీన్లు ప్రజలకి తెలిసి ఉండకపోవచ్చు. ఓ చెవిటి అమ్మాయితో ఉన్న సీన్, ఓ అంధుడితో సీన్ ఇవన్నీ బయటి ప్రజలకు తెలియవు. ఇలాంటి ఎన్నో ఎమోషనల్ సీన్స్, ఎన్నో తెలియని అంశాలతో 'యాత్ర 2'ని తీశాను. ఇందులో కేవలం ఓ తండ్రికి కొడుకు ఇచ్చిన మాట అనే పాయింట్ చుట్టూనే తిరుగుతుంది. ఇందులో నేను ఎవ్వరినీ కించపరిచేలా పాత్రలు సృష్టించలేదు' అని అన్నారు. హీరో జీవా మాట్లాడుతూ, 'వైఎస్ జగన్ పాత్రలో నటించడం కష్టంగా అనిపించింది' అని చెప్పారు. 'వైస్ భారతిగా నటించడం నాకు సవాల్‌గా నిలిచింది. నా పాత్రకు న్యాయం చేశాను' అని కేతకి నారాయణ్ తెలిపారు.

నవచిత్రం

నందనందనా.. సందడి షురూ



మృణాల్ ఠాకూర్, విజయ దేవరకొండ

విజయ్ దేవరకొండ నటిస్తున్న 'ఫ్యామిలీ స్టార్' సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్ ప్రారంభమయ్యాయి. ఈ సినిమా నుంచి ఈ నెల 7వ తేదీన ఫస్ట్ సింగిల్ 'నందనందనా..'ని రిలీజ్ చేయబోతున్నారు. తాజాగా విడుదల చేసిన ఈ సాంగ్ ప్రోమో ఆకట్టుకుంటోంది. ఈ పాట ప్రోమోలో విజయ్ దేవరకొండ, మృణాల్ ఠాకూర్ జాయ్ ఫుల్ మూడ్‌లో కనిపిస్తున్నారు. విజయ్ దేవరకొండ, దర్శకుడు పరశురామ్ పెట్ల సూపర్ హిట్ మూవీ "గీత గోవిందం'లో ఛాట్ బస్టర్ సాంగ్ 'ఇంకేం ఇంకేం ఇంకేం కావాలే...'కు వర్క్ చేసిన లిరిసిస్ట్ అనంత్ శ్రీరామ్, సింగర్ సిద్ శ్రీరామ్, మ్యూజిక్ డైరెక్టర్ గోపీ సుందర్ కాంబోలో ఈ సాంగ్ వస్తుండటంతో ఈ పాటపై బజ్ క్రియేట్ అయింది. ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వాసు వర్మ వ్యవహరిస్తున్నారు. ఈ సినిమాను ఏప్రిల్ 5వ తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకురాబోతున్నట్లు రీసెంట్‌గా మేకర్స్ అనౌన్స్ చేశారు. ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్ టైనర్‌గా తెరకెక్కిన ఈ సినిమా సూపర్ హిట్ అవుతుందనే పాజిటివ్ టాక్ ఇప్పటికే మొదలైందని, ఈ సినిమా కచ్చితంగా బ్లాక్‌బస్టర్ అవుతుందనే దీమాని మేకర్స్ వ్యక్తం చేశారు.
ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ : కేయూ మోహనన్, సంగీతం : గోపీసుందర్, ఆర్ట్ డైరెక్టర్ : ఏ ఎస్ ప్రకాష్, ఎడిటర్ : మార్తాండ్ కె వెంకటేష్, రచన, దర్శకత్వం – పరశురామ్ పెట్ల.



ఎస్‌కేఎన్

లవర్స్ కనెక్ట్ అవుతారు

ప్రతి రోజు పండగే, ట్యాక్సీ వాలా, బేబి' వంటి సినిమాలతో సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్‌గా పేరు తెచ్చుకున్నారు ఎస్ కేఎన్. మణికందన్, శ్రీ గౌరి ప్రియ, కన్న రవి లీడ్ రోల్స్‌లో నటించిన తమిళ మూవీ లవర్‌ను 'ట్రూ లవర్' పేరుతో డైరెక్టర్ మారుతితో కలిసి ఆయన తెలుగులో విడుదల చేస్తున్నారు. దర్శకుడు ప్రభురామ్ వ్యాస్ రూపొందించిన ఈ సినిమా ఈ నెల 10న విడుదల కానున్న నేపథ్యంలో నిర్మాత ఎస్‌కేఎన్ మీడియాతో మాట్లాడుతూ, 'ఈ సినిమా చూస్తున్నంత సేపు ప్రేక్షకులు తమతో పోల్చు కుంటారు. ప్రేమలో ఉన్న యువతకు రీచ్ అయ్యే సబ్జెక్ట్ ఇది. లవర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను ఈ సినిమాలో దర్శకుడు చూపించాడు. తను ఎంచుకున్న కథకు డైరెక్టర్ పూర్తి న్యాయం చేశాడు. నా స్నేహితుడు బన్నీవాస్ డిస్ట్రిబ్యూషన్‌కు ముందు కొచ్చాడు. ఏ రిలేషన్ లోనైనా నమ్మకం అనేది పునాదిగా ఉంటుంది. ఉండాలి. ఈ సినిమాలో మెయిన్ పాయింట్ అదే. ఈ సినిమాలో కొన్ని సీన్స్ చాలా స్ట్రైకింగ్‌గా అనిపించాయి. అవి చూసే సినిమా సక్సెస్‌ను బిలీవ్ చేశా' అని అన్నారు.

ప్రేక్షకులంతా గర్వంగా ఫీలయ్యే సినిమా



వరుణ్ తేజ్, మానుషి చిల్లర్

వరుణ్ తేజ్ నటిస్తున్న తెలుగు-హిందీ ద్విభాషా చిత్రం 'ఆపరేషన్ వాలెంటైన్'. ఈ సినిమాలోని రొమాంటిక్ లేయర్‌ని చూపించ డానికి మేకర్స్ రెండవ సింగిల్ 'గగనాల..'ను గ్రాండ్‌గా లాంచ్ చేశారు. ఫస్ట్ సింగిల్ కంపో జిషన్‌తో అందరినీ ఆకట్టుకున్న మిక్కీ జె మేయర్ ఈ పాట కోసం ఒక ఆకర్షణీయమైన రొమాంటిక్ మెలోడీని అందించారు.
సరస్వతీ పుత్ర రామజోగయ్య శాస్త్రి ఈ పాటకు సాహిత్యం అందించగా, అర్మాన్ మాలిక్ ఆకట్టుకునేలా పాడారు.
ఈ సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో వరుణ్ తేజ్ మాట్లాడుతూ,'ఈ పాట మీ అందరికీ నచ్చడం చాలా ఆనందంగా ఉంది. పాట కంటే సినిమా మరో స్థాయిలో ఉంటుంది. మనందరికీ ఫ్యామిలీస్, ఫ్రెండ్స్ ఉంటారు. ఒకరిని ఒకరం జాగ్రత్తగా చూసుకుంటాం. కానీ దేశాన్ని కాపాడే సైనికుడు 130కోట్ల మందిని తన కుటుంబంగా భావించి తన కర్తవ్యాన్ని నిర్వహిస్తాడు. అలాంటి సైనికుల కోసం, వాళ్ళు చేసిన త్యాగాల కోసం, వాళ్ళ కథని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే గొప్ప ఉద్దేశంతో ఈ సినిమా చేశాం. మన రియల్ సూపర్ హీరోస్ కథని చూసి ప్రేక్షకులంతా చాలా గర్వంగా ఫీలౌతారు. మార్చి 1న ఈ సినిమా థియేటర్స్‌లోకి వస్తుంది. మీ అందరికీ నచ్చుతుందని గర్వంగా చెబుతున్నాను' అని అన్నారు. శక్తి ప్రతాప్ సింగ్ హడా దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, సందీప్ ముద్దా రినైసన్స్ పిక్చర్స్ నిర్మించాయి. గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్ (వకీల్ ఖాన్), నందకుమార్ అబ్బినేని సహ నిర్మాతలు.

ఇదొక యూనిక్ ఈగల్



కావ్యా థాపర్

రవితేజ నటించిన తాజా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఈగల్'. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్ నిర్మించారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. కావ్య థాపర్, అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్స్‌గా నటించిన ఈ సినిమా ఈనె 9న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ కావ్య థాపర్ ఈ చిత్ర విశేషాలను మీడియాతో షేర్ చేసుకున్నారు.
'ఓ బాలీవుడ్ సినిమా షూటింగ్ కోసం ముంబైలో వున్న సమయంలో దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని ఈ కథ చెప్పారు. చాలా కొత్తగా, అద్భుతంగా అనిపించింది. అలాగే రవితేజ సినిమాలో చేయడం గొప్ప అవకాశం కూడా అనిపించింది. ఇందులో యాక్షన్, రొమాన్స్ చాలా యూనిక్‌గా ఉంటాయి. ముఖ్యంగా రొమాన్స్ అయితే చాలా డిఫరెంట్‌గా, కొత్తగా ఉంటుంది. ఖచ్చితంగా ప్రేక్షకులు చాలా ఎంజాయ్ చేస్తారు.ఇందులో నా పాత్ర పేరు రచన. జీవితంలో చాలా యూనిక్ గోల్స్ ఉన్న అమ్మాయిగా కనిపిస్తాను. ఇందులో ఉన్న అద్భుతమైన ప్రేమకథ గురించి అప్పుడే ఎక్కువ రివిల్ చేయకూడదు(నవ్వుతూ). రవితేజ, నా పాత్ర మధ్య కెమిస్ట్రీ చాలా బాగా ఉంటుంది. సినిమా చాలా బాగా వచ్చింది. రవితేజ, డైరెక్టర్ కార్తిక్, మా టీం అంతా చాలా హ్యాపీగా, కాన్ఫిడెంట్‌గా వున్నాం. పీపుల్ మీడియా ఫ్యాక్టరీలో వర్క్ చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. సినిమాని ఇంటర్నేషనల్‌గా చాలా గ్రాండ్‌గా చిత్రీకరించారు. వారితో మరిన్ని చిత్రాలు చేయాలని కోరుకుంటున్నాను.నాకు ఫుల్ మాస్ యాక్షన్ సినిమా చేయాలని ఉంది(నవ్వుతూ). అలాగే అవకాశం వస్తే సూపర్ నేచురల్ సినిమాలు చేస్తా'.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బాధితులకు మంచి సేవలు

- భరోసా కేంద్రాలపై డీజీపీ రవిగుప్తా ప్రశంస
- కొత్తగా 8 భరోసా కేంద్రాలు, ఒక ఎఫ్ఎస్ఎల్ వెబ్‌సైట్ ప్రారంభం



నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో బాధితులకు భరోసా కేంద్రాలు చక్కటి సేవలను అందిస్తున్నాయని రాష్ట్ర డీజీపీ డాక్టర్ రవి గుప్తా ప్రశంసించారు. ముఖ్యంగా, బాలికలు, మహిళలు లైంగిక వేధింపులకు గురైన సందర్భంలో బాధితులకు అండగా నిలిచి భరోసా కేంద్రాలు వారి భవిష్యత్తును తిరిగి మంచి మార్గాన్ని ఎంచుకునేలా సహకరిస్తున్నాయని ఆయన కొనియాడారు. మంగళవారం డీజీపీ కార్యాలయం నుంచి ఎనిమిది జిల్లాల్లో కొత్త భరోసా కేంద్రాలను, రాష్ట్ర స్థాయిలో ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్(ఎఫ్ఎస్ఎల్) వెబ్‌సైట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భరోసా కేంద్రాల్లో నిర్వాహకులు బాధితులకు వారు ఎదుర్కొన్న సమస్య నుంచి బయటపడేలా చేయటంలో చక్కటి మార్గదర్శకాలతో దిశానిర్దేశం చేయగలుగుతున్నారని తెలిపారు. అంతేగాక, వారి కేసులను కోర్టులలో వాదించటానికి న్యాయ సహాయంతో పాటు అవసరమైన వైద్య సేవలను కూడా అందిస్తున్నారని చెప్పారు. మరోవైపు, కోర్టులలో న్యాయాన్ని సాధించే ఎఫ్ఎస్ఎల్‌కు సంబంధించి వెబ్‌సైట్‌ను కూడా ఏర్పాటు చేయటం వలన అనేక మందికి దాని పనివిధానంపై అవగాహనను కల్పించగలుగుతున్నామని రవి గుప్తా తెలిపారు. ముఖ్యంగా, అనేక క్లిష్టమైన కేసులలో నేరస్థుల నేరాన్ని నిరూపించే ఆధారాలను వెలికి తీయటంలో ఎఫ్ఎస్ఎల్ చక్కటి పాత్రను వహిస్తున్నదని అన్నారు. రాష్ట్ర సీఐడీ అదనపు డీజీ, మహిళా భద్రతా విభాగం ఇంచార్జీ కూడా అయిన శిఖా గోయెల్ మాట్లాడుతూ.. భద్రాద్రి-కొత్తగూడెం, ములుగు, మంచిర్యాల, నాగర్‌కర్నూల్, రామగుండంలలో కొత్తగా భరోసా కేంద్రాలను ప్రారంభించటం జరిగిందనీ, ఇది ఆ ప్రాంత బాధిత మహిళలకు వెన్నుదన్నుగా ఉంటుందని ఆమె తెలిపారు.

వన్యప్రాణుల సంరక్షణకు ప్రాధాన్యతనివ్వాలి

మంత్రి కొండా సురేఖ ఆదేశం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అటవీ ప్రాంతాల్లో కనెక్టివిటీకి ఎంత ప్రాధాన్యతనిస్తున్నామో వన్యప్రాణుల సంరక్షణకు కూడా అంతే ప్రాధాన్యతనివ్వాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి, స్టేట్ బోర్డ్ ఫర్ వైల్డ్ లైఫ్ ఛైర్మెన్ కొండా సురేఖ స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో గల తన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో స్టేట్ బోర్డ్ ఫర్ వైల్డ్ లైఫ్ ఏడో సమావేశం ఆమె అధ్యక్షతన జరిగింది. సమావేశంలో అటవీ, పర్యావరణ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వాణి ప్రసాద్, పీసీసీఎఫ్ (హెచ్ఓఎఫ్ఎఫ్) ఆర్.ఎం. డోబ్రియాల్, పీసీసీఎఫ్ (వైల్డ్‌లైఫ్) ఎంసీ పర్గెయిన్, ఫీల్డ్ డైరెక్టర్లు క్షితిజ, శాంతారాం, బోర్డు అధికారులు, సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు, ఆర్అండ్‌బి, పంచాయతీ, పశు సంవర్ధక శాఖ అధికారులు, టీసీఎస్ఎల్, టి ఫైబర్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ.. ప్రత్యేక సందర్భాల్లో ఏనుగుల వినియోగంపై త్వరలో విధివిధానాలను రూపొందించాలని ఆదేశించారు. పాము కాటు వల్ల జరిగే మరణాలకు నష్ట పరిహార వర్తింపుపై ఇతర రాష్ట్రాల్లో అమల్లో ఉన్న విధివిధానాలను అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని సూచించారు. రక్షిత అటవీ ప్రాంతాల గుండా వెళ్ళే కొత్త రాష్ట్ర, జాతీయ రహదారుల్లో యానిమల్ ప్యాసెజ్‌ల నిర్మాణం ఎత్తు తగ్గింపు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలనీ, అధికారులు, అటవీ నిపుణులు సమన్వయంతో వ్యవహరించి ఎన్ని ప్యాసేజ్ లు ఏర్పాటు చేయాలో నిర్ణయించాలని ఆదేశించారు. ఎకో టూరిజం అభివృద్ధికి పాలసీని రూపొందిస్తామన్నారు. సత్తుపల్లి, కిన్నెరసాని ప్రాంతాల్లో అడవి దున్నల సంఖ్య పెరిగిన నేపథ్యంలో ప్రత్యేక శాంక్చురీ ఏర్పాటు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలో గ్రామాల తరలింపు పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలోనూ గ్రామాల తరలింపు ప్రక్రియ పై అధ్యయనం చేయాలని సూచించారు. టైగర్ ట్రాకర్స్ తో పాటు అటవీ శాఖలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించేలా చర్యలు చేపడతామని హామీనిచ్చారు. టైగర్ రిజర్వుల్లో అగ్ని ప్రమాదాలను జీరో స్థాయికి తీసుకురావాలనీ, ఆ దిశగా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశాలు జారీ చేశారు. అటవీ శాఖలో పనిచేసే ఔట్ సోర్సింగ్ సిబ్బందికి సకాలంలో జీతాల చెల్లింపు, కన్జర్వేషన్ రిజర్వ్ ఏర్పాటు, వన్యప్రాణుల దాడులలో పరిహారం పెంపు పట్ల మంత్రి చూపిన చొరవకు బోర్డు సభ్యులందరు మంత్రిని హృదయపూర్వకంగా అభినందించారు.

సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు

- మారుమూల ప్రాంతాల్లో సెల్ ఫోన్ కనెక్టివిటీని పెంచేందుకు వచ్చిన 19 ప్రతిపాదనలను స్టేట్ వైల్డ్ లైఫ్ బోర్డ్ ఆమోదించింది. కోర్ ఏరియా పరిధిలోకి వచ్చే ఐదు ప్రతిపాదనలను బోర్డ్ ఆమోదించలేదు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలతో పాటు అటవీ ప్రాంతాల్లో ఉన్న ఆవాసాలకు టి ఫైబర్ కనెక్టివిటిని కల్పించేందుకు బోర్డు ఆమోదం తెలిపింది.
- కవ్వాల్ టైగర్ రిజర్వ్‌కు కొనసాగింపుగా కన్సర్వేషన్ రిజర్వ్ ఏర్పాటు ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. త్వరలోనే ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపాలని నిర్ణయించింది. దీని ద్వారా కవ్వాల్ టైగర్ రిజర్వ్ తాడోబా టైగర్ రిజర్వ్ మధ్య కన్జర్వేషన్ రిజర్వ్ ఏర్పాటవుతుంది. పులులు స్వేచ్ఛగా సంచరించేందుకు కాగజ్ నగర్, ఆసిఫాబాద్ డివిజన్లలో మొత్తం 1492 చ.కి.మీ ల పరిధిలో కన్జర్వేషన్ రిజర్వ్ రూపుదిద్దుకోనున్నది.
- వన్య ప్రాణుల దాడుల్లో చనిపోయిన వారికిచ్చే నష్టపరిహారాన్ని 10 లక్షలకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే తీసుకున్న నిర్ణయాన్ని వైల్డ్ లైఫ్ బోర్డ్ ఆమోదించింది.
- వన్యప్రాణుల రక్షిత ప్రాంతాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు, రక్షిత ప్రాంతాల్లో 4 జి మొబైల్ టవర్ల నిర్మాణం, ఆప్టికల్ ఫైబర్ కేబుళ్ళ ఏర్పాటు, రోడ్ల నిర్మాణం, టైగర్ రిజర్వ్‌లు, ఇతర రక్షిత ప్రాంతాలలో కమ్యూనిటీ ఆధారిత పర్యావరణ పర్యాటకాన్ని ప్రోత్సహించడం తదితర అంశాల పై బోర్డు చర్చించింది.

బాలకృష్ణ కేసులో రియల్టర్ల విచారణ

హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్‌ను ఏడో రోజూ ప్రశ్నించిన ఏసీబీ





నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి :

రాష్ట్రంలో కలకలం రేపిన హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ కోట్లాది రూపాయల అక్రమాస్తుల కేసులో ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారులను పిలిచి ఏసీబీ అధికారులు విచారించినట్టు తెలిసింది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన బాలకృష్ణను మంగళవారం ఏడోరోజు కూడా ఏసీబీ అధికారులు కస్టడీలోకి తీసుకొని సుదీర్ఘంగా విచారించారు. కాగా, బాలకృష్ణను ఎనిమిది రోజుల పాటు విచారించటానికి కోర్టు అనుమతించిన విషయం తెలిసిందే. బాలకృష్ణకు 120 ఎకరాల భూమిని రియల్‌ఎస్టేటర్లు ఎందుకు ఇచ్చారనే కోణంలో విచారణ సాగినట్టు సమాచారం. దీనికి సంబంధించి ఆదిత్య, ఫిలిప్స్ రియల్ ఎస్టేట్ కంపెనీలకు చెందిన ముఖ్యులను పిలిచి ఏసీబీ అధికారులు ఆరా తీసినట్టు తెలిసింది. ఏ కారణం చేత విలువైన భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు బాలకృష్ణకు ఇచ్చారనే కోణంలో ఏసీబీ అధికారులు ప్రశ్నలు సంధించినట్టు సమాచారం.

గత ప్రభుత్వ కీలక మంత్రికున్న లింకును బయటపెట్టే విధంగా...

మరోవైపు, మైత్రివనంలోని హెచ్ఎండీఏ కార్యాలయంలో కూడా మరోసారి ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఇదిలా ఉంటే, హెచ్ఎండీఏలో బాలకృష్ణకు అత్యంత సన్నిహితులుగా మెలిగి, అతని అక్రమ వ్యవహారాలలో సహకరించారని అనుమానిస్తున్న మరో 8 మంది అధికారులను కూడా ఏసీబీ విచారించనున్నట్టు తెలిసింది. వీరిని విచారించటం ద్వారా గత ప్రభుత్వానికి చెందిన ఒక కీలక మంత్రికి బాలకృష్ణ అక్రమాస్తుల కేసులో ఉన్న లింకును బయటపెట్టటానికి కూడా ఏసీబీ అధికారుల దర్యాప్తు సాగుతున్నట్టు విశ్వసనీయంగా సమాచారం.

చిట్టీల పేరుతో రూ.20 కోట్ల మోసం

- మాదాపూర్‌లో సమతామూర్తి చిట్ ఫండ్ నిర్వాహకుల అరెస్ట్

నవతెలంగాణ-మియాపూర్

సమతామూర్తి చిట్ ఫండ్ పేరుతో రూ.20 కోట్లు వసూలు చేసి బాధితులను మోసగించారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బయటపడింది. ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. సమతామూర్తి చిట్ ఫండ్ పేరుతో ఎల్బీనగర్, కూకట్‌పల్లి, మాదాపూర్ ప్రాంతాల్లో మూడు బ్రాంచ్‌లు ఉన్నాయి. ఆయా ప్రాంతాల్లో బాధితుల నుంచి సుమారు రూ.20 కోట్లు వసూలు చేశారు. అనంతరం కంపెనీ ప్రతినిధులు స్పందించక పోవడంతో బాధితులు మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తును పట్టించుకోకపోవడంతో బాధితులు మంగళ వారం సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతిని కలిసి ఫిర్యాదు చేశారు. సీపీ ఆదేశాలు మేరకు కేసు విచారించిన పోలీసులు ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్టు విశ్వసనీయ సమాచారం. అయితే పూర్తి విచారణ అనంతరం మోసపోయిన బాధితుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

కరెన్సీదే హవా..

- డిజిటల్ కార్డులకు పోటీగా నోట్లు చలామణి
- మోడీ ప్రవేశపెట్టిన పథకాలన్నీ ఫెయిల్



డిజిటల్ కరెన్సీ పెంచితే..కరెన్సీ చలామణి తగ్గిపోతోందంటూ మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నోట్ల రద్దు విఫలమైంది. రూ.2000 నోటు వద్దన్నా.. ఆనాడు ఎన్నికల కోసం తెచ్చి..ఇప్పుడు ఆ పెద్ద నోటు వద్దంటూ వెనక్కి తీసేసుకుంది. ఉగ్రవాదాన్ని అరికట్టడానికి..నయా నోటుతో సాధ్యమవుతుందని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చెప్పుకున్నది. వాస్తవానికి నకిలీ నోట్లు గుజరాత్‌లో ఎక్కువగా పట్టుబడినట్టు కేంద్ర గణాంకాలే ధ్రువీకరించాయి. డిజిటల్ కరెన్సీ కన్నా.. మార్కెట్‌లో అనుహ్యంగా నోట్లు వరదలా ప్రవహిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన చలామణి అయిన నోట్లు ప్రతినెలా పెరుగుతున్నాయి. మోడీ ప్రభుత్వం ఎంతగా ప్రయత్నించినా..కరెన్సీ తగ్గటంలేదని తాజా నివేదికలే స్పష్టం చేస్తున్నాయి.

డ్రగ్స్ విక్రయిస్తున్న నైజీరియన్ అరెస్ట్

- పంజాగుట్టలో రూ. 8 కోట్ల డ్రగ్స్ పట్టివేత

నవతెలంగాణ-బంజారాహిల్స్

హైదరాబాద్‌లో డ్రగ్స్ విక్రయిస్తున్న నైజీరియన్‌ను పోలీసులు అరెస్టు చేశా రు. నిందితుడి నుంచి రూ. 8 కోట్ల విలువైన హెరాయిన్, కొకైన్, తొమ్మిది ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పంజాగుట్ట వెస్ట్ జోన్ డీసీపీ విజయ్‌కుమార్ మంగళ వారం వివరాలు వెల్లడించారు. నైజీరియా దేశానికి చెందిన ఇవులా ఉకోడా స్టాన్లీ 2009 నవంబర్‌లో బిజినెస్ వీసాపై భారత్‌కు వచ్చాడు. ముంబయి లో అతని స్నేహితుడితో కలిసి రెడీమేడ్ దుస్తుల వ్యాపారాన్ని ప్రారంభించాడు. ఆ తర్వాత బిజినెస్‌పై గోవాకు వెళ్లి కొందరు నైజీరియన్లతో పరిచయం చేసుకున్నాడు. అప్పటి నుంచే డ్రగ్స్ ఎలా సరఫరా చేయాలో అవగాహన పెంచుకున్నాడు. వాటి వల్ల ఎక్కువ డబ్బులు సంపాదించొచ్చన్న ఉద్దేశంతో గోవాకు వచ్చే పర్యాటకులకు డ్రగ్స్ విక్రయించడం మొదలు పెట్టాడు. అలాగే, హైదరాబాద్‌కు డ్రగ్స్ సప్లై చేసే వాడు. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం అతను హైదరాబాద్‌లో ఉన్నాడన్న సమాచారంతో ఎస్ఆర్‌నగర్ మెట్రో స్టేషన్ వద్ద నార్కోటిక్ పోలీసులు, పంజా గుట్ట పోలీసులు సంయుక్తంగా అదుపులోకి తీసుకున్నారు. నిందితుని నుంచి సు మారు 8 కోట్ల విలువైన మత్తు పదార్థాలతోపాటు 8 సెల్‌ఫోన్లు, రూ.5.40లక్షలు స్వాధీనం చేసుకున్నామని డీసీపీ తెలిపారు. స్టాన్లీకి వివిధ రాష్ట్రాలలో 500 మంది కస్టమర్లు ఉన్నారని, హైదరాబాద్‌లో ఏడుగురు కస్టమర్లకు డ్రగ్స్ సప్లై చేసేవాడని చెప్పారు. గతంలో ఎస్ఆర్ నగర్ డ్రగ్స్ కేసులో అరెస్టయిన నిందితుల ద్వారా స్టాన్లీ గురించి తెలుసుకుని నిఘా పెట్టినట్టు తెలిపారు. 2017లోనూ డ్రగ్స్ సప్లయ్ చేస్తుండగా ఎన్సీబీ పోలీసులు అరెస్టు చేశారు.

బీఆర్ఎస్ నేతలు తీరు మార్చుకోవాలి

- సీఎంపై వ్యక్తిగత దూషణలకు పాల్పడితే ప్రజలే బుద్ధి చెబుతారు : తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ నేతలు తమ తీరు మార్చుకోవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ హెచ్చరించారు. మంగళవారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు ఓటమిని తట్టుకోలేక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నారని విమర్శించారు. పదేండ్ల అవినీతి, నిరంకుశ పాలనకు తెలంగాణ ప్రజలు చరమగీతం పాడి, ప్రజాస్వామ్యబద్ధంగా కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగించారని గుర్తు చేశారు. కేసీఆర్, కేటీఆర్‌లు తమ దగ్గర ఊడిగం చేస్తున్న వారిని తమ పార్టీపైకి ఉసి గొల్పుతున్నారని విమర్శించారు. ఒక్క చెప్పు చూపిస్తే తాము వంద చెప్పులు చూపిస్తామని హెచ్చరించారు. గత ప్రభుత్వ అక్రమాలపై విచారణ చేస్తామనేసరికి తట్టుకోలేక అసత్య ఆరోపణలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. మహాత్మా జ్యోతిరావు పూలే గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్‌కు లేదని అన్నారు. కల్వకుంట్ల కుటుంబ అరాచకాలకు ఎంతో మంది బలయ్యారని చెప్పారు. సీఎం రేవంత్ పల్లె జీవితం నుంచి, ప్రజల్లోకి వచ్చిన నాయకుడని తెలిపారు. అందెశ్రీ రాసిన గేయాన్ని తెలంగాణ రాష్ట్ర గీతంగా ఆమోదించిన ఘనత కాంగ్రెస్‌దేనని అన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నేతలు తమ పద్ధతి మార్చుకోకుంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హితవు పలికారు.

సీఎం రేవంత్ రెడ్డిపై కేసు నమోదు చేయాలి

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మాజీ సీఎం కేసీఆర్‌పై అసభ్య పదజాలాన్ని ప్రయోగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఎక్స్ వేదికగా రేవంత్ సర్కార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు కేసు నమోదు చేయకపోతే న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని హెచ్చరించారు.

మాజీ ఎమ్మెల్యే, దళిత బిడ్డ బాల్క సుమన్‌పై కేసు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టని ఆందోళన వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అవలంభించిన విధానాలనే రేవంత్ సర్కార్ అవలంభిస్తోందని విమర్శించారు. తెలంగాణలో ఢిల్లీ రిమోట్ కంట్రోల్ పాలన రాచరిక వ్యవస్థను తలపిస్తోందని కవిత తెలిపారు. సూర్యునిపై ఉమ్మేస్తే అది తిరిగి వాళ్ల మీదే పడుతుందన్న విషయం రేవంత్ రెడ్డి మర్చిపోవద్దని సూచించారు. కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి తెలంగాణ ను సాధించిన కేసీఆర్‌పై ముఖ్యమంత్రి వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయని పేర్కొన్నారు.

ఇద్దరు నకిలీ వైద్యులపై కేసు నమోదు : టీఎస్ఎంసీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అల్లోపతి వైద్యం చేస్తున్న ఇద్దరు నకిలీ వైద్యులపై తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ (టీఎస్ఎంసీ) పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేసింది. వారిపై తెలంగాణ ప్రాక్టీషనర్స్ రిజిస్ట్రేషన్ యాక్ట్ 1968 సెక్షన్లు 22, 420తో పాటు ఎన్ఎంసీ యాక్ట్ 2019లోని సెక్షన్ 34 ప్రకారం ఈ కేసులు నమోదయ్యాయి. బొమ్మలరామారం పోలీస్ స్టేషన్ పరిధిలోని చీకటిమామిడి గ్రామంలో శ్రీలక్ష్మి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వహిస్తున్న నాగులపల్లి రాజుపై ఈ కేసు నమోదు చేశారు. అదే విధంగా శ్రీ తిరుమల మెడికల్ అండ్ జనరల్ హాస్పిటల్ నడుపుతున్న పొట్టబత్తిని మార్కండేయపైన కూడా కేసు నమోదైంది.

అనుమతి లేకుండా మెడికల్ షాపుల నిర్వహణ

- రెండు చోట్ల డీసీఏ అధికారుల దాడి..మందుల సీజ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఔషధాలను అమ్మేందుకు అవసరమైన లైసెన్స్‌ను తీసుకోకుండా నడుస్తున్న రెండు మెడికల్ షాపులపై డ్రగ్ కంట్రోల్ అథారిటీ అధికారులు దాడి చేశారు. మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లాతో పాటు నిర్మల్ జిల్లాలోనూ దాడి చేసి అక్కడ ఉన్న ఔషధాలను సీజ్ చేశారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా రామాంతపూర్, శారదానగర్‌లోని శ్రీసాయి క్లినిక్‌లో అనుమతి లేకుండా పి.శైలజ అనే మహిళ మెడికల్ షాప్‌ను నిర్వహిస్తున్నట్టు గుర్తించారు. అక్కడ నిల్వ ఉన్న రూ.3.05 లక్షల విలువైన ఔషధాలను స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా నిర్మల్ జిల్లా కుంటాల మండలం లింబ (కె) గ్రామంలో మామూళ్ల జీవన్ అనమతి లేకుండా నిర్వహిస్తున్న మెడికల్ షాపు నుంచి రూ.1.60 లక్షల విలువైన 125 రకాల మందులను సీజ్ చేశారు.

ఆ జీవోను రద్దు చేయాలి

జీవో 142 రద్దు రాష్ట్ర స్ట్రగుల్ కమిటీ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రాథమిక ఆరోగ్య రంగాన్ని పటిష్టపరిచేందుగాను మానవ వనరులను హేతుబద్ధీకరించేందుకు గత ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 142 లోప భూయిష్టంగా ఉందని ఆ జీవో రద్దు పోరాట కమిటీ సభ్యులు విమర్శించారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లోని జ్యోతిరావు పూలే భవనంలో నిర్వహించిన ప్రజావాణిలో వినతి పత్రాన్ని నోడల్ అధికారికి అందజేశారు. ప్రజలకు, వైద్యారోగ్యరంగానికి గొట్టలిపెట్టుగా ఉన్న ఈ జీవోపై గత ప్రభుత్వంపై ఒత్తిడి తేగా తాత్కాలికంగా నిలిపివేసినట్టు తెలిపారు. ఇటీవల కొంత మంది అధికారులు ప్రస్తుత ప్రభుత్వంతో ఆ జీవోను అమలు చేయించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.ఈ జీవను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. మానవ వనరుల హేతుబద్ధీకరణను జనాభా ప్రాతిపదికన, ప్రజలకు మెరుగైన వైద్యారోగ్య సేవలు అందించడం కోసమే చేయాలని సూచించారు. బీఆర్ఎస్ ఏకపక్షంగా ఆ జీవోను విడుదల చేసిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 4,618 పోస్టులను రద్దు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు తెలిపారు.

ఆ శాఖలో 142 జీవో ద్వారా సివిల్ సర్జన్ స్పెషలిస్టులుగా ఉన్న పోస్టులను సూపర్ న్యూమరిగా పెట్టారని తెలిపారు. రాష్ట్ర మాజీ ఉన్నతాధికారి తనకు సంబంధించిన స్పెషాలిటీ డాక్టర్లను సీనియార్టీతో సంబంధం లేకుండా జిల్లాలకు డీఎంహెచ్ వోలుగా ఏడీపీహెచ్ఓగా నియమించడం సర్వీస్ రూల్స్‌కు వ్యతిరేకమని తెలిపారు. అంతే కాకుండా నూతన జిల్లాలోని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి కార్యాలయంలో మాత్రం నూతన పోస్టులు క్రియేట్ చేయక పోవడంతో సరి కాదన్నారు. పారా మెడికల్ సిబ్బంది పోస్టులను ఎత్తివేయడం, సిహెచ్‌వోలు, పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లమా ఇన్ హెల్త్ ఎడ్యుకేషన్ చేసిన హెల్త్ ఎడ్యుకేటర్లను పరిగణనలోకి తీసుకోకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. జిల్లాల వారీగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా వివిధ క్యాడర్లను ఇష్టానుసారంగా విభజించారని ఫిర్యాదు చేశారు. ప్రజావాణి నోడల్ ఆఫీసర్ స్పందిస్తూ ఈ విషయాన్ని ఆరోగ్యశాఖ కార్యదర్శి దష్టికి తీసుకెళ్లి సమస్యని పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో జీవో 142 రద్దు స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర నాయకులు బానోతు నెహ్రూచంద్, కె.యాద నాయక్, కొప్పు ప్రసాద్, టి.మాధవ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, పసియుద్దిన్ తదితరులున్నారు.

న్యాయం చేయండి...

- ప్రజావాణిలో, రేవంత్ రెడ్డి నివాసం వద్ద స్టాఫ్ నర్సుల వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గతంలో స్టాఫ్ నర్సుల నియామకాల సమయంలో ఎంపికైన తమను పక్కన పెట్టారనీ, తమకు న్యాయం చేయాలని పలువురు స్టాఫ్ నర్సులు విజ్ఞప్తి చేశారు. మంగళ వారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్ వద్ద, జూబ్లీహిల్స్‌లోని రేవంత్ రెడ్డి నివాసం వద్ద వారు వినతిపత్రాలు సమర్పించారు. అంతకు ముందు తమ సమస్యలతో కూడిన బ్యాన ర్‌ను చేతబట్టి, ప్ల కార్డులను ప్రదర్శించారు. వయోపరిమితి దాటిపోతున్నదనీ, తమ సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని వారు కోరారు. పలువురు బాధి తులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా బాధితురాలు శోభారాణి మీడి యాతో మాట్లాడుతూ, 2017లో 3,311 స్టాఫ్ నర్సుల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చారని గుర్తు చేశారు. 2,418 మందిని ఎంపిక చేసి బడ్జెట్ లేదంటూ 893 పోస్టులకు అపాయి ంట్‌మెంట్ లెటర్స్ ఇవ్వలేదని తెలిపారు. తమను నిరుద్యోగులుగానే ఉంచారని తెలిపారు. గతంలో అనేక సార్లు టీఎస్ పీయస్సీకి, డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌కు. వైద్యారోగ్యశాఖ కార్యదర్శికి విన్నవించినా ఫలితం లేకపోయిందని చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్‌ను కలి సేందుకు ప్రయత్నిస్తే నాడు పోలీసులు అరెస్టు చేసి తమ గొంతు నొక్కేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పట్లో టీపీసీసీ అధ్యక్షునిగా రేవంత్ రెడ్డి తమకు మద్దతుగా నిలిచారని గుర్తుచేశారు. తమకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్ది తమ పోస్టులను తమకివ్వాలని కోరారు.

ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

మంత్రి దామోదర రాజనర్సింహా ● వర్గీకరణతో మాదిగల జీవితాల్లో సామాజిక,ఆర్థిక అభివృద్ధి సాధ్యం



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

తెలంగాణలో ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు. ఎస్సీ వర్గీకరణ ఎవరికీ వ్యతిరేకం కాదని, జనాభా ప్రాతిపదికన ఎవరి వాటా వారికి దక్కాలని ఈ వ్యవహారంలో లీగల్ అంశాలు, సవరణలకు తమ ప్రభుత్వం సిద్ధమని చెప్పారు. తెలంగాణలో దళితులకు సామాజిక న్యాయం కావాలంటే ఎస్సీ వర్గీకరణ ఒక భాగమైతే, సబ్ ప్లాన్ రెండో భాగమన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వాగ్దానం చేసినట్లుగానే వర్గీకరణ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం తరపున సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపించనున్నట్లు వెల్లడించారు. మంగళవారం నాడిక్కడ తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, లక్ష్మీకాంతారావు, అడ్లూరి లక్ష్మణ్, ఎస్సీ కమిషన్ మాజీ చైర్మెన్ పిడమర్తి రవి, పీసీసీ జనరల్ సెక్రెటరీ కొండేటి మల్లయ్య, కాంగ్రెస్ నేత మురళీధర్ రావుతో కలిసి మంత్రి దామోదర మీడియాతో మాట్లాడారు. వర్గీకరణ విషయంలో ఏడుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ముందు వాదనలు ప్రారంభమైనట్లు చెప్పారు. ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వం కూడా భాగమైన నేపథ్యంలో తామంతా సుప్రీంకోర్టు ముందు హాజరైనట్లు తెలిపారు. మాదిగ వర్గానికి మేలు జరిగేలా తెలంగాణ తరపు రాష్ట్ర ప్రభుత్వం మాజీ సొలిసిటర్ జనరల్ వివేక్ కష్ణ థన్కాను నియమించిందన్నారు. సీఎం రేవంత్ ప్రత్యేక చొరవ తీసుకుని ఈ ఏర్పాట్లపై తమకు డైరెక్షన్ ఇచ్చారన్నారు. ఈ కేసు విచారణ త్వరగా పూర్తై తొందర్లోనే సుప్రీంకోర్టులో తమకు సానుకూలంగా తీర్పు వస్తుందని ఆశిస్తున్నామని తెలిపారు.

బీఆర్ఎస్ ఆదివాసీ, దళిత వర్గాలను విస్మరించింది

తొమ్మిదిన్నర ఏండ్ల పాలనలో బీఆర్ఎస్ ఆదివాసీలు, దళితుల అస్థిత్వం కోల్పోయేలా వ్యవహరించిందని మంత్రి విమర్శించారు. ఇటీవల జరిగిన రాష్ట్ర క్యాబినెట్‌లో ప్రభుత్వ రాజ ముద్ర, టీఎస్ ప్లేస్‌లో టీజీ నెంబర్ ప్లేట్‌ల మార్పు, తెలంగాణ తల్లి రూపుపై ప్రజాభిప్రాయం సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అలాగే గద్దర్, అందెశ్రీ సహా అనేక మంది త్యాగమూర్తులకు ప్రభుత్వం తగిన గుర్తింపు, గౌరవం కల్పిస్తోందని చెప్పారు. ఈ నిర్ణయాలతో తెలంగాణ కోసం పోరాడిన కవులు, కళాకారులు, ఆదివాసీలు, దళితుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందన్న సంకేతాలను పంపుతున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేలు అడ్లూరి లక్ష్మణ్, లక్ష్మీకాంత రావు, సత్యనారాయణ మాట్లాడుతూ... చట్ట సభల్లో మాదిగల ప్రాతినిధ్యం తగ్గిందన్నారు. గత బీఆర్ఎస్ సర్కార్ సైతం ఎస్సీల్లో మాల వర్గానికి పెద్ద పీఠ వేసి తమకు అన్యాయం చేసిందని చెప్పారు. జనాభా ప్రాతిపాదికన ఎస్సీ వర్గీకరణ జరగాలని పిడమర్తి రవి డిమాండ్ చేశారు.

బాల్క సుమన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

- డీజీపీకి తెలంగాణ మాల సంఘాల ఫోరం డిమాండ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ అనుచిత వాఖ్యలు చేసి, చెప్పులు చూపించటం పట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని తెలంగాణ మాట సంఘాల ఫోరం చైర్మెన్ కె బాలకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుమన్‌పై కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. అతన్ని దళిత సమాజం నుంచి వెలివేస్తున్నామని ప్రకటించారు. కేసీఆర్ ప్రభుత్వం ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ. 200 కోట్ల నిధులు దారి మళ్ళించిందనీ, ఎస్సీ కార్పొరేషన్‌ను మూసేశారనీ, దళితబంధు పథకం కమీషన్ల పథకంగా మారినా మాట్లాడలేదని గుర్తు చేశారు. సుమన్ పద్ధతి మార్చుకోకపోతే తగిన శాస్తి తప్పదని హెచ్చరించారు.

మూసి ప్రాజెక్ట్‌పై సింగపూర్ కంపెనీ ఆసక్తి

- సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయిన మెయిన్హార్ట్ ప్రతినిధులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును చేపట్టేందుకు సింగపూర్‌కు చెందిన మెయిన్హార్ట్ కంపెనీ ఆసక్తి చూపుతోంది. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులు మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. వివిధ దేశాల్లో చేపట్టిన ప్రాజెక్టు డిజైన్లతో పాటు మూసీ డెవెలప్ మెంట్ ప్రాజెక్ట్ నమూనాలపై పవర్ పాయింట్ ప్రజంటెషన్ ఇచ్చారు. హైదరాబాద్ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నమూనాలు రూపొందించాలని సీఎం ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులకు సూచించారు. అవుటర్ రింగ్‌రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్డు, సిటీ చుట్టూ రాబోయే రైలు మార్గాల విస్తరణతో రాబోయే రోజుల్లో హైదరాబాద్ రూపురేఖలు మారిపోతాయని అన్నారు. వాటికనుగుణంగా మూసీ రివర్ ఫ్రంట్ నమూనాలు తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మెయిన్ హార్ట్ గ్రూప్ సీఈవో ఒమర్ షహజాద్, సురేష్ చంద్ర, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, మూసీ డెవెలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ ఆమ్రపాలి తదితరులు పాల్గొన్నారు.

అధికారం చేజారగానే బీసీల జపం

- బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అధికారం చేజారగానే కవితకు బీసీల సమస్యలు గుర్తుకొచ్చాయా? అని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ ఎమ్మెల్సీ కవితను ఉద్దేశించి ప్రశ్నించారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. పదేండ్ల కాలంలో ఒక్క పూలే విగ్రహానికైనా అధికారికంగా శంకుస్థాపన చేశారా? అని ప్రశ్నించారు. 34 శాతంగా ఉన్న బీసీల స్థానిక సంస్థల రిజర్వేషన్లను 19 శాతానికి కుదించింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని తెలిపారు. కార్పొరేషన్లకు, ఫెడరేషన్లకు పాలకమండళ్లను నియమించకుండా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు.

కేంద్రానికి పెనాల్టీల రూపంలో రూ.600 కోట్లు

న్యూఢిల్లీ : ఆధార్-పాన్ కార్డు అనుసంధానంలో జాప్యం కేంద్రానికి కాసులు కురిపించింది. భారత్‌లోని కొందరు పౌరులు నిర్ణీత గడువులోగా ఆధార్‌తో పాన్ కార్డును లింక్ చేయకపోవటంతో వారు పెనాల్టీలు చెల్లించాల్సి వచ్చింది. దీంతో కేంద్రానికి జులై 1 నుంచి జనవరి 31 మధ్య రూ.600 కోట్లకు పైగా పెనాల్టీల రూపంలో ఆదాయం సమకూరింది. ఈ విషయాన్ని కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరీ లిఖితపూర్వకంగా వెల్లడించారు. దాదాపు 11.48 కోట్ల మంది వ్యక్తులు ఆధార్‌తో పాన్ కార్డును లింక్ చేయలేదని వివరించారు.

నాలుగేండ్లలో 701 రాజద్రోహం కేసులు, 5023 ఉపా కేసులు

న్యూఢిల్లీ : 2018-2022 మధ్య కాలంలో దాదాపు 701 రాజద్రోహం కేసులు, నేరాలు నమోదయ్యాయని కేంద్ర మంత్రి నిత్యానంద రాయ్ మంగళవారం లోక్‌సభలో తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాల (నిరోధక) చట్టం-ఉపా కింద 5,023 కేసులు నమోదయ్యాయని చెప్పారు. అయితే, 2021లో 149గా వున్న రాజద్రోహం కేసులు, 2022లో 68కి తగ్గాయని తెలిపారు. అదే ఉపా కేసులకు వచ్చేసరికి 2021లో 814 నమోదు కాగా, 2022లో 1005కి పెరిగాయని మంత్రి రాతపూర్వక సమాధానంలో తెలిపారు. ఇదే కాలంలో, రాజద్రోహం కేసుల్లో 788మందిని అరెస్టు చేసి, 500మందిపై చార్జిషీట్ దాఖలు చేశామని చెప్పారు. 131మందిని నిర్దోషులగా విడుదల చేసినట్లు కూడా తెలిపారు.

జమ్ముకాశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహించండి : లోక్‌సభలో ప్రతిపక్షాల డిమాండ్

న్యూఢిల్లీ : త్వరలో జమ్ముకాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వాన్ని కోరాయి. పార్లమెంటు సమావేశాల్లో భాగంగా మంగళవారం 'జమ్ముకాశ్మీర్ స్థానిక సంస్థల చట్టాల (సవరణ) బిల్, 2024'పై చర్చ నిర్వహించారు. ఈ బిల్లు కేంద్రపాలిత ప్రాంతంలోని ఇతర వెనుకబడిన తరగతులకు (ఒబిసి)లకు న్యాయం చేకూరుస్తుందని బిజెపి సభ్యుడు జుగల్ కిషోర్ శర్మ పేర్కొన్నారు. ప్రస్తుత కేంద్రపాలిత ప్రాంత పంచాయితీ, మునిసిపాలిటీల్లో ఒబిసిలకు రిజర్వేషన్ కల్పించే నిబంధన లేదని బిల్లుపై చర్చకు ఆహ్వానిస్తూ హోంశాఖ సహాయక మంత్రి నిత్యానంద రాయ్ పేర్కొన్నారు. ఈ బిల్లు ఒబిసిలకు పూర్తి న్యాయం చేకూరుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా కేంద్రపాలిత ప్రాంతంలో త్వరలో ఎన్నికలు నిర్వహించాలని ఎన్‌సి నేత హస్నైన్ మసూది డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోనుందని ప్రధాని మోడీ సోమవారం లోక్‌సభలో ప్రకటించారని, అటువంటి పెద్ద నిర్ణయాలు తీసుకోవడానికి ముందే అక్కడ ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకోకముందే కేంద్ర ప్రభుత్వం ఎన్నికలపై నిర్ణయం తీసుకోవాల్సి వుందని అన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లోగా ఎన్నికలు నిర్వహించాలని ఇటీవల సుప్రీంకోర్టు ఎలక్షన్ కమిషన్‌ను ఆదేశించిన సంగతి తెలిసిందే. ఎన్‌సిపి నేత సుప్రియాసూలే, టిఎంసి ఎంపి సౌగత్ రాయ్‌లు కూడా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

జాంబియాకు భారత్ సాయం

న్యూఢిల్లీ : తీవ్రమైన ఆరోగ్య సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న జాంబియాకు భారత్ సాయం అందించింది. మందులతో సహా సుమారు 3.5 టన్నుల సాయాన్ని పంపినట్లు ఉన్నతాధికారులు మంగళవారం తెలిపారు. వాణిజ్య కార్గో యుద్ధ విమానంలో పంపినట్లు వెల్లడించారు. 3.5 టన్నుల నీటిశుద్ధీకరణ సామాగ్రి, క్లోరిన్ మాత్రలు, ఒఆర్ఎస్ సాచెట్‌లు ఉన్నట్లు ప్రకటించారు. జాంబియాలో కలరా విజృంభిస్తోన్న సంగతి తెలిసిందే. అంతర్జాతీయ మీడియా నివేదిక ప్రకారం.. గతేడాది అక్టోబర్ నుండి ఇప్పటివరకు సుమారు 600 మంది కలరాతో మరణించారు.

చిన్నారిపై లైంగికదాడి కేసులో..

- మధ్యప్రదేశ్ వ్యక్తికి 30 ఏండ్ల జైలు శిక్ష
- సుప్రీంకోర్టు ఆదేశాలు

న్యూఢిల్లీ : ఒక గుడిలో ఏండేండ్ల చిన్నారిపై లైంగికదాడికి పాల్పడి దోషిగా తేలిన ఒక వ్యక్తికి సుప్రీంకోర్టు 30 ఏండ్ల జైలు శిక్షను విధించింది. చిన్నారిపై ఈ దాడి అనాగరికమని వ్యాఖ్యానించింది. వివరాల్లోకెళ్తే.. 2018లో మధ్యప్రదేశ్‌లో ఈ ఘటన జరిగింది. చిన్నారిని ఎత్తుకొచ్చి ఒక గుడిలో ఆమెపై దుండగుడు(40) లైంగికదాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై అప్పట్లో బాధిత చిన్నారి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసులో దిగువ న్యాయస్థానం ఆయనను దోషిగా తేల్చింది. 'పోక్సో' చట్టం కింద ఆయనకు మరణ శిక్షను విధించింది. ఆ తర్వాత మధ్యప్రదేశ్ హైకోర్టు దానిని జీవిత ఖైదుగా మార్చింది. కాగా, ఈ శిక్షపై దుండగుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. అయితే, ఆయన ప్రస్తుత వయస్సు, ఇప్పటికే జైలు జీవితాన్ని అనుభవించిన కాలాన్ని పరిగణలోకి తీసుకున్న సర్వోన్నత న్యాయస్థానం.. శిక్షలో మార్పులు చేసింది. దోషికి 30 ఏండ్ల జైలు శిక్షను విధించింది. అలాగే, ఆయనకు రూ.1 లక్ష జరిమానాను విధించింది.

రామమందిర ప్రారంభోత్సవంపై ప్రధాని మోడీకి అభినందనలు

- గుజరాత్ అసెంబ్లీలో తీర్మాణం
- ప్రతిపక్ష కాంగ్రెస్, ఆప్ మద్దతు

అహ్మదాబాద్ : యూపీలోని అయోధ్యలో రామ మందిరాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీకి అభినందనలు తెలుపుతూ గుజరాత్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానానికి ప్రతిపక్ష కాంగ్రెస్, ఆప్ లు మద్దతు తెలిపాయి. మోడీ నేతృత్వంలో గతనెల 22న రామ మందిరంలో ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం జరిగిన విషయం విదితమే. ఈ విషయంలో చారిత్రక సాంస్కృతిక కర్తవ్యాన్ని నిర్వహించారని మోడీని అభినందిస్తూ గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ రాష్ట్ర అసెంబ్లీలో ప్రస్తుత బడ్జెట్ సెషన్‌లో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. బడ్జెట్ సెషన్‌లో పాల్గొన్న కాంగ్రెస్, ఆప్ ఎమ్మెల్యేలు ఈ తీర్మానానికి ఆమోదం తెలిపారు. 1989లోనే అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ ఆలయానికి వచ్చిన స్థలంలో శంకుస్థాపన కార్యక్రమానికి అనుమతించారని కాంగ్రెస్ సీనియర్ ఎమ్మెల్యే అర్జున్ మోద్వాడియా గుర్తు చేశారు.

వేతనాల్లేవ్..

ఆశాలు, అంగన్‌వాడీలకు అందని జీతాలు



2 నెలలుగా రూ.14కోట్లు పెండింగ్

- చేతులెత్తేస్తున్న జిల్లా అధికారులు
- రాష్ట్రం నుంచి రావాలని సమాధానం

గ్రామాల్లో అన్నీ తామై సేవలందిస్తున్న ఆశాలు, అంగన్‌వాడీల కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయి. నెల జీతం వస్తే తప్పా పూట గడవని వీరికి రెండు నెలలుగా వేతనాలు రాకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారుతోంది. వేతనాలు కోసం జిల్లా అధికారుల చుట్టూ తిరగాల్సి వస్తోంది. అధికారుల నుంచి సరైన సమాధానం రాకపోవడంతో స్కీంవర్కర్లు నిరాశకు గురవుతున్నారు. ఒత్తిడి పెట్టి మరీ పనులు చేయిస్తున్న ప్రభుత్వం.. తమ వేతనాల విషయంపై మాత్రం చొరవ చూపడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో రూ.14కోట్ల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి.

నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఆశావర్కర్లు 2,100 మంది ఉన్నారు. అంగన్‌వాడీలు సుమారు 2,400 మంది, ఆయాలు మరో 2400 మంది ఉన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఆశా లు ఎక్కువ దళిత, అట్టడుకు తరగతులకు చెందిన వారు. వీరికి నెల వేతనం వస్తే తప్పా కుటుంబం గడవని పరిస్థితి. అలాంటిది రెండు నెలలుగా వేతనాలు రావడం లేదు. అంగన్‌వాడీ టీచర్లకు ప్రభుత్వం నెలసరి వేతనం రూ.13,500 చెల్లిస్తుండగా, ఆయాలకు రూ.8 వేలు చెల్లిస్తోంది.

ఆశావర్కర్లకు రూ.9,750 ఇస్తోంది. అయితే, డిసెంబర్, జనవరి నెలలకు సంబంధించిన వేతనాలు ఇప్పటికీ చెల్లించలేదు. జిల్లా స్థాయి అధికారులను అడిగితే.. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాలి.. తమ దగ్గర ఏమీ లేదని తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఆశావర్కర్లకు రెండు నెలలకు సంబంధించి సుమారు రూ.4 కోట్ల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి. అంగన్‌వాడీ, ఆయాలకు సంబంధించి రూ.10 కోట్ల వరకు పెండింగ్‌లో ఉన్నాయి. మొత్తం రూ.14కోట్లు పెండింగ్‌లో ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు.

మా బతుకులు మారలే..

పరిపాలనలో ఏ ప్రభుత్వం ఉన్నా తమ బతుకుల్లో మార్పు కనిపించడం లేదని స్కీమ్ వర్కర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ నెలా సమయానికి వేతనం చెల్లించిందీ లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా సకాలం లో వేతనాలు పడుతాయని ఆశించిన తమ ఆశలు అడియాశలు అయ్యేట్టున్నాయని వాపోయారు. ఇప్ప టికైనా ప్రభుత్వం స్పందించి సకాలంలో తమకు వేతనాలు చెల్లించి, ఆదుకోవాలని అంగన్‌వాడీ, ఆశావర్కర్లు కోరుతున్నారు.



మా గోస పట్టించుకోరా..

రెండు నెలలుగా వేతనాలు రాలేదు. అయినా విధులు నిర్వహి స్తున్నాం.. మా గోస ఎవరూ పట్టించు కోవడం లేదు. పనులు మాత్రం ఎక్కడా ఆగకుండా వెంటపడి చేయిస్తున్నారు. జిల్లా అధికారుల ను అడిగితే.. అటెండెన్స్ పంపినం వేతనాలు వస్తాయని చెబుతున్నారు. వెంటనే వేతనాలు విడుదల చేయాలి.

సునీత, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి



సకాలంలో వేతనాలు చెల్లించాలి

స్కీమ్ వర్కర్లకు ఇచ్చే అరకొర వేతనాలు పెండింగ్ పెట్టి కార్మికులను ఇబ్బందులకు గురిచేయొద్దు. రాష్ట్ర ప్రభుత్వం ఆశాలు, అంగన్‌వాడీల వేతనాలను సకాలంలో చెల్లించాలి. లేని పక్షంలో పెద్దఎత్తున్న ఆందోళన కార్యక్రమాలు చేపడుతాం.

కవిత, సీఐటీయూ (ఆశా,అంగన్‌వాడీల యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు)

రాష్ట్ర కేంద్రం నుంచి రావాల్సి ఉంది

ప్రతి నెలా ఆశావర్కర్ల అటెండెన్స్ సకాలంలో రాష్ట్ర కేంద్రానికి పంపిస్తున్నాం. వేతనాల చెల్లింపు విషయం ప్రభుత్వం చూసుకుంటుంది. జిల్లా కేంద్రంలో ఎలాంటి నిర్లక్ష్యం లేదు. రాష్ట్ర కేంద్రం నుంచే వేతనాలు రావాలి.

వెంకటేశ్వర్లు, రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి

కర్నాటక సీఎం సిద్ధరామయ్యకు రూ. పదివేల జరిమానా

బెంగళూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు కర్నాటక హైకోర్టు రూ. పదివేల జరిమానా విధించింది. తమపై నమోదైన క్రిమినల్ ప్రాసిక్యూషన్‌ను రద్దు చేయాలని కోరుతూ సీఎం సిద్ధరామయ్య, తదితరులు దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు జస్టిస్ కృష్ణ దీక్షిత్ బెంచ్ మంగళవారం కొట్టివేసింది.

ఈ కేసులో సిద్ధరామయ్య సహా క్యాబినెట్ మంత్రులు ఎం.బి. పాటిల్, రామలింగారెడ్డితో పాటు కాంగ్రెస్ నేత రణదీప్ సూర్జేవాలాకు ఒక్కొక్కరికి రూ.10వేల జరిమానా విధించింది. నలుగురిని ప్రజాప్రతినిధుల కోర్టులో హాజరుపరచాలని ఆదేశించింది. మార్చి 6న సీఎం సిద్ధ రామయ్య, 7న రవాణాశాఖ మంత్రి రామలింగారెడ్డి, 11న కాంగ్రెస్ కర్నాటక ఇన్‌చార్జి రణదీప్ సూర్జేవాలా, 16న పరిశ్రమలశాఖ మంత్రి ఎంబి. పాటిల్ కోర్టులో హాజరు కావాలని ఆదేశించింది.

బెలగావికి చెందిన సంతోష్ పాటిల్ కాంట్రాక్టర్, బీజేపీ నేత. ఉడిపిలోని తన హోటల్‌లో 2022 ఏప్రిల్ 12న ఆత్మహత్యకు పాల్పడ్డారు. సంతోష్ పాటిల్ ఆత్మహత్య కేసులో అప్పటి మంత్రి కెఎస్. ఈశ్వరప్పను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై అధికారిక నివాసానికి కాంగ్రెస్ నేతలు 2022 ఏప్రిల్‌లో పాదయాత్ర చేపట్టిన సంగతి తెలిసిందే.

ఏపీలో సర్పంచ్‌లపై లాఠీ...

- దిగ్బంధనాన్ని ఛేదించి అసెంబ్లీ సమీపంలోకి..
- ఈడ్చిపారేసి అరెస్టు చేసిన పోలీసులు



సర్పంచ్‌లను అడ్డుకుంటున్న పోలీసులు, (ఇన్‌సెట్‌లో) కానిస్టేబుల్ రెండు కాళ్ల మధ్య చిక్కుకున్న నిరసనకారుడు

అమరావతి :

తమ డిమాండ్లను పరిష్కరించాలని అసెంబ్లీ ముట్టడికి వచ్చిన సర్పంచులపై పోలీసులు లాఠీలతో జులుం ప్రదర్శించారు. పలువురిని అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఆర్థిక సంఘం నిధులను నేరుగా పంచాయతీలకు ఇవ్వాలని, ఉపాధి హామీ పనులను పంచాయతీలకే ఇవ్వాలని, సచివాలయ వ్యవస్థను సర్పంచుల ఆధీనంలోకి తీసుకురావాలని, నిధులను నేరుగా కేటాయించాలని తదితర డిమాండ్లతో ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం, పంచాయతీరాజ్ ఛాంబర్ మంగళవారం చేపట్టిన అసెంబ్లీ ముట్టడికి సర్పంచులు భారీగా తరలివచ్చారు. వారిని అడ్డుకోవడానికి పోలీసులు పెద్ద ఎత్తున మోహరించారు. అడ్డంకులను అధిగమించి మందడం వద్దకు సర్పంచులు ఒక్కసారిగా చేరుకున్నారు. అక్కడి నుంచి ప్లకార్డులు ప్రదర్శిస్తూ అసెంబ్లీ గేటువైపు చొచ్చుకొచ్చారు. ఈ నేపథ్యంలో పోలీసులు వారిపై లాఠీలతో జులుం ప్రదర్శించారు. బలవంతంగా అరెస్టు చేసి రోడ్డుపై ఈడిస్తూ తీసుకెళ్లి వ్యాన్లలోకి ఎక్కించారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులకు గాయాలయ్యాయి. ప్రభుత్వ నిర్బంధం పట్ల వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆర్థిక సంఘం విడుదల చేసిన నిధులను ప్రభుత్వం దారి మళ్లించిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ నిధులను సర్పంచుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ నిధులను చట్టప్రకారం పంచాయతీలకు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రతినిధులను పోలీసులు అరెస్టు చేసి తుళ్లూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

రాజేంద్రప్రసాద్ గృహ నిర్బంధం

సర్పంచుల చలో అసెంబ్లీ కార్యక్రమానికి బయలుదేరిన ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు వైవిబి.రాజేంద్రప్రసాద్‌ను పోలీసులు అడ్డుకుని గృహ నిర్బంధంలో ఉంచారు. ఈ సమాచారం తెలుసుకున్న టిడిపి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఆయన నివాసానికి చేరుకున్నారు. అందరూ కలసి చలో అసెంబ్లీకి బయలుదేరేందుకు ప్రయత్నించారు. వారిని పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట, ఉద్రిక్తత చోటుచేసుకుంది. దీంతో, రాజేంద్రప్రసాద్, టిడిపి నాయకులు అక్కడే రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.

బ్రిటన్ రాజు చార్లెస్‌కు క్యాన్సర్



లండన్ : కింగ్ చార్లెస్‌కు క్యాన్సర్ వ్యాధి సోకిందని ఆయనకు ప్రస్తుతం చికిత్స కూడా ప్రారంభమైందని బకింగ్‌హ్యామ్ ప్యాలెస్ ప్రకటించింది. పాలనా పగ్గాలు చేపట్టిన 18మాసాల్లోనే ఈ పరిస్థితి ఎదురవడంతో ప్రస్తుతం చార్లెస్ బహిరంగ ప్రజా విధులను నిర్వర్తించకపోయినా ప్రభుత్వ విధులు, కార్యకలాపాలను మాత్రం కొనసాగిస్తారని ప్యాలెస్ పేర్కొంది. దేశాధినేతగా తన రాజ్యాంగ విధులను ఎవరికీ బదలాయించడం లేదని తెలిపింది. అయితే చార్లెస్‌కు ఏ క్యాన్సర్ వచ్చిందన్న వివరాలను వెల్లడించలేదు. కాగా, గత నెల్లో లండన్ ఆస్పత్రిలో ప్రోస్టేట్‌కు చేయించుకున్న చికిత్సకు దీనితో సంబంధం లేదని తెలిపింది. ఆ చికిత్స సమయంలో విడిగా ఆందోళనకర అంశం బయటపడిందని మాత్రమే వ్యాఖ్యానించింది. అనంతరం జరిపిన పరీక్షల్లో ఒక తరహా క్యాన్సర్‌ను గుర్తించినట్లు ప్యాలెస్ ఒక ప్రకటన చేసింది. ప్రస్తుతం ఆయన ఔట్ పేషంట్‌గానే చికిత్స తీసుకుంటున్నారు. అయితే బహిరంగంగా కనిపించే విధులు వాయిదా వేసుకోవాల్సిందిగా డాక్టర్లు సూచించారని, ఈ కాలంలో ఆయన ఇతర విధులన్నీ యధావిధిగానే కొనసాగుతాయని తెలిపింది. రాజు చార్లెస్ కూడా తన పరిస్థితి పట్ల సానుకూలంగానే వ్యవహరించారని ప్రకటన పేర్కొంది. ప్రజల్లో ఊహాగానాలు నివారించేందుకు తన వ్యాధి సమాచారాన్ని అందచేయాలనే రాజు భావించారని, ఆ మేరకే ఈ ప్రకటన వెలువరించినట్లు తెలిపింది.

ఏపీలో మెగా డిఎస్‌సి కోసం పిడిఎఫ్ ఎమ్మెల్సీల నిరసన

అమరావతి : ఎన్నికలకు ముందు సిఎం జగన్ ఇచ్చిన హామీ మేరకు మెగా డిఎస్‌సి ప్రకటించాలని కోరుతూ శాసన మండలిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు నిరసన తెలిపారు. మంగళవారం మండలి సమావేశం ప్రారంభం కాగానే పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కె.ఎస్.లక్ష్మణరావు, ఐ.వెంకటేశ్వరరావు వాయిదా తీర్మానం ఇచ్చారు. వాయిదా తీర్మానాన్ని తిరస్కరిస్తున్నట్టు మండలి ఛైర్మన్ ప్రకటించారు. దీంతో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు తమ స్థానాల్లో నిలబడి ప్లకార్డులు చేతబూని నిరసన వ్యక్తం చేశారు. వైఎస్సార్ హయాంలో మెగా డిఎస్‌సి అంటే 50 వేల పోస్టులతో ప్రకటించారని, కానీ ఇప్పుడు కేవలం 6,100 పోస్టులతో డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయడంపై వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. రేషనలైజేషన్ పేరుతో ఉపాధ్యాయుల పోస్టులను భారీగా తగ్గించారని ఆరోపించారు.

విద్యావ్యవస్థ డొల్లతనాన్ని బయటపెట్టిన అసర్ నివేదిక

రాష్ట్రంలో విద్యా వ్యవస్థ వాస్తవ పరిస్థితులను యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్టు (అసర్) బహిర్గతం చేసిందని ,ప్రభుత్వ పాఠశాలల నుంచి డ్రాప్ అవుట్స్ పెరుగుతున్నారని ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు అన్నారు. ఆయన మంగళవారం మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ బడికి వెళ్లాల్సిన విద్యార్థులు పనులకు వెళ్తున్న విషయాన్ని ఈ నివేదిక బహిర్గతం చేసిందన్నారు.

గాజాలో తాజా దాడుల్లో 107మంది పాలస్తీనియన్లు మృతి

- జనంతో కిక్కిరిసిన రఫానే తదుపరి లక్ష్యం
- సైన్యం అష్ట దిగ్బంధంలో నాజర్ ఆస్పత్రి

గాజా : గాజాలో విధ్వంసకాండ కొనసాగుతునే వుంది. గత 24గంటల్లో ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో 107మంది పాలస్తీనియన్లు మరణించారు. గాజాలో మూడు వంతుల ప్రాంతాల నుండి ప్రజలను బలవంతంగా ఖాళీ చేయించిన ఇజ్రాయిల్ సైన్యం ఇప్పుడు రఫా నగరంపై దృష్టి సారించింది. ఇంతవరకు సేఫ్ జోన్‌గా పరిగణించిన దక్షిణ రఫాపై సైనిక దాడులను ఇజ్రాయిల్ అధికారులు సమీక్షిస్తున్నారు. ఇక అక్కడ సైనిక చర్యలు ప్రారంభించడానికి ముందుగా రఫా నుంచి ప్రజలు ఖాళీ చేయాల్సిందేనని, సైన్యం తదుపరి లక్ష్యం రఫానే అని ఇజ్రాయిల్ రక్షణ మంత్రిని ఉటంకిస్తూ మీడియా పేర్కొంది. గత వారం రోజుల్లో దాదాపు 2లక్షల మంది పాలస్తీనియన్లు ఖాన్ యూనిస్ నగరం నుండి రఫాకు పారిపోయారు. దాంతో రఫా నగరం జనంతో కిక్కిరిసిపోయింది. నిర్వాసితులైన వీరందరూ ఈజిప్ట్ సరిహద్దు గోడకు పక్కనే శిబిరాలు వేసుకున్నారు. ఇక్కడ ఎలాంటి సేవలు అందడం లేదని, ఆహారం లేదని, కేవలం నీరు మాత్రమే అది కూడా ఈజిప్ట్ వాటర్‌లైన్ ద్వారా అందుబాటులో వుందని శరణార్థిగా వచ్చిన హనీన్ చెప్పారు. తుపాకీ గురిపెట్టి మరీ బెదిరించడంతో తామందరం వారం రోజుల క్రితమే ఇక్కడకు చేరుకున్నామని చెప్పారు.

ఇదిలా వుండగా, ఇజ్రాయిల్, హమస్ మధ్య ఒప్పందం కుదిర్చి, ఇరు పక్షాల బందీలను విడిపించే ప్రయత్నాల్లో భాగంగా అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ ఈజిప్ట్, కతార్‌ల్లో పర్యటిస్తున్నారు. ఉత్తర గాజాలో చోటు చేసుకున్న విధ్వంసం స్థాయిని పరిశీలించిన యుఎన్ఆర్‌డబ్ల్యుఎ (పాలస్తీనా శరణార్థులకు సహాయమందించే ఐక్యరాజ్య సమితి సంస్థ), ఇక అక్కడ మిగిలిందేమీ లేదని వ్యాఖ్యానించింది. గాజాలోకి సాయం అందకుండా ఇజ్రాయిల్ మితవాద ఆందోళనకారులు అడ్డుకుంటున్నారని, వారాల తరబడి ఈ పరిస్థితి కొనసాగుతోందని తెలిపింది. ఇజ్రాయిల్ దాడులకు లక్ష్యంగా మారిన ఖాన్ యూనిస్ నగరంలోని నాజర్ ఆస్పత్రిలో వైద్య సిబ్బంది, రోగులు, తలదాచుకున్న నిర్వాసితులు ఆహారం లేకుండా రోజులు వెళ్లదీస్తున్నారు. ప్రస్తుతం ఆ ఆస్పత్రిలో 300మంది వైద్య సిబ్బంది, 450మంది క్షతగాత్రులు, పదివేల మందికి పైగా నిర్వాసితులు వున్నారు. ఇంధన కొరతతో మరో నాలుగు రోజుల్లో విద్యుత్ కూడా నిలిచిపోనుంది. ఆస్పత్రిని, దాని పరిసర ప్రాంతాలను సైన్యం దిగ్బంధనం చేసింది.

ఇప్పటివరకు గాజాపై దాడుల్లో 27,585మంది పాలస్తీనియన్లు మరణించగా, 66,978మంది గాయపడ్డారని పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. యుద్ధం ఆరంభమైనప్పటి నుండి ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌లో 6870మందిని అరెస్టు చేశారు.

ఓటు వేయనివ్వకుండా మహిళలను అడ్డుకునే పురుషులు !

- పాక్‌లోని కొన్ని గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి

దుర్నాల్, పాకిస్తాన్ : తన కుటుంబంలోని మగవారు తనను ఓటు వేయడానికి అనుమతిస్తే 8న జరిగే ఎన్నికల్లో ఓటు వేయాలనుకుంటున్నట్లు నయీమ్ కౌసర్ తెలిపింది. స్కూలు హెడ్‌మిస్ట్రెస్‌గా పనిచేసిన 60ఏళ్ల నయీమ్ ఆమె ఏడుగురు కుమార్తెలు కూడా ఓటు వేయకుండా ఇళ్లలో మగవారు అడ్డుకుంటున్నారు. ఇది కేవలం ఆమె అనుభవమే కాదు, ఆ పట్టణంలోని మహిళలందరిదీ ఇదే పరిస్థితి. 'భర్త, తండ్రి, సోదరుడు, కుమారుడు ఎవరైనా సరే వారి అనుమతి వుంటేనే ఆ ఇంట్లో ఆడవారు ఓటు వేయగలుగుతారు. స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే హక్కు వారికి లేదు.' అని ఆమె చెప్పారు. ఆడవారికి వారి హక్కులు వారికిచ్చే ధైర్యం ఈ మగవారికి లేదని ఆమె వ్యాఖ్యానించారు.

పాకిస్తాన్‌లో వయోజనులందరికీ ఓటు వేసే హక్కు వున్నప్పటికీ సామాజికంగా ఛాందసవాద భావాలు కలిగిన ఆ దేశంలో కొన్ని మారుమూల ప్రాంతాల్లో ఇంకా గ్రామపెద్దల పితృస్వామ్య వ్యవస్థ చెల్లుబాటు అవుతుంది. వారి కమ్యూనిటీల్లో వీరు గట్టి ప్రభావాన్ని చూపిస్తారు. పంజాబ్‌లోని దుర్నాల్ గ్రామంలో 50ఏళ్ళ పై చిలుకు నుండి ఈ నిషేధం అమలవుతోంది. ఇందుకు వారు అనేక చిల్లర కారణాలను చూపిస్తారు. పురుషులతో బాటూ ఆడవారు కూడా ఓటు వేయడానికి వెళితే ఇంట్లో పనిపాటలు, పిల్లల సంరక్షణ ఎవరు చూస్తారు? అని కొంతమంది, స్థానిక అల్లర్లు, ఘర్షణల నుండి ఆడవారిని కాపాడేందుకే అని మరికొందరు సాకులు చెబుతున్నారు. నిరక్షరాస్యత బాగా వున్న రోజుల్లో ఏళ్ళ క్రితం జరిగిన చిన్నా చితక సంఘటనలను ఇందుకు కారణాలు చూపిస్తున్నారు. మరికొంతమంది ఇదొక సాంప్రదాయం అంతేనని ముక్తాయింపులు ఇస్తున్నారు. ఖైబర్ పంఖ్తుఖ్వా ప్రావిన్స్‌లోని కొహిస్తాన్ పర్వత ప్రాంతంలో గత నెల్లో మత పెద్దలు సమావేశమై ఎన్నికల ప్రచారంలో మహిళలు పాల్గొనడం ఇస్లామ్ విరుద్ధమని ప్రకటించారు.

ఓటు వేయాలని వున్నా తమ భర్తలు విడాకులు ఇస్తారేమోనన్న భయం తమను వెనక్కి లాగుతోందని రాబినా కౌసర్ తెలిపారు. ఆమె హెల్త్‌కేర్ వర్కర్‌గా చేస్తున్నారు.

మహిళలు ఓటింగ్‌లో పాల్గొనకపోతే ఆ నియోజకవర్గంలో ఎన్నిక చెల్లదని చెప్పేందుకు తమకు అధికారం వుందని పాక్ ఎన్నికల కమిషన్ చెబుతున్నప్పటికీ వాస్తవానికి పురోగతి మందకొడిగానే వుంది.

16న దేశవ్యాప్త నిరసనలు

- భూమి అధికార్ ఆందోళన్ పిలుపు

న్యూఢిల్లీ : ఫాసిజాన్ని నిరసించాలని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరుతూ ఈ నెల 16న దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టాల్సిందిగా భూమి అధికార్ ఆందోళన్ పిలుపిచ్చింది. కార్పొరేట్, మతోన్మాద కూటమి అనుసరించే విధ్వంసకర, నిరంకుశ విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజాస్వామిక స్పృహ క లిగిన ప్రతి ఒక్క పౌరుడు గొంతెత్తి తన నిరసన తెలియచేయాలని కోరింది. ఈ మేరకు హన్నన్ మొల్లా, ప్రేమ్‌సింగ్ గెహ్లావాట్, సత్యవాన్, అశోక్ చౌదరి, రోమా, విజూ కృష్ణన్, పి.కృష్ణప్రసాద్, సంజీవ్ కుమార్, ఉల్కా మహాజన్, మేధా పాట్కర్, డాక్టర్ సునీలమ్‌లు ఒక ప్రకటన జారీ చేశారు.

అటవీ వనరులు యథేచ్ఛగా దోపిడీకి గురవుతున్నాయని, ఆదివాసీ తెగలను నిర్వాసితులను చేస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. భూ,అటవీ దోపిడీకి వ్యతిరేకంగా మన వైఖరిని స్పష్టం చేయాలని, మన కమ్యూనిటీల హక్కుల కోసం పోరాడాలని కోరారు. అటవీ సంరక్షణ చట్టానికి ఏకపక్షంగా చేసిన సవరణలను తిరస్కరించాలని కోరారు.

న్యాయం, స్వయంప్రతిపత్తి కోసం రైతులు, కార్మికులు చేసే పోరాటాలకు సంఘీభావాన్ని ప్రకటించారు. ఆయా ప్రాంతాల్లో కార్యకర్తలు, మద్దతుదారులందరూ శాంతియుతంగా ప్రదర్శనలు, ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహించాలని కోరారు. అటవీ హక్కుల చట్టాన్ని నీరు గార్చడాన్ని అడ్డుకుని, పరిరక్షించాలని. 2006 నాటి ఎఫ్ఆర్ఎ చట్టాన్ని, 2013 నాటి ఎల్ఎఆర్ఆర్ చట్టాన్ని సంపూర్ణంగా అమలు చేయాలని, జీవ వైవిధ్య, అటవీ సంరక్షణ చట్టాల్లోని సవరణలను రద్దు చేయాలని, అన్ని పంటలకు కనీస మద్దతు ధరను సి2 ప్లస్ 50శాతంగా అమలు చేయాలని, కార్మికులకు నెలవారీ రూ.26వేల వేతనాన్ని అమలు చేయాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని వారు కోరుతున్నారు.